సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4 వెల: ₹ 5.50

సంపుటి: 15 సంచిక: 273


శనివారం 24-12-2022

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

'అవినీతి, అసత్య వార్తలు క్యాన్సర్ కన్నా ప్రమాదకరం'



సంప్రదించండి: 040 - 4753 5555
55 ఏళ్ళ నమ్మకం
vijay sales
Shop On www.vijaysales.com
HYDERABAD FC
ASSOCIATE SPONSOR
#ALMOSTGONE!
ఇయర్ ఎండ్ సేల్
70%
వరకు తగ్గింపు
32 (80cm)
SMART LED TV
65% Savings
PRICE ₹32,000/- | YES PRICE* ₹10,990/-
65 (164cm)
SONY
4K UHD LED TV
EMI Starts from ₹6,500/-
Cashback Up to ₹9,000/-
70 (178cm)
SANSUI JSW70ASUHDFF
4K UHD LED TV
36% Savings
PRICE ₹94,500/-
YES PRICE* ₹59,990/-
prime video
55 (138cm)
SAMSUNG
4K UHD LED TV
EMI Starts from ₹1,990/-
Cashback Up to ₹4,500/-
50 (125cm)
SANSUI
4K UHD LED TV
40% Savings
PRICE ₹48,690/-
YES PRICE* ₹28,990/-
Vijay Sales Apple Days
MacBook Air M1
8GB | 256GB
Cashback ₹10,000
Trade in Value ₹18,000
Trade in Bonus ₹10,000
VSP ₹87,900
EFFECTIVE PRICE
₹49,900*/-
iPhone 14 128 GB
Cashback ₹5,000
Trade in Value ₹18,000
Trade in Bonus ₹6,000
VSP ₹74,900
EFFECTIVE PRICE
₹45,900*/-
iPad 9th Gen
Wi-Fi 64GB
Cashback ₹3,000
VSP ₹28,700
EFFECTIVE PRICE
₹25,700*/-
Watch Series 8
Cashback ₹3,000
Trade in Value ₹3,000
Trade in Bonus ₹2,000
VSP ₹42,900
EFFECTIVE PRICE
₹34,900*/-
(*Price inclusive of offer)
For Windows Laptop
Up To 30%* Off
On Select Laptops
Also avail up to 10% cashback on select bank CC/DC EMI
Redmi 11 Prime 5G
4GB | 64GB
YES PRICE* ₹12,999/-
OPPO A77S
8GB | 128GB
YES PRICE* ₹17,999/-
SAMSUNG
Samsung A13
4GB | 64GB
YES PRICE* ₹14,499/-
Fully Automatic
Top Load 6.5 KG
PRICE ₹21,100/-
34% Savings
YES PRICE* ₹13,990/-
Side By Side
565 Ltrs
PRICE ₹1,26,990/-
55% Savings
YES PRICE* ₹56,990/-
Get Samsung Galaxy S22 (8GB/128GB) on select Models
Direct Cool
192 Ltrs
PRICE ₹21,990/-
41% Savings
YES PRICE* ₹12,990/-
LG
Frost Free
335 Ltrs
SOLD OUT
Haier
Fully Automatic
Top Load 7.5 KG
SOLD OUT
Fully Automatic
Front Load 7 KG
PRICE ₹44,590/-
31% Savings
YES PRICE* ₹30,990/-
Frost Free
255 Ltrs
PRICE ₹39,490/-
47% Savings
YES PRICE* ₹20,990/-
Fully Automatic
Front Load 9 KG
PRICE ₹57,890/-
38% Savings
YES PRICE* ₹35,990/-
Widest Range Of
Accessories
UP TO 75% OFF
SONY
43
SOLD OUT
LED TV
Smart Watches
Starting From
₹1,499/-
JBL
SOLD OUT
Chimney & Cooktop
UP TO 50% OFF
elica | FABER | BOSCH | KAFF | Whirlpool
Geyser Range
Starting From
₹2,999/-
Free Installation & Pipe*
morphy richards
Mixer Grinder
SOLD OUT
Up To ₹7,500/-
Instant Discount on Banks & Paper Finance
HDFC BANK
Bank of Baroda Credit Card
HSBC
YES BANK
IDFC FIRST Bank
ICICI Bank
HDB
kotak
BAJAJ FINSERV
one card
Give us a missed call on 99110 12303 to connect with us on Whatsapp for sales, delivery, service and demo related inquiries.
విజయవాడ | విశాఖపట్నం | రాజమండ్రి | తిరుపతి | కాకినాడ | హైదరాబాద్ | వరంగల్ | ముంబై | ఢిల్లీ | థానే | నవీ ముంబై | పూనే | సూరత్ | వడోదర | అహ్మదాబాద్ | గురుగ్రామ్ | ఫరీదాబాద్ | నోయిడా | ఇందిరాపురం
మీ దగ్గరలోని ఏదైనా
మా 'షోరూమ్'ను నేడే సందర్శించండి:
కాకినాడ: అపోలో హాస్పిటల్ పక్కన, మెయిన్ రోడ్, సూర్యారావుపేట, శివ కుమార్ - 73373 76220
పటమట (విజయవాడ): NTR సర్కిల్ పక్కన, రజనీ కుమార్ - 96665 03755
రాజమండ్రి: సాయి కృష్ణ థియేటర్ ఎదురుగా, ఇన్నీస్ పేట, సతీష్ - 88866 74548
రాజమండ్రి: జే ఎన్ రోడ్: సితార రెస్టారెంట్ ఎదురుగా, గౌతమ్ - 91549 03693
తిరుపతి: లీలా మహల్ సెంటర్- పీఎస్ 4 రెస్టారెంట్ ప్రక్కన, కిరణ్ రాజు- 99482 28111
తిరుపతి: ఎమ్ ఆర్ పల్లి సర్కిల్, వేణు - 99480 30111
విజయవాడ: సూర్య టవర్స్, ఫార్చ్యూన్ మురళి పార్క్ హోటల్ పక్కన, ఈశ్వర్ - 88866 53042
విశాఖపట్నం: 48వ నెంబర్ బస్ స్టాప్ ఎదురుగా, దొండపర్తి, రమేష్ - 99482 41112
*Conditions apply. This offer includes all other discounts also. No other offer can be clubbed with this offer. Images shown are for illustrative purpose only. Offer till stocks last. Finance offer applicable at the sole discretion of Financier. *Processing Fee is applicable as per Financier.
For Paper Finance: Please bring Adhaar Card, Pan Card, Electric Bill & Cancelled Cheque. Offer is based on minimum transaction slabs defined by Finance Com Kindly speak to our store sales staff for the "Terms and Conditions" of all the bank offers, and for the respective Instant Discount/Cashback amounts applicable on each Bank.
For corporate bookings or bulk orders, please mail us at corporatesales@vijaysales.com


'ఆర్థిక అసమానతలు తొలగకపోతే రాజకీయ స్వాతంత్య్రానికి అర్థం లేదు'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4 వెల: ₹ 5.50

సంపుటి: 15 సంచిక: 273

శనివారం 24-12-2022



మార్కెట్‌పై బేర్‌ పంజా

కోవిడ్‌ భయాలతో కుప్పకూలిన స్టాక్‌ సూచీలు.. - 13లో



స్యామ్‌ కరన్‌.. బల్లేబల్లే

ఇంగ్లండ్‌ ఆల్‌రౌండర్‌ను రూ.18.50 కోట్లకు దక్కించుకున్న పంజాబ్‌ కింగ్స్‌ - 13లో

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



సూది లేకుండా కరోనా టీకా

'భారత్‌ బయోటెక్‌' అభివృద్ధి చేసిన ఇంట్రా నాజల్‌(బీబీవీ154) కరోనా వ్యాక్సిన్‌కు కేంద్ర ఆరోగ్య శాఖ అనుమతి ఇచ్చింది.

వివరాలు 6లో ▸



లోయలో పడిన ఆర్మీ ట్రక్కు

సిక్కింలో ఆర్మీ ట్రక్కు లోయలో పడటంతో 16 మంది భారత జవాన్లు అసువులు బాశారు. నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి.

వివరాలు 6లో ▸



త్వరగా యుద్ధాన్ని ముగిస్తాం

ఉక్రెయిన్‌కు అమెరికా ఇచ్చే క్షిపణులను కూల్చేస్తామని.. త్వరగా యుద్ధాన్ని ముగించాలనుకుంటున్నామని పుతిన్‌ చెప్పారు.

వివరాలు 6లో ▸



మంచు గుప్పెట్లో అమెరికా

అతి శీతల గాలులతో అమెరికా వణికిపోతోంది. ఉష్ణోగ్రతలు మైనస్‌ 20 నుంచి మైనస్‌ 30 డిగ్రీల దాకా పడిపోయాయి.

వివరాలు 6లో ▸

ఇదే నా రాష్ట్రం ఇక్కడే నా నివాసం

ఐదు కోట్ల ప్రజల ప్రయోజనాలే ముఖ్యం

- వైఎస్సార్‌ జిల్లా కమలాపురం సభలో సీఎం వైఎస్‌ జగన్‌
- రూ.905 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- ఇవాళ సాగునీటి ప్రాజెక్టుల్లో పుష్కలంగా నీరు..
- చెన్నూరు షుగర్‌ ఫ్యాక్టరీ బకాయిలు రూ.13.60 కోట్లు విడుదల
- జనవరి ఆఖరులో కడప స్టీల్‌ ప్లాంట్‌ పనులకు శ్రీకారం
- రూ.8,800 కోట్లతో ఫేజ్‌–1, ఫేజ్‌–2లుగా పనులు
- గత ప్రభుత్వం హయాంలో దోచుకో, పంచుకో, తినుకో..
- ఈ రోజు డీబీటీ ద్వారా అక్కచెల్లెమ్మల ఖాతాల్లో నేరుగా జమ
- మనం 98% హామీలను నెరవేర్చాం
- తేడా మీరే గమనించండి.. దేవుడిని, మిమ్మల్నే నమ్ముకున్నా



కడప అమీన్‌పీర్‌ దర్గాలో చాదర్‌ సమర్పిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌

2లో

"నాయకుడు అనేవాడికి విశ్వసనీయత ఉండాలి. కార్యకర్తలు గ్రామాల్లోకి వెళ్లినప్పుడు ఫలానావాడు మా నాయకుడు అని కాలర్‌ ఎగరేసుకుని చెప్పే పరిస్థితి ఉండాలని ప్రతిపక్ష నేతగా చెప్పాను. 98 శాతం హామీలు అమలు చేయడం ద్వారా ఈ రోజు ఆ పరిస్థితి ఉందని చెబుతున్నాను. ప్రతి కార్యకర్త ప్రతి ఇంటికీ వెళ్లి.. వారికి జరిగిన మేలు గురించి చెప్పగలుగుతున్నాడు. నాయకత్వమంటే ఇదీ. - ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌

న్యూస్‌రీల్‌

మన టీకాలు శక్తిమంతం



మన వ్యాక్సిన్లు చాలా శక్తిమంతమైనవని పబ్లిక్‌ హెల్త్‌ ఫౌండేషన్‌ ఆఫ్‌ ఇండియా వ్యవస్థాపకుడు డాక్టర్‌ శ్రీనాథ్‌రెడ్డి చెప్పారు. మన దేశంలో చాలా మందిలో రోగ నిరోధకత వచ్చిందన్నారు. కొత్త వేరియంట్‌ గురించి ఆందోళన అవసరం లేదన్నారు.

వివరాలు 5 ▸

బ్యాంకులను మోసం చేసిన కంపెనీపై సీబీఐ కేసు



20 బ్యాంకుల కన్సార్షియంను రూ.4,037 కోట్ల మేర మోసగించిన ఆరోపణలపై కోల్‌కతాకు చెందిన కార్పొరేట్‌ పవర్‌ లిమిటెడ్‌పై సీబీఐ కేసు నమోదు చేసింది. ముంబై, విశాఖ సహా 16 చోట్ల సోదాలు నిర్వహించింది.

వివరాలు 3 ▸

నింగికేగిన కైకాల

నవరస నటనా సార్వభౌముడు కైకాల సత్యనారాయణ కన్నుమూత



కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కైకాల

- చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామున తుదిశ్వాస
- నేడు హైదరాబాద్‌ జూబ్లీహిల్స్‌ మహాప్రస్థానంలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
- సంతాపం తెలిపిన ప్రధాని మోదీ, ఏపీ, తెలంగాణ గవర్నర్లు విశ్వభూషణ్‌, తమిళిసై, సీఎం వైఎస్‌ జగన్‌
- నివాళులు అర్పించిన తెలంగాణ సీఎం కేసీఆర్‌

అసలు విలన్‌లా వికటాట్టహాసం చేసినా.. పక్కన చిన్న విలన్‌ కం కమెడియన్‌గా డైలాగులు పలికినా.. 'యముండా' అంటూ పౌరాణికాల్లో గర్జించినా.. తండ్రిగా, తాతగా ప్రేమను కురిపించినా.. హీరో, విలన్‌, క్యారెక్టర్‌ ఆర్టిస్ట్‌ ఇలా పాత్ర ఏదైనా.. సాంఘికం, పౌరాణికం, జానపదం ఇలా జానర్‌ ఏదైనా.. మూడు తరాల ప్రేక్షకులను ముచ్చటగా అలరించిన నవరస నటనా సార్వభౌముడు కైకాల సత్యనారాయణ. తెలుగు సినీ అభిమానులను విషాదంలో ముంచుతూ దివికేగారు.

సాక్షి, హైదరాబాద్‌/సాక్షి, న్యూఢిల్లీ: వందల సినిమాలు.. ఎన్నో రకాల పాత్రలు.. అన్నింటా తనదైన ముద్ర వేసి నవరస నటనా సార్వభౌముడు అనిపించుకున్న కైకాల సత్యనారాయణ (87) ఇకలేరు. కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. శుక్రవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో హైదరాబాద్‌ ఫిల్మ్‌నగర్‌లోని తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య నాగేశ్వరమ్మ, ఇద్దరు కుమారులు, కుమార్తెలు

మిగతా 2వ పేజీలో ▸

లక్ష నక్షత్రాల నటుడు | మా మంచి అన్నయ్య - 11,12లో

కానిస్టేబుల్‌, ఎస్‌ఐ ఉద్యోగార్థులకు సీఎం తీపి కబురు

వయో పరిమితి రెండేళ్లు పెంపు

- కానిస్టేబుల్‌ జనరల్‌ కేటగిరీలో 26 ఏళ్లకు పెంపు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్‌ కేటగిరీలో 31 ఏళ్ల వరకు..
- ఎస్‌ఐ జనరల్‌ కేటగిరీలో 29 ఏళ్లకు పెంపు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్‌ కేటగిరీలో 34 ఏళ్ల వరకు

5లో

సైకిల్‌ పైనే.. షాపింగ్‌

పార్టీ ఆఫీసుల కోసం బరితెగించింది చంద్రబాబే

మంగళగిరి ప్రధాన కార్యాలయం సహా అనేక చోట్ల కబ్జా స్థలాల్లోనే టీడీపీ ఆఫీసులు

5లో

క్లుప్తంగా...

కైకాల మృతికి గవర్నర్, సీఎం సంతాపం

సాక్షి, అమరావతి: కైకాల సత్యనారాయణ మృతి పట్ల గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు.777 చిత్రాల్లో తన నటనతో తెలుగు చలనచిత్ర పరిశ్రమలో కైకాల చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. మచిలీపట్నం ఎంపీగా లోక్‌సభలో ప్రజా సమస్యలపై తన వాణిని వినిపించారని గుర్తు చేశారు. తెలుగు చిత్రసీమలో సాధించిన ఘనతకు నిదర్శనంగా 2011లో రఘుపతి వెంకయ్య అవార్డు, 2017లో ఫిల్మ్‌ఫేర్ అవార్డు అందుకున్నారన్నారు.

గొప్ప వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి

అలాగే కైకాల సత్యనారాయణ మృతి పట్ల సీఎం వైఎస్ జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గొప్ప వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి కైకాల అని అన్నారు. నటునిగా సుదీర్ఘ కాలం సేవలందించి ఎన్నో మరపురాని పాత్రలతో ప్రజానీకాన్ని మెప్పించారని పేర్కొన్నారు. ఎంపీ గానూ ప్రజలకు మరింత దగ్గరయ్యారని, పురాణాల నుండి క్రైమ్ థ్రిల్లర్‌ల వరకు స్పష్టమైన వ్యక్తీకరణలతో విభిన్నమైన పాత్రలను పోషించి మెప్పించారని కొనియాడారు. టాలీవుడ్‌లో తనకంటూ ఓ మహోన్నతమైన స్థానాన్ని దక్కించుకున్నారని, గర్వించదగ్గ పాత్రను పోషించారన్నారు. కైకాల మరణం తెలుగు ప్రజలకు తీరని లోటని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని సీఎం ట్వీట్ చేశారు.

మరోమారు సీఎం మానవత్వం

- కుమారుడి అనారోగ్య సమస్యను వివరించిన భూమాయపల్లె వాసి
- మెరుగైన వైద్యం అందేలా చూడాలని కలెక్టర్‌కు ఆదేశం
- తక్షణ సాయంగా రూ.లక్ష ఆర్థిక సాయం



బాలుడిని ఆప్యాయంగా పలకరిస్తున్న సీఎం

సాక్షి ప్రతినిధి, కడప: ఆపదలో ఉన్న ఓ అభాగ్యుడి కుటుంబానికి భరోసా కల్పించడం ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. రోజూ కూలి పనికి వెళ్తూ జీవనం సాగిస్తున్న తనకు పెద్ద ఆపద వచ్చి పడిందని, తన కుమారుడు నరసింహ (12) నరాల సంబంధిత వ్యాధితో బాధ పడుతున్నాడని భూమాయపల్లె గ్రామానికి చెందిన ఓబులేసు కడప పర్యటనలో ఉన్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో శుక్రవారం గోడు వెళ్లబోసుకున్నాడు. వెంటనే స్పందించిన సీఎం.. బాలుడికి మెరుగైన చికిత్స కోసం ఎంత ఖర్చు అయినా ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. మంచి చికిత్స అందించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. తక్షణ సాయంగా రూ.లక్ష ఇవ్వాలని చెప్పారు. సీఎం మేలును తాము జీవితాంతం మరచిపోమని బాధిత కుటుంబం సంతోషం వ్యక్తం చేసింది.

రాష్ట్రంలో రైతు భద్రం

ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి



సాక్షి, న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో రైతులు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఎంతో భద్రంగా ఉన్నారని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు చెప్పారు. ధాన్యం కొనుగోళ్లలో దళారీ వ్యవస్థ లేకుండా పారదర్శకంగా అమలు చేస్తున్నామని, మద్దతు ధర కల్పిస్తున్నామని పేర్కొన్నారు. తడిసిన ధాన్యాన్ని సైతం కొంత తగ్గించి కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. ఆయన శుక్రవారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్రమంత్రి పీయూష్ గోయల్, ఎఫ్‌సీఐ చైర్మన్ మీనాలతో భేటీ అయినట్లు తెలిపారు. రాష్ట్రానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలపై కేంద్ర మంత్రితో చర్చించామన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ధాన్యానికి ఎంఎస్‌పీ కల్పిస్తోందన్నారు. పౌర సరఫరాల వ్యవస్థ ద్వారా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు బియ్యం, ఇతర నిత్యావసర వస్తువుల పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. 2012–13 నుంచి 2017–18 వరకు రాష్ట్రానికి ఇవ్వాల్సిన రూ.1,702.90 కోట్లను విడుదల చేయాలని కోరినట్లు తెలిపారు. రైతులకు ధాన్యం రవాణా చార్జీలు చెల్లిస్తున్నట్లే గోనె సంచులు ఏర్పాటు చేసుకుంటే వినియోగ చార్జీలు నేరుగా రైతులకే చెల్లించేందుకు ఉత్తర్వులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. ఖరీఫ్ (2022–23) ప్రొవిజనల్ కాస్ట్ షీట్‌లో మండీ లేబర్ చార్జీల (ఎంఎల్‌సీ) రేట్ షెడ్యూల్ చేర్చాలని కోరామన్నారు. ఈ చార్జీలను రైతుల ఖాతాలకు నేరుగా బదిలీ చేయాలని భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి సహాయసహకారాలు అందించాలని, కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు కేంద్రం నిధులు విడుదల చేయాలని కోరామన్నారు. ఎఫ్‌సీఐ చైర్మన్, ఎండీ అశోక్ మీనాతో రాష్ట్రం నుంచి బాయిల్డ్ రైస్ సేకరించే విషయం చర్చించినట్లు ఆయన చెప్పారు.







నూతన వధూవరులకు సీఎం జగన్ ఆశీర్వాదం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం వైఎస్సార్ జిల్లా కేంద్రమైన కడపలో మూడు నూతన జంటలను ఆశీర్వదించారు. ప్రభుత్వ సలహాదారు (పరిశ్రమలు) రాజోలి వీరారెడ్డి కుమారుడు, కోడలు సాయి శరణ్‌రెడ్డి, జయశాంతిలను ఆశీర్వదించారు. అనంతరం ఏపీఎస్ఆర్‌టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి ఇంటికి వెళ్లి.. ఆయన కుమార్తె హారిక, అల్లుడు పవన్ కుమార్‌రెడ్డిలకు పుష్పగుచ్ఛం అందజేసి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత మాధవీ కన్వెన్షన్ సెంటర్‌లో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ కుమారుడు రషీద్‌ఖాన్, కోడలు డా.నిషా షేక్‌లను ఆశీర్వదించారు.

– కడప కార్పొరేషన్





శుక్రవారం కమలాపురం సభకు హాజరైన జనసందోహాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

ఇదే నా రాష్ట్రం.. ఇక్కడే నా నివాసం

వైఎస్సార్ జిల్లా కమలాపురం సభలో సీఎం వైఎస్ జగన్

సాక్షి ప్రతినిధి, కడప: 'ఇదే నా రాష్ట్రం.. ఇక్కడే నా నివాసం.. ఇక్కడే నా మమకారం.. 5 కోట్ల ప్రజలే నా కుటుంబం.. ప్రజల సంక్షేమమే నా విధానం' అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. తాను దేవుడిని, ప్రజలనే నమ్ముకున్నానని, చంద్రబాబులా దత్తపుత్రుడిని, ఎల్లో మీడియాను నమ్ముకోలేదన్నారు. గత ప్రభుత్వంలో ఏ పథకం కావాలన్నా లంచాలేనని, మనందరి ప్రభుత్వంలో లంచాల్లేవు.. వివక్ష లేదని స్పష్టం చేశారు. బటన్ నొక్కి నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని చెప్పారు. గతంలో అదే బడ్జెట్.. ఇప్పుడూ అదే బడ్జెట్ అని, గత ప్రభుత్వం ఇన్ని పథకాలు ఎందుకు ఇవ్వలేకపోయిందని ప్రశ్నించారు. గత ప్రభుత్వానికి, మీ బిడ్డ ప్రభుత్వానికి ఉన్న తేడాను గమనించాలని కోరారు. వైఎస్సార్ జిల్లా కమలాపురంలో రూ.905 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. 'ఆరోజు మీరు.. నాన్న చనిపోలేదు.. మా గుండెల్లోనే ఉన్నాడు.. నువ్వు మా బిడ్డ.. నువ్వు రాష్ట్రం వైపు చూడు.. మిగిలిన విషయాలు మేం చూసుకుంటాం' అని మీరు దీవించి పంపారని, ఈ రోజు మీ బిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవుడి ఆశీస్సులతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో మంచి పనులు చేస్తున్నాడని చెప్పారు. ఈ ప్రాంతంలో వెనుకబాటును జయించడం కోసం గాలేరు నగరి సుజల స్రవంతి తీసుకురావడం కోసం అప్పట్లో దివంగత సీఎం.. నాన్న గారు చేసిన పనుల గురించి చెప్పాల్సిన పనిలేదన్నారు. ఎక్కడ కృష్ణా నది? ఎక్కడ కడప జిల్లా? అటువంటి కృష్ణా నది కడప జిల్లాకు వచ్చిందంటే ప్రియతమ నాయకుడు రాజశేఖరరెడ్డి కృషి ఎంత ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరమే లేదన్నారు. ఈ సభలో సీఎం ఇంకా ఏమన్నారంటే..



వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన శిలాఫలకాలు ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్

చనిపోయాక కూడా మీ గుండెల్లో ఉండాలని తపన

- చంద్రబాబు మాదిరిగా నేను ఈ రాష్ట్రం కాకపోతే ఆ రాష్ట్రం అనో.. ఈ పార్టీ కాకపోతే మరో పార్టీ అనో అనడం లేదు. చంద్రబాబు పార్టీతో పాటు కలిసి ఉన్న దత్తపుత్రుడు మాదిరిగా ఈ భార్య కాకపోతే మరో భార్య అని కూడా నేను అనడం లేదు. ఇదే నా రాష్ట్రం. ఇక్కడే నా నివాసం. ఇక్కడే నా రాజకీయం.
- ప్రజలు ఎక్కడ అడుగుతారోనని 650 పేజీల బుక్‌లెట్‌గా ఉన్న మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేసిన పరిస్థితి గతంలో చూశాం. అటువంటి నాయకులకు.. మాట మీద నిలబడే మీ బిడ్డకు మధ్య ఈరోజు యుద్ధం జరుగుతోంది. మరో 16–18 నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయి. మీ బిడ్డ నమ్ముకున్నది దేవుడిని, మిమ్మల్నే.
- ఎన్నికలు వస్తుంటాయి, పోతుంటాయి. ఒక్కటి మాత్రం నిజం. ప్రతి మనిషికీ మంచి చేస్తే.. ఆ మనిషి గుండెల్లో చనిపోయిన తర్వాత కూడా బతకడం ఒక వరం. దాని కోసం మాత్రమే మీ బిడ్డ పాకులాడుతాడు.

కమలాపురంలో అభివృద్ధి పరుగులు

- కమలాపురంలో ఈ రోజు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమాలు రూ.905 కోట్ల విలువైనవి. 6,914 ఎకరాల్లో యుద్ధ ప్రాతిపదికన మన పిల్లలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడాలన్న తపన, తాపత్రయంతో కొప్పర్తిలో ఇండస్ట్రియల్ పార్కు అభివృద్ధి చేస్తున్నాం.
- ఇందులో 550 ఎకరాల్లో ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ పెడుతున్నాం. జగనన్న మెగా ఇండస్ట్రియల్ హబ్ కింద మరో 3,155 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేస్తున్నాం. ఈ పార్కులో ప్రతి పరిశ్రమ పూర్తయితే... కేవలం కొప్పర్తిలోనే ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్‌లో మాత్రమే లక్ష ఉద్యోగాలు వస్తాయి. ఇండస్ట్రియల్ పార్కు కూడా పూర్తయితే కనీసం రెండు లక్షల ఉద్యోగాలు వస్తాయి. పనులన్నీ వేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే డిక్సన్ వంటి కంపెనీలకు సంబంధించి కట్టడాలు కూడా మొదలయ్యాయి.
- కొప్పర్తి పార్కుకు బ్రహ్మంసాగరం నుంచి నీటిని తీసుకొచ్చి ఇక్కడ పరిశ్రమలకు నీటి సదుపాయం కల్పించేలా 33.4 కిలోమీటర్ల పైపులైన్ ప్రాజెక్టుకు ఈ రోజు రూ.150 కోట్లతో శంకుస్థాపన చేస్తున్నాం. మరో రూ.38 కోట్లతో ఇక్కడే సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేశాం.

మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కు

- రూ.54 కోట్లతో మల్టీమోడల్ లాజిస్టిక్ పార్కు నిర్మాణం కూడా జరుగుతుంది. ఇది కాక కృష్ణపట్నం పోర్టుకు అనుసంధానం చేస్తూ, పోర్టు నుంచి ఇక్కడికి రైల్వే లైను వేయడానికి రూ.68 కోట్లతో కార్గో టెర్మినల్ రైల్వే లైన్ నిర్మాణం కూడా చేసేందుకు శంకుస్థాపన చేశాం. రాబోయే సంవత్సరాలలో చదువుకున్న మన పిల్లలకు ఇక్కడే మన జిల్లాలోనే ఉద్యోగాలు రావాలనే తపన, తాపత్రయంతో అడుగులు వేస్తున్నాం.
- మరో రూ.34.50 కోట్ల వ్యయంతో కొప్పర్తితో ఎగ్జిక్యూటివ్ సెంటర్ నిర్మాణం చేస్తున్నాం. మరో రూ.268 కోట్లకు పైగా ఖర్చయ్యే వివిధ రోడ్డు పనులకు కూడా శంకుస్థాపన చేశాం. ఈ రోజు రేణిగుంట రాయలచెరువు, పాత కడప రోడ్డు మీదుగా కమలాపురం, ఓబులంపల్లి, రామనపల్లికి అనుసంధానం చేస్తూ రూ.25.7 కోట్లతో రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశాం. కమలాపురంలో రూ.39 కోట్లతో రోడ్డు ఓవర్ బ్రిడ్జి (ఆర్‌ఓబీ) నిర్మాణానికి శంకుస్థాపన చేశాం. కమలాపురానికి మేలు జరిగే ప్రాజెక్టు ఇది.

రూ.88 కోట్లతో బైపాస్ రోడ్డు

- కమలాపురం పట్టణాన్ని నగర పంచాయతీగా అప్‌గ్రేడ్ చేశాం. రూ.88 కోట్లతో బైపాస్ రోడ్డు ప్రాజెక్టుకు ఇవాళ శంకుస్థాపన చేశాం. ఇందులో కేవలం భూసేకరణ కోసమే రూ.16 కోట్లు.
- ఖాజీపేట, కమలాపురం రోడ్డు నుంచి సంబటూరుకు రూ.3.82 కోట్లతో 4.35 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం తలపెట్టాం. వల్లూరు, ఆదినిమ్మాయపల్లె రోడ్డు, చిన్నమాచుపల్లె, పుష్పగిరి రోడ్డు విస్తరణ, అభివృద్ధికి సంబంధించిన పనులను రూ.22 కోట్లతో చేపట్టాం. కోగటం పాయసంపల్లె రోడ్డుకు రూ.8 కోట్లు కేటాయించాం. పాపాఘ్ని నది మీద వంతెన నిర్మాణం మరో ముఖ్యమైన ప్రాజెక్టు. ఇది రేణిగుంట, కడప, ముద్దనూరు మధ్య కనెక్టివిటీకి కీలకం. రూ.82 కోట్ల వ్యయంతో 1.81 కిలోమీటర్ల మేర ఈ వంతెన నిర్మాణం చేపడుతున్నాం.
- కమలాపురంలో రూ.93 కోట్లతో సమగ్ర నీటి సరఫరా కోసం 67.66 కిలోమీటర్ల పైపులైన్ నిర్మాణం చేపడుతున్నాం. తద్వారా 5,500 ఇళ్లకు నీటి కనెక్షన్లు ఇవ్వనున్నాం. రూ.58 కోట్లతో ఈ పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయింది. వరద నీరు ప్రవహించేందుకు మరో రూ.8 కోట్లతో డ్రైన్ నిర్మాణం చేపడుతున్నాం. రూ.5.70 కోట్లతో జంక్షన్ల నిర్మాణ పనులు చేపడుతున్నాం.
- రోజుకు 5 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో పనిచేసే మురుగునీటి పారిశుద్ధ్య ప్లాంట్ (ఎస్‌టీపీ)ను రూ.18.60 కోట్లతో చేపట్టనున్నాం. రూ.3 కోట్లతో అన్ని వసతులతో మున్సిపల్ భవనం నిర్మిస్తున్నాం. కమలాపురంలో పేరున్న దర్గా ఇ గప్పారియాకు రూ.2.50 కోట్లతో ప్రహరీ, ఫంక్షన్ హాల్, గదుల నిర్మాణం చేపట్టేందుకు ప్రారంభోత్సవం చేశాం. రూ.36 కోట్లతో బీసీలకు మంచి చేసేందుకు బీసీ బాలుర గురుకుల పాఠశాల నిర్మాణం చేపడుతున్నాం.
- రూ.15 కోట్లతో 2.18 ఎకరాల్లో రాష్ట్ర సహకార బ్యాంకు (ఆప్కాబ్‌కు)కు సంబంధించిన ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ నిర్మిస్తున్నాం. మొత్తంగా ఈ రోజు కమలాపురం నియోజకవర్గం రూపురేఖలు మార్చేలా చేస్తున్న శంకుస్థాపనల విలువ రూ.905 కోట్లు. చెన్నూరు షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి దశాబ్దాలుగా ఉన్న ఉద్యోగుల బకాయిలు రూ.13.60 కోట్లు ఈ రోజు ఇక్కడికి వచ్చే ముందే రిలీజ్ చేసి వచ్చాను.

నిండు కుండల్లా ప్రాజెక్టులు

- నాన్న గారు మనమధ్య నుంచి వెళ్లిన తర్వాత ఆగిపోయిన పనులన్నీ మనం చూస్తున్నాం. చిత్రావతి డ్యామ్‌ను నాన్నగారి హయాంలో పూర్తిగా నిర్మించారు. 10 టీఎంసీల సామర్థ్యమున్న ఆ ప్రాజెక్టులో గతంలో ఏ రోజూ పూర్తిగా నీళ్లు నింపని పరిస్థితి. మూడు టీఎంసీలు నింపితే గగనం. ఇవాళ మీ బిడ్డ రూ.250 కోట్లతో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చారు కాబట్టి 10 టీఎంసీల నీళ్లు నింపగలిగాం.
- గండికోట ప్రాజెక్టు సామర్థ్యం 27 టీఎంసీలు. నాన్న గారి హయాంలో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయగలిగారు. ఆ తర్వాత ప్రభుత్వాలు ఈ ప్రాజెక్టులో ఏ రోజు కూడా కనీసం 10–13 టీఎంసీల నీళ్లు నింపలేని పరిస్థితి. మీ బిడ్డ ముఖ్యమంత్రి అయ్యాక అదే గండికోటకు మరో రూ.550 కోట్ల ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఇచ్చారు. దాంతో ఈ రోజు 27 టీఎంసీల నీళ్లు కనిపిస్తున్నాయి.
- బ్రహ్మంసాగర్ 17 టీఎంసీల కెపాసిటీ ఉన్న ప్రాజెక్టు. గత ప్రభుత్వ హయాంలో కనీసం 5–6 టీఎంసీల నీళ్లు కూడా నింపని పరిస్థితి. మన ప్రభుత్వంలో తెలుగుగంగ కెనాల్ మోడరనైజేషన్ కింద రూ.500 కోట్లు ఖర్చు చేసి, జీరో టూ 42 కిలోమీటర్ల వరకు లైనింగ్ పనులు పూర్తి చేస్తే, ఈ రోజు పూర్తి స్థాయిలో నీళ్లు నిలబడ్డాయని, అన్ని ప్రాజెక్టులు నిండు కుండల్లా ఉన్నాయని సగర్వంగా చెబుతున్నా.
- గాలేరు నగరి సుజల స్రవంతి ప్రాజెక్టుకు సంబంధించి జీఎన్ ఎస్ఎస్ ఫేజ్–1 ప్యాకేజీ –2లో మిగిలిన పనులన్నీ పూర్తి చేయడానికి నడుం బిగించాం. సర్వారాయసాగర్ రిజర్వాయర్, వామికొండ రిజర్వాయర్‌కు సంబంధించి డ్రైన్స్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ మీద దృష్టి పెట్టాం. దాదాపు రూ.213 కోట్లతో చేపట్టే పనుల ద్వారా 35 వేల ఎకరాలకు నీరందుతుంది. ఈ పనులకు సంబంధించి కూడా శంకుస్థాపన చేశాం.

జనవరిలో కడప స్టీల్ ప్లాంట్ పనులు

- రాష్ట్రాన్ని విడగొట్టేటప్పుడు స్టీల్ ప్లాంట్ కడతామని విభజన చట్టంలో రాసినా ఏ ఒక్కరూ పట్టించుకోలేదు. ఆ ప్రాజెక్టు రావాలన్న తపనతో మనం అడుగులు ముందుకు వేసి, జిందాల్ స్టీల్స్‌తో మాట్లాడి.. రూ.8,800 కోట్లతో ఫేజ్–1, ఫేజ్ –2 కింద కడప స్టీల్ ప్లాంట్ చేపట్టేందుకు ముందుకు వచ్చేలా చేశాం. అన్ని ఒప్పందాలు పూర్తి చేసుకుని జనవరి చివరిలో పనులు ప్రారంభించేందుకు శ్రీకారం చుడతాం.

ఇది రైతు, పేద, మహిళ పక్షపాత ప్రభుత్వం

- రాష్ట్ర వ్యాప్తంగా మీ బిడ్డ బటన్ నొక్కి ఈ మూడున్నరేళ్ల కాలంలో అక్కచెల్లెమ్మల అకౌంట్లలోకి నేరుగా పంపించిన సొమ్ము (డీబీటీ ద్వారా) రూ.1,79,170 కోట్లు. ఇక ఇళ్లు, ఇళ్ల స్థలాలు, గోరుముద్ద, సంపూర్ణ పోషణ వంటి నాన్ డీబీటీ పథకాలు కూడా కలుపుకుంటే మరో రూ.1.41 లక్షల కోట్లు ఇచ్చాం. ఇలా అక్కచెల్లెమ్మలు, రైతన్నలు, అవ్వాతాతలకు మీ బిడ్డ మేలు చేయగలుగుతున్నాడు.
- ఒక్క కమలాపురం నియోజకవర్గంలోనే రూ.1017 కోట్లు ఇచ్చాం. ఈ నియోజకవర్గంలో 72,357 కుటుంబాలు నివసిస్తుంటే ఇందులో 66,955 కుటుంబాలు అంటే 92.53 శాతం కుటుంబాలకు నేరుగా డబ్బులు జమ చేశాం.
- గత ప్రభుత్వంలో పింఛన్ కేవలం రూ.1000. అది కూడా ఏ పార్టీ వారో చూసి.. కొందరికే ఇచ్చేవారు. దానికీ జన్మభూమి కమిటీలకు లంచాలు ఇవ్వాల్సిన దుస్థితి. ఏ పథకం కావాలన్నా, చివరకు మరుగుదొడ్లు కావాలన్నా లంచాలే.
- ఆ రోజుకీ ఈ రోజుకీ తేడా ఒక్కటే. కేవలం ముఖ్యమంత్రి మారడం ఒక్కటే తేడా. ఆ రోజుల్లో ఆ ముఖ్యమంత్రి దోచుకో, పంచుకో, తినుకో. ఆ ముఖ్యమంత్రి.. ఒక ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5, దత్తపుత్రుడు చాలనుకుని రాజకీయాలు చేశారు. ఈ రోజు మీ బిడ్డ డీబీటీ (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్)ని నమ్ముతున్నాడు. ఎక్కడా లంచాలు లేవు, వివక్ష లేదు.

నింగికేగిన కైకాల

▶ మొదటి పేజీ తరువాయి

ఉన్నారు. కైకాల మృతితో చిత్ర పరిశ్రమతోపాటు ఆయన అభిమానుల్లో విషాదం నెలకొంది. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సత్యనారాయణ పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు. సినీ హీరోలు చిరంజీవి, పవన్‌కళ్యాణ్, వెంకటేశ్, దర్శకులు కె.రాఘవేందర్‌రావు, త్రివిక్రమ్ శ్రీనివాస్, బాబీ, నిర్మాత చినబాబు ఇందులో ఉన్నారు.

అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

కైకాల సత్యనారాయణ భౌతికకాయానికి శనివారం ఉదయం పదిన్నర గంటలకు ఫిలింనగర్‌లోని మహాప్రస్థానంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరగనున్నాయి. తెలంగాణ సీఎం కె.చంద్రశేఖరరావు ఆదేశాల మేరకు ప్రభుత్వపరంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.

జానర్ ఏదైనా.. పాత్ర ఎలాంటిదైనా..

ఏపీలోని కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం కౌతవరంలో 1935 జూలై 25న కైకాల సత్యనారాయణ జన్మించారు. గ్రామంతోపాటు గుడ్లవల్లేరు, గుడివాడ, విజయవాడలలో చదువుకున్నారు. విద్యార్థిగా ఉన్నప్పుడే సత్యనారాయణ పలు నాటకాల్లో పాత్రలు పోషించారు. ఆజానుబాహుడు కావడంతో సినిమాల్లో ప్రయత్నించాలని స్నేహితులు సూచించడంతో 1956 సెప్టెంబర్ 27న మద్రాసులో (చెన్నై)లో అడుగుపెట్టారు. కొన్ని సినిమాల్లో అవకాశాలు వచ్చినా చేజారిపోయాయి. 1959లో 'సిపాయి కూతురు' సినిమాలో తొలుత అవకాశం వచ్చింది. తర్వాత 'సహస్ర శిరచ్ఛేద అపూర్వ చింతామణి' సినిమాలో ముగ్గురు హీరోల్లో ఒకరిగా చేశారు. ఆ సమయంలో దర్శకుడు విఠలాచార్య ప్రోత్సాహంతో విలన్ వేషాలకు ఓకే చెప్పారు. ఎన్టీఆర్ హీరోగా తీసిన 'అగ్గిపిడుగు'లో విలన్‌గా సత్యనారాయణకు మంచి పేరు వచ్చింది. ఎన్టీఆర్ ఏ సినిమా చేసినా కైకాల విలన్‌గా ఉండేవారు. ఎన్టీఆర్‌తో రూపురేఖలు దగ్గరగా ఉండటంతో కొన్ని సినిమాల్లో ఆయనకు డూప్‌గా కూడా చేశారు. మరోవైపు పౌరాణిక చిత్రాల్లోనూ నటనా కౌశలాన్ని చూపారు. శ్రీకృష్ణార్జున యుద్ధం, లవకుశ, నర్తనశాల, దానవీరశూరకర్ణ వంటి సినిమాల్లోని వివిధ పాత్రలతోపాటు యముడి పాత్రల్లో 'యముండా' అంటూ విజృంభించారు. రమా ఫిల్మ్ ప్రొడక్షన్ పేరిట పలు సినిమాలు నిర్మించారు. తర్వాత క్యారెక్టర్ ఆర్టిస్టుగానూ నటించారు. కైకాల సత్యనారాయణ నటించిన చివరి చిత్రం 'మహర్షి'. ఈ చిత్రంలో హీరోయిన్‌కు తాతగా నటించారు. ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా సినిమా పరిశ్రమలోకి అడుగుపెట్టిన కైకాల.. ఆరు దశాబ్దాల కెరీర్‌లో సుమారు ఎనిమిది వందల చిత్రాల్లో నటించారు. అయితే తన నటవారసులుగా కుమారులను ఇండస్ట్రీకి పరిచయం చేయలేదు. ఎన్టీఆర్ స్ఫూర్తితో కైకాల రాజకీయాల్లోకి కూడా వచ్చారు. 1996లో టీడీపీ తరపున మచిలీపట్నం ఎంపీగా గెలిచారు. తర్వాత మరోసారి పోటీచేసి ఓటమిపాలయ్యారు.

ప్రధాని మోదీ సంతాపం

కైకాల మృతిపట్ల ప్రధాని మోదీ సంతాపం ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం ట్వీట్ చేశారు. ''ప్రసిద్ధ సినీ దిగ్గజం కైకాల సత్యనారాయణ గారి మృతి పట్ల చింతిస్తున్నాను. విభిన్న పాత్రలతో, అద్భుత నటనా చాతుర్యంతో ప్రేక్షకులకు ఆయన చిరపరిచితులు. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి. ఓం శాంతి'' అని పేర్కొన్నారు. హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కైకాల సత్యనారాయణ మరణవార్త తెలిసిన తెలంగాణ సీఎం కేసీఆర్ ఫిలింనగర్‌లోని నివాసానికి వచ్చారు. పార్థివదేహం వద్ద నివాళులు అర్పించారు.

మూగబోయిన కౌతవరం

స్వగ్రామంలో విషాదఛాయలు

గుడ్లవల్లేరు: ప్రముఖ సినీనటుడు కైకాల సత్యనారాయణ మరణవార్తతో ఆయన స్వగ్రామం కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం కౌతవరంలో విషాదఛాయలు అలముకున్నాయి. కైకాలతో అనుబంధాన్ని గుర్తుచేసుకుని ఆయన స్నేహితులు, గ్రామస్తులు విచారం వ్యక్తంచేశారు. ఆయనతో తమ అనుబంధాన్ని గుర్తుచేసుకుని కంటతడి పెట్టారు. సినీనటుడిగా, రాజకీయ నాయకుడిగా ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా తరచూ తాను పుట్టి, పెరిగిన ఊరికి వచ్చేవారని, అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ సందడి చేసేవారని చిన్ననాటి స్నేహితులు కానూరి పూల రామకృష్ణారావు, బాడిగ ఫణిభూషణరావు, కానూరి రాజేంద్రప్రసాద్‌లు చెప్పారు. కౌతవరంలో తన తాత కంభంమెట్టు రామయ్య పేరిట ప్రభుత్వ ప్రసూతి కేంద్రం ఏర్పాటుకు కృషిచేశారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో సుమారు రూ.40లక్షల ప్రభుత్వ నిధులతో కొత్త ఆస్పత్రిని నిర్మించేలా చూశారు. కౌతవరం–చేవెంద్ర రోడ్డు నిర్మాణం కూడా ఆయన వల్లే సాధ్యమైందని గ్రామస్తులు తెలిపారు.



మిత్రులతో కైకాల (ఫైల్)

బ్యాంకులను మోసం చేసిన కంపెనీపై సీబీఐ కేసు

కార్పొరేట్ పవర్ లిమిటెడ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు

దొండపర్తి (విశాఖ దక్షిణ): ఇరవై బ్యాంకుల కన్సార్షియంను రూ.4,037.87 కోట్లకు మోసగించిన ఆరోపణలపై కోల్‌కతాకు చెందిన కార్పొరేట్ పవర్ లిమిటెడ్‌పై సీబీఐ కేసు నమోదు చేసింది. కంపెనీ ప్రమోటర్లు, డైరెక్టర్లు, ఇతరులు 12 మంది పేర్లను ఎఫ్ఐఆర్‌లో పొందుపర్చింది. నాగ్‌పూర్, ముంబై, రాంచీ, కోల్‌కతా, దుర్గాపూర్, ఘజియాబాద్, విశాఖపట్నం సహా 16 చోట్ల సోదాలు నిర్వహించి కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు సీబీఐ ఒక ప్రకటనలో తెలిపింది. 2009–2013 మధ్య కార్పొరేట్ పవర్ లిమిటెడ్ కంపెనీ 540 మెగావాట్ల బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని భావించింది. తప్పుడు పత్రాలు, నివేదికలతో ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని అధికంగా చూపడంతోపాటు బ్యాంకు నిధులను ఇతర అవసరాలకు, డమ్మీ కంపెనీల ఖాతాలకు మళ్లించినట్లు లీడ్ బ్యాంక్ అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిర్యాదు చేసింది. ప్రధాన రుణదాత అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2013 సెప్టెంబర్‌లో సంస్థ ఖాతాను నాన్–పెర్ఫార్మింగ్ అసెట్ (నిరర్థక ఆస్తి)గా ప్రకటించింది. అనంతరం ఇతర కన్సార్షియం సభ్యులు కూడా అదే నిర్ణయం తీసుకున్నారు. దీనిపై లోతైన విచారణ చేయగా రుణగ్రహీత కంపెనీ ఖాతాలు మోసపూరితమని 2019 అక్టోబర్‌లో బ్యాంకులు గుర్తించాయి. దీంతో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిర్యాదు మేరకు సీబీఐ కంపెనీ ప్రమోటర్లు/డైరెక్టర్లు మనోజ్ జైస్వాల్, అభిషేక్ జైస్వాల్, అభిజీత్ జైస్వాల్, రాజీవ్ కుమార్, బిషల్ జైస్వాల్, మున్నా కుమార్ జైస్వాల్, పి.ఎస్.కృష్ణన్, రాజీవ్ గోయల్, అరుణ్ కుమార్ శ్రీవాస్తవ, ఎస్.ఎన్ గైక్వాడ్, ప్రేమ్ ప్రకాష్ శర్మ, అరుణ్ గుప్తాలపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. విశాఖతో పాటు 16 ప్రాంతాల్లో కంపెనీ ప్రమోటర్లు, డైరెక్టర్ల ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు నిర్వహించి పలు రికార్డులు స్వాధీనం చేసుకున్నట్లు సీబీఐ పేర్కొంది.

● ప్రభుత్వ వైద్యకళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీలో భాగంగా శుక్రవారం 118 మందికి డీఎంఈ పోస్టింగ్ ఉత్తర్వులు ఇచ్చారు. ఎంపికైన అభ్యర్థుల జాబితాను గురువారం రాత్రి విడుదల చేసి శుక్రవారం కౌన్సెలింగ్ చేపట్టారు. 39 స్పెషాలిటీల్లో లేటరల్ ఎంట్రీలో ఎంపికైన 29 మంది, ప్రత్యక్ష పద్ధతిలో ఎంపికైన 89 మంది తమ స్థానాలను ఎంపిక చేసుకున్నారు.

అవి.. టీడీపీ ప్రపంచ తెలుగు మహాసభలు!

● అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు విమర్శ



సాక్షి, అమరావతి: ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు ముసుగులో రాజకీయాలు చేయాలనుకోవడం సరికాదని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు విమర్శించారు. శుక్రవారం సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. డబ్బులిచ్చిన వాళ్లనే మహాసభలకు ఆహ్వానించారన్నారు. వాస్తవంగా దానిని తెలుగు దేశం పార్టీ ప్రపంచ తెలుగు మహాసభలుగా పిలుచుకోవాలని ఎద్దేవా చేశారు. స్వభాషతోనే స్వాభిమానం పేరిట పరోక్షంగా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టిన ఇంగ్లిష్ మీడియం విద్యను వ్యతిరేకించడమే అజెండాగా కనిపిస్తోందన్నారు. ప్రభుత్వంపై ముసుగు వేసుకుని బురద జల్లడం కోసం రచయితలు, కళాకారులు, పండితులను సాధనాలుగా వాడుకుంటున్నారని తెలిపారు. తెలుగు భాషకు ఏదో జరిగిపోతుందని ముసుగు వేసుకున్న కొన్ని రాజకీయ పత్రికలు అభూతకల్పనలను సృష్టిస్తున్నాయన్నారు. టీడీపీ హయాంలో అధికార భాషా సంఘాన్ని అచేతన స్థితిలోకి నెట్టేసినపుడు వీరంతా ఎక్కడున్నారని ప్రశ్నించారు. దేశంలో హిందీ తర్వాత అత్యధికులు మాట్లాడే భాష తెలుగు అన్నారు. తెలుగు అజరామరమైనదని.. నాశనం లేని అజంత భాషగా అభివర్ణించారు. మహాసభలకు దేశ విదేశాల నుంచి రచయితలు, కవులు, సాహితీవేత్తలు మహాసభకు తరలి వస్తున్నట్లు చెబుతున్నప్పటికీ.. రాష్ట్రానికి చెందిన ప్రముఖులను ఆహ్వానించకపోవడం శోచనీయమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలుగు భాషాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని వివరించారు. తెలుగు అకాడమీని పునరుద్ధరించడంతో పాటు తెలుగు భాషా సంఘాన్ని పునఃనియమించారన్నారు. ఎంతో మంది సాహితీవేత్తల రచనలను రూ.లక్షలు వెచ్చించి ప్రభుత్వం కొనుగోలు చేస్తూ రచయితలను అన్ని విధాలుగా ఆదుకుంటోందని వివరించారు. విద్యార్థులు ద్విభాషా నైపుణ్యంతో ఉన్నప్పుడే ప్రపంచ వ్యాప్తంగా తెలుగు కీర్తి రెపరెపలాడుతుందన్నారు.

శరీరం అనే లోకంలో క్షరుడు, అక్షరుడు అనే ఇద్దరు పురుషులు ఉన్నారు.
క్షర పురుషున్ని జీవాత్మగానూ, అక్షర పురుషున్ని ఆత్మగానూ చెప్పారు.
ప్రతి శరీరంలోనూ జీవాత్మతోపాటు అక్షరుడైన ఆత్మ కూటస్థంగా ఉన్నాడు.
– హైందవ ధర్మం

సాక్షి

శనివారం, డిసెంబర్, 24

తీరు మారితేనే సామరస్యం

దౌత్యరంగంలో మాటలకూ, చేతలకూ కాస్తయినా పొంతన ఉండాలి. లేనట్టయితే దేశాల మధ్య పరస్పర విశ్వాసం అడుగంటుతుంది. అవి ఇరుగు పొరుగు దేశాలైనప్పుడూ, వాటిమధ్య తీర్చుకోవాల్సిన జటిల సమస్యలున్నప్పుడూ మరింత జాగ్రత్తగా మెలగాలి. మొదటినుంచీ చైనా ఆ విషయంలో ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తోంది. అదును చూసి దాడికి దిగటం, ఆ తర్వాత భారత్‌దే తప్పన్నట్టు మాట్లాడటం, ఏమీ ఎరగనట్టు చర్చలకు రావటం దానికి రివాజుగా మారింది. ఇంతక్రితమైనా, ఈ రెండేళ్లనుంచైనా ఇదే వరస. సరిహద్దు ఘర్షణలపై ఈ నెల 20న చర్చలు జరుగుతాయన్న అవగాహన చైనాకుంది. అయినా అంతకు రెండు వారాలముందు... అంటే 9వ తేదీన అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌లో గిల్లికజ్జాలకు దిగింది. దాని తీవ్రత గురించిన స్పష్టమైన సమాచారం విడుదల చేయకపోయినా 'ఈ ఉదంతంలో ఇరు పక్షాల సైనికుల్లోనూ కొందరు స్వల్పంగా గాయపడ్డా'రని మన రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. భారత్ సైనిక కమాండర్ చొరవ తీసుకుని చైనా కమాండర్‌తో చర్చలు జరపటంతో సామరస్యత నెలకొందని ఆ ప్రకటన సారాంశం. చైనాతో మనకున్న 4,057 కిలోమీటర్ల పొడవైన వాస్తవాధీన రేఖ ప్రస్తుతానికి సరిహద్దుగా ఉంది. రెండేళ్లుగా పశ్చిమ సెక్టార్ (లద్దాఖ్‌ను ఆనుకుని ఉన్న ప్రాంతం)లో తరచుగా చోటుచేసుకుంటున్న ఘర్షణలపై ఇంకా చర్చల ప్రక్రియ సాగుతోంది. మూడురోజులనాటి చర్చలు అందులో భాగమే. ఈ చర్చల ప్రక్రియ పర్యవసానంగా ప్యాంగాంగ్ సో ప్రాంతంలో నిరుడు ఫిబ్రవరిలో, గోగ్రా హాట్ స్ప్రింగ్స్‌లోని 17వ పెట్రోలింగ్ పాయింట్ నుంచి నిరుడు ఆగస్టులోనూ, అదే ప్రాంతంలోని 15వ పెట్రోలింగ్ పాయింట్ నుంచి నవంబర్ మొదట్లోనూ రెండు దేశాల సైన్యాలు వెనక్కు తగ్గాయి. ఆఖరికి 20 మంది భారత జవాన్లను బలి తీసుకున్న తవాంగ్ ఘటన తర్వాత ఆ ప్రాంతంలో కూడా నెమ్మదిగా సామరస్యం నెలకొంది. ఇలా పరిస్థితులు ఎంతో కొంత కుదుటపడుతున్నాయనుకుంటున్న దశలో తాజా చర్చలకు ముందే తూర్పు సెక్టార్‌లో చొరబాటుకు ప్రయత్నించటం చైనా కపటనీతికి నిదర్శనం.

చైనాతో కోర్ కమాండర్ల స్థాయిలో ఇంతవరకూ 16 విడతల చర్చలు జరిగాయి. ప్రతి సందర్భంలోనూ మన ప్రభుత్వం చర్చల తేదీని ముందుగానే ప్రకటించటం, ఆ చర్చలు పూర్తయ్యాక అందులోని ముఖ్యాంశాలను వివరిస్తూ ప్రకటన విడుదల చేయటం రివాజు. కానీ ఈసారి మాత్రం 17వ విడత చర్చల విషయంలో ఆ సంప్రదాయాన్ని పాటించలేదు. చర్చలు పూర్తయిన మూడు రోజుల తర్వాత మాత్రమే ప్రకటన వెలువడింది. కారణాలు ఊహించటం కష్టమేమీ కాదు. తవాంగ్‌లో జరిగిన తాజా ఘర్షణలపై పార్లమెంటు ఉభయ సభల్లోనూ అలజడి రేగటం, ప్రభుత్వం ప్రకటన చేయాలని విపక్షాలు డిమాండ్ చేయటం ప్రభుత్వాన్ని ఇరకాటంలోకి నెట్టింది. ఇలాంటి సమయంలో చర్చలంటే భావోద్వేగాలు మరింత పెరుగుతాయి. అంతమాత్రాన ఏం జరుగుతున్నదో దేశ ప్రజలకు వెంటవెంటనే తెలియజేయకపోవటం సరికాదని ప్రభుత్వం గుర్తించాలి. ఆ సంగతలా ఉంచి నిరంతర ఘర్షణ వాతావరణం ఏ దేశానికీ మంచిది కాదు. అయితే ఎల్లకాలమూ ఘర్షణ వాతావరణం ఉండటం సరికాదు. స్పష్టమైన సరిహద్దు లేనిచోట భారీగా సైన్యాలను మోహరించటం, ఎప్పుడో ఒకప్పుడు ఫలానా ప్రాంతం తమదేనంటూ కయ్యానికి దిగటం, ఘర్షణలు చోటుచేసుకోవటం పరిస్థితిని మరింత జటిలం చేస్తుంది. అది చివరకు యుద్ధంగా పరిణమించినా ఆశ్చర్యంలేదు. కనుక ఎంతటి క్లిష్ట సమస్యకైనా చర్చల ప్రక్రియ మాత్రమే పరిష్కార మార్గం. అదే సమయంలో స్నేహం నటిస్తూనే ద్రోహ చింతనతో మెలగుతున్న చైనా కపటనీతిని బయటపెట్టడం కూడా అవసరం. మన సైనిక దళాల ప్రధానాధికారి జనరల్ మనోజ్ పాండే గత నెలలో ఎల్‌ఏసీ గురించి చెబుతూ అక్కడ పరిస్థితి స్థిరంగానే ఉన్నా అనూహ్యంగా ఉన్నదని వ్యాఖ్యానించిన సంగతి గుర్తుంచుకోవాలి.

ఒకపక్క కొవిడ్‌తో చైనా అల్లకల్లోలంగా ఉంది. కఠినమైన ఆంక్షలకు నిరసనగా రోడ్లపైకి వచ్చిన జనమే ఇప్పుడు బయటకు రావటానికి హడలెత్తుతున్నారు. ఏం చేయాలో చైనా సర్కారుకు పాలుబోవటం లేదు. దాన్నుంచి జనం దృష్టి మళ్లించటానికి కూడా ఎల్‌ఏసీలో చైనా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడి ఉండొచ్చు. వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవటానికి ప్రయత్నిస్తూనే, వాటితో సంబంధం లేకుండా ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపరుచుకుందామని చైనా 80వ దశకంలో ముందుకొచ్చింది. అందువల్ల గత కొన్ని దశాబ్దాలుగా మనకన్నా ఎక్కువ లాభపడుతున్నది కూడా చైనాయే. కానీ అంతర్గతంగా అవసరం పడినప్పుడల్లా ఎల్‌ఏసీ వద్ద మంట పెట్టాలని చూస్తోంది. ఈ పోకడలు ఎంత త్వరగా విరమిస్తే చైనాకు అంత మంచిది. ఘర్షణలు ముదురుతున్న తీరు చూశాక మన దేశం ఎల్‌ఏసీలోని మూడు సెక్టార్లలోనూ చైనాతో సమానంగా మౌలిక సదుపాయాల మెరుగుకు చర్యలు తీసుకోవటం మొదలెట్టింది. నిర్ధారిత సరిహద్దు లేనిచోట ఇరు దేశాలూ సైన్యాలను మోహరిస్తే, ఏదో ఒక పక్షం కయ్యానికి దిగుతుంటే సహజంగానే పరిస్థితులు ప్రమాదకరంగా పరిణమిస్తాయి. కనుక విజ్ఞతతో మెలగటం అవసరమనీ, అంతర్గత విషయాల్లోనైనా, విదేశీ సంబంధాల్లోనైనా శాంతి సుస్థిరతలు ఏర్పడాలంటే కొన్ని విలువలనూ, నియమ నిబంధనలనూ పాటించటం ముఖ్యమనీ చైనా నాయకత్వం గ్రహించాలి.

భారత వ్యతిరేకతే రాజకీయ అస్త్రం

విశ్లేషణ



ప్రవీణ్ స్వామి

భారత్‌తో రెండుసార్లు యుద్ధం జరిగేందుకు ఓపికగా ఎదురుచూసిన, మిలిటరీ జనరళ్లతో కలిసి కుట్రలు పన్నిన జుల్ఫికర్ అలీ భుట్టో ఆ తరువాతి కాలంలో మన దాయాది పాకిస్థాన్ అధ్యక్షుడు అయ్యేందుకు మార్గం సుగమం చేసుకున్నారు. ఇప్పుడు 51 ఏళ్ల తరువాత ఆ దేశ విదేశీ వ్యవహారాల మంత్రి, జుల్ఫికర్ అలీ భుట్టో మనుమడు బిలావల్ భుట్టో జర్దారీ కూడా అచ్చం అలాంటి కుట్రలే పన్నుతున్నట్లుగా కనిపిస్తోంది. భారత ప్రధానిని 'గుజరాత్ కసాయి'గా బిలావల్ విమర్శించినప్పటికీ అది సొంతింటి శక్తులపై ఎక్కుపెట్టిన అస్త్రంగానే చూడాలి.

మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ పార్టీ అయిన పాకిస్తాన్ ముస్లిం లీగ్ పార్టీ, భుట్టో–జర్దారీల పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ రెండూ కలిసి పాకిస్తాన్‌ను నడిపిస్తున్న విషయం తెలిసిందే. అంతేకాదు... ఈ రెండు పార్టీలూ భారత ప్రధాని నరేంద్ర మోదీతో తగిన సంబంధాలు ఏర్పరచుకున్నాయి. కార్గిల్ యుద్ధంతో చెలరేగిన ఘర్షణపూర్వక వాతావరణాన్ని కొద్దిగానైనా తేలికపరిచేందుకు ఈ సంబంధాలు ఉపయోగపడతాయని ఆ రెండు పార్టీలూ భావిస్తూండవచ్చు. నరేంద్ర మోదీ బహూకరించిన తల పాగాతో నవాజ్ షరీఫ్ తన కుటుంబ వివాహంలో కనబడటం ప్రాచుర్యం పొందిన అంశమే.

పాకిస్తాన్ కొత్త ఆర్మీ చీఫ్ సయ్యద్ ఆసీమ్ మునీర్ ఈ మధ్యే పదవీచ్యుతుడైన ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ పట్ల సానుకూలత కలిగినవాడని అటు అక్కడి కిందిస్థాయి అధికారులతోపాటు భారతీయ నిఘా వర్గాలూ భావిస్తున్నాయి. ఈ విషయాన్ని మునీర్ స్వయంగా ఖండించినప్పటికీ ఇమ్రాన్‌కు సంబంధించిన సెక్స్ టేపులు సామాజిక మాధ్యమాల్లో విడుదల కావడం ఒక సందేశమనే అర్థం చేసుకోవాలి. అంతేకాకుండా, షాబాజ్ షరీఫ్ నేతృత్వంలోని ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి కూలిపోయే స్థితిలో ఉందనీ తెలుసు. షాబాజ్‌ను తప్పించడం సైనిక జనరళ్లకు పెద్ద సమస్య కాకపోవచ్చు. కాకపోతే ఆయన స్థానంలో నవాజ్, ఆయన కుమార్తె మరియం పాక్ రాజకీయాల్లో ప్రధాన భూమిక వహించే ప్రమాదం ఉంటుంది.

భారత్‌తో సంబంధాలు, భద్రత విషయాల్లో సైన్యంతో తగవు పెట్టుకున్నందుకే నవాజ్ పదవి పోయిందన్నది బహిరంగ రహస్యం. అలాగే మాజీ ఆర్మీ చీఫ్ పర్వేజ్ ముషారఫ్‌ను జైలుకు పంపించేందుకు నవాజ్ చేసిన ప్రయత్నాలను కూడా సైన్యం అంత సులువుగా క్షమించలేకపోతోంది. వీటన్నింటి సారాంశం ఒక్కటే... పాకిస్తాన్‌లో అధికారం తమ చెప్పుచేతుల్లో ఉండే వ్యక్తికి అందాలి. ఈ అవకాశాన్ని వాడుకునే లక్ష్యంతోనే బిలావల్ భుట్టో తన తాత జుల్ఫికర్ అలీ భుట్టో ఆడినట్లుగానే జాతీయవాదాన్ని తలకెత్తుకుంటున్నారు. తద్వారా సైన్యానికి దగ్గరవ్వాలని ప్రయత్నిస్తున్నారు.

వెయ్యేళ్ల యుద్ధం?

1965 భారత్ – పాకిస్తాన్ యుద్ధంలో భారత సేనలు లాహోర్‌కు కిలోమీటర్ల దూరంలో ఉండగా, జుల్ఫికర్ అలీ భుట్టో ఐరాస భద్రతా సమితిలో ఓ భారీ ప్రసంగం చేశారు. ''భారత్‌తో వెయ్యేళ్ల యుద్ధం చేస్తాం'' అని పాక్ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రిగా ప్రకటించారు. ఈ ప్రసంగం పాక్ ప్రజలను ఉత్తేజపరిచింది. పాక్ అప్పటికే ఓడిపోయిందనీ, భవిష్యత్తు గెలుపు కలనే మంత్రి రేడియో రూపంలో అందిస్తున్నారనీ పాపం ప్రజలకు తెలియరాలేదు.

అయితే ప్రధానిగా జుల్ఫికర్ అలీ భుట్టో కొత్త అవతారం ఎత్తాల్సి వచ్చింది. ప్రజాస్వామ్య వాదిగా మారినట్లు కనిపించడం ద్వారా ఆయన 1965, 1971 యుద్ధాల ఓటమిని ప్రజలు మరచిపోయేలా చేయగలిగారు.



జుల్ఫికర్ అలీ భుట్టో   బిలావల్ భుట్టో జర్దారీ

పాకిస్తాన్ ప్రజాస్వామ్య దేశంగా మారేందుకు ఉన్న అవకాశం కాస్తా 1958 నాటి మిలిటరీ కుట్రతో తుడిచిపెట్టుకుపోయింది. దీని వెనుక కూడా జుల్ఫికర్ హస్తముందని అంచనా. హుసేన్ సుహ్రావర్దీ (1956 – 57 ప్రధానమంత్రి) లాంటి తూర్పు పాకిస్తాన్ నేతలు ప్రజల భవిష్యత్తుతో ఆటలాడుకున్నారని జుల్ఫికర్ అప్పట్లో వాదించారు. రాజకీయ గందరగోళ పరిస్థితుల్లోనే విప్లవం పుట్టుకొచ్చిందనీ, అన్నింటినీ చక్కదిద్దాల్సి వచ్చిందనీ మిలిటరీ కుట్రను సమర్థించుకున్నారు.

1965లో కశ్మీర్ విషయంలో భారత్‌తో యుద్ధానికి జనరల్ అయూబ్‌ను రెచ్చగొట్టింది కూడా జుల్ఫికరే. కోవర్టు దళాల ద్వారా భారత్‌పై దాడి చేస్తే అది సంప్రదాయ పద్ధతుల్లో తిప్పికొట్టలేదని జనరల్ అయూబ్‌కు నూరిపోశారు. ''అస్సాంలోని నాగాలు, లుషియాలను, పంజాబ్‌లోని సిక్కులనూ రెచ్చగొట్టి యుద్ధానికి దిగాలి'' అని కూడా జుల్ఫికర్ చెప్పుకున్నారు. ఇది కాస్తా అయూబ్‌పై ప్రభావం చూపింది. అయితే యుద్ధంలో ఈ అంచనాలన్నీ తారుమారవడంతో జుల్ఫికర్ దీనివెనుక అమెరికా హస్తముందన్న కొత్త రాగం అందుకున్నారు. ఆ తరువాత 1966 ప్రాంతంలో జుల్ఫికర్ కుట్రలు బట్టబయలయ్యాయి. ఉద్యోగమూ పోయింది. జైల్లో బంధింపబడ్డారు. అయితే జైల్లో అష్టకష్టాలు పడ్డానని చెప్పుకోవడం జుల్ఫికర్‌ను ప్రజల దృష్టిలో హీరోను చేసింది.

తూర్పు పాకిస్తాన్ సంక్షోభం

మిలిటరీ ప్రభుత్వపు రీతులతో విసుగు చెందిన పాక్ ప్రజలు జుల్ఫికర్ రూపంలో ఓ హీరోను చూసుకున్నారు. అందుకే 1970లో జుల్ఫికర్ మావో టోపీ, గ్రీన్ జాకెట్‌తో ఎన్నికల్లో పోటీ చేశారు. ఇస్లాం, సోషలిజం రెండింటినీ కలగలిపి పాకిస్తాన్‌ను రక్షిస్తామని ప్రచారం చేశారు. ముల్లాలను సంతృప్తి పరిచేందుకుగానూ ఇస్లాం కోసం 'జిహాద్'కు దిగుతామనీ, పాకిస్తాన్‌లో మాత్రమే కాకుండా... ప్రపంచ అంతటా ఇది సాగుతుందనీ నమ్మబలికారు. ''భారత్‌లో ముస్లింల రక్తం చిందుతూంటే చేతులు కట్టుకుని ఉండం'' అని ప్రకటించారు.

ఫీల్డ్ మార్షల్ అయూబ్ స్థానంలో అప్పటికి ఏడాది క్రితమే జనరల్ యాహ్యాఖాన్ అత్యున్నత పదవిలోకి చేరారు. జనరల్ యాహ్యాఖాన్ కూడా ''దేశం మళ్లీ ప్రజాస్వామ్యం పట్టాలెక్కడం చూడాలని కుతూహలంగా ఉంది'' అని వ్యాఖ్యానించారు. అయితే, తూర్పు పాకిస్తాన్‌లో జనాభా ఎక్కువ. అక్కడ ఎన్నికల్లో విజయం సాధించడం అధికారాన్ని మరింత దగ్గర చేస్తుంది. 1970లో షేక్ ముజిబుర్ రెహమాన్ పార్టీ అవామీ లీగ్ ఏకంగా 160 సీట్లు సాధించగా, జుల్ఫికర్ పార్టీ 81 స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. కానీ అధికారం కోల్పోయేందుకు జుల్ఫికర్ ఏమాత్రం అంగీకరించలేదు. సమాఖ్య తరహా ప్రభుత్వం ఏర్పాటు చేసుకుందామని ప్రతిపాదించారు. తద్వారా తాను పశ్చిమ పాకిస్తాన్ ప్రధానిగా కొనసాగవచ్చునని ఆశించారు. జనరల్ యాహ్యాఖాన్ ఈ వాదనను వ్యతిరేకించారు. జుల్ఫికర్ ప్రతిపాదనను అంగీకరిస్తే తూర్పు, పశ్చిమ పాకిస్తాన్‌లకు అధికార పంపిణీ చేయాల్సి ఉంటుందని భావించారు. ముజీబ్‌కు అధికారాన్ని నిరాకరించడం ద్వారా జుల్ఫికర్ జనరల్ యాహ్యాఖాన్ ఆందోళనను నిజం చేశారు.

తూర్పు పాకిస్తాన్‌లో అల్లర్లు చెలరేగడం, భారత్‌తో యుద్ధం జరిగే అవకాశాలు పెరగడంతో ముజీబ్ వ్యతిరేకి నూరుల్ అమీన్‌కు పగ్గాలు అప్పగించి, జుల్ఫికర్‌ను డిప్యూటీ ప్రధానిని చేశారు. పదమూడు రోజుల కాలానికి జుల్ఫికర్ మిలిటరీ ప్రభుత్వం నేతృత్వంలో మళ్లీ అధికారం చేపట్టారు. ఈ ముచ్చట ఎక్కువ కాలం నిలవకపోగా పాకిస్తాన్ రెండుగా చీలిపోయేందుకు కారణమైంది. ఇప్పుడు కూడా జుల్ఫికర్ తనను తాను రక్షకుడిగా చెప్పుకునే ప్రయత్నం చేశారు. 'హిమాలయాల కంటే పొడవైన వాణ్ణి నేను', 'నాకొంచెం సమయం ఇవ్వండి' అంటూ పాకిస్తాన్ ప్రజలతో గొప్పలుపోయారు. యుద్ధంలో ఓటమికి జనరల్ యాహ్యా ఖాన్ కారణమనీ, అతడి తాగుడు, తిరుగుబోతుతనం వల్లే భారత్‌తో ఓడామనీ ప్రచారంలో పెట్టారు. ఢాకా న్యాయవాది హుస్నా షేఖ్‌తో తన సొంత వ్యవహారాన్ని మాత్రం కప్పిపుచ్చారు. నెహ్రూ సోదరి విజయ లక్ష్మీ పండిట్ కుమార్తె రీటా దార్ పట్ల జుల్ఫికర్ చేసిన, ప్రజాబాహుళ్యంలోకి ఎక్కువగా రాని అసభ్య వ్యాఖ్యలను స్టాన్లీ వోల్‌పెర్ట్ గ్రంథస్తం చేశారు.

జుల్ఫికర్ అలీ భుట్టో పిచ్చి చేష్టలు చాలానే ఉన్నాయి. జనరల్ జియా ఉల్ హక్‌ను విదేశీ అతిథుల ముందు 'నా కోతి' అని వ్యాఖ్యానించి హేళన చేయడం వాటిల్లో ఒకటి. వీటి ఫలితమే ఆర్థికంగా దేశం చితికిపోయిన సందర్భంలో ఆ 'కోతి' కాస్తా జుల్ఫికర్‌ను ఉరికొయ్యలకు వేలాడదీసేలా చేసింది. తన తాత మాదిరిగానే ఇప్పుడు బిలావల్ కూడా జాతీయవాదం, మిలిటరీ జనరళ్ల కృపా కటాక్షాల ఆధారంగా రాజకీయంగా పైమెట్టుకు ఎదగాలని ప్రయత్నిస్తున్నారు. ఈ వ్యూహం వల్ల ఒరిగే ఒక ఫలితం ఏమిటంటే, పాకిస్తాన్ రాజకీయ యవనికపై మిలటరీ పట్టు మరింత బిగుసుకోవడం!

వ్యాసకర్త సీనియర్ జర్నలిస్ట్
('ద ప్రింట్' సౌజన్యంతో)

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

మనం దాటివచ్చాం



చైనాలో అత్యధికులకు రెండు డోసుల టీకాలు వేశారు. అయితే సహజ సంక్రమణ స్థాయిలు చాలా తక్కువున్న సమయంలో చైనా గేట్లు తెరిచింది. కాబట్టి ప్రపంచం ఇదివరకే అనుభవించినదాన్ని బహుశా రానున్న కొన్ని వారాల్లో చైనా ఎదుర్కోనుంది.
– గగన్‌దీప్ కాంగ్, ఎపిడెమియాలజిస్ట్

స్వేచ్ఛ కావాలి



మూడు సంవత్సరాల 8 నెలలు. లేదా 1,352 రోజులు. ఇదీ నా భర్త జూలియన్ అసాంజ్ – బెల్‌మార్ష్ (లండన్) అత్యున్నత భద్రతా కారాగారంలో విచారణలేని ఖైదీగా (ఎడ్మినిస్ట్రేటివ్ డిటెన్షన్) ఉంటున్న కాలం. ఈ రాజకీయ పీడన ముగిసిపోవాలి. ఆయన్ని ఇంటికి రానివ్వాలి. ప్రచురణ నేరం కాదు.
– స్టెల్లా అసాంజ్, న్యాయవాది

అమెరికా ఆట



నేను ఉక్రెయిన్‌ను సమర్థించను, అలాగని పుతిన్‌కూ అభిమానిని కాను. కానీ రష్యా మీద చేస్తున్న ప్రచ్ఛన్న యుద్ధానికి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని తమ ప్రతినిధిగా వాడుకుంటున్నారు అమెరికా అధ్యక్షుడు. ఆ పరిణామాలను యూరప్ అనుభవిస్తోంది. రష్యా, ఉక్రెయిన్ లక్ష మంది జీవితాలను కోల్పోయాయి. జో బైడెన్ మాత్రం నవ్వుతున్నారు.
– ఫ్రాన్షా గోదియేర్, జర్నలిస్ట్

భయం లేదు



అన్ని వార్తలూ కోవిడ్ బీఎఫ్.7 రకం గురించే. ఇది బీఏ.5.2.1.7కు సంక్షిప్త రూపం. ఒమిక్రాన్ బీఏ.5 ఉప వంశానికి చెందుతుంది. ఇదేమీ కొత్త రకం కాదు. దీన్ని ఆగస్టులోనే యూఎస్, యూరప్‌లో గుర్తించారు. కాబట్టి దీని గురించి ఆందోళన చెందాల్సిన కారణమేమీ లేదు.
– విజయానంద్, కోవిడ్ డేటా ఎనలిస్ట్

తేడా ఉంటుంది



మరోసారి సున్నితంగా గుర్తుచేస్తున్నా: ప్రియమైన పాకిస్తానీయులారా, మీరు అరబ్బులు కాదు. (మతం, సంస్కృతి వేర్వేరు అన్న అర్థంలో.)
– సాదియా అహ్మద్, రచయిత్రి

కళింగసీమలో స్వర్ణోత్సవ 'వికాసం'

తెలుగునేలకు వెలుపల ఒడిశా రాష్ట్రంలోని బరంపురంలో ఆవిర్భవించిన తెలుగు సాహితీసంస్థ 'వికాసం' స్వర్ణోత్సవాలు జరుపుకొంటోంది. ఈ సంస్థ పూర్తిపేరు 'వికాసాంధ్ర సాహితీ సాంస్కృతిక సంవేదిక'. ప్రముఖ రచయిత అవసరాల రామకృష్ణారావు అధ్యక్షతన 1970 నవంబర్ 14న 'వికాసం' ఆవిర్భవించింది. అవసరాల అధ్యక్షునిగా ఉన్నకాలంలోనే 'మనం మనం బరంపురం' కథా సంకలనాన్ని 'వికాసం' వెలువరించింది. అవసరాల విశాఖకు తరలిపోయాక, రష్యా నుంచి స్వస్థలమైన బరంపురం తిరిగి వచ్చేసిన డాక్టర్ ఉప్పల లక్ష్మణరావు అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. 'వికాసం'లో ఉన్నకాలంలోనే ఆయన 'అతడు–ఆమె' నవలను పూర్తిచేశారు. ఉప్పల లక్ష్మణరావు సారథ్యంలో 'వికాసం' ఆదర్శప్రాయమైన సాహితీ సంస్థగా రూపుదిద్దుకుంది. 'వికాసం' మలిప్రచురణ 'ఉండండుండండి' కవితా సంపుటి పురిపండా అప్పలస్వామి సంపాదకత్వంలో వెలువడింది. బి.ఎల్.ఎన్.స్వామి, తాతిరాజు వెంకటేశ్వర్లు, సేతుపతి ఆదినారాయణ, మండపాక కామేశ్వరరావు, గరికిపాటి దేవదాసు, మురళీమోహన్, దేవరాజు రవి, వై.ఎస్.జగదీశ్, బచ్చు దేవి సుబ్రదామణి, పోతాప్రగడ ఉమాదేవి, సుశీల తదితరులు తొలితరం సభ్యులు.



'వికాసం' సభ్యులు విజయచంద్ర, దేవరకొండ సహదేవరావు, రమేష్‌రాజు తదితరులు కొంతకాలం 'స్పృహ' సాహితీ పత్రికను నడిపారు. శ్రీశ్రీ ఆవిష్కరించిన ఈ పత్రిక రెండున్నరేళ్లపాటు కళింగాంధ్ర రచయితలకు వేదికగా నిలిచింది. కాళోజీ, శివారెడ్డి, నందిని సిధారెడ్డి, వంగపండు ప్రసాద్ తదితర కవి ప్రముఖులు 'స్పృహ' కార్యాలయాన్ని సందర్శించిన వారిలో ఉన్నారు. ఐదు దశాబ్దాల సుదీర్ఘ ప్రయాణంలో 'వికాసం' అనేక సాహితీ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించింది. ఎందరో సాహితీ ప్రముఖులను బరంపురానికి ఆహ్వానించింది. 'వికాసం' వారం వారం సాహితీ సమావేశాలతో పాటు 'నెలనెలా వెన్నెల' క్రమం తప్పకుండా నిర్వహించేది. ఇందులో ఎందరో స్థానిక ఔత్సాహిక కవులు, రచయితలు పాల్గొని స్వీయరచనలను వినిపించేవారు. ప్రస్తుతం ప్రతినెలా కార్యక్రమాలు నిర్వహించే పరిస్థితులు లేకున్నా, సాధ్యమైనంత విరివిగానే తన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. బరంపురంలోని ఆంధ్ర భాషాభివర్ధనీ సమాజం, ఆంధ్ర సంస్కృతీ సమితి తదితర సంస్థలతో కలసి మెలసి పనిచేస్తోంది. ఒడిశాలో తెలుగు చదువులు పూర్తిగా కనుమరుగవుతున్న పరిస్థితుల్లోనూ 'వికాసం' యాభయ్యేళ్లుగా తన ఉనికిని నిలుపుకొంటూ రావడం విశేషం.

'వికాసం' స్వర్ణోత్సవాలు డాక్టర్ దేవరకొండ సహదేవరావు అధ్యక్షతన డిసెంబర్ 24, 25 తేదీల్లో బరంపురం ఆంధ్రభాషాభివర్ధనీ సమాజం ప్రకాశం హాలులో జరగనున్నాయి. శివారెడ్డి, వాసిరెడ్డి నవీన్, భూసురపల్లి వెంకటేశ్వర్లు, జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు, అట్టాడ అప్పల నాయుడు, ఒడియా సాహితీవేత్తలు బంగాళి నందా, గౌరహరి దాస్ పాల్గొననున్నారు. ఇందులో కెవీవీఎస్ మూర్తి అనువదించిన 'గౌరహరిదాస్ కథలు', రొక్కం కామేశ్వరరావు 'ముఖారి' కవితా సంపుటితో పాటు, అంతర్యుగం (తమిళ అనువాదం), అంతర్ముఖ్ (హిందీ అనువాదం), 'జ్ఞానామృత్' (హిందీ అనువాదం), ఇన్నర్ విజన్ (ఇంగ్లిష్ అనువాదం), పి. ఉమాదేవి 'ఉమాదేవి సాహితీ సుమాలు', విజయచంద్ర కవితల ఇంగ్లిష్ అనువాదం 'విండ్స్ ఆర్ అలైవ్', వరదా నరసింహా రావు 'కన్యాశుల్కం నాటకం: స్త్రీల స్థితిగతులు', 'మనం మనం బరంపురం' రెండో ప్రచురణ, పన్యాల జగన్నాథ దాసు తొలి కవితా సంపుటి 'ఏడో రుతువు కోసం' విడుదల కానున్నాయి.

– పన్యాల జగన్నాథ దాసు, సీనియర్ జర్నలిస్ట్

కొంపలు ముంచే కొత్త దుక్నాలు

అట్లుంటది



తెలిదేవర భానుమూర్తి

తెలంగానకు బోక శానొద్దులైంది. ఒక్కపారి గా రాష్ట్రంకు బోయొస్తె బాగుంటదని నారదుడు అనుకుండు. తిట్టేటి నోరు, తిరిగేటి కాలు ఊకుండయి. నారదుడు తంబూర దీస్కుండు. ఒకపారి టింగ్ టింగ్ మన్నడు. చిర్తలు గొట్టుకుంట నారాయన, నారాయన అనుకుంట మొగులు మీది కెల్లి ఎల్లిండు. పట్నం దిక్కు గాయిన రాబట్టిండు. నడ్మల నర్కం దిక్కు బోతున్న యముని దున్నపోతు ఎదురైంది. ''యాడికి బోతున్నవ్ నారదా'' అని అడిగింది.

''తెలంగాణల ఏమైతున్నదో ఎర్క జేస్కునే తందుక్కు బోతున్న. నా సంగతి కేంగని నువ్వు పట్నం ఎందుకు బోయినవు'' అని నారదుడు అడిగిండు.

''మా దున్నపోతుల సంగం ఎలచ్చన్లు ఉంటె ఒక్క తీర్గ రమ్మని నన్ను బిలిస్తె బోయుంటి.''

''మీ సంగం ఎలచ్చన్లు ఎట్లయినయి?''

''సూద్దామని బోయిన నన్ను సుట్ట కుదురును జేసినయి. దున్నపోతుల సంగం ప్రెసిడెంటును జేసినయి.''

''నర్క లోకం దున్నపోతును ప్రెసిడెంట్ నెట్ల జేస్తరని తెలంగాన దున్నపోతులు లొల్లి బెట్టలేదా?''

''లొల్లి బెట్టితందుక్కు మా దున్నపోతులేమన్న కాంగ్రెస్ పార్టీయా?''

''కాంగ్రెస్, బీఆర్ఎస్ అసువంటి రాజకీయ పార్టీల గాలి దాక్తె దున్నపోతులల్ల గుడ్క రాజకీయాలు షురువైతయేమో!'' అని నారదుడు అన్నడు.

''నువ్వు తక్వోనివి గావు నారదా! మా దాంట్ల రాజకీయాలు షురువైతె మేము మేము కొట్లాడుకుంటుంటె సూసి మురుద్దామనుకుంటున్నవు. గీ నడ్మ కాంగ్రెస్, బీఆర్ఎస్ కొత్త దుక్నాలు దెర్సినయి. ఇంతకుముందు తెలంగానల టీఆర్ఎస్ అనేటి కిరాన దుక్నముండేది. గా దుక్నంను హోల్‌సేల్ దుక్నం జేసి డిల్లిల దెర్సింద్రు. బీఆర్ఎస్ అని పేరు బెట్టింద్రు. దుక్నంల కేసీఆర్ గూసుండు. వాస్తు జూసి మంచి మూర్తంల దుక్నం దెర్వబట్కి గిరాకి మంచి గైతదని గాయిన అనుకుండు. గని గాయిన ఒకటనుకుంటె ఒకటైంది. కుమార స్వామి, అఖిలేశ్ యాదవ్‌లే దుక్నం కాడ్కి వొచ్చింద్రు. గల్లది ఉద్దెర బ్యారమే. గాల్లు దప్పిడ్సి డిల్లిల ఎవ్వలు గా దుక్నం గురించి ముచ్చట బెట్టలే.''

''కాంగ్రెస్ దుక్నాల సంగతేంది?'' అని నారదుడు అడిగిండు.

''గిప్పుడున్న అంగడిల ఒకల్లను జూసి ఒకల్లు ఓరుస్త లేరు. కండ్లల్ల మన్ను బోసుకుంటున్నరు. భారత్ జోడో యాత్ర జేస్కుంట ప్రేమ దుక్నాలు దెరుస్తున్న. గీ దుక్నాలు కడ్మ దుక్నాల సుంటియి గాదు. గిన్ని ఎవ్విటిని అమ్మయి, కొనయి. అందర్కి ప్రేమను పంచిస్తయి. బువ్వబెడ్తె అర్గిపోతది. బటలిస్తె చిన్గిపోతయి. గని నా ప్రేమ అర్గేది గాదు అని రాహుల్ గాంధి అన్నడు.''



''ఇంతకు గాయిన ప్రేమ నెట్ల పంచుతున్నడు?''

''కాంగ్రెసోల్లు గండ్లబడ్తె గాలియెంబడి ముద్దులిస్తున్నడు. చిన్న పోరనికి చెప్పులేస్తున్నడు. బుడ్డ పోరగాన్ని ఎత్తుకోని ముక్కు చీమిడి దీస్తున్నడు. కాలేజి పోరగాల్లకు సేకెండిస్తున్నడు. ఛాయ్ దాక్కుంట ముసలోల్ల మంచి చెడ్డ లర్సుకుంటున్నడు. రాహుల్ గాంధి భారత్ జోడో అన్కుంట పాదయాత్ర జేస్తుంటే పార్టీ తోడో అన్కుంట తెలంగానల కాంగ్రెస్ లీడర్లు కొట్లాడుకుంటున్నరు'' అని దున్నపోతు అన్నది.

''ఎందుకు కొట్లాడుకుంటున్నరు?'' అని నారదుడు అడిగిండు.

''రేవంత్ రెడ్డి టీపీసీసీ ప్రెసిడెంట్ అయినకాడికెల్లి తెలంగాన సీనియర్ కాంగ్రెస్ లీడర్లు లోపట లోపట మండుతున్నరు. మునుగోడుల కాంగ్రెస్ ఓడిపోంగనే గాయిన మీద్కి లేసింద్రు. టీపీసీసీ కమిటీలు ఎయ్యంగనే రేవంత్‌ను తిట్టుకుంట గాల్లు శిగమూగ బట్టింద్రు. భట్టి విక్రమార్క ఇంట్ల కాంగ్రెస్ ఎంపి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మధుయాష్కి, దామోదర్ రాజ నర్సింహ, జగ్గారెడ్డి, కోదండరెడ్డి, ప్రేంసాగర్ రావు అసువంటి కాంగ్రెస్ సీనియర్ లీడర్లు మీటింగ్ బెట్టింద్రు. టీడీపీకెల్లి కాంగ్రెస్లకొచ్చిన రేవంత్ రెడ్డి టీపీసీసీ కమిటీలల్ల టీడీపీలకెల్లి వొచ్చినోల్లకే మోక ఇచ్చిండు. ముంగటి సందికాంగ్రెస్ల ఉన్నోల్లను పక్కకు బెట్టిండు. సేవ్ కాంగ్రెస్ అన్కుంట గాల్లు లొల్లిబెట్టబట్టింద్రు. 'హాత్ సే హాత్' ప్రోగ్రాంకు దుమ్మాగొట్టింద్రు. ఇగ దాంతోని టీపీసీసీ కుర్సిలకు సీతక్కనే గాకుంట పన్నెండుమంది కాంగ్రెస్ లీడర్లు రాజినామ జేసింద్రు. కొట్లాడుకుంటున్న కాంగ్రెస్ లీడర్లల్ల కొంతమందిని గుంజి గాల్ల చేతులల్ల తామర పువ్వులు బెట్టితందుక్కు బీజేపీ రడీగున్నది.''

''బీఆర్ఎస్ దుక్నం సంగతేంది?''

''డిల్లిల బీఆర్ఎస్ హోల్‌సేల్ దుక్నం బెట్టినంక కేసీఆర్ పట్నమొచ్చిండు. రొండు మూడు దినాలైనంక పంజాబ్ సీఎం భగవంత్ మాన్ గాయినను గల్సిండు. ఆంధ్రప్రదేస్, పంజాబ్, హర్యానా, మహారాష్ట్ర, ఒడిసా, కర్నాటక రాష్ట్రాలల్ల బీఆర్ఎస్ దుక్నాలు దెరుస్తమని కేసీఆర్ జెప్పిండు. ఆ దుక్నాల ముంగట 'అబ్ కీ బార్ కిసాన్ సర్కార్' అని రాసిన బోర్డులు బెడ్తమని అన్నడు. మల్ల గలుస్త'' అన్కుంట దున్నపోతు నర్కం దిక్కుబోయింది.

నారాయన, నారాయన అన్కుంట నారదుడు వైకుంటం బోయిండు.

వ్యాసకర్త సీనియర్ జర్నలిస్ట్ | 99591 50491

రక్షణోదయం క్రిస్మస్

యేసు అంటే రక్షణ. యేసు జననమే రక్షణోదయం. అదే క్రిస్మస్. రక్షణకు పుట్టిన రోజు. ఆ రక్షణా కార్యానికి దేవునిచే నియుక్తుడై, అభిషిక్తుడైన ఆ క్రీస్తును ఆరాధించడమే క్రిస్మస్. లోకాన్ని బాధించి వేధించే చీకటి కుట్రల సమస్యల నుండీ, మానసిక సమస్యల నుండీ తప్పించి శాంతిని ప్రసాదించేదే ఈ క్రిస్మస్! మానవుల్ని రక్షించడం కోసం నియమితుడైన క్రీస్తును ఆస్వాదించడం, ఆ రక్షణలో ఆనందించడం, అందుమమేకం కావడం, అదే ఆరాధించడం అంటే!

ఇంతకూ ఆ రక్షణలో ఏముంది? ఆ రక్షణలో వెలుగుంది. పెడ దారిన పడనీయకుండా నడిపే ఆ వెలుగు, ఒక మంచి మార్గం చూపిస్తుంది. ఎక్కడో కొండల్లో, కోనల్లో లోయల్లో గొర్రెల కాపరుల్ని అర్ధరాత్రి తోక చుక్క రూపంలో నడిపించింది, బెత్లెహేం పురానికి చేర్చింది. పశుల శాలలో శిశువు రూపాన ఉన్న చిన్ని దేవుడ్ని చూపించింది. ఆ మహాప్రకాశాన్ని ఆరాధించేట్టు చేసింది.

క్రిస్మస్ అంటే వెలుగును ఆరాధించడం. దేవ శబ్దానికి కాంతి అనీ, కాంతితో పాటు అన్నీ ఇచ్చువాడనేది మన భారతీయ ఆధ్యాత్మిక తాత్త్విక నైఘంటికార్థం. ఆ యేసు రక్షణ కాంతితో పాటు ఇంకేమేమి ఇస్తున్నట్టు?

లోకం నేడు కల్ల బొల్లి మాటల గారడీల్లో చిక్కుకుపోయింది. కుట్రలకు మోసాలకూ లోనైంది. మూఢ ఆచారాలకు, సాంఘిక దురాచారాలకు బానిసయైపోయింది. వీటినుండి రక్షింప బడడానికై అసలైన సిసలైన సత్య కాంతి అవసరం. అది ఈ బాల దేవుని దగ్గర వాక్య రూపేణా పుష్కలంగా లభిస్తుంది. మన శ్శాంతి దొరుకుతుంది. అందుకే దాన్ని అందుకోవాలనే అందరూ ఆరాధించారు.

లోకాన్ని ఎంతగానో ప్రేమించిన దేవాది దేవుడు తన ఏకైక ప్రియ కుమారుడ్ని తన ప్రేమ చిహ్నంగా భూమండలానికి పంపించాడు. ప్రాణానికి ప్రాణమైన ఆ తీపిప్రాణం మన మానవ కోటి రక్షణార్థంగా బలైపోయింది. ఆ ప్రభుని ప్రేమనూ, త్యాగాలనూ తమలోకి ఆహ్వానించుకోవడం, ఆయన చూపిన ప్రేమను సాటి వ్యక్తులక్కూడా అందించడమే క్రిస్మస్!

– డా॥ దేవదాసు బెర్నార్డ్ రాజు
(రేపు క్రిస్మస్ సందర్భంగా)

గ్రహం అనుగ్రహం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు, పుష్య మాసం, **తిథి:** శు.పాడ్యమి ప.2.11 వరకు, తదుపరి విదియ, **నక్షత్రం:** పూర్వాషాఢ రా.1.23 వరకు, తదుపరి ఉత్తరాషాఢ, **వర్జ్యం:** ప.11.56 నుండి 1.26 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.6.32 నుండి 7.59 వరకు, **అమృతఘడియలు:** రా.8.53 నుండి 10.23 వరకు; **రాహుకాలం :** ఉ.9.00 నుండి 10.30 వరకు, **యమగండం :** ప.1.30 నుండి 3.00 వరకు ; **సూర్యోదయం** 6.31 ; **సూర్యాస్తమయం** 5.28.

మన టీకాలు శక్తిమంతం

పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకుడు డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి

- ఇతర దేశాల వ్యాక్సిన్లతో పోలిస్తే మనవి చాలా మెరుగైనవి
- దేశ ప్రజల్లో సహజ రోగ నిరోధకత ఏర్పడింది
- 60 ఏళ్లు దాటినవారు, దీర్ఘకాలిక జబ్బుల బాధితులకు బూస్టర్ డోస్ తప్పనిసరి

సాక్షి, అమరావతి: చైనా, ఇతర దేశాల్లో పంపిణీ చేసిన కరోనా టీకాలతో పోలిస్తే మన వ్యాక్సిన్లు చాలా శక్తిమంతమైనవని, వైరస్ సోకడం, వ్యాక్సిన్లు తీసుకోవడం ద్వారా మన దేశంలో ఇప్పటికే చాలా మందిలో రోగ నిరోధకత వచ్చిందని ఢిల్లీ ఎయిమ్స్ కార్డియాలజీ విభాగం మాజీ అధిపతి, పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకుడు డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. కరోనా వైరస్ కొత్త వేరియంట్ ఒమిక్రాన్ బీఎఫ్–7 పట్ల ప్రజలు అలజడికి గురికావాల్సిన అవసరం లేదన్నారు. కొత్త వేరియంట్ ప్రభావం ఎలా ఉండనుంది? ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? అనే అంశాలను 'సాక్షి' ఇంటర్వ్యూలో శ్రీనాథ్‌రెడ్డి వివరించారు.

చైనాలో అలా ఎందుకంటే?

చైనాలో మన కంటే చాలా ముందుగానే టీకాల పంపిణీ చేపట్టినా అన్ని వర్గాలకు పంపిణీ చేయలేదు. వయసు మళ్లిన వారిలో చాలా మందికి టీకాలు వేయలేదు. దీంతో ఎక్కువ మందిలో హైబ్రీడ్ రోగ నిరోధకత లేదు. చాలా ముందే టీకాల పంపిణీ జరిగిన నేపథ్యంలో వాటిని తీసుకున్న వారిలోనూ హైబ్రీడ్ రోగనిరోధకత క్షీణించి ఉంటుంది. జీరో కోవిడ్ పాలసీతో అక్కడ కఠినమైన లాక్‌డౌన్ విధిస్తూ వచ్చారు. దీంతో సహజసిద్ధమైన రోగ నిరోధకత తక్కువ మందికే ఉంది. తక్కువ మందికి వ్యాక్సినేషన్, ఒక్కసారిగా లాక్‌డౌన్ ఆంక్షలు ఎత్తివేయడం లాంటి కారణాలతో చైనాలో వైరస్ వ్యాప్తి అధికంగా ఉంది.

వాతావరణం కూడా..

దేశ, కాలమాన పరిస్థితులను బట్టి వైరస్‌ల ప్రభావం, కదలికలు ఉంటాయి. ప్రస్తుతం వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉన్న చైనా, జపాన్, కొరియా, అమెరికా దేశాల్లో చలి తీవ్రత ఎక్కువ. వైరస్ వ్యాప్తికి అక్కడి వాతావరణం కూడా ఒక కారణం. ఆయా దేశాల్లో ఏ మేరకు మరణాలు సంభవిస్తున్నాయి? ఆస్పత్రుల్లో ఎంత మంది తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు? అనే అంశాలను బట్టి వైరస్ ప్రభావాన్ని అంచనా వేయాలి. బీఎఫ్–7 వేరియంట్ వేగంగా వ్యాపిస్తున్న దేశాల్లో ఎక్కువ మంది వైరస్ బారిన పడుతున్నారనే వార్తలు మినహా తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతున్నట్లు వెల్లడి కాలేదు.

రెండు మూడు నెలల క్రితమే..

మన దేశంలో బీఎఫ్–7 వేరియంట్ కేసులు రెండు మూడు నెలల కిందటే వెలుగు చూశాయి. అయితే వ్యాప్తి పెద్దగా లేదు. దీని బారిన పడిన వారికి జలుబు, దగ్గు, జ్వరం, గొంతు నొప్పి, డయేరియా, కీళ్ల నొప్పులు లాంటి సమస్యలు తలెత్తుతాయి.

వారికి బూస్టర్ డోస్ తప్పనిసరి

రోగ నిరోధకత తక్కువగా ఉండే వారిపై ఈ వేరియంట్ ప్రభావం చూపే అవకాశం ఉంది. 60 ఏళ్లపైబడిన వారు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వ్యక్తులు తప్పనిసరిగా బూస్టర్ డోస్ టీకా తీసుకోవాలి. బూస్టర్ డోస్ తీసుకుని చాలా రోజులైన వారు, రోగ నిరోధకత తక్కువగా ఉన్నవారు నాలుగో డోస్ టీకా తీసుకోవడం కూడా మంచిదే. వీలైనంత వరకు ప్రయాణాలు చేయకుండా ఉండటం ఉత్తమం. అంతర్జాతీయ ప్రయాణాలను విరమించుకోవాలి. జన సమూహాల్లో ఉన్నప్పుడు తప్పనిసరిగా మాస్క్ ధరించాలి.

సైకిల్ పైనే.. షాపింగ్

పార్టీ ఆఫీసుల కోసం బరితెగించింది చంద్రబాబే

- కబ్జా స్థలంలో మంగళగిరిలోని టీడీపీ రాష్ట్ర కార్యాలయం
- పోరంబోకు స్థలం, రైతుల పొలాన్ని ఆక్రమించి ఎన్టీఆర్ భవన్ నిర్మాణం
- రూ.25 కోట్ల విలువైన ఇరిగేషన్ స్థలంలో కృష్ణా జిల్లా టీడీపీ ఆఫీసు
- కార్పొరేషన్ స్థలాన్ని ఆక్రమించి గుంటూరులో పార్టీ కార్యాలయం
- అన్ని జిల్లాల్లో అడ్డగోలుగా భూములు కొట్టేసిన వైనం
- ఆ కేటాయింపులు, కబ్జాల గురించి నోరు మెదపని 'ఈనాడు'

సాక్షి, అమరావతి: నిబంధనలకు లోబడి వైఎస్సార్‌సీపీ కార్యాలయాల కోసం రెండుమూడు చోట్ల రాష్ట్ర ప్రభుత్వం భూములు కేటాయించడాన్ని చిలవలు పలువలు చేసి రాద్ధాంతం చేస్తున్న 'ఈనాడు'కు చంద్రబాబు హయాంలో అడ్డగోలుగా టీడీపీ కార్యాలయాలకు భూ సంతర్పణలు కానరాలేదు. ఐదేళ్ల టీడీపీ పాలనలో రూ.వందల కోట్ల విలువైన భూములు ఆ పార్టీ పరమయ్యాయి. నాడు చంద్రబాబు కేవలం తమ పార్టీకే భూములు దక్కేలా 2016లో ఒక జీవో ఇచ్చారు. దాన్ని అడ్డుపెట్టుకుని అత్యంత విలువైన భూములను 33ఏళ్లు, మరికొన్నింటిని 99 ఏళ్ల లీజుపై కారుచౌకగా టీడీపీకి కట్టబెట్టారు. సమీపంలోని ప్రభుత్వ, పేదల స్థలాలను సైతం ఆక్రమించి టీడీపీ కార్యాలయాలను నిర్మించుకున్నారు. పసుపు రంగుతో కనిపించే విలాసవంతమైన టీడీపీ కార్యాలయ భవనాల వెనుక ఎన్నో దురాగతాలు, అన్యాయాలున్నాయి.



మంగళగిరిలో హైవే పక్కన కబ్జా చేసిన స్థలంలో నిర్మించిన టీడీపీ జాతీయ కార్యాలయం

రైతుల కడుపుకొట్టి.. వాగు భూమిని ఆక్రమించి

ప్రస్తుతం చంద్రబాబు దర్జాగా సమావేశాలు నిర్వహిస్తున్న మంగళగిరిలోని టీడీపీ రాష్ట్ర కార్యాలయమైన ఎన్టీఆర్ భవన్ పునాదుల్లో పేద రైతు కుటుంబాలు ఛిద్రమైపోయాయి. జాతీయ రహదారి పక్కన కబ్జా చేసిన స్థలంలో విలాసవంతంగా కార్పొరేట్ హంగులతో భవన నిర్మాణంపై కోర్టు కేసులు దాఖలయ్యాయి. ఆత్మకూరు సర్వే నెంబర్ 392లో 3.65ఎకరాల భూమిని 99 ఏళ్ల లీజుపై టీడీపీ కార్యాలయానికి చంద్రబాబు కేటాయించుకున్నారు. సుమారు రూ.50కోట్ల విలువైన ఈ భూమిని ఏడాదికి ఎకరానికి రూ.వెయ్యి లీజుపై కేటాయిస్తూ 2017లో చంద్రబాబు ప్రభుత్వం జీవో ఇచ్చింది. అయితే ఇదే భూమిని 1974లో ప్రభుత్వం అదే గ్రామానికి చెందిన బొమ్ము రామిరెడ్డి, కొల్లా రఘురాఘవరావు, కొల్లా భాస్కరరావు మరికొందరు రైతులకు కేటాయించి పట్టాలు ఇవ్వడం గమనార్హం. వారంతా అప్పటి నుంచి అందులో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. తమకు జరిగిన అన్యాయంపై రైతులు కోర్టుకెళ్లి స్టే ఆర్డర్ తెచ్చుకున్నా అధికారమదంతో చంద్రబాబు సర్కారు ఖాతరు చేయలేదు. పక్కనే ఉన్న వాగు స్థలాన్ని కూడా పూడ్చేసి టీడీపీ కార్యాలయాన్ని నిర్మించారు. అన్యాయానికి గురైన రైతుల్లో కొందరు టీడీపీ సానుభూతిపరులూ ఉండటం గమనార్హం.

బెజవాడ ఆటోనగర్‌లో రూ.25 కోట్ల స్థలం

విజయవాడ నడిబొడ్డున ఆటోనగర్–గురునానక్ నగర్ కాలనీ మధ్యలో ఉన్న 93 సెంట్ల స్థలాన్ని 2016 జూలైలో టీడీపీ కాజేసింది. అప్పట్లోనే దీని విలువ రూ.25 కోట్ల పైమాటే. ఇరిగేషన్ శాఖకు చెందిన అత్యంత విలువైన స్థలాన్ని నాటి మంత్రి దేవినేని ఉమ కృష్ణా జిల్లా టీడీపీ కార్యాలయానికి ధారాదత్తం చేశారు. ఇరిగేషన్ అవసరాలకు ఈ స్థలం కావాలని అధికారులు చెబుతున్నా వినకుండా జిల్లా పార్టీ అధ్యక్షుడితో స్థలం కోసం దరఖాస్తు చేయించి వెంటనే ఇచ్చేశారు. ఏడాదికి కేవలం రూ.వెయ్యి చొప్పున 33ఏళ్లు లీజుకిచ్చారు.

గుంటూరులో కార్పొరేషన్ స్థలం కబ్జా..

గుంటూరు అరండల్‌పేటలోని వెయ్యి గజాల విలువైన స్థలాన్ని టీడీపీ కారుచౌకగా కొట్టేసింది. ఉమ్మడి రాష్ట్రంలో 1999 జూలై 1న ఈ స్థలాన్ని 30 ఏళ్ల లీజుకు టీడీపీ నేతలు తీసుకున్నారు. అనంతరం ఆ స్థలంతోపాటు పక్కనే ఉన్న 1,637 గజాల కార్పొరేషన్ స్థలాన్ని కూడా కబ్జా చేసి పార్టీ కార్యాలయాన్ని నిర్మించేశారు. లీజు డబ్బులను కూడా చెల్లించలేదు. ఆ భవనానికి ఎలాంటి అనుమతులు లేకపోవడం గమనార్హం.

దసపల్లా భూముల్లో టీడీపీ ఆఫీసు

విశాఖ మహారాణిపేటలోని దసపల్లా భూమిని పార్టీ కార్యాలయం కోసం చంద్రబాబు కేటాయించుకున్నారు. సర్వే నం.1196/7లోని రెండు వేల గజాల స్థలాన్ని 33 ఏళ్ల పాటు ఏడాదికి రూ.25 వేలు చొప్పున లీజుపై టీడీపీ కార్యాలయానికి 2002లో కేటాయించుకున్నారు. 2014లో అధికారంలో ఉండగా అక్కడ పార్టీ కార్యాలయాన్ని కట్టేశారు. పక్కన ఉన్న కొండను తొలగించి 160గజాలు ఆక్రమించి కార్యాలయాన్ని నిర్మించారు.

శ్రీకాకుళం దళితుల భూమిలో..

శ్రీకాకుళంలో దళితుల ఇళ్ల స్థలాల కోసం సేకరించిన స్థలాన్ని టీడీపీ గుంజుకుని పార్టీ కార్యాలయాన్ని నిర్మించుకుంది. నగరంలోని 80 అడుగుల రోడ్డులో దళితులకు ఇళ్ల స్థలాల కోసం సాంఘిక సంక్షేమ శాఖ గతంలో భూముల్ని సేకరించి పంచింది. అందులో రెండు ఎకరాలు మిగలగా గురుకుల హాస్టల్ కట్టాలని భావించారు. దీనిపై కన్నేసిన టీడీపీ నేతలు 2015 సెప్టెంబర్‌లో కారుచౌకగా 99 ఏళ్లకు ఏడాదికి రూ.25వేల చొప్పున పార్టీ కార్యాలయం కోసం లీజుకు తీసుకున్నారు. దాని విలువ ఇప్పుడు రూ.40 కోట్ల పైమాటే.

కాకినాడలో జడ్పీ స్థలం..

కాకినాడ కచేరిపేట (మేడ్‌లైన్ ప్రాంతం)లోని సర్వే నెంబర్ 60/1లో జిల్లా పరిషత్‌కు చెందిన రెండు వేల గజాల స్థలాన్ని టీడీపీ అప్పనంగా సొంతం చేసుకుంది. ఎన్టీఆర్ ట్రస్టు భవన్ పేరుతో ఏటా రూ.25 వేల లీజుతో 99 ఏళ్లకు కేటాయించారు. 2015లో జీవో తెచ్చి వెంటనే పార్టీ కార్యాలయాన్ని నిర్మించారు. ఇది కాకినాడలోనే అత్యంత ఖరీదైన ప్రాంతం కావడం గమనార్హం.

మరికొన్ని నిర్వాకాలివీ..

- చిలకలూరిపేటలో నాగార్జున సాగర్ కాలువ భూమి 20 సెంట్లు (2017లో)
- అనంతపురం జిల్లా రాప్తాడులో 1.10 ఎకరాల దేవుడి మాన్యం
- కర్నూలులో 25 సెంట్ల మున్సిపల్ స్థలం
- చిత్తూరులోని గాండ్లపల్లిలో 1.20 ఎకరాలు

ఇతరులకు అవకాశం లేకుండా..

2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే పార్టీ కార్యాలయాల ముసుగులో విలువైన భూముల్ని కొట్టేయడానికి చంద్రబాబు పథకం రూపొందించారు. అన్ని జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాలు, కుదిరితే మండల కేంద్రాల్లో కూడా భూముల్ని కాజేసేందుకు తెర తీశారు. పార్టీ కార్యాలయాలకు నామమాత్రపు ధరకు 99 ఏళ్ల లీజుపై కేటాయించేందుకు వీలుగా 2016 జూలై 22న ఉత్తర్వులు జారీ చేశారు. టీడీపీ మినహా మరే ఇతర పార్టీకి భూములు దక్కకుండా నిబంధనలు విధించారు. గతంలో హైదరాబాద్‌లో ఎన్టీఆర్ ట్రస్టు భవన్ కోసం సీఎం హోదాలో తానే దరఖాస్తు చేసుకుని, తానే కేటాయించుకున్న ఘనచరిత్ర చంద్రబాబుది.

'బదిలీ'ల్లో టీచర్లకు ఊరట

సాక్షి, అమరావతి: బదిలీలపై ఉపాధ్యాయుల నుంచి అందుతున్న విజ్ఞప్తుల మేరకు అత్యధిక శాతం టీచర్లకు మేలు కలిగేలా పలు నిబంధనల నుంచి రాష్ట్ర ప్రభుత్వం మినహాయింపులు కల్పించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీలపై ఉపాధ్యాయ సంఘాలతో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఉన్నతాధికారులు పలుమార్లు చర్చించిన సంగతి తెలిసిందే. నేతల విజ్ఞప్తులను సానుకూలంగా పరిశీలించిన విద్యాశాఖ దాదాపుగా అన్నిటినీ పరిష్కరిస్తూ నిబంధనలను సవరించింది. ఈ మేరకు సవరణ జీవో 190 జారీ అయింది. టీచర్ల సాధారణ బదిలీలకు సంబంధించి గతంలో పాఠశాల విద్యాశాఖ జీవో 187 విడుదల చేసిన సంగతి తెలిసిందే. తాజాగా నిబంధనల సడలింపుతో షెడ్యూల్‌లో మార్పులు చేస్తూ గడువును రెండేసి రోజులు పొడిగించారు. జీవోను ఆలస్యంగా విడుదల చేసినా సడలింపులపై ఈనెల 17వ తేదీ నాటికే సర్క్యులర్ల ద్వారా సూచనలు అందించామని, వాటిని అనుసరించి దరఖాస్తుల్లో మార్పు చేర్పులకు టీచర్లకు అవకాశం కల్పించినట్లు విద్యాశాఖ అధికారులు వివరించారు.

- గతంలో హెచ్ఎంలు, ఉపాధ్యాయులు స్వీయ సంతకంతో డిసెంబర్ 14నుంచి 17 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు గడువు కల్పించగా దాన్ని రెండు రోజులు పొడిగించారు. ఇతర షెడ్యూళ్లలోనూ మార్పులు చేశారు.
- డీఈవోలు ప్రొవిజినల్ సీనియార్టీ జాబితాలను ఎన్‌టైటిల్‌మెంట్ పాయింట్లతో, వాటిపై ఆధారాలతో అందిన అభ్యంతరాలను సంబంధిత పోర్టల్‌లో అప్‌లోడ్‌కు గతంలో 20వ తేదీ నుంచి అవకాశం కల్పించగా దాన్ని 21వ తేదీకి మార్పు చేశారు. 22వ తేదీతో ఈ ప్రక్రియను పూర్తి చేశారు.
- మ్యాపింగ్ స్కూళ్లలో సర్దుబాటు టీచర్లకు మాత్రమే అదనంగా 5 ఎన్‌టైటిల్‌మెంట్ పాయింట్లు ఇచ్చేలా గతంలో విధించిన నిబంధనను మార్పు చేశారు. తాజా సవరణ ప్రకారం మ్యాపింగ్ స్కూళ్లు అనే పదాన్ని తొలగించారు. దీనివల్ల సర్దుబాటు కింద నియమితులైన టీచర్లందరికీ ఐదు పాయింట్లు అదనంగా లభించనున్నాయి.
- దివ్యాంగులైన టీచర్ల విషయంలోనూ కొన్ని సడలింపులిచ్చారు. గతంలో 80 శాతం, ఆపై వైకల్యం ఉన్న అంధులు, ఆర్థోపెడికల్లీ చాలెంజ్‌డ్ (చేతులు, కాళ్లు తదితర ఎముకల సంబంధిత వైకల్యం) వారిని బదిలీల నుంచి మినహాయించారు. ఈ సవరణలో అంధత్వం విభాగంలో 80 శాతానికి బదులు 40 శాతంగా మార్పు చేశారు. దీనివల్ల 40శాతం మేర కనుచూపు తగ్గిన వారికి బదిలీల నుంచి మినహాయింపు దక్కుతుంది.
- పాఠశాల విద్యాశాఖ గతంలో ఇచ్చిన పదోన్నతుల ఉత్తర్వుల ప్రకారం ప్రమోషన్లు పొందిన టీచర్లు తప్పనిసరిగా బదిలీకి దరఖాస్తు చేసుకోవాలని నిర్దేశించారు. తాజాగా దీన్ని సవరించారు. పదోన్నతి పొందిన గ్రేడ్–2 హెడ్మాస్టర్, స్కూల్ అసిస్టెంట్లలో 2024 ఆగస్టు 31 లేదా అంతకు ముందు రిటైరయ్యే వారికి దరఖాస్తు నుంచి మినహాయింపునిచ్చారు.
- పదోన్నతులపై తాత్కాలికంగా నియమితులైన గ్రేడ్–2 హెడ్మాస్టర్లు, టీచర్ల ప్రస్తుత స్థానాలను ఖాళీలుగా పరిగణించాలని గతంలో ఇచ్చిన ఉత్తర్వులలో నిబంధన విధించారు. తాజాగా దీన్ని సవరిస్తూ పదోన్నతుల ద్వారా తాత్కాలిక నియామకాలు పొందిన హెడ్మాస్టర్, టీచర్లు 2024 ఆగస్టు 31 లోపు రిటైరైతే వారి స్థానాలను ఖాళీలుగా పరిగణించరాదని పేర్కొన్నారు. వారు బదిలీ కోరుకుంటే ఖాళీలుగా చూపవచ్చు.
- గత బదిలీల కౌన్సెలింగ్‌లో ప్రిఫరెన్షియల్ కేటగిరీ/స్పెషల్ కేటగిరీ పాయింట్లను వినియోగించుకున్న గ్రేడ్ 2 హెచ్ఎంలు, టీచర్లు ఇప్పుడు సర్దుబాటు ప్రక్రియలో మ్యాపింగ్ స్కూళ్లలో మాత్రమే నియమితులైతే రీ అప్పోర్షన్‌మెంటు పాయింట్లతో పాటు పాత పాయింట్ల ప్రయోజనం కూడా ఉంటుందని నిబంధన విధించారు. తాజా సవరణల్లో దీన్ని మార్పు చేశారు. మ్యాపింగ్ స్కూళ్లు అనే పదాన్ని తొలగించి ఏ స్కూలులో సర్దుబాటు అయినా సరే పాత పాయింట్లతో పాటు అప్పోర్షన్‌మెంటు పాయింట్లు కూడా లభిస్తాయని పేర్కొన్నారు. ఇదే తరహాలో మరికొన్ని నిబంధనలను కూడా సవరించారు. దీనివల్ల బదిలీల్లో టీచర్లలో ఎక్కువ శాతం మందికి ప్రయోజనం చేకూరుతుందని విద్యాశాఖాధికారులు తెలిపారు.

కొత్త శిల్పారామాలకు నిధులు విడుదల చేయండి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో కొత్త శిల్పారామాలకు నిధులు మంజూరు చేయాలని శిల్పారామం సీఈవో శ్యామ్‌సుందర్ రెడ్డి కోరారు. కేంద్ర జౌళి శాఖ అడిషనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ వివేక్ కుమార్ బాజ్‌పేయితో ఆయన శుక్రవారం విజయవాడలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా శిల్పారామాల్లో వస్త్ర ప్రదర్శన శాలలను ఏర్పాటు చేయాలని కోరారు. శిల్పారామాల అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో వీవర్స్ సర్వీసు సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగార్థులకు సీఎం తీపి కబురు

వయో పరిమితి రెండేళ్లు పెంపు



సాక్షి, అమరావతి: కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగార్థులకు సంబంధించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సానుకూల నిర్ణయం తీసుకున్నారు. వారి విజ్ఞప్తి మేరకు వయో పరిమితిని రెండేళ్లపాటు పెంచాలని అధికారులను ఆదేశించారు. పలు పోలీసు ఉద్యోగాలు భర్తీ చేయాలంటూ ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు వీటి భర్తీ కోసం పోలీస్ శాఖ అక్టోబర్ 20న నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో 6,100 కానిస్టేబుల్ పోస్టులు, 411 ఎస్ఐ పోస్టులు ఉన్నాయి. వయో పరిమితి పెంచి తమకు కూడా అర్హత కల్పించాలంటూ కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగార్థులు ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తులపై సీఎం అధికారులతో సమావేశమయ్యారు. వారికి అవకాశం కల్పించేలా రెండేళ్లపాటు వయో పరిమితి పెంచుతూ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. కానిస్టేబుల్ జనరల్ అభ్యర్థులకు గరిష్ట వయోపరిమితి 24 ఏళ్లు ఉండేది. ఇప్పుడు రెండేళ్ల సడలింపుతో 26 ఏళ్ల వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 24 ఏళ్ల వయోపరిమితిలో ఐదేళ్లు ఇదివరకే సడలింపు ఇచ్చారు. ఆ ప్రకారం 29 ఏళ్ల వయస్సు వారు కానిస్టేబుల్ పోస్టులకు అర్హులు. దీనికి తాజా మినహాయింపుతో 31 ఏళ్ల వయస్సు వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఎస్ఐ పోస్టులకు జనరల్‌లో 27 ఏళ్ల వరకు అవకాశం ఉండేది. ప్రస్తుతం రెండేళ్ల పెంపుతో 29 ఏళ్ల వయసు ఉన్న వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరీ అభ్యర్థులకు 32 ఏళ్ల నుంచి 34 ఏళ్ల వరకు వయో పరిమితి పెరిగింది. సీఎం నిర్ణయం వల్ల లక్షలాది మంది అభ్యర్థులకు ప్రయోజనం కలుగుతుందని అన్ని వర్గాల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

లోయలో పడిన ఆర్మీ ట్రక్కు..
16 మంది జవాన్ల మృతి

న్యూఢిల్లీ: సిక్కింలో జరిగిన ఘోర ప్రమాదంలో 16 మంది భారత జవాన్లు అసువులు బాశారు. మృతుల్లో ముగ్గురు జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్(జేసీవో)లు ఉన్నారు. శుక్రవారం ఉదయం జవాన్లతో కూడిన మూడు ట్రక్కులు చట్టెన్ నుంచి థంగు వైపు బయలుదేరాయి. జెమా సమీపంలోని ప్రమాదకరమైన మలుపు తిరిగే సమయంలో ఒక ట్రక్కు అకస్మాత్తుగా జారి రోడ్డు పక్కనే ఉన్న లోతైన లోయలో పడిపోయింది. ట్రక్కులోని ముగ్గురు జేసీవోలు సహా మొత్తం 16 మంది ఆర్మీ సిబ్బంది తీవ్ర గాయాలతో అక్కడికక్కడే చనిపోయారు. వెంటనే రక్షణ, సహాయక చర్యలు చేపట్టిన ఆర్మీ.. తీవ్రంగా గాయపడిన నలుగురు జవాన్లను వెంటనే హెలికాప్టర్‌లో ఆస్పత్రికి తరలించింది. ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్ షా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు నివాళులర్పించారు.



పండుగ వేళ జాగ్రత్త

జిల్లా స్థాయిలో కరోనా కేసుల్ని పర్యవేక్షించాలి • రాష్ట్రాలకు కేంద్రం లేఖ



న్యూఢిల్లీ: క్రిస్మస్, న్యూ ఇయర్ , సంక్రాంతి పండుగల వేళ కోవిడ్‌-19 నిబంధనలు అందరూ తప్పనిసరిగా పాటించాలని కేంద్రం సూచించింది. రద్దీగా ఉండే ప్రాంతాలకు వెళ్లినప్పుడు మాస్కులు ధరించాలని, సమూహాలకు దూరంగా ఉండాలని, నాలుగ్గోడల మధ్య వేడుకలు నిర్వహించేటప్పుడు గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేలా చర్యలు చేపట్టాలని కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి రాజేశ్ భూషణ్ శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు లేఖ రాశారు. జిల్లా స్థాయిలో వస్తున్న ఫీవర్ కేసుల్ని కూడా పర్యవేక్షించాలని, శ్వాసకోశ ఇబ్బందులు, దగ్గు , జలుబు , జ్వరంతో ఎవరు వచ్చినా తప్పనిసరిగా కరోనా పరీక్షలు చేయాలని పేర్కొన్నారు. పాజిటివ్ కేసుల్లో ఎక్కువ నమూనాలను జీనోమ్ సీక్వెన్సింగ్ జరపాలని సూచించారు. మరోవైపు శనివారం నుంచి విదేశాల నుంచి వచ్చే ప్రయాణికుల్లో 2 శాతం మందికి కరోనా పరీక్షలకు సన్నాహాలు పూర్తిచేశారు. ఎంపిక చేసిన ప్రయాణికులు, కరోనా లక్షణాలు ఉన్న వారికి పరీక్షలు నిర్వహించాలని విమానాశ్రయాల్లో సిబ్బందికి కేంద్ర విమానయాన శాఖ ఆదేశాలు జారీ చేసింది.

సూది లేకుండా కరోనా టీకా

బూస్టర్ డోసుగా 'భారత్ బయోటెక్' ఇంట్రానాజల్ టీకా • కేంద్ర ఆరోగ్య శాఖ అనుమతి • ప్రస్తుతానికి ప్రైవేట్ ఆస్పత్రుల్లోనే

న్యూఢిల్లీ: సూదితో అవసరం లేని కోవిడ్‌-19 టీకా అందుబాటులోకి వచ్చింది. హైదరాబాద్‌కు చెందిన భారత్ బయోటెక్ సంస్థ అభివృద్ధి చేసిన ఇంట్రానాజల్ (బీబీవీ154) కరోనా వ్యాక్సిన్‌కు కేంద్ర ఆరోగ్య శాఖ శుక్రవారం అనుమతి మంజూరు చేసింది. ముక్కుద్వారా తీసుకొనే ఈ టీకాను 18 ఏళ్లు దాటిన వారికి బూస్టర్ డోసుగా పంపిణీ చేయనున్నారు. ప్రస్తుతం ప్రైవేట్ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంటుంది. ఇప్పటికే కోవిషీల్డ్ లేదా కోవాగ్జిన్ టీకా రెండు డోసుల తీసుకున్న వారు బూస్టర్ డోసుగా ఇంట్రానాజల్ వ్యాక్సిన్ తీసుకోవచ్చు. నేషనల్ కోవిడ్ వ్యాక్సినేషన్ ప్రోగ్రామ్‌లో దీన్ని చేర్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కో–విన్ పోర్టల్ ద్వారా టీకా పొందవచ్చని వెల్లడించారు. చైనాతోపాటు పలు దేశాల్లో కరోనా పాజిటివ్ కేసులు మళ్లీ అనూహ్యంగా పెరిగిపోతున్న నేపథ్యంలో ముక్కు ద్వారా తీసుకొనే టీకాకు అనుమతి ఇచ్చినట్లు తెలుస్తోంది.

క్లినికల్ ట్రయల్స్‌లో సత్ఫలితాలు

ఇన్‌కోవాక్ అనే బ్రాండ్ పేరుతో పిలిచే బీబీవీ154 వ్యాక్సిన్‌కు ఈ ఏడాది నవంబర్‌లో డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా(డీసీజీఐ) ఆమోదం తెలియజేశారు. షరతులతో కూడిన అనుమతి ఇచ్చారు. 18 ఏళ్లు దాటినవారికి బూస్టర్ డోసుగా అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించాలని స్పష్టం చేశారు. టీకాల పరిశోధన, అభివృద్ధి విషయంలో భారతదేశ శక్తిసామర్థ్యాలకు ఇంట్రానాజల్ వ్యాక్సిన్ మరో ఉదాహరణ అని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ టీకాను ఇవ్వడం చాలా సులభమని తెలిపాయి. ఇన్‌కోవాక్‌ను భారత్ బయోటెక్ సంస్థ అమెరికాలోని వాషింగ్టన్ యూనివర్సిటీ భాగస్వామ్యంతో అభివృద్ధి చేసింది. ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, క్లినికల్ ట్రయల్స్‌కు భారత ప్రభుత్వం డిపార్టుమెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ ఆధ్వర్యంలోని కోవిడ్ సురక్షా కార్యక్రమం కింద ఆర్థిక సహకారం అందించింది. బీబీవీ154 టీకా విషయంలో మూడు దశల్లో క్లినికల్ ట్రయల్స్ నిర్వహించామని, సత్ఫలితాలు లభించాయని భారత్ బయోటెక్ సంస్థ ఒక ప్రకటనలో తెలియజేసింది.



మనకు ముప్పు లేదు

కరోనా ఫోర్త్ వేవ్‌తో భయం లేదంటున్న నిపుణులు

చైనాలో కరోనా కల్లోలం భారత్‌లోనూ భయభ్రాంతులకు కారణమవుతోంది. దేశంలో నాలుగో వేవ్ మొదలైపోతుందని ప్రచారం జరుగుతోంది. ఒమిక్రాన్ సబ్ వేరియెంట్ బిఎఫ్.7 చైనా, అమెరికా, యూరప్ దేశాల్లో విస్తృతంగా వ్యాపిస్తూండడంతో కేంద్రం అప్రమత్తమై కరోనా నిబంధనల్ని పాటించాలని మార్గదర్శకాలు జారీ చేసింది. అయితే చైనాతో పోల్చుకుంటే మనకు ప్రమాదం దాదాపుగా ఉండదని అంటువ్యాధి నిపుణులు భరోసా ఇస్తున్నారు. మాస్కులు ధరించడం, భౌతికదూరం పాటించడం వంటి జాగ్రత్తలతో ఈ వేరియెంట్‌ను కూడా సులువుగా ఎదుర్కోవచ్చంటున్నారు. మనకి ఫోర్త్ వేవ్ ముప్పు పెద్దగా ఉండకపోవడానికి గల కారణాలేంటో చూద్దాం...



కరోనా వ్యాక్సినేషన్

భారత్‌లో కరోనా వ్యాక్సినేషన్ విస్తృతంగా జరిగింది. కరోనా సోకిన తొలి రోజుల్లో కేంద్రం ప్రత్యేకంగా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి ప్రజలందరూ వ్యాక్సిన్ తీసుకునేలా చూసింది. అత్యధికులు రెండు డోసుల్ని తీసుకుంది. అక్టోబర్ నాటికి 220 కోట్ల వ్యాక్సినేషన్లు తీసుకున్నారు. మనం అధికంగా ఎంఆర్ఎన్ఏ టెక్నాలజీతో రూపొందించిన కోవిషీల్డ్ వ్యాక్సిన్‌ను ఎక్కువ మంది తీసుకుంటే, చైనా అచేతన వైరస్‌తో తయారు చేసిన కరోనా వాక్, సినోఫామ్ వ్యాక్సిన్లు ఇచ్చింది. కరోనా వేరియెంట్లను ఎదుర్కోవడంలో ఇవి విఫలమవుతున్నాయని అంటున్నారు.

అత్యధికులకు కరోనా


కరోనా మహమ్మారి మొదలైన దగ్గర్నుంచి భారత్‌లో ఇప్పటి వరకు 4.5 కోట్ల కేసులు నమోదయ్యాయి. కరోనాలో ఉన్న అన్ని వేరియెంట్లు దాదాపుగా భారత్‌లో వ్యాపించడంతో ప్రజలందరిలోనూ ఈ వేరియెంట్లను ఎదుర్కొనే రోగనిరోధక శక్తి బలపడింది. అదే చైనాలో ఇప్పటివరకు ఏ వేరియెంట్ కూడా పెద్దగా ప్రభావం చూపించలేదు. జీరో కోవిడ్ విధానం కారణంగా ఇప్పటివరకు 20 లక్షల కేసులు మాత్రమే నమోదయ్యాయి. దీంతో అధిక శాతం ప్రజల్లో కరోనా వైరస్‌ను తట్టుకునే యాంటీబాడీలు ఉత్పన్నం కాలేదు. - సాక్షి, నేషనల్ డెస్క్

సెప్టెంబర్ నుంచే బీఎఫ్.7 కేసులు

మన దేశంలో ఒమిక్రాన్ ఉపవేరియెంట్ బీఎఫ్.7 కేసులు ఈ ఏడాది సెప్టెంబర్‌లో వెలుగులోకి వచ్చాయి. కానీ పెద్దగా వ్యాప్తి చెందలేదు. ఇప్పటికే భారత్‌లో తొలి వేవ్ 2020 ఆగస్టు–సెప్టెంబర్‌లో సార్స్–కోవ్–2తో చాలా ఇబ్బందులు పడ్డాం. 2021 ఏప్రిల్–మే నెలల్లో సెకండ్‌వేవ్‌లో డెల్టా వేరియెంట్ దేశాన్ని వణికించింది. మందులకి, ఆక్సిజన్‌కి కరువు వచ్చి ఎందరో ప్రాణాలు కోల్పోయారు. ఈ ఏడాది జనవరిలో ఒమిక్రాన్ వేరియెంట్‌తో థర్డ్ వేవ్ కాస్త తక్కువ ప్రభావాన్నే చూపించింది. అందుకే ఈ సబ్ వేరియెంట్ ఏమంత ప్రభావం చూపించదని ఇన్సాకాగ్ మాజీ చీఫ్ డాక్టర్ అనురాగ్ అగర్వాల్ అభిప్రాయపడ్డారు.

బూస్టర్ డోసులు

ఈ ఏడాది జనవరి నుంచి దేశంలో కోవిడ్‌-19 వ్యాక్సిన్ బూస్టర్ డోసులు ఇవ్వడం ప్రారంభించారు. జనాభాలో 28% మందివరకు బూస్టర్ డోసులు తీసుకున్నట్టు నీతి ఆయోగ్ సభ్యుడు వీకే పాల్ చెప్పారు. చైనాలో 50% మంది బూస్టర్ డోసు తీసుకున్నప్పటికీ 80 ఏళ్లకు పైబడిన 90 లక్షల మంది తీసుకోలేదు. వారికే ఎక్కువగా వైరస్ సోకడం గమనార్హం. మన దేశంలో ప్రజలు కూడా బూస్టర్ డోసులు తీసుకుంటే మంచిదని వైరాలజిస్ట్ గగన్‌దీప్ కాంత్ సూచించారు. బూస్టర్ డోసు వేరే కంపెనీది తీసుకుంటే మంచి ఫలితం ఉంటుందని ఆమె అభిప్రాయపడ్డారు.



ప్రస్తుత పరిస్థితేమిటి?

మన దేశంలో గత కొద్ది నెలలుగా కరోనా కేసులు తగ్గిపోతూ వస్తున్నాయి. ప్రస్తుతం రోజుకి సగటున 150 కేసులు మాత్రమే నమోదవుతున్నాయి. అదే మిగిలిన ప్రపంచ దేశాల్లో రోజుకి సగటున 5.9 లక్షల కేసులు వెలుగులోకి వస్తున్నాయి. కరోనా వేరియెంట్‌లు అన్ని దేశాలపై ఒకే విధమైన ప్రభావాన్ని చూపించడం లేదు. ఎక్స్‌ఎక్స్‌బీ వేరియెంట్‌తో మన దేశంలో కేసులు 8% నుంచి ఒకానొక దశలో 69శాతానికి చేరినప్పటికీ ఆ తర్వాత వ్యాప్తి తగ్గిపోయింది. నవంబర్ 10న అత్యధికంగా 4,500 కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం ఆ వేరియెంట్ కూడా ప్రమాదకరం కాదని తేలిపోయింది.

చైనాలో ఒక్కరోజులో 3.7 కోట్ల మందికి కరోనా?

బీజింగ్: చైనాలో కోవిడ్‌-19 మహమ్మారి విలయతాండవం చేస్తోంది. ప్రభుత్వ గణాంకాల ప్రకారమే నిత్యం వేలాది పాటివ్ కేసులు బయటపడుతున్నాయి. అనధికారికంగా లక్షల్లోనే కేసులు నమోదవుతున్నట్లు తెలుస్తోంది. చైనాలో ఈ వారంలోనే ఒకే రోజులో దాదాపు 3.7 కోట్ల మంది కరోనా వైరస్ బారినపడే అవకాశాలు ఉన్నట్లు 'బ్లూమ్‌బర్గ్ న్యూస్' సంస్థ వెల్లడించింది. చైనా ప్రభుత్వ ఆరోగ్య సంస్థ అంచనాలు ఇదే విషయం చెబుతున్నాయని పేర్కొంది. ఒక రోజులో 3.7 కోట్ల కేసులు నమోదైతే.. ప్రపంచంలోనే ఒకరోజులో అత్యధిక కేసులు నమోదైన దేశంగా చైనా రికార్డుకెక్కడం ఖాయం.

ఢిల్లీ మేయర్ అభ్యర్థిగా మహిళ



న్యూఢిల్లీ: ఢిల్లీ మేయర్ అభ్యర్థిగా షెల్లీ ఒబెరాయ్‌ను ఆమ్ ఆద్మీ పార్టీ ఖరారు చేసింది. అలాగే, డిప్యూటీ మేయర్ పదవికి ఆప్ ఎమ్మెల్యే షోయబ్ ఇక్బాల్ కొడుకు ఆలె మహ్మద్ ఇక్బాల్ పేరును ఖరారు చేసింది. ఇంకా స్టాండింగ్ కమిటీ సభ్యులుగా రమీందర్ కౌర్, సారికా చౌధరి, మోహినీ జీన్‌వాల్, మహ్మద్ ఆమిల్ మాలిక్ ఇక్బాల్‌లను ఎంపిక చేసినట్లు ఆప్ సీనియర్ నేత పంకజ్ గుప్తా తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో చర్చించిన మీదట ఆయా పదవులకు వీరిని ఎంపిక చేశామన్నారు. ఢిల్లీ మున్సిపాలిటీకి ఇటీవల జరిగిన ఎన్నికల్లో 250 సీట్లకు గాను ఆప్ 134 స్థానాలను గెలుచుకుని, 15 ఏళ్ల బీజేపీ ఆధిపత్యానికి గండి కొట్టిన విషయం తెలిసిందే.

క్లుప్తంగా...

ఫ్రాన్సుకు శోభ్‌రాజ్ పయనం

ఖాట్మండూ: సీరియల్ కిల్లర్ చార్లెస్ శోభ్‌రాజ్(78) శుక్రవారం నేపాల్‌లోని జైలు నుంచి విడుదలయ్యాడు. అధికారిక పత్రాలన్నీ తయారయ్యాక సాయంత్రం 6 గంటల సమయంలో అతడిని ఫ్రాన్సుకు పంపించినట్లు నేపాల్ ఇమిగ్రేషన్ అధికారులు తెలిపారు. జైలులో ఉండగానే 2008లో వివాహమాడిన నిహితా బిశ్వాస్ ఇమిగ్రేషన్ కార్యాలయానికి వచ్చినప్పటికీ ఆమెను కలుసుకునేందుకు అవకాశమివ్వలేదు. వీసా నిబంధనలను పాటించనందుకు శోభ్‌రాజ్ రూ.70 వేల జరిమానా చెల్లించాల్సి వచ్చింది. అవసరమైన డబ్బును ఆన్‌లైన్‌లోనే సమకూర్చుకున్నాడు. పారిస్‌లో అతడు భార్య, సోదరితో ఉంటాడని లాయర్లు చెప్పారు.

ఫ్రాన్స్‌లో కాల్పుల కలకలం
ముగ్గురు మృతి, నలుగురికి గాయాలు

ప్యారిస్: ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లోని ఓ వీధిలో దుండగుడు జరిపిన కాల్పుల్లో ముగ్గురు చనిపోగా నలుగురు గాయపడ్డారు. పోలీసులు 69 ఏళ్ల అనుమానితుడిని అరెస్ట్ చేశారు. ఘటన అనంతరం 10వ అర్రోడిజ్‌మెంట్ ప్రాంతాన్ని పోలీసులు దిగ్బంధించారు. ఉగ్ర కోణం ఉన్నట్లుగా భావించడం లేదని అధికారులు తెలిపారు. ఘటనకు పురిగొల్పిన కారణాలపై దర్యాప్తు చేపట్టామన్నారు.

జర్నలిస్ట్ సిద్దిఖీకి బెయిల్



న్యూఢిల్లీ: మనీ ల్యాండరింగ్ కేసులో రెండేళ్లుగా జైలులో ఉంటున్న జర్నలిస్ట్ సిద్దిఖీ కప్పన్‌కు అలహాబాద్ హైకోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. విదేశాల నుంచి అక్రమంగా అందిన నిధులను జాతి ప్రయోజనాలకు వ్యతిరేకంగా వాడారన్న ఆరోపణలపై 2020లో ఈడీ అరెస్ట్ చేసింది. ఆయనపై చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణ చట్టం కింద నమోదైన కేసులో సుప్రీంకోర్టు సెప్టెంబర్‌లోనే బెయిల్ ఇచ్చింది. 2020 అక్టోబర్ నుంచి సిద్దిఖీ లక్నో జైలులోనే ఉన్నారు.

కోటాలో విద్యార్థి బలవన్మరణం

కోటా: పోటీ పరీక్షల శిక్షణకు పేరు గాంచిన రాజస్తాన్‌లోని కోటాలో మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. యూపీలోని బరేలీకి చెందిన అనికేత్(16) తనుంటున్న తల్వండిలోని హాస్టల్ రూంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడని పోలీసులు తెలిపారు. శుక్రవారం వెలుగులోకి వచ్చిన ఈ ఘటనతో కోటాలో ఈ ఏడాదిలో ఇప్పటి వరకు మృతి చెందిన విద్యార్థుల సంఖ్య 15కు చేరిందన్నారు. ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు.

ఉత్తరకొరియా క్షిపణుల ప్రయోగం

సియోల్: ఉత్తరకొరియా శుక్రవారం రెండు స్వల్ప శ్రేణి బాలిస్టిక్ క్షిపణులను దేశం తూర్పు ప్రాంత సముద్ర జలాలపైకి ప్రయోగించింది. అమెరికా, దక్షిణ కొరియా కొనసాగిస్తున్న ఉమ్మడి యుద్ధ విమాన విన్యాసాలను తమపై దురాక్రమణకు రిహార్సల్స్‌గా భావిస్తున్న ఉత్తర కొరియా ఈ చర్యకు పూనుకుంది. దక్షిణ కొరియా, జపాన్‌లు ఈ విషయాన్ని ధ్రువీకరించాయి. ఈ రెండు క్షిపణులు వరుసగా సుమారు 155, 220 మైళ్లు ప్రయాణించినట్లు తెలిపాయి.

యుద్ధాన్ని ముగించాలనుకుంటున్నాం

ఉక్రెయిన్‌తో చర్చలకు సిద్ధమే: పుతిన్



మాస్కో/కీవ్: ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అమెరికా పర్యటనపై రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ ఘాటుగా స్పందించారు. ''ఉక్రెయిన్‌కు పేట్రియాట్ క్షిపణులు ఇస్తామని అమెరికా చెబుతోంది. మంచిదే. అలాగే కానివ్వండి. ఆ క్షిపణులను సైతం మేము కచ్చితంగా కూల్చేస్తాం'' అని స్పష్టం చేశారు. యుద్ధాన్ని మరింత ప్రజ్వరిల్లజేయడానికే అమెరికా ఆయుధాలు ఇస్తోందని ఆరోపించారు. సంఘర్షణను ఇంకా పొడిగించాలన్నదే అమెరికా ఆలోచన అని దుయ్యబట్టారు. పుతిన్ తాజాగా మాస్కోలో మీడియాతో మాట్లాడారు. త్వరగా, మెరుగ్గా యుద్ధాన్ని ముగించాలని తాము కోరుకుంటున్నామని తేల్చిచెప్పారు. ఉక్రెయిన్‌తో చర్చలకు తాము ఇప్పటికీ సిద్ధంగానే ఉన్నామని పునరుద్ఘాటించారు. గతంలో సైనిక చర్యలన్నీ సంప్రదింపులతోనే ముగిశాయని గుర్తుచేశారు. ఉక్రెయిన్‌లోని ఘర్షణను ప్రస్తావిస్తూ 'యుద్ధం' అనే మాటను పుతిన్ ఉపయోగించారు. ఉక్రెయిన్‌లో 'ప్రత్యేక మిలటరీ ఆపరేషన్' జరుగుతోంది అని ఇన్నాళ్లూ ఆయన చెప్పిన సంగతి తెలిసిందే. తొలిసారి బహిరంగంగా 'యుద్ధం' అని పేర్కొనడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఉక్రెయిన్–రష్యా యుద్ధం కొనసాగాలని జెలెన్‌స్కీ, అమెరికా అధికారులు కోరుకుంటున్నారని అమెరికాలో రష్యా రాయబారి అనతొలీ అంటోనోవ్ విమర్శించారు.

స్వదేశంలో జెలెన్‌స్కీపై ప్రశంసలు

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చేపట్టిన అమెరికా పర్యటనపై స్వదేశంలో ప్రశంసల వర్షం కురుస్తుండగా, శత్రుదేశం రష్యాలో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. జెలెన్‌స్కీ పర్యటన పూర్తి స్థాయిలో విజయవంతమైందని, అమెరికా నుంచి సాయం రాబట్టడంలో ఆయన ప్రతిభ చాటుకున్నారని ఉక్రెయిన్ పౌరులు చెబుతున్నారు. కానీ, ఘర్షణను మరింత రాజేయడానికే జెలెన్‌స్కీ అమెరికా వెళ్లారని రష్యా అధికారులు మండిపడుతున్నారు. చక్కటి ఫలితాలతో తాను అమెరికా నుంచి తిరిగి వెళ్తున్నానని సంతోషం వ్యక్తం చేస్తూ జెలెన్‌స్కీ గురువారం రాత్రి ఒక వీడియో సందేశం విడుదల చేశారు. అమెరికా సాయం తమకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రష్యాపై పోరాటం సాగిస్తున్న తమకు మద్దతుగా నిలుస్తున్న అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు, అమెరికా పార్లమెంట్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. అయితే, జెలెన్‌స్కీ ఉక్రెయిన్‌కు తిరిగి వచ్చారా? లేదా? అనేది ఇంకా నిర్ధారణ కాలేదు. దీనిపై ఉక్రెయిన్ అధికారులు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఆయన అమెరికా నుంచి పోలాండ్‌కు చేరుకున్నట్లు తెలిసింది. అక్కడి నుంచి ఉక్రెయిన్‌కు వస్తారని సమాచారం. తాను, పోలాండ్ అధ్యక్షుడు అంద్రెజ్ డుడా ఆలింగనం చేసుకుంటున్న ఫొటోను జెలెన్‌స్కీ సోషల్ మీడియాలో షేర్ చేశారు.

ఇండియాలో పరిస్థితులు బాగాలేవు

- విదేశాల్లోనే స్థిరపడాలని నా పిల్లలకు చెప్పా
- ఆర్జేడీ నేత సిద్దిఖీ వ్యాఖ్యలు, బీజేపీ ధ్వజం



పాట్నా: రాష్ట్రీయ జనతాదళ్(ఆర్జేడీ) సీనియర్ నాయకుడు, బిహార్ మాజీ మంత్రి అబ్దుల్ బారీ సిద్దిఖీ తాజాగా చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. భారత్‌లో పరిస్థితులు ఏమాత్రం బాగాలేవని, విదేశాల్లోనే స్థిరపడాలని తన పిల్లలకు చెప్పానంటూ వారం క్రితం ఆయన చేసిన వ్యాఖ్యల వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ''నా కుమారుడు అమెరికాలోని హార్వర్డ్ యూనివర్సిటీలో చదువుకుంటున్నాడు. కుమార్తె లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో చదువు పూర్తిచేసింది. అక్కడే ఉద్యోగాలు వెతుక్కోవాలని, సాధ్యమైతే అక్కడే స్థిరపడి, పౌరసత్వం కూడా సంపాదించుకోవాలని చెప్పాను. ఎందుకంటే భారత్‌లో పరిస్థితులు బాగాలేవు. వారు ఇక్కడి వాతావరణాన్ని తట్టుకుంటారో లేదో తెలియదు. ఒక తండ్రి తన పిల్లలకు ఇలాంటి మాటలు చెప్పాల్సి వచ్చిందంటే అర్థం చేసుకోండి'' అని సిద్దిఖీ పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలను బీజేపీ బిహార్ అధికార ప్రతినిధి నిఖిల్ ఆనంద్ ఖండించారు. సిద్దిఖీ లాంటి వ్యక్తులు జాతి వ్యతిరేక అజెండాను మోస్తున్నారని మండిపడ్డారు. దేశం పట్ల, రాజ్యాంగం పట్ల విశ్వాసం లేని సిద్దిఖీ కుటుంబంతో సహా పాకిస్తాన్‌కు వెళ్లిపోవాలన్నారు. ఈ దేశం ఎవరి జాగీరూ కాదంటూ దీనిపై సిద్దిఖీ ఆగ్రహం వెలిబుచ్చారు.

పార్లమెంట్ సమావేశాలకు తెర

6 రోజుల ముందే ముగింపు

న్యూఢిల్లీ: పార్లమెంట్ శీతాకాల సమావేశాలు షెడ్యూల్ కంటే ఆరు రోజుల ముందే శుక్రవారం నిరవధికంగా వాయిదా పడ్డాయి. ఈ నెల 7న సమావేశాలు ప్రారంభమయ్యాయి. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 29న ముగియాల్సి ఉంది. సరిహద్దులో భారత్–చైనా ఘర్షణపై పార్లమెంట్ చర్చించాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు ఉభయ సభలను కొద్దిరోజులుగా స్తంభింపజేస్తున్నాయి. దీంతో సభలను తరచూ వాయిదా వేయాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం శీతాకాల సమావేశాలను షెడ్యూల్ కంటే ముందే ముగించినట్లు తెలుస్తోంది. క్రిస్మస్, న్యూ ఇయర్ దృష్ట్యా ఇందుకు అన్ని పార్టీల సభాపక్ష నేతలు అంగీకరించారని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా చెప్పారు. శుక్రవారం చివరి రోజు పార్లమెంట్‌కు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, పీయూష్ గోయల్, కాంగ్రెస్ ఎంపీలు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ తదితరులు హాజరయ్యారు.

వరుసగా ఎనిమిదోసారి..

పార్లమెంట్ సమావేశాలు షెడ్యూల్ కంటే ముందే ముగియడం ఇది వరుసగా ఎనిమిదోసారి! 17వ లోక్‌సభలో అత్యంత తక్కువ కాలం జరిగిన భేటీల్లో ఇది కూడా ఒకటని సమాచారం.

జోడో యాత్రలోనే కరోనా ఉంటుందా?: రాహుల్

ఫరీదాబాద్: బీజేపీ నాయకులు ఎన్ని సభలైనా నిర్వహించుకోవచ్చు గానీ తాము మాత్రం పాదయాత్ర చేపట్టకూడదా అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నిలదీశారు. భారత్ జోడో యాత్రలో ఆయన శుక్రవారం సాయంత్రం హరియాణాలోని ఫరీదాబాద్‌లో బహిరంగ సభలో ప్రసంగించారు. దేశవ్యాప్తంగా ఎన్ని సభలైనా పెట్టుకుంటామంటూ బీజేపీ నాయకులు చెబుతున్నారని గుర్తుచేశారు. జోడో యాత్రలోనే వారికి కరోనా కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. ప్రజల్లో విద్వేషాలు సృష్టించడమే బీజేపీ పనిగా పెట్టుకుందని దుయ్యబట్టారు. రైతులు, యువత మనసులను భయంతో నింపి, దాన్ని విద్వేషంగా మార్చాలన్నదే బీజేపీ కుతంత్రమని మండిపడ్డారు. కానీ, దేశంలో రైతులు, యువతతో సహా సామాన్య ప్రజలంతా ప్రేమ అనే భాషను మాట్లాడుతున్నారని, కలిసి నడుస్తున్నారని రాహుల్ చెప్పారు. జోడో యాత్ర శనివారం దేశ రాజధాని ఢిల్లీలోకి ప్రవేశించనుంది.



డీఎంకే ఎంపీ కనిమొళితో రాహుల్



గాల్లో తేలినట్టుందే...

క్రేన్ సాయంతో భూమికి 50 మీటర్ల ఎత్తులో ఆకాశంలో తేలియాడే రెస్టారెంట్ ఇది. వెనెజులా రాజధాని కారకాస్‌లో ఏర్పాటు చేసిన ఈ రెస్టారెంట్‌లో 25 మంది కూర్చునేందుకు వీలుంది.

మంచు గుప్పెట్లో అమెరికా

వణికిస్తున్న అతి శీతల గాలులు

- పలుచోట్ల మైనస్ 30కి ఉష్ణోగ్రతలు
- కరెంటు కోతలు, 13 రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ
- మూడు వేలకు పైగా విమానాలు బంద్
- ఒకట్రెండు రోజుల్లో మరింత విషమం!
- ఇళ్లలోనే ఉండండి: బైడెన్ సూచన

వాషింగ్టన్: అమెరికాపై 'చలి తుఫాను' విరుచుకుపడింది. కనీవినీ ఎరగని రీతిలో అతి శీతల గాలులతో ఈ మూల నుంచి ఆ మూల దాకా దేశమంతా వణికిపోతోంది. చాలాచోట్ల ఉష్ణోగ్రతలు మైనస్ 20 నుంచి మైనస్ 30 డిగ్రీల దాకా పడిపోతున్నాయి. జనాభాలో ఏకంగా 60 శాతం, అంటే 20 కోట్ల మందికి పైగా చలి గుప్పిట చిక్కి అల్లాడుతున్నారు. చివరికి సాధారణంగా వెచ్చగా ఉండే దక్షిణాది రాష్ట్రాలు కూడా చలికి వణుకుతున్న పరిస్థితి! దీన్ని తరానికి కేవలం ఒక్కసారి తలెత్తే 'అసాధారణ పరిస్థితి'గా అమెరికా వాతావరణ శాఖ అభివర్ణించింది. ప్రస్తుతం తలెత్తిన పరిస్థితి 'బాంబ్ సైక్లోన్'గా రూపాంతరం చెందుతోందని పేర్కొంది. దీనివల్ల వాయు పీడనం ఉన్నట్టుండి పడిపోయి పెను తుఫాన్లకు దారి తీస్తుంది. దేశవ్యాప్తంగా 'అత్యంత ఆందోళనకర' వాతావరణ పరిస్థితి నెలకొందని అధ్యక్షుడు జో బైడెన్ పేర్కొన్నారు. అత్యవసరమైతే తప్ప ఇల్లు కదలొద్దని ప్రజలకు సూచించారు. వచ్చే రెండు మూడు రోజులు పరిస్థితి మరింత దారుణంగా మారొచ్చన్న అంచనాల నేపథ్యంలో క్రిస్మస్‌కు సొంతూళ్లకు వెళ్లాల్సిన వాళ్లు తక్షణం బయల్దేరడం మంచిదన్నారు. ఇది గత 40 ఏళ్లలో 'అత్యంత చల్లని' క్రిస్మస్ కానుందని వాతావరణ నిపుణులు అంటున్నారు. చలి ధాటికి ఇప్పటికే చాలాచోట్ల క్రిస్మస్ వీకెండ్ సంబరాలు వెనకపట్టు పట్టాయి. ఈ పరిస్థితులు కనీసం మరో మూడు రోజుల పాటు కొనసాగుతాయన్న అంచనాలు మరింత భయపెడుతున్నాయి! పొరుగు దేశమైన కెనడాలోనూ పరిస్థితి దారుణంగా ఉంది.

ప్రాణాంతక గాలులు

అతి శీతల వాతావరణం దృష్ట్యా అమెరికాలో ఇప్పటికే 13కు పైగా రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ ప్రకటించారు. చాలాచోట్ల 100 కిలోమీటర్లకు పై చిలుకు వేగంతో అత్యంత చల్లని గాలులు ఈడ్చి కొడుతున్నాయి. వాటి దెబ్బకు దేశవ్యాప్తంగా ఎటు చూసినా కరెంటు సరఫరాలో అంతరాయం నెలకొంది. అసలే అతి శీతల వాతావరణంలో ఆదుకునే కరెంటు కూడా లేక జనం అల్లాడుతున్నారు. కనీసం 4 కోట్ల మంది కరెంటు కోతతో అల్లాడుతున్నట్టు సమాచారం. సాధారణంగా అతి శీతల వాతావరణముండే డెన్వర్‌లో కూడా గత 32 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా శుక్రవారం ఏకంగా మైనస్ 31 డిగ్రీలు నమోదైంది! షికాగో, డెన్వర్, డాలస్ వంటి పలుచోట్ల సాధారణంగా ఉన్న ఉష్ణోగ్రతలు కాస్తా గంటల వ్యవధిలోనే మైనస్‌లలోకి పడిపోయాయి!! దాంతో క్రిస్మస్ వేళ దేశవ్యాప్తంగా చాలాచోట్ల రోడ్డు రవాణా సేవలు స్తంభించిపోయాయి. కన్ను పొడుచుకున్నా ఏమీ కనిపించని అతి శీతల పరిస్థితుల కారణంగా ఒక్క శుక్రవారమే ఏకంగా మూడు వేలకు పైగా దేశీయ, అంతర్జాతీయ విమానాలు రద్దయ్యాయి. వేలాది విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి.



గురువారం అమెరికాలోని సెయింట్ లూయిస్‌లోని ఓ వీధిలో దట్టంగా మంచు కురుస్తుండగా ఓ వ్యక్తి బ్లాంకెట్ కప్పుకుని రోడ్డు దాటుతున్న దృశ్యం

ఏమిటీ బాంబ్ సైక్లోన్?

అమెరికాను అల్లాడిస్తున్న అతిశీతల వాతావరణానికి ప్రధాన కారణం ఆర్కిటిక్ బ్లాస్ట్. ఆర్కిటిక్ నుంచి వీచే అతి శీతల గాలులు కనీవినీ ఎరగనంతటి చలికి, హిమపాతానికి కారణమవుతాయి. ఈ పరిస్థితి స్థిరంగా కొనసాగి మరింత విషమిస్తే బాంబ్ సైక్లోన్‌గా పేర్కొంటారు. పొడి, చలి తరహా భిన్న గాలులు ఒక్కసారిగా కలిసిపోతే ఈ పరిస్థితి తలెత్తుతుంటుంది. తేలికైన వెచ్చని గాలి పైకి వెళ్తుంది. ఆ క్రమంలో ఏర్పడే మేఘాల వ్యవస్థ కారణంగా వాయు పీడనం అతి వేగంగా తగ్గిపోయి తుఫాను తరహా పరిస్థితులకు దారి తీస్తుంది. చుట్టూ ఉన్న అతిశీతల పరిస్థితులు మంచు తుఫానుగా మారతాయి. పీడనం ఎంత తగ్గితే దీని తీవ్రత అంత ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం అమెరికాలో ఇదే పరిస్థితి నెలకొంది. ఇది ఒకట్రెండు రోజుల్లో మరింత విషమించవచ్చని అంచనా. బాంబ్ సైక్లోన్ ధాటికి ఉష్ణోగ్రతలు గంటల్లోనే ఏకంగా 11 డిగ్రీలకు పైగా పతనమవుతుంటాయి! ఫలితంగా ప్రాణాంతకమైన చలి గాలులు చెలరేగుతాయి.



తిరుపతి జిల్లా తుమ్మూరులో లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



కర్నూలు జిల్లా చిన్నహ్యాట గ్రామంలో సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న మంత్రి గుమ్మనూరు జయరాం

గడప గడపకు మన ప్రభుత్వం



శ్రీకాకుళం జిల్లా మర్రివలసలో సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

క్లుప్తంగా...

నేడు వైకుంఠ ద్వారం 'ప్రత్యేక' టికెట్ల విడుదల

తిరుమల: జనవరి 2న వైకుంఠ ఏకాదశి నుంచి 10 రోజుల పాటు శ్రీవారి ఆలయ వైకుంఠ ద్వార దర్శనం కోసం ఈ నెల 24 న శనివారం ఉదయం 9 గంటలకు ఆన్‌లైన్‌లో ప్రత్యేక ప్రవేశ దర్శనం (ఎస్‌ఈడీ) టికెట్లను టీటీడీ విడుదల చేయనుంది. రోజుకు 20 వేల చొప్పున 10 రోజులకు 2 లక్షల టికెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయని టీటీడీ తెలిపింది.

గొర్రెల, మేకల పెంపకందారుల బోర్డు ఏర్పాటు చేయాలి

కేంద్రమంత్రికి ఎంపీ మస్తాన్‌రావు విజ్ఞప్తి

సాక్షి, న్యూఢిల్లీ : గొర్రెలు, మేకల పెంపకందారుల సంక్షేమం నిమిత్తం జాతీయ గొర్రెల, మేకల పెంపకందారుల బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్ర పశు సంవర్ధక శాఖ మంత్రి పురుషోత్తం రూపాలాకు వైఎస్సార్‌సీపీ ఎంపీ బీద మస్తాన్‌రావు విజ్ఞప్తి చేశారు. గొర్రెలు, మేకలు అనుబంధ ఉత్పత్తులపై 10 కోట్లమందికి పైగా ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. అయితే, ఉత్పాదకతలో వెనుకంజ వేస్తున్న నేపథ్యంలో గొర్రెలు, మేకలపై విస్తృత పరిశోధనలు జరగాల్సి ఉందన్నారు. దేశంలో మూడుకోట్లకు పైగా గొర్రెలు, మేకల రైతులు అసంఘటితంగా ఉన్నారని, వారిని ఒకే గొడుగు కిందకు తెచ్చి అభివృద్ధి చేయాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందన్నారు. ఉత్పాదకత పెంచడం, పరిశోధన, రైతుల అభివృద్ధికి జాతీయ గొర్రెల, మేకల అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి ఎంపీ మస్తాన్‌రావు వివరించారు. ఈ మేరకు లైవ్‌స్టాక్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ బృందం, ఏపీ, బిహార్, యూపీ, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, జమ్మూకశ్మీర్, ఒడిశా, మధ్యప్రదేశ్ సమన్వయకర్తలతో కలిసి కేంద్రమంత్రికి ఎంపీ బీదమస్తాన్‌రావు శుక్రవారం వినతిపత్రం అందజేశారు.

సీఎస్‌ను కలిసిన సచివాలయ ఉద్యోగుల సంఘ ప్రతినిధులు

సాక్షి, అమరావతి: ఇటీవల జరిగిన రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘ ఎన్నికల్లో విజయం సాధించిన ప్రతినిధులు శుక్రవారం సచివాలయం మొదటి బ్లాకులో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎస్‌ను కలిసినవారిలో సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కె.వెంకట్రామిరెడ్డితోపాటు ఇతర ప్రతినిధులు ఉన్నారు.

సంతృప్త స్థాయిలో 'సంక్షేమం'

పది పథకాల కింద ఈ నెల 27న 2.51 లక్షల మందికి రూ.403.73 కోట్లు జమ

- కొత్తగా 2.31 లక్షల మందికి వైఎస్సార్ పెన్షన్ కానుక
- అర్హులైన 44,543 మందికి కొత్తగా బియ్యం కార్డులు జారీ
- అలాగే, 14,401 మందికి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులు..
- మరో 14,531 మందికి ఇళ్ల స్థలాల పట్టాలు కొత్తగా మంజూరు
- జూన్ 22 నుంచి నవంబర్ 22 వరకు వచ్చిన ఫిర్యాదులు, దరఖాస్తుల ద్వారా అర్హుల గుర్తింపు
- 27న పథకాల పంపిణీకి ఏర్పాట్లు చేయాల్సిందిగా కలెక్టర్లకు సీఎస్ ఆదేశం



సాక్షి, అమరావతి: నవరత్నాలు–సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం నూతన ఒరవడిని లిఖిస్తోంది. గత ప్రభుత్వాలు సంక్షేమ పథకాల్లో లబ్ధిదారుల సంఖ్యను ఎలా తగ్గించాలనే ఆలోచన చేస్తే ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మాత్రం అర్హులైన లబ్ధిదారులెవ్వరూ మిగిలిపోకుండా సంతృప్త స్థాయిలో నవరత్నాలు–సంక్షేమ పథకాలను అమలుచేస్తోంది. వీటి అమలు సమయంలో ఎవరైనా అర్హత ఉండి పొరపాటున లేదా వివిధ కారణాలతో మిగిలిపోతే అలాంటి వారితో పాటు కొత్తగా అర్హులైన వారు కూడా దరఖాస్తు చేసుకునేందుకు వీలుగా ఏడాదికి రెండుసార్లు అవకాశమిస్తోంది. ఇలా జూన్‌లో ఒకసారి, డిసెంబర్‌లో ఒకసారి కొత్త లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలను అందిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది జూన్ నుంచి నవంబర్ వరకు అర్హులై, వివిధ పథకాలకు నోచుకోకుండా మిగిలిపోయిన లబ్ధిదారులతో పాటు అర్హత సాధించిన కొత్త లబ్ధిదారులకు ఈనెల 27న పథకాల లబ్ధిచేకూర్చాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. ఆ రోజున పది పథకాల ద్వారా 2,51,055 మంది లబ్ధిదారులకు రూ.403.73 కోట్లను ప్రభుత్వం నేరుగా వారి ఖాతాల్లో జమచేయనుంది. వీటితో పాటు కొత్తగా అర్హులైన అవ్వాతాతలు, వికలాంగులు, వితంతువులకు వైఎస్సార్ పెన్షన్ కానుకను అదేరోజు మంజూరు చేయనున్నారు. ఇలా కొత్తగా 2.31 లక్షల మందికి వైఎస్సార్ పెన్షన్ కానుకను మంజూరు చేయనున్నారు.

కొత్తగా 2.31లక్షల మందికి పెన్షన్లు

మరోవైపు.. ఇప్పటికే ఉన్న పెన్షన్లకు అదనంగా 2.31లక్షల మందికి వైఎస్సార్ పెన్షన్ కానుకను మంజూరు చేయనున్నారు. అలాగే, అర్హులైన 44,543 మందికి రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా బియ్యం కార్డులను మంజూరు చేయనుంది. అర్హులైన మరో 14,401 మందికి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులను మంజూరు చేయనున్నారు. అంతేకాక.. కొత్తగా అర్హులైన మరో 14,531 మంది అక్కచెల్లెమ్మల పేరు మీద ఇళ్ల స్థలాల పట్టాలు మంజూరు చేస్తున్నారు. ఇక ఈ ఏడాది జూన్ నుంచి నవంబర్ వరకు నవశకం లబ్ధిదారుల మేనేజ్‌మెంట్ పోర్టల్‌లో వచ్చిన దరఖాస్తులతో పాటు ఫిర్యాదులను పరిశీలించి అర్హులైన లబ్ధిదారులను సంతృప్త స్థాయిలో ఎంపిక చేశారు. వీరందరికీ ఈ నెల 27న నవరత్నాలు–సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చడానికి అవసరమైన ఏర్పాట్లుచేయాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి గురువారం కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదేశించారు.

27న 10 పథకాలలో మిగిలిపోయిన అర్హులైన లబ్ధిదారులకు నగదు జమ ఇలా..

పథకం	మిగిలిపోయిన అర్హులైన లబ్ధిదారులు	నగదు జమ (రూ.లలో)
జగనన్న అమ్మఒడి	43,710	56,82,30,000
వైఎస్సార్ వాహన మిత్ర	9,005	9,00,50,000
వైఎస్సార్ కాపు నేస్తం	17,351	26,02,65,000
వైఎస్సార్ నేతన్న నేస్తం	2,577	6,18,48,000
వైఎస్సార్ చేయూత	30,837	57,81,93,750
జగనన్న విద్యా దీవెన	1,22,833	2,25,05,00,000
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	863	1,29,45,000
జగనన్న చేదోడు	725	72,50,000
వైఎస్సార్ మత్స్యకార భరోసా	4,457	4,45,70,000
జగనన్న వసతి దీవెన	18,697	16,35,09,400
మొత్తం	2,51,055	403,73,61,150

అవగాహనతో మోసాలకు చెక్

- వినియోగదారుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు
- క్షేత్ర స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ
- ఎక్కడి నుంచైనా ఫిర్యాదు చేసే అవకాశం

సాక్షి, అమరావతి : ఏదైనా ఒక వస్తువును కొనుగోలు చేసిన తర్వాత అందులో నాణ్యత లేదని తెలిసినా, లేక పని చేయకపోయినా తిరిగి వెనక్కు ఇచ్చేస్తుంటాం. కానీ కొన్ని సంస్థలు అలా వెనక్కు తీసుకోవు. అప్పుడేం చేయాలో చాలా మందికి తెలియదు. తెలిసిన వారు కొద్దిమంది మాత్రమే జిల్లా వినియోగదారుల ఫోరంను ఆశ్రయిస్తుంటారు. ఇదంతా వ్యయప్రయాసలతో కూడుకున్న పని అని చాలా మంది వదిలేస్తుంటారు. ఇకపై ఒక వస్తువును కొనుగోలు చేసిన వారెవరూ కూడా నష్టపోకూడదని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. వినియోగదారుల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతోంది. అనుచిత వ్యాపార విధానాలు, తప్పుదారి పట్టించే ప్రకటనలు, నకిలీలు, నాసిరకం ఉత్పత్తులు, ఈ కామర్స్ మోసాల నుంచి రక్షణ పొందేలా వినియోగదారులకు అండగా నిలుస్తోంది. ఈ క్రమంలో ఫిర్యాదుల విచారణ, వేగవంతమైన దర్యాప్తు, సత్వర న్యాయం అందించేలా పూర్తి స్థాయిలో జిల్లా వినియోగదారుల ఫోరాలు, రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌ను నియమించింది. ఈ నెల 24న జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని హక్కుల రక్షణపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది.

మండల స్థాయిలో వినియోగదారుల సమాచార కేంద్రం

క్షేత్ర స్థాయిలో వినియోగదారులకు విద్య, వైద్యం, బ్యాంకింగ్, మందులు, పెట్రోలియం, గ్యాస్ ఇలా.. వివిధ ఉత్పత్తులు, సంస్థల ద్వారా లభించే సేవలపై విస్తృత ప్రచారం చేయనుంది. మండల స్థాయిలో డిప్యూటీ తహసీల్దార్ ఇన్‌చార్జిగా కన్స్యూమర్ రైట్స్ సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. దీనితో పాటు వినియోగదారుల హక్కుల రక్షణకు పోరాడుతున్న ఎన్జీవోలు, స్వచ్ఛంద సంస్థలను గుర్తించనుంది. వస్తువుల కొనుగోలు సమయంలో లభించే హక్కులపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంచేలా పాఠశాలలు, కళాశాలల్లో 'కన్స్యూమర్ క్లబ్స్'ను ప్రోత్సహించనుంది.

టీడీపీ మూకదాడి..

- వైఎస్సార్ సీపీ కార్యకర్తలు ఇద్దరికి తీవ్ర గాయాలు
- అన్నమయ్య జిల్లాలో 16 మందిపై కేసులు

బి.కొత్తకోట: అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గంలో టీడీపీ మూకలు మారణాయుధాలతో సామూహిక దాడులకు పాల్పడిన ఘటనలో ఇద్దరు వైఎస్సార్ సీపీ కార్యకర్తలు శుక్రవారం తీవ్రంగా గాయపడ్డారు. బాధితుడు చలపతి నాయుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన ప్రకారం ఘటన వివరాలు ఇవీ.. తంబళ్లపల్లె మండలం ఎద్దులవారిపల్లెకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త ఎ.చలపతినాయుడు(40) బైక్‌పై స్నేహితుడి ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా ముదివేడు– కోసువారిపల్లె మార్గమధ్యంలో టీడీపీకి చెందిన కొండ్రెడ్డి, మరికొందరు వాహనాల్లో వెంబడించి దాడికి దిగారు. మారణాయుధాలతో వెంటాడిన వారి నుంచి తప్పించుకునేందుకు పరుగులు తీసిన చలపతి నాయుడు ఎగువకొంగావారిపల్లెలో ఓ ఇంటిలో తలదాచుకోగా బయటకు లాక్కొచ్చి ఇనుప రాడ్లతో కొట్టారు. బాధితుడి ఆర్తనాదాలు విన్న శ్రీకాంత్‌రెడ్డి వారిని వారించే ప్రయత్నం చేయడంతో రెచ్చిపోయి కొడవలితో దాడి చేశారు. అక్కడకు చేరుకునేందుకు ప్రయత్నించిన గ్రామస్తులపై కొండ్రెడ్డి ముఠా రాళ్ల దాడికి పాల్పడింది. బాధితులను కాపాడిన స్థానికులు వారిద్దరిని బైక్‌పై మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా, కొండ్రెడ్డి గ్యాంగ్ వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపైకి రాళ్లు విసురుతూ రాడ్లు, కర్రలు, క్రికెట్ బ్యాట్, ఇనుప వాటర్‌పైపులు, గడ్డపారలతో దాడులకు దిగి గ్రామంలో భయానక వాతావరణం సృష్టించింది. ఘటనా స్థలంలో రాళ్లు, పగిలిన ఇటుకలు కుప్పలుగా కనిపించాయి. 16 మంది నిందితులపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ శివాంజనేయులు తెలిపారు. ఎగువ కొంగావారిపల్లెకు చెందిన టీడీపీ కార్యకర్తలను పరామర్శించేందుకు వెళ్తున్న కొండ్రెడ్డి గ్యాంగ్ దాడులకు తెగబడినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు.

●బాబే చెప్పారు.. సంక్షేమ పాలన కావాలంటే సైకిల్ పోవాలి

బొబ్బిలిలో టీడీపీ కార్యకర్తలతో నినాదాలు చేయించిన చంద్రబాబు



సాక్షి ప్రతినిధి, విజయనగరం: 'సంక్షేమ పాలన కావాలంటే సైకిల్ పోవాలి' అని సాక్షాత్తూ టీడీపీ అధినేత చంద్రబాబే తన పార్టీ కార్యకర్తలతో నినాదాలు చేయించారు. తరువాత తమాయించుకొని సైకిల్ రావాలని చెప్పించారు. విజయనగరం జిల్లా బొబ్బిలిలో శుక్రవారం రాత్రి జరిగిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ఈ సంఘటన జరిగింది. ఈ సభలో చంద్రబాబు ప్రసంగమంతా అబద్ధాలు, తడబాట్లతో సాగింది. రాష్ట్రానికి తాను చేసిన మేలేమీ లేకపోవడంతో ఎన్.టి.రామారావు హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలను, ఎన్టీఆర్ గొప్పతనాన్ని ప్రస్తావించారు. తన పాలనలో ప్రైవేటుపరం చేసిన ఎన్‌సీఎస్ సుగర్ ఫ్యాక్టరీ ఇప్పుడు వైఎస్సార్ సీపీ పాలనలో నష్టాల పాలైందంటూ అబద్ధాలు చెప్పడంతో అంతా నిర్ఘాంతపోయారు. ప్రజలు ఒక్క ఛాన్స్ అని అడిగిన జగన్‌ను గెలిపించారని, ఆయన భస్మాసురుడై జనం నెత్తిన చేయిపెడుతున్నాడని ఆరోపించారు. జగన్ తనకే రాజకీయాలు నేర్పిస్తున్నారని వాపోయారు. జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించకపోతే ఈ రాష్ట్రానికి ఇవే చివరి ఎన్నికలని చెప్పారు. తెలుగు ప్రజల కోసం తెలంగాణలోనైనా, అమెరికాలోనైనా, ఆస్ట్రేలియాలోనైనా ఎక్కడైనా ఉంటానని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నకిలీ అని, తాడేపల్లి ప్యాలెస్ కూడా నకిలీ అని ఆరోపించారు. తనకు మళ్లీ అధికారం ఇచ్చి ఉంటే పింఛను రూ.3,000 చేసేవాడినన్నారు. రూ.3 వేలు ఇస్తానన్న జగన్‌మోహన్‌రెడ్డికన్నా తానే గొప్పంటూ చెప్పుకోవడం గమనార్హం. విశాఖ రాజధాని పేరుతో రూ.40 వేల కోట్ల ఆస్తులను మెడపై కత్తిపెట్టి రాయించుకున్నారన్నారు. అమరావతి ఒక్కటే రాజధానిగా ఉండాలని, దీనికి సంఘీభావం ప్రకటించాలని కార్యకర్తలను పదేపదే వేడుకొన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టును తానే ప్రారంభించానని, తోటపల్లి ప్రాజెక్టును పూర్తి చేసిందీ, ప్రారంభించిందీ తానేనని, ఇప్పుడు అవన్నీ పడకేశాయంటూ అర్థంలేని వ్యాఖ్యలు చేయడంతో కార్యకర్తలే నిర్ఘాంతపోయారు. మహిళలకు ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు తానే అమలు చేశానన్నారు. ఇంకా ప్రసంగించాలని ఉన్నా తనకు అలర్జీ ఉందని, ఆరోగ్య సమస్యలు ఉన్నాయని తన అశక్తతను బయటపెట్టారు.

ప్రశ్న, జవాబు కీలపై అభ్యంతరానికి రూ.100 చెల్లించాలి

ఏపీపీఎస్సీ కొత్త నిబంధన

- పోస్టుల భర్తీలో విపరీత జాప్యం తప్పించేందుకే ఈ నిబంధన
- వేలాదిగా తప్పుడు అభ్యంతరాలు వస్తుండటంతో నిర్ణయం
- అభ్యంతరం సరైనదని తేలితే ఆ డబ్బులు తిరిగి చెల్లింపు

సాక్షి, అమరావతి: వివిధ పోస్టుల భర్తీకి నిర్వహించే పరీక్షల్లో ఇచ్చే ప్రశ్నలు, వాటి జవాబులపై అభ్యర్థులు లేవనెత్తే అభ్యంతరాలకు ఒక్కో దానికి రూ.100 చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కొత్త నిబంధన విధించింది. ఇటీవల విడుదల చేసిన రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్లు అన్నింటికీ ఈ నిబంధన వర్తిస్తుందని స్పష్టం చేసింది. కమిషన్ నిర్వహించే వివిధ పరీక్షల్లో కీలపై వస్తున్న వేలాది అభ్యంతరాల్లో తప్పుడువే అత్యధికంగా ఉంటున్నాయి. 'కమిషన్ నిర్వహించిన రిక్రూట్‌మెంట్ పరీక్ష (స్క్రీనింగ్ టెస్టు)ల్లో ఆబ్జెక్టివ్ టైప్ పేపర్‌లోని ప్రశ్నలు, వాటి సమాధానాల కీలకు వ్యతిరేకంగా అభ్యర్థులు తప్పుడు, అసంబద్ధమైన అభ్యంతరాలను వేలాదిగా దాఖలు చేస్తున్నారు. వీటిని పరిశీలించి పరిష్కరించే క్రమంలో ఫలితాల ప్రకటన సహా ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో విపరీత జాప్యం జరుగుతోంది. అందువల్ల కమిషన్ నిర్వహించే అన్ని పరీక్షలకు వర్తించేలా ఒక నిబంధన చేర్చాలని కమిషన్ నిర్ణయించింది. దీని ప్రకారం ప్రశ్న పత్రం, జవాబు కీ, ఇతర విషయాలకు సంబంధించిన వివాదాల పరిష్కారం కింద ఈ నిబంధన పెట్టాలని కమిషన్ నిర్ణయించింది. ఇకపై అభ్యర్థి ప్రశ్న, జవాబు కీకి వ్యతిరేకంగా లేవనెత్తే ప్రతి అభ్యంతరానికి రూ.100 చొప్పున నిర్ణీత గడువులోగా చెల్లించాలి. తుది పరిశీలనలో ఈ అభ్యంతరాల్లో నిజమైన వాటిని దాఖలు చేసిన అభ్యర్థులకు ఆ మొత్తాన్ని తిరిగి కమిషన్ చెల్లిస్తుంది.' అని కమిషన్ కార్యదర్శి హెచ్.అరుణ్‌కుమార్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కొత్త నిబంధనను అదనంగా జోడించిన నోటిఫికేషన్ల నంబర్లు : 08/2021, 16/2022, 09/2021, 17/2022, 10/2021, 18/2022, 14/2021, 14/2022, 15/2021, 15/2022, 23/2021, 24/2021, 6/2022, 11/2022, 12/2022, 19/2022, 20/2022, 21/2022, 25/2022, 28/2022

చేసిందేమీ లేక చంద్రబాబు సొల్లు కబుర్లు

- ఆ గిమ్మిక్కులు చూసి ప్రజలు మోసపోరు
- టీడీపీకి ఇవే చివరి ఎన్నికలు : మంత్రి బొత్స మండిపాటు
- గిరిజనుల జీవితాలతో ఆటలొద్దు : ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర
- సీఎం వల్లే బీసీలకు రాజ్యాధికారం : మంత్రి ధర్మాన



మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం, పీడిక రాజన్న దొర, మంత్రులు, తదితరులు

సాక్షి ప్రతినిధి, విజయనగరం/ శ్రీకాకుళం రూరల్ : తన పద్నాలుగేళ్ల పాలనలో చేసిందేమీ లేకే చంద్రబాబు ఇప్పుడు సొల్లు కబుర్లు చెబుతున్నారని, ప్రజలు ఆ మాటలను నమ్మేంత అమాయకులు కాదని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి, వైఎస్సార్‌సీపీ రీజినల్ కోఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన వైఎస్సార్‌సీపీ జిల్లా స్థాయి విస్తృత సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాడు వైఎస్ రాజశేఖర రెడ్డి, నేడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన రాష్ట్రానికి స్వర్ణ యుగమని, ఈ విషయమై చంద్రబాబుతో చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. మూడు రాజధానులను మూడు ముక్కలాటలని చంద్రబాబు వ్యాఖ్యానించడం దారుణం అని మండిపడ్డారు. ఉత్తరాంధ్రలో సభలు పెట్టి, విశాఖ రాజధాని వద్దంటూ ఎవరో నలుగురితో చేతులూపిస్తే అది ప్రజాభిప్రాయం ఎలా అవుతుందని ప్రశ్నించారు. రానున్నవే టీడీపీకి తుది ఎన్నికలని, మళ్లీ వైఎస్సార్ సీపీయే అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. చంద్రబాబు సభలను ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలు.. ఈటీవీ, ఏబీఎన్, టీవీ5 వంటి చానెళ్లు పదేపదే చూపిస్తూ భూ మండలం బద్దలైపోయినట్టు అబద్ధాలను ప్రచారం చేస్తున్నాయని అన్నారు.

గతంలో ఏం చేశారో గుర్తు లేదా చంద్రబాబూ?

గిరిజనుల జీవితాలతో ఆటలాడొద్దని, గతంలో ఏం చేశారో చంద్రబాబుకు గుర్తుకు రావట్లేదా అని ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి పీడిక రాజన్నదొర ప్రశ్నించారు. బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే విషయమై చంద్రబాబు డ్రామాలాడుతున్నారని, ఆ నాటకాలు ఆపాలని ధ్వజమెత్తారు. 2017లో శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన బాబు.. ఇప్పుడు ఇక్కడ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణితో వారిని ఎస్టీ జాబితాలో చేర్చొద్దంటూ ఆందోళన చేయించడం హాస్యాస్పదమని అన్నారు. వాస్తవానికి బోయలను ఎస్టీల్లో చేర్చే విషయమై పరిశీలనకు తమ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ వేసిందని చెప్పారు. ఆ కమిషన్ ఏమని సిఫారసు చేస్తుందో చూడాలన్నారు. గతంలో ఎన్టీఆర్‌కు, ప్రజలకు చేసిన మోసాల ఫలితంగానే ఇప్పుడు టీడీపీకి ఖర్మ పట్టిందని వ్యాఖ్యానించారు.

బాబూ.. ఏ ముఖం పెట్టుకుని వచ్చావు?

బీసీలకు రాజ్యాధికారం ఇచ్చి, వారికి ఉన్నతమైన పదవులు కట్టబెట్టింది ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని, ఏ ముఖం పెట్టుకుని ప్రతిపక్ష నేత చంద్రబాబు రాజాంలో బీసీ సదస్సు అంటూ పర్యటించారని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ధ్వజమెత్తారు. శుక్రవారం ఆయన శ్రీకాకుళంలోని అంబేడ్కర్ ఆడిటోరియంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడారు. టీడీపీ హయాంలో ఒక్క బీసీ నేతనైనా చట్టసభకు తీసుకెళ్లేందుకు పదవి ఇచ్చారా అని ప్రశ్నించారు. ఎన్టీఆర్ మద్యపాన నిషేధం అమలు చేస్తే చంద్రబాబు, రామోజీరావులు కలిసి ఆ నిషేధాన్ని ఎత్తివేశారని గుర్తు చేశారు. దౌర్భాగ్యపు రాతలు రాయడంలో ఈనాడుకు.. నమ్మించి మోసం చేయడంలో చంద్రబాబుకు ఎవ్వరూ సాటిరారన్నారు. రాష్ట్రంలో నివాసం ఉండని చంద్రబాబుకు ఏపీతో ఏమి సంబంధమని ప్రశ్నించారు.

గణనీయంగా పాడి పరిశ్రమ వృద్ధి

పాడిపరిశ్రమ అభివృద్ధిపై మంత్రి సీదిరి అప్పలరాజు



సాక్షి, అమరావతి : రాష్ట్రంలో పాడి పరిశ్రమ ప్రగతి పథంలో పయనిస్తోందని పశు సంవర్ధక, డెయిరీ డెవలప్‌మెంట్, మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో పాడి రంగం అభివృద్ధిపై సచివాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో కంటే మిన్నగా ఈ మూడున్నరేళ్లలో గణనీయమైన వృద్ధి రేటును నమోదు చేసినట్లు వివరించారు. పాడి రైతుల శ్రేయస్సే లక్ష్యంగా ఆర్బీకే స్థాయిలో అవినీతి రహిత, పారదర్శక సేవలను అందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. 2018–19తో పోలిస్తే తాజాగా పాల ఉత్పత్తిలో 108.14 శాతం, మాంసం ఉత్పత్తిలో 131.24 శాతం, గుడ్ల ఉత్పత్తిలో 133.89 శాతం వృద్ధి నమోదైందన్నారు. పశుగణ రంగం ద్వారా రాష్ట్ర స్థూల జాతీయ ఉత్పత్తి (జీఎస్‌డీపీ) రూ.91,633 కోట్ల నుంచి రూ.1,28,851 కోట్లకు పెరిగిందన్నారు. కేవలం పాల ఉత్పత్తి ద్వారా రాష్ట్రానికి రూ.69,802 కోట్లు వస్తోందన్నారు.

పశువుల ఆరోగ్యంపై శ్రద్ధ

ప్రభుత్వం పాడి మహిళా రైతులకు పూచీకత్తు లేని బ్యాంకు రుణాలు ఇప్పించి పాడి పెంపకాన్ని ప్రోత్సహిస్తోందని అప్పలరాజు చెప్పారు. ఇందులో భాగంగా వైఎస్సార్ చేయూత పథకానికి జగనన్న పాల వెల్లువను అనుసంధానం చేసి ఈ ఏడాది లక్ష్యానికి మించి దాదాపు 1.50 లక్షల ఆవులు, గేదెలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. జగనన్న జీవక్రాంతి పథకం ద్వారా 90వేల గొర్రెలు, మేకలను అందించామన్నారు. గతంలో పశువుల కొనుగోలు అనే స్కీమ్ పెద్ద స్కామ్‌గా ఉండేదన్నారు. రూ.133.58 కోట్లతో 175 సంచార పశు ఆరోగ్య రథాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. పశువులను నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు వైఎస్సార్ పశు బీమా కింద ఇప్పటివరకూ రూ.78 కోట్ల చెల్లించామని, మరో రూ.78 కోట్లు చెల్లించేందుకు సీఎం ఆమోదం తెలిపారన్నారు. అలాగే, 58 వైఎస్సార్ దేశీయ గోజాతుల పెంపక కేంద్రాలను ప్రారంభించామన్నారు. మరో 25 కేంద్రాలను ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు.

రోజుకు నాలుగు కోట్ల లీటర్ల పాల ఉత్పత్తి

రాష్ట్రం ప్రభుత్వం ప్రోత్సాహంతో పాడి పరిశ్రమ రోజుకు నాలుగుకోట్ల లీటర్ల మేర పాల ఉత్పత్తి చేస్తోందని మంత్రి తెలిపారు. ఇందులో రెండుకోట్ల లీటర్ల పాలను గృహ అవసరాలకు వినియోగిస్తుండగా మరో 60 లక్షల లీటర్లు ప్రైవేట్ డైరీలు సేకరిస్తున్నాయన్నారు. మిగతా 1.40 కోట్ల లీటర్లను స్ట్రీమ్‌లైన్ చేసేందుకు రూ.3వేల కోట్లతో మహిళా డెయిరీ సహకార సంఘాలు, బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు ఏర్పాటుచేస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే 17 జిల్లాల్లో 1,727 సంఘాలను ఏర్పాటు చేశామన్నారు. అంతేగాక.. చిన్న గ్రామాల్లో ఆటోమేటెడ్ మిల్క్ కలెక్షన్ పాయింట్లను కూడా అందుబాటులోకి తెస్తున్నామన్నారు. మరోవైపు.. అమూల్‌తో ఒప్పందం చేసుకుని పాల సేకరణ రేటును పెంచడం ద్వారా రైతులకు రూ.2,446 కోట్ల మేర అధికంగా లబ్ధిచేకూరిందన్నారు రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సంచాలకుడు అమరేంద్రకుమార్, రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ కె.కన్నబాబు పాల్గొన్నారు.

ఏపీ ఇన్ పార్లమెంట్

ఏపీలో 12 యూనిట్ల ద్వారా జీడిపొట్టు ఆయిల్ ఉత్పత్తి


రాజ్యసభలో వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ప్రశ్నకు కేంద్రం జవాబు | రాజ్యసభ

సాక్షి, న్యూఢిల్లీ: జీడి పొట్టు ఆయిల్ ఉత్పత్తి, ఎగుమతులు పెంచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఉద్యానవన పంటల సమగ్ర అభివృద్ధి మిషన్, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కింద ఆంధ్రప్రదేశ్‌లో 2005–06 నుంచి 2021–22 వరకు 15,006 హెక్టార్లలో జీడిమామిడి సాగును అభివృద్ధి చేసిందని కేంద్ర వ్యవసాయ, రైతుసంక్షేమ శాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్ చెప్పారు. శ్రీకాకుళం జిల్లాలో 12 ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా జీడిపొట్టు ఆయిల్ ఉత్పత్తి జరుగుతోందని తెలిపారు. రాజ్యసభలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబిచ్చారు. జీడిపిక్కల సాగు విస్తరించడం ద్వారా మాత్రమే జీడిపొట్టు ఆయిల్ ఉత్పత్తి వృద్ధి చెందుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 2016–17లో 111.4 మెట్రిక్ టన్నులు, 2017–18లో 116.9 మెట్రిక్ టన్నులు, 2018–19లో 109.9 మెట్రిక్ టన్నులు, 2019–20లో 115.4 మెట్రిక్ టన్నులు, 2020–21లో 121.2 మెట్రిక్ టన్నులు, 2021–22లో 127.2 మెట్రిక్ టన్నుల జీడిపిక్కలు ఉత్పత్తి చేసినట్లు వివరించారు.

విశాఖ, అనంతపురాల్లో లాజిస్టిక్ పార్కులు

విశాఖపట్నం, అనంతపురాల్లో మల్టీమోడల్ లాజిస్టిక్ పార్కులు అభివృద్ధి చేస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ప్రశ్నకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయమంత్రి సోం ప్రకాష్ జవాబిచ్చారు. కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ వివిధ రాష్ట్రాల్లో మొత్తం 35 ప్రదేశాలను గుర్తించి మల్టీమోడల్ లాజిస్టిక్ పార్కులు అభివృద్ధి చేస్తోందని, వాటి పనులు వివిధదశల్లో ఉన్నాయని తెలిపారు. దేశంలో లాజిస్టిక్ పార్కులు అభివృద్ధి చేయడం ద్వారా లాజిస్టిక్ సమర్థత పెంచి వ్యయాన్ని తగ్గించడం నేషనల్ లాజిస్టిక్ పాలసీ ముఖ్య ఉద్దేశమని చెప్పారు.

ఏపీలో అత్యధికంగా పామాయిల్ ఉత్పత్తి



దేశవ్యాప్తంగా చూస్తే ఆంధ్రప్రదేశ్‌లో పామాయిల్ అత్యధికంగా ఉత్పత్తి అవుతోందని కేంద్ర వ్యవసాయ, రైతుసంక్షేమ శాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్.. వైఎస్సార్‌సీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నకు జవాబిచ్చారు. 2017–18 నుంచి 2022–23లో ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 3,29,150 టన్నుల క్రూడ్ పామాయిల్ ఉత్పత్తి అయితే.. ఆంధ్రప్రదేశ్‌లో 2,80,799 టన్నులు ఉత్పత్తి అయిందని వివరించారు.

రైల్వే డీపీఆర్‌ను పునఃపరిశీలించాలని ఆదేశం



విజయవాడ–గుంటూరు మధ్య అమరావతి మీదుగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు డీపీఆర్‌ను పునఃపరిశీలించాలని జోనల్ రైల్వేను ఆదేశించినట్లు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. ముఖ్యంగా అమరావతి రూట్‌లో రైల్వే ప్రయాణికుల ట్రాఫిక్‌తోపాటు ప్రాజెక్టు వ్యయవివరాలను మరోసారి అంచనా వేసి నివేదిక ఇవ్వాలని కోరినట్లు బీఆర్ఎస్ ఎంపీ సురేశ్‌రెడ్డి ప్రశ్నకు జవాబిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఫారం నెం - VI(ఎ)

(2013 సంవత్సరం 30వ చట్టం భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19, సబ్‌రూల్ (1)అనుసరించి

ప్రాథమిక ప్రకటన

రి.క. నెం.: 4352/2021-G1 తేది : 19-12-2022

ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా భూములను గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం కొండెపాడు గ్రామము నందు ప్రజా ప్రయోజనమునకై అనగా "సీటి పారుదల సౌకర్యం పెంపు నిమిత్తం "గుంటూరు ఛానల్ పొడిగింపు"(Km 47.00 నుండి Km 76.400 వరకు)పథకము ద్వారా య. 38.57 సెంట్ల భూమి కావలయునని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, శ్రీయుత జిల్లా కలెక్టరు గుంటూరు జిల్లా వారు 2013వ సంవత్సరము, 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్ట పరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) నిబంధనలను అనుసరించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఇందుమూలంగా నోటీసు జారీ చేయడ మైనది.

ఆంధ్రప్రదేశ్ భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టం (2018 లోని 22 వ చట్టం) ద్వారా సవరించబడిన విధంగా 2013 భూసేకరణ పునరావాసం, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టం (2013 లో 30 వ చట్టం) సెక్షన్ 10A ప్రకారం సామాజిక ప్రభావ అంచనా ప్రకటనకు మినహాయింపు ఇవ్వడమైనది. సదరు విషయమును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము అమరావతి, స్టేట్ గజిట్ మరియు Form-A(2) నోటిఫికేషన్ స్టేట్ గజిట్ W.No.19 తేది : మే 12, 2022 ద్వారా ప్రకటన చేయడమైనది.

చట్టములోని సెక్షన్ 43(1) మేరకు ప్రభావిత కుటుంబాలకు సహాయ పునరావాస చర్యలు చేపట్టుట కొరకు ప్రభుత్వ ఉత్తర్వులు నెం.1 రెవిన్యూ (భూ.సే) శాఖ తేది: 02.01.2015 నందు ఇవ్వబడిన ప్రకటన ద్వారా సంయుక్త కలెక్టర్, గుంటూరు వారిని ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ గా నియమించడమైనది.

ఈ భూసేకరణ వలన నిర్వాసితులైన కుటుంబాలు ఏమియులేవు.

కలెక్టరు గుంటూరు జిల్లా వారు పైన పేర్కొన్న చట్టంలో సెక్షన్ 12 క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించి శ్రీయుత రెవిన్యూ డివిజనల్ అధికారి, గుంటూరు వారికీ, వారి సిబ్బందికి మరియు వారి పనివారలకు ఈ భూముల భూసేకరణకై పై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు అధికారము ఇవ్వబడినది.

చట్టంలోని 11(4) విభాగం క్రింద కలెక్టరు పూర్వ ఆమోదం లేకుండా అట్టి ప్రకటనను ప్రచురించిన తేది నుండి ఏదేని లావాదేవీ లేదా ఏదేని భూమి యొక్క లావాదేవీలు కారణం అంటే అమ్మకం / కొనుగోలు మున్నగునవి లేదా అట్టి భూమిపై ఏవేని తాకట్టులను సృష్టించడం ఏ వ్యక్తి చేయరాదు.

పై చట్టం సెక్షన్ 15 ను అనుసరించి భూసేకరణపై ఏవిధమైన అభ్యంతరములు / ఆక్షేపణలు ఉన్న యెడల సంబంధిత వ్యక్తి / వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించిన తేది నుండి 60 (అరువది) దినములలోగా శ్రీయుత జిల్లా కలెక్టర్ , గుంటూరు /శ్రీయుత రెవిన్యూ డివిజనల్ అధికారి, గుంటూరు వారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకోనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : గుంటూరు మండలము : ప్రత్తిపాడు గ్రామము : కొండెపాడు

వరుస సంఖ్య	సర్వే నెం	భూమి వివరణ	మొత్తం విస్తీర్ణము య.సెం	భూసేకరణ చేయు విస్తీర్ణం య.సెం	సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా	హద్దులు				చెట్లు, కట్టడములు మరియు ఇతరముల వివరములు
						ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	
1	15-B2	సర్కారు పుంజ	12.29	1.13	అరుముళ్ళ సుబ్బారెడ్డి	15-B2	16	15-B2	25	
2				2.35	అరుముళ్ళ రస్మిత	15-B2	16	15-B2	25,26	
3	24-2	సర్కారు పుంజ	6.93	0.16	నల్లూరి పరమేశ్వరరావు	24-2	24-2	24-2	24-2	
4				0.54	అరుమళ్ళ ప్రభాకర్‌రెడ్డి	24-2	25	26	24-2	
5				1.29	తియ్యగూర ప్రియాంక గారె అనంతలక్ష్మి	24-2	26	24-2	31	
6	25-2	సర్కారు పుంజ	2.38	0.36	అరుమళ్ళ ప్రభాకర్ రెడ్డి	25-2	25-2	26	24	
7				0.31	కొల్లి వసంత లక్ష్మీ	25-2	15	26	25-2	
8		సర్కారు		0.30	తమ్మా సాంబిరెడ్డి	24	26-A	26-A	24	
9	26-A	పుంజ	2.60	0.38	తమ్మా లలితకుమారి	24,25	26-A	26-A	26-A	
10				0.28	అరుముళ్ళ శంకరరెడ్డి	25	15	26-A	26-A	
11	30-A	సర్కారు పుంజ	6.75	0.89	వెలగా భాస్కరరావు	31	30-A	30-A	33	
12				0.03	వెలగా మల్లేశ్వరరావు	30-A	30-A	30-A	33	
13				0.40	చాగంటి రమాదేవి	31	31	30	31	
14	31	సర్కారు	5.84	0.83	చాగంటి వెంకట మహేశ్వరరావు	31	31	30	31	
15		పుంజ		0.75	చాగంటి బాపారావు	31	24	31	31	
16	33	సర్కారు పుంజ	9.91	1.06	కోటపాటి జయమ్మ	33	30	33	33	
17				0.03	మన్నె మాధవి	33	33	33	33	
18				0.95	తోకల సరస్వతమ్మ నర్రా నాగశ్రీ	33	33	33	33	
19				1.22	చాగంటి భారతమ్మ	33	33	34,35	33	
20	34-A	సర్కారు పుంజ	1.39	1.18	కోటా అప్పారావు	33	35	34-B	41	
21	34-B	సర్కారు	1.61	0.34	బండ్లమూడి సాంబశివప్రసాద్	34-A	34-B	34-B	41	
22				0.11	గద్దం నాగ మల్లేశ్వరరావు	34-B	34-B	34-B	41	
23				0.05	చాగంటి హరిబాబు	34-B	34-B	34-C	41	
24	34-C	సర్కారు పుంజ	1.92	0.01	చాగంటి హరిబాబు	34-B	34-C	34-C	41	
25	35-1	సర్కారు పుంజ	7.65	0.04	మన్నె మాధవి	33	35-1	35-1	41	
26	52-2C	సర్కారు పుంజ	2.24	0.17	పచ్చల సాంబశివరావు	52-2C	53	54	52-2C	
27	53-A	సర్కారు పుంజ	1.00	0.22	కుర్రా సునీత	53-A	41	53-B	53-A	
28				0.54	కుర్రా సునీత	53-A	41	53-B	52	
29	53-B	సర్కారు	0.8	0.1	కోటపాటి చంద్రశేఖరరావు	53-B	53-B	54	52	
30		పుంజ		0.1	కోటపాటి సత్యనారాయణ	53-B	41	54	53-B	
31	54-1	సర్కారు	2.03	0.87	పచ్చల సాంబశివరావు	52	54-1	54-2A	55	
32		పుంజ		0.71	కుర్రా సునీత	52 53	41	54-2A	54-1	
33	54-2A	సర్కారు		0.54	బండ్లమూడి శ్రీనివాసరావు	54-1	54-2A	54-2A	55	
34		పుంజ	3.98	0.02	బండ్లమూడి సాంబశివరావు	54-1	54-2A	54-2A	54-2A	
35				0.05	బండ్లమూడి చిన కోటేశ్వరరావు	54-2A	54-2A	54-2A	55	
36	55-1	సర్కారు	15.98	0.93	కొమ్మినేని ప్రమీలారాణి మరియు బండ్లమూడి పద్మారావు	55-1	55-1	152	55-1	
37		పుంజ		0.69	నల్లూరి నాగ సంజీవకుమారి	55-1	55-2	152	55-1	
38	55-3	సర్కారు పుంజ	1.19	0.49	జంపని నాగమల్లేశ్వర రావు	55-3	54	55-3	55-2	
39		సర్కారు		0.93	నల్లూరి శిరీష	145	141-A	141-A	141-A	
40	141-A	పుంజ	7.14	1.27	కుందూరి రామాదేవి	141-A	141-A	141-A	V.NO:111 ENAMADALA	
41				0.19	ఉస్సేపల్లి మహేష్‌రెడ్డి	145	141-B	141-A	141-A	
42	141-B	సర్కారు పుంజ	2.69	0.59	ఉస్సేపల్లి మహేష్‌రెడ్డి	145	141-B 142	141-B	141-A	
43	142	సర్కారు పుంజ	3.22	0.04	ఉస్సేపల్లి మహేష్‌రెడ్డి	141	142	142	141	
44		సర్కారు		0.05	ఉప్పల శిల్పశ్రీ	145-B	145-B	141	145-B	
45	145-B	పుంజ	4.29	0.73	ఉస్సేపల్లి మాధవరెడ్డి	145-B	145-C	141	145-B	
46				0.45	వణుకూరి వేంకటేశ్వరరెడ్డి	147	145-C	145-B	145-B	
47	145-C	సర్కారు	2.05	0.69	మన్నె మాధవి	147	145-C	145-C	145-B	
48		పుంజ		0.49	ముప్పాళ్ల సాంబ్రాజ్యం	145-C	145-C	141.	145-B	
49	147-A1	సర్కారు	7.77	0.35	ముప్పాళ్ల వెంకాయమ్మ	148	147-B	147-A1	147-A1	
50		పుంజ		0.6	షేక్ కరిముల్లా, షేక్ ఆదాంషఫీ షేక్ మాబు సుభాని	147- A1	147-B	147-A1	147-A1	
51				0.93	వణుకూరి వేంకటేశ్వరరెడ్డి	147-A1	147-B	145	147-A1	
52	147-B	సర్కారు	3.18	0.76	తుమ్మల శైలజ	148	147-B	147-B	147-A1	
53		పుంజ		0.29	నూకవరపు నాగ సరోజినీ	147-B	147-B	145	147-A1	
54	149-1C	సర్కారు పుంజ	0.96	0.01	బండ్లమూడి శివ మల్లికార్జునరావు	149-1C	153	149-1D	149-1C	
55	149-1D	సర్కారు పుంజ	0.97	0.05	షేక్ శిలార్ బుడే	149-1C	153	149-2	149-1D	
56	149-2	సర్కారు పుంజ	3.14	0.19	మోపర్తి వెంకటరత్నం	149-1D	153	148	149-2	
57	153-B	సర్కారు పుంజ	1.26	0.04	బండ్లమూడి అచ్చయ్య	153-B	154	153-C	153-B	
58				0.37	చాగంటి సరోజినీ	153-B	154 155	153-C	153-C	
59				0.76	చాగంటి పద్మావతి	153-C	155	153-C	153-C	
60				0.34	మల్నేడి శివకుమారి	153-C	155	153-C	153-C	
61	153-C	సర్కారు	9.81	1.56	మల్నేడి సాంబశివరావు	153-C	153-C	153-C	149	
62		పుంజ		0.79	బండ్లమూడి సరిత	153-C	153-C	153-C	149	
63				0.24	యలవర్తి సత్యదేవప్రసాద్	153-C	153-C	153-C	149	
64				1.03	బండ్లమూడి సాంబశివరావు	153-C	153-C	148	149	
65	154	సర్కారు పుంజ	1.87	1.45	బండ్లమూడి అచ్చయ్య	152	155	155	153	
66	155-A1	సర్కారు పుంజ	1.15	0.01	మండలపు శ్రీనివాసరావు	152	155-A1	155-A1	154	
67	155-C1	సర్కారు పుంజ	2.39	0.33	మండలపు శ్రీనివాసరావు	154	155-C1	155-C1	153	
68	68	G.P.	0.01	0.01	గ్రామ కంఠం	55	-	152	68	
69	148-B	సర్కారు పుంజ	2.61	2.61	శ్రీవేణుగోపాల స్వామి వారి దేవస్థానం	149 153	148-B	147	148-B	
		మొత్తం		38.57						

ప్రదేశం : గుంటూరు
తేది : 19-12-2022

సం/- యం. వేణుగోపాల్‌రెడ్డి IAS
కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్, గుంటూరు జిల్లా

ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్
ఇంజనీర్-ఇన్-చీఫ్ కార్యాలయం, APIIC లిమిటెడ్, 9వ అంతస్థు, APIIC టవర్-I, IT పార్క్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. వెబ్: www.apiic.in, ఇ-మెయిల్ ఐడిలు: engineer-in-chief@apiic.in; g.nagabhushanam@gov.in

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

టెండరు ప్రకటన నం.06ENC/APIIC/2022-23, తేది:22-12-2022

T.N.No.06: ఆంధ్ర ప్రదేశ్, కర్నూల్ జిల్లా, MIH ఓర్వకల్‌కు ఎక్స్‌టర్నల్ నీటి సరఫరా స్కీమ్ నిర్మాణం కోసం ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ సర్వీసెస్ కోసం ప్రతిపాదన కోసం అభ్యర్థన (2వ పిలుపు) ప్రచురణ తేది: 23-12-2022వ సా.6.00 గం.లు, బిడ్ల దాఖలుకు ఆఖరి తేది: 09-01-2023వ మ.3.00 గం.లు

సం/- ఇంజనీర్-ఇన్-చీఫ్

టెండరు ప్రకటన వివరాలు మరియు బిడ్ డాక్యుమెంట్‌ను వెబ్‌సైట్: **www.apeprocurement.gov.in** (లేదా) **https://tender.apeprocurement.gov.in** నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

DPR RO No. 1447PP/CL/ADVT/1/1/2021-22 Dt.23-12-2022

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి @SCRailwayIndia
ద.మ. రైల్వే టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in లో చూడవచ్చును

బహిరంగ ఇ-టెండరు ప్రకటన నం. DRM/ Works/BZA/26/2022 తేది: 22.12.2022

దిగువ తెలిపిన పనుల కోసం భారత రాష్ట్రపతి తరఫున దిగువ సంతకందారు ప్రతీ పనికి దిగువ తెలిపిన తేదీన 15-00 గం. వరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

క్ర.సం: 01 టెండరు నం: E-15-Central-BZA-2022 **పని పేరు:** విజయవాడ డివిజన్: విజయవాడ - గూడూరు సెక్షన్ - DEN/ Central/ BZA అధికారపరిధి ADEN/ BPP సబ్‌డివిజన్‌లోని VTM స్టేషన్ యార్డు వద్ద TRT మెషీన్ కోసం స్టేబ్లింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేయుట. **పూర్తిచేయు కాలం:** 4 (నాలుగు) నెలలు **టెండరు విలువ:** రూ.1,26,42,005/- **బయానా:** రూ.2,13,200/- **ముగింపు తేది:** 06-01-2023

క్ర.సం: 02 టెండరు నం: E-01-North-BZA-2023 **పని పేరు:** ADEN/ SLO పరిధి SSE/ Works/ SLO సెక్షన్‌లో ANV, GLP మరియు PAP వద్ద రూఫ్ లీకేజీలకు, స్టాఫ్ క్వార్టర్లకు మరమ్మతులు. **పూర్తిచేయు కాలం:** 6 (ఆరు) నెలలు **టెండరు విలువ:** రూ.53,78,935/- **బయానా:** రూ.1,07,600/- **ముగింపు తేది:** 18-01-2023

(రెండు ఐటమ్స్ మాత్రమే)

ఏదేని టెండరు కోసం ఏవేని మార్పులు/ సవరణలు గమనించడానికి టెండరు ముగింపు తేదీలోగా 'www.ireps.gov.in' వెబ్‌సైట్‌ను దర్శించవలసిందిగా కాబోరు టెండరుదారులకు సూచించడమైనది.

మా సైట్ 'www.ireps.gov.in' దర్శించండి

డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్) విజయవాడ

ఇ-టెండరు ప్రకటన నం.ELS/BZA-eTN-09-2022-23 తేది:21.12.2022

దిగువ తెలిపిన పని కోసం భారత రాష్ట్రపతి తరఫున దిగువ సంతకందారు **12.01.2023న 15:00 గంటల** వరకు ఇ-టెండరు కోరుచున్నారు.

క్ర.సం: 01 టెండరు నం: B/ E.221/ TRS/ RO/ 474 **ఇ-టెండరు నం:** ELS- BZA- eTN-09- 2022-23 **తేది** 21.12.2022 **పని పేరు:** ELS/ BZA వద్ద WAP-4/ WAG-7 లోకోమోటివ్స్ యొక్క 5400 kVA లోకో మెయిన్ ట్రాన్స్‌ఫార్మర్ పరిమాణం - 02 నం.ల రిహాబిలిటేషన్. **పూర్తిచేయు కాలం:** 12 నెలలు **టెండరు విలువ:** రూ.24,08,358.40 **బయానా:** రూ.48,200 **టెండరు డాక్యుమెంట్ ధర:** రూ.0 **టెండరు ముగింపు తేది మరియు సమయం:** 12-01-2023, 15.00 గం.

ఏదేని టెండరు కోసం ఏవేని మార్పులు/ సవరణలు గమనించడానికి టెండరు ముగింపు తేదీలోగా 'www.ireps.gov.in' వెబ్‌సైట్‌ను దర్శించవలసిందిగా కాబోరు టెండరుదారులకు సూచించడమైనది.

మా సైట్ 'www.ireps.gov.in' దర్శించండి

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ TRS/ ELS/ విజయవాడ

ఇ-టెండరు కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా)

దిగువ తెలిపిన పనుల కోసం భారత రాష్ట్రపతి తరఫున చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్), దక్షిణమధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో ఇ-టెండరు కోరుచున్నారు.

క్ర.సం: 01 NIT No.: టెండరు నం.09-2022-2023-E-GS-CN-BZA **పని పేరు:** ఎలక్ట్రికల్ కన్‌స్ట్రక్షన్/ BZA - గుంటూరు డివిజన్: గుంటూరు - ఎలక్ట్రిఫికేషన్ ప్రాజెక్టు (401.47 కి.మీ.)తో గుంతకల్ డబ్లింగ్ మునుమాక, సంతమాగులూరు మరియు శావల్యాపురం స్టేషన్ల వద్ద ప్రతీ స్టేషన్‌లో సుమారు 15 రోజుల కాలవ్యవధి కోసం DG సెట్స్‌తో టెంపరరీ అన్‌ఇంటరప్టెడ్ పవర్ సప్లై ఏర్పాట్లతో సహా లైటింగ్, ఎయిర్‌కూలర్లు, ఫ్యాన్లు, షామియానాలు మరియు కుర్చీలు మొ.వి ఏర్పాట్లు, వర్కింగ్ బ్రేక్‌ఫాస్ట్/ లంచ్/ డిన్నర్/ స్నాక్స్ మొ.వి ఏర్పాట్లు మరియు అకామిడేషన్ (ఎగ్జిక్యూటివ్ రూమ్స్) ఏర్పాటు మరియు మునుమాక - శావల్యాపురం సెక్షన్ మధ్య ప్రి-NI/NI వర్కింగ్‌కు సంబంధించి మాస్కులు మరియు హ్యాండ్‌వాష్ శానిటైజర్ల సరఫరా. **అంచనా వ్యయం:** రూ.52,85,468/- **బయానా:** రూ.1,05,700/- **టెండరు డాక్యుమెంట్ ధర:** లేదు **పూర్తిచేయు కాలం:** 6 (ఆరు) నెలలు **ముగింపు తేది:** 12.01.2023, 15.00 గం.

1. బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం http://ireps.gov.in వెబ్‌సైట్‌కు లాగిన్ అవండి.
2. బయానా చెల్లింపును IREPSలో ఆన్‌లైన్‌లో లభించే నెట్ బ్యాంకింగ్/ పేమెంట్ గేట్‌వే సదుపాయాల ద్వారా మాత్రమే చెల్లించవలెను.
3. టెండరుదారు టెండరు దాఖలు కాలంలో ఆన్‌లైన్‌లో తమ ఆఫర్లను దాఖలు చేయాలి. అది టెండరు ముగింపునకు ముందు పదిహేను రోజుల కాలంగా ఉంటుంది.
4. టెండరుదారు టెండరు దాఖలు కాలం ప్రారంభ తేదీ వరకు ఏవైనా సవరణలు (ఆన్‌లైన్ ద్వారా మాత్రమే జారీ చేసినవి) కోసం చూడవలెను.

ఎగ్జిక్యూటివ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, (కన్‌స్ట్రక్షన్), విజయవాడ

A1502

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం దర్శించండి వెబ్‌సైట్
www.ireps.gov.in
http://www.scr.indianrailways.gov.in

ఏపీ జ్యుడిషియల్ అకాడెమీ సిద్ధం



అకాడెమీని సందర్శించిన హైకోర్టు సీజే, న్యాయమూర్తులు

సాక్షి, అమరావతి: గుంటూరు జిల్లా మంగళగిరిలో తాత్కాలిక ప్రాతిపదికన ఏర్పాటు చేస్తున్న రాష్ట్ర జ్యుడిషియల్ అకాడెమీ ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. త్వరలో ఈ అకాడెమీని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధనుంజయ్ చంద్రచూడ్ ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో అకాడెమీ భవన నిర్మాణ పనులను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, న్యాయమూర్తులు జస్టిస్ చాగరి ప్రవీణ్ కుమార్, జస్టిస్ ఉప్మాక దుర్గాప్రసాదరావు, జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్ తదితరులు పరిశీలించారు. అకాడెమీ ఆవరణ, తరగతి గదులు, ఫ్యాకల్టీ ఛాంబర్ తదితరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్ పనులను మూడు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను సీజే ఆదేశించారు. పనుల విషయంలో అశ్రద్ధ, అలసత్వం చూపొద్దని స్పష్టం చేశారు. న్యాయమూర్తులతో పాటు అడ్వొకేట్ జనరల్ శ్రీరామ్, గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఏపీ జ్యుడిషియల్ అకాడెమీ డైరెక్టర్ హరిహరనాథ శర్మ, న్యాయశాఖ కార్యదర్శి సత్యప్రభాకర్‌రావు, ఇతర అధికారులు ఉన్నారు.

పోలీస్ కస్టడీకి 'డయల్' సిద్ధార్థ్



విజయవాడ స్పోర్ట్స్: కేంద్ర ప్రభుత్వ సంస్థలు, విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగుల నుంచి రూ.కోట్లు వసూలు చేసి మోసం చేసిన డయల్ ఇన్‌స్టిట్యూట్ యజమాని సిద్ధార్థ్‌ను శుక్రవారం పోలీస్ కస్టడీకి తీసుకున్నట్లు విజయవాడ సూర్యారావుపేట సీఐ జానకీరామయ్య తెలిపారు. నిరుద్యోగుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు నిందితుడు సిద్ధార్థ్‌ను అరెస్ట్ చేసి ఈ నెల 19వ తేదీన కోర్టులో హాజరుపర్చినట్లు చెప్పారు. ఈ కేసులో న్యాయస్థానం ఆదేశాల మేరకు నిందితుడిని రెండు రోజుల పాటు పోలీస్ కస్టడీకి తీసుకున్నట్లు చెప్పారు.

'మధ్య తరగతి'కి అందుబాటులో స్మార్ట్ టౌన్‌షిప్ ప్లాట్లు

- ఏపీ ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ మల్లాది విష్ణు

సాక్షి, అమరావతి: మధ్యతరగతి ప్రజలు స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకునే బృహత్తర ఆలోచనతో సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం మంగళగిరిలో 'జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్'లో ప్లాట్లు అందుబాటులోకి తెచ్చిందని ఏపీ ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ మల్లాది విష్ణు అన్నారు. విజయవాడలోని శేషసాయి కల్యాణ మండపంలో నరెడ్కో(నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 9వ ప్రాపర్టీ షోలో ఏపీ సీఆర్డీఏ స్టాల్‌ను శుక్రవారం మల్లాది విష్ణు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మధ్య తరగతి ప్రజల స్థిరాస్తి కలలు నెరవేర్చుకోవడానికి జగనన్న ఎంఐజీ స్మార్ట్ టౌన్‌షిప్‌లోని ప్లాట్లు సౌకర్యవంతంగా ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంస్థ నిర్మించిన టౌన్‌షిప్ కావడంతో అన్ని అనుమతులు ఉంటాయన్నారు. ఎంఐజీలో ప్లాట్ల వివరాలను ఏపీ సీఆర్డీఏ ఎస్టేట్స్ జాయింట్ డైరెక్టర్ వి.డేవిడ్‌రాజు, కమ్యూనికేషన్స్ జాయింట్ డైరెక్టర్ మాక్ జిలాని, టెక్నికల్ ఆఫీసర్ వి.సాయి ప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు.

SRI PADMAVATI MAHILA VISVAVIDYALAYAM
(WOMEN'S UNIVERSITY),TIRUPATI-517502, A.P

SPECIAL RECRUITMENT DRIVE FOR DIFFERENTLY ABLED PERSONS BACKLOG VACANCIES

Notification No.SPMVV/Estt/NT/D/2022 Date: 20.12.2022

Applications are invited from Differently Abled Persons for the Posts of Junior Assistant-1 (HH-O), Typist -1 (VH-W) & Watchman-1 (VH-W) to reach the undersigned on or before 18.01.2023 by 05.00 P.M. For details and to download the Application Form visit the University Website: **www.spmvv.ac.in**

Tirupati, Date: 20.12.2022 **REGISTRAR**

DEPARTMENT OF TECHNICAL EDUCATION
(On behalf of APSCHE)

APEAPCET-2022 ADMISSIONS
(Bi.P.C STREAM)

NOTIFICATION FOR FINAL PHASE
CERTIFICATE VERIFICATION & OPTION EXERCISING
FOR WEB BASED COUNSELLING

The qualified candidates of **APEAPCET-2022** (Bi.P.C. stream) desirous of seeking admission into **B.E/ B.Tech (Bio-Technology, Food Technology & Pharmaceutical Engg)/ B.Pharmacy/ Pharm-D** Courses are informed that the web counselling process comprising payment of processing fee cum registration, certificate verification and option entry will be conducted from **26-12-2022 to 29-12-2022.** For detailed notification (containing the list of Help Line centres, Certificates to be uploaded for online verification and schedule of counselling) visit website **https://sche.ap.gov.in**

Date : **22-12-2022**
Place : **Mangalagiri**

Sd/- C. Naga Rani, I.A.S.,
Convenor & DTE

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఫారం నెం. VI(ఎ)

(2013వ సంవత్సరము 30వ చట్టము భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19, సబ్ రూల్ (1) అనుసరించి)

ప్రాథమిక ప్రకటన

రి.క.నెం.4355/2021-G1 తేది.20-12-2022

ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా భూములను గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, మల్లాయపాలెం గ్రామము యందు ప్రజాప్రయోజనమునకై అనగా "నీటి పారుదల సౌకర్యం పెంపు నిమిత్తం" "గుంటూరు ఛానల్ పొడిగింపు" (Km 47.00 నుండి Km76.400 వరకు) పథకము ద్వారా య.28.06 సెంట్లు భూమి కావలయునని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, శ్రీయుత జిల్లా కలెక్టరు గుంటూరు జిల్లా వారు 2013వ సంవత్సరము, 30వ చట్టము వలన భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) నిబంధనలను అనుసరించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఇందుమూలముగా నోటీసు జారీచేయబడినది.

ఆంధ్రప్రదేశ్ భూ సేకరణ, పునరావాసం, పునః స్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టం (2018లోని 22వ చట్టం) ద్వారా సవరించబడిన విధంగా 2013 భూసేకరణ పునరావాసం, పునః స్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టం (2013లో 30వ చట్టం) సెక్షన్ 10A ప్రకారం సామాజిక ప్రభావ అంచనా ప్రకటనకు మినహాయింపు ఇవ్వడమైనది. సదరు విషయమును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము అమరావతి, స్టేట్ గజిట్ మరియు Form-A(2) నోటిఫికేషన్ స్టేట్ గజిట్ W.No.19, తేది: మే 12, 2022. ద్వారా ప్రకటన చేయడమైనది.

చట్టములోని సెక్షన్ 43(1) మేరకు ప్రభావిత కుటుంబాలకు సహాయ పునరావాస చర్యలు చేపట్టుట కొరకు ప్రభుత్వ ఉత్తర్వు నెం.1రెవిన్యూ (భూ.సే)శాఖ, తేది.02.01.2015 నందు ఇవ్వబడిన ప్రకటన ద్వారా సంయుక్త కలెక్టరు, గుంటూరు వారు ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్‌గా నియమించడమైనది.

ఈ భూసేకరణ వలన నిర్వాసితులైన కుటుంబాలు ఏమియులేవు.

కలెక్టరు గుంటూరు జిల్లా వారు పైన పేర్కొన్న చట్టంలో సెక్షన్ 12 క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించి శ్రీయుత రెవిన్యూ డివిజనల్ అధికారి, గుంటూరు వారికి, వారి సిబ్బందికి మరియు వారి పనివారలకు ఈ భూముల భూసేకరణకై పై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు అధికారము ఇవ్వబడినది.

చట్టంలోని 11(4) విభాగం క్రింద కలెక్టరు పూర్వ ఆమోదం లేకుండా అట్టి ప్రకటనను ప్రచురించిన తేది నుండి ఏదేని లావాదేవీ లేదా ఏదేని భూమియొక్క లావాదేవీలు కారణం అంటే అమ్మకం/కొనుగోలు మున్నగునవి లేదా అట్టి భూమిపై ఏవేని తాకట్టులను సృష్టించడం ఏ వ్యక్తి చేయరాదు.

పై చట్టం సెక్షన్ 15ను అనుసరించి భూసేకరణ పై ఏ విధమైన అభ్యంతరములు/ఆక్షేపణలు వున్న యెడల సంబంధిత వ్యక్తి / వ్యక్తులు ఈ ప్రకటనను ప్రచురించిన తేదీ నుండి 60 (అరువది) దినములలోగా శ్రీయుత జిల్లా కలెక్టర్, గుంటూరు/ శ్రీయుత రెవిన్యూ డివిజనల్ అధికారి, గుంటూరు వారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : గుంటూరు మండలము : ప్రత్తిపాడు గ్రామము : మల్లాయపాలెం

క్రమ సంఖ్య	సర్వే నెం	భూమి వివరణ	మొత్తం విస్తీర్ణం (య.సెంట్లు)	భూ సేకరణ చేయు విస్తీర్ణం య.సెం	సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా	సరిహద్దులు				చెట్లు, కట్టడములు మరియు ఇతరముల వివరములు
						ఉత్తరం	తూర్పు	దక్షిణం	పడమర	
1	25	ఇనాము పుంజ	17.75	0.14	కారుమూరి వెంకట శివారెడ్డి తండ్రి సత్యనారాయణరెడ్డి	25	25	గొరిజవోలు గుంటపాలెం	26, గొరిజవోలు గుంటపాలెం	-
				0.32	వజ్రాల పద్మావతి తండ్రి శివనాగిరెడ్డి	25	25	గొరిజవోలు గుంటపాలెం	గొరిజవోలు గుంటపాలెం	
				0.53	కాను శివ అంజిరెడ్డి తండ్రి నాగిరెడ్డి	25	25	గొరిజవోలు గుంటపాలెం	గొరిజవోలు గుంటపాలెం	
2	26	ఇనాము పుంజ	14.30	0.45	మొవ్వా నాగమ్మ భర్త నాగిరెడ్డి	38	38	గొరిజవోలు గుంటపాలెం	27, గొరిజవోలు గుంటపాలెం	-
				1.66	కాను సాంబిరెడ్డి తండ్రి కోటిరెడ్డి	38	38	గొరిజవోలు గుంటపాలెం	27, గొరిజవోలు గుంటపాలెం	
				1.40	యెనిరెడ్డి సుబ్బారెడ్డి తండ్రి సాంబిరెడ్డి	38	38	గొరిజవోలు గుంటపాలెం	27 గొరిజవోలు గుంటపాలెం	
				0.75	దంటు వెంకట రెడ్డి తండ్రి సాంబిరెడ్డి	38	38	గొరిజవోలు గుంటపాలెం	27 గొరిజవోలు గుంటపాలెం	
				0.29	యెనిరెడ్డి సాంబ్రాజ్యం తండ్రి సాంబిరెడ్డి మారెళ్ల అనంతలక్ష్మి, కాను సాంబిరెడ్డి	38	38.25	గొరిజవోలు గుంటపాలెం	27 గొరిజవోలు గుంటపాలెం	
3	27-ఎ	సర్కారు పుంజ	4.58	2.78	కుర్రి సాంబిరెడ్డి తండ్రి వెంకటప్పారెడ్డి కుర్రి సుబ్బారెడ్డి తండ్రి సాంబిరెడ్డి	28	26	గొరిజవోలు గుంటపాలెం	27-బి,సి	-
4	27-సి	సర్కారు పుంజ	2.38	0.16	కుర్రి ఆదిలక్ష్మి భర్త నాగిరెడ్డి	28	27-ఎ	27-బి	గొరిజవోలు గుంటపాలెం	-
5	29-బి	సర్కారు పుంజ	7.62	0.19	చిడిపూడి అంజిరెడ్డి తండ్రి సుబ్బారెడ్డి	31, 32	29-సి	29-బి	32	-
				2.08	వణుకూరి శ్రావ్యరెడ్డి తండ్రి సురేష్‌రెడ్డి	32, 29-బి	29-సి	29-బి	29-ఎ	
				0.39	వణుకూరి లాస్యరెడ్డి తండ్రి సురేష్‌రెడ్డి	29-బి	29-సి	గొరిజవోలు గుంటపాలెం	29-బి	
6	29-సి	సర్కారు పుంజ	5.90	0.75	వణుకూరి వెంకటరెడ్డి తండ్రి వీరారెడ్డి	29-సి	30	29-సి	29-బి	-
				0.77	కుర్రి ఆదిలక్ష్మి భర్త నాగిరెడ్డి	29-సి	29-సి	గొరిజవోలు గుంటపాలెం	29-బి	
				1.08	చల్లా శేషమ్మ, చల్లా సాంబ్రాజ్యం	29-సి, 30	29-సి	గొరిజవోలు గుంటపాలెం	29-సి	
				0.16	కాను వెంకటరెడ్డి తండ్రి వెంకటేశ్వరరెడ్డి	30	28	గొరిజవోలు గుంటపాలెం	29-సి	
7	30-ఎ	సర్కారు పుంజ	2.25	0.05	కారుమూరి జాహ్నవి తండ్రి కోటిరెడ్డి	30-బి	31	29	29	-
8	32-ఎ	సర్కారు పుంజ	1.24	0.12	చల్లా భాస్కరరెడ్డి తండ్రి క్రీస్తురెడ్డి	44	33	32-బి	గొరిజవోలు గుంటపాలెం	-
9	32-బి	సర్కారు పుంజ	1.93	0.65	వణుకూరి జితేంద్రరెడ్డి తండ్రి వెంకటరెడ్డి	32-ఎ	32-బి	32-సి	గొరిజవోలు గుంటపాలెం	-
				0.02	లంకతోటల అప్పమ్మ భర్త వీరరాఘవరెడ్డి కుర్రి లక్ష్మి భర్త కోటిరెడ్డి	32-ఎ	33	32-సి	32-బి	
10	32-సి	సర్కారు పుంజ	0.89	0.68	చిడిపూడి అంజిరెడ్డి తండ్రి సుబ్బారెడ్డి	32-బి	29, 31, 33	29	గొరిజవోలు గుంటపాలెం	-
11	32-డి	సర్కారు పుంజ	1.25	0.77	చిడిపూడి అంజిరెడ్డి తండ్రి సుబ్బారెడ్డి	32-బి	29, 31, 33	29	గొరిజవోలు గుంటపాలెం	-
12	32-ఇ	సర్కారు పుంజ	0.43	0.42	చిడిపూడి అంజిరెడ్డి తండ్రి సుబ్బారెడ్డి	32-బి	29,31, 33	29	గొరిజవోలు గుంటపాలెం	-
13	60-ఎ	సర్కారు పుంజ	2.08	0.44	చల్లా లక్ష్మి భర్త సాంబిరెడ్డి	63	60-ఎ	60-ఎ	ప్రత్తిపాడు	-
				0.31	చల్లా భాస్కరరెడ్డి తండ్రి క్రీస్తురెడ్డి	60-ఎ	60-ఎ	గొరిజవోలు గుంటపాలెం	ప్రత్తిపాడు గొరిజవోలు గుంటపాలెం	
				0.49	బాజాల వెంకటశివారెడ్డి తండ్రి రామిరెడ్డి	62	60-ఎ	గొరిజవోలు గుంటపాలెం	60-ఎ	
14	62-డి	సర్కారు పుంజ	1.52	0.04	బాజాల ఉగ్రసింహారెడ్డి తండ్రి వెంకటశివారెడ్డి	62-సి	61	60	63	-
	63-సి	సర్కారు పుంజ	1.38	0.09	యర్రగర్ల శివపార్వతి భర్త ఆదినారాయణరెడ్డి	63-బి	62	63-సి	ప్రత్తిపాడు	
				0.26	రెడ్డిబత్తుల శ్యాంకుమార్‌రెడ్డి తండ్రి వెంకటరెడ్డి	63-సి	62	63-డి	ప్రత్తిపాడు	
	63-డి	సర్కారు పుంజ	1.30	1.06	చల్లా భాస్కరరెడ్డి తండ్రి క్రీస్తురెడ్డి	63-సి	62	60	ప్రత్తిపాడు	
15	64	సర్కారు పుంజ	4.95	0.27	చీమావరపు భార్గవి భర్త రవికిషోర్‌రెడ్డి	65	64	64	ప్రత్తిపాడు	-
				0.24	కుర్రి బాపిరెడ్డి తండ్రి శేషిరెడ్డి	65	63	64	63	
				0.18	అరుముళ్ల అంజిరెడ్డి తండ్రి పేరిరెడ్డి	64	64	64	ప్రత్తిపాడు	
				0.51	అరుముళ్ల జ్యోతి భర్త కృపాల్‌రెడ్డి	64	63	64	64	
				0.61	యెనిరెడ్డి బ్రహ్మారెడ్డి తండ్రి బంగారురెడ్డి	64	63	ప్రత్తిపాడు	ప్రత్తిపాడు	
16	65-ఎ	సర్కారు పుంజ	2.26	0.68	ఈమని దినేష్‌రెడ్డి తండ్రి రామిరెడ్డి	66	65-బి	65-ఎ	ప్రత్తిపాడు	-
				0.06	ఈమని రామిరెడ్డి తండ్రి శేరిరెడ్డి	65-ఎ	65-బి	65-ఎ	ప్రత్తిపాడు	-
				0.05	ఈమని శేరిరెడ్డి తండ్రి శేషిరెడ్డి	65-ఎ	65-బి	65-ఎ	ప్రత్తిపాడు	-
				0.10	ఈమని శేషిరెడ్డి తండ్రి సుబ్బారెడ్డి	65-ఎ	65-బి	64	64	-
17	65-బి	సర్కారు పుంజ	4.14	0.04	అరుముళ్ల జ్యోతి భర్త కృపాల్‌రెడ్డి	66	66	65-బి	65-ఎ	-
				0.20	అరుముళ్ల కాంతమ్మ భర్త వెంకటేశ్వరరెడ్డి	65-బి	66	65-బి	65-ఎ	
				0.35	కాను నాగలక్ష్మి భర్త వెంకటరెడ్డి	65-బి	66	64	65-ఎ	
18	66-ఎ1ఎ	సర్కారు పుంజ	12.05	0.42	నక్క శంకరరావు తండ్రి సాంబయ్య, షేక్ అల్లాఉద్దీన్ తండ్రి మస్తాన్ సాహెబ్	66, 67	66-ఎ1ఎ	66-ఎ1ఎ	ప్రత్తిపాడు	-
				0.40	ఈదర నాగిరెడ్డి తండ్రి వెంబిరెడ్డి	66, 67	66-ఎ1ఎ	66-ఎ1ఎ	66-ఎ1ఎ	
				0.65	కారుమూరి మల్లారెడ్డి తండ్రి సత్యనారాయణరెడ్డి	66 ఎ1ఎ	66-ఎ1ఎ	66-ఎ1ఎ	ప్రత్తిపాడు	
				0.12	కాను నాగిరెడ్డి	66 ఎ1ఎ	66-ఎ1ఎ	65	ప్రత్తిపాడు	
				0.53	విప్పాల నాగమ్మ భర్త వెంకటరెడ్డి	66-ఎ1ఎ	66-ఎ1ఎ	65	66-ఎ1ఎ	
19	67	సర్కారు పుంజ	1.94	0.74	మలకా కోటిరెడ్డి తండ్రి సాంబిరెడ్డి	68	67	66	ప్రత్తిపాడు	-
				0.12	విప్పాల ఉల్లిరెడ్డి తండ్రి కోటిరెడ్డి	68	68	66	67	
20	68-ఎ1ఎ	సర్కారు పుంజ	9.10	0.27	కాను వెంకటసుబ్బారెడ్డి తండ్రి శివ బ్రహ్మారెడ్డి	ప్రత్తిపాడు	68 ఎ1ఎ	66	68-బి	-
				0.27	విప్పాల పుల్లేరు రెడ్డి తండ్రి కోటిరెడ్డి	68-బి	68-ఎ1ఎ	66	67	
				0.85	విప్పాల వెంకటరెడ్డి	68-ఎ1ఎ	68-ఎ1ఎ	67	68-ఎ1ఎ	
	68-బి	సర్కారు పుంజ	0.58	0.55	షేక్ హుస్సేన్ సాహెబ్ తండ్రి ఖాశిం సాహెబ్	ప్రత్తిపాడు	68-ఎ1ఎ	67	ప్రత్తిపాడు	
21	194	ఇనాము పుంజ	6.10	0.37	వణుకూరి పున్నారెడ్డి తండ్రి వెంకటరెడ్డి	ప్రత్తిపాడు	194	194	ప్రత్తిపాడు	-
				0.03	యార్లగడ్డ నాగేశ్వరరావు తండ్రి సుబ్బారావు	194	194	193	ప్రత్తిపాడు	
		మొత్తం :		య.28.06 సెంట్లు						

ప్రదేశం : గుంటూరు
తేది : 20-12-2022

సం/- యం.వేణుగోపాల్‌రెడ్డి IAS
కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్, గుంటూరు జిల్లా

ఎస్ఆర్‌బీసీ ఏఈ ఇంట్లో ఏసీబీ సోదాలు

- ఒకేసారి ఏఈ, ఆయన తమ్ముడు, బావమరుదుల ఇళ్లలో సోదాలు
- రూ.3 కోట్ల మేర అక్రమాస్తుల గుర్తింపు
- 'నీరు–చెట్టు' పనుల్లో భారీగా అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు



ఏఈ చంద్రుడు ఇంట్లో సోదాలు నిర్వహిస్తున్న ఏసీబీ అధికారులు

బొమ్మలసత్రం: నంద్యాల జిల్లా కోవెలకుంట్ల ఎస్ఆర్‌బీసీ ఏఈగా పనిచేస్తున్న చంద్రుడు ఇంట్లో శుక్రవారం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. సుమారు రూ.3కోట్ల మేర అక్రమాస్తులను గుర్తించారు. ఎస్ఆర్‌బీసీ ఏఈగా పనిచేస్తున్న చంద్రుడు కర్నూలు, నంద్యాల, కోవెలకుంట్ల తదితర ప్రాంతాల్లో అక్రమంగా ఆస్తులు కూడబెట్టారని, వాటి వివరాలను కూడా ఏసీబీ అధికారులు సేకరిస్తున్నట్లు సమాచారం. నంద్యాలలోని హౌసింగ్ బోర్డుకాలనీలోని ఏఈ చంద్రుడు ఇంటికి శుక్రవారం వేకువజామున ఏసీబీ అధికారులు వచ్చి తనిఖీలు చేపట్టారు. అదే సమయంలో నంద్యాలలోని ఎన్‌జీవో కాలనీలో ఉన్న ఏఈ బావమరుదులు సురేంద్ర, సురేష్, వీరశేఖర్ ఇళ్లలో, కోవెలకుంట్లలోని ఆయన సోదరుడు ఇంట్లో, పట్టణంలోని ఎస్‌బీఐ ఎదురుగా ఉన్న చంద్రుడు సొంత కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. గత ప్రభుత్వ హయాంలో ఏఈ చంద్రుడు 'నీరు–చెట్టు' పథకం పనుల్లో కమీషన్లు తీసుకుని భారీగా అక్రమాస్తులు సంపాదించినట్లు తెలుస్తోంది. నంద్యాలలోని హౌసింగ్ బోర్డు కాలనీలో దాదాపు రూ.1.50 కోట్ల విలువైన జీ+3 భవనం, పొన్నాపురం కాలనీలో రూ.కోటి విలువ చేసే జీ+2 భవనం, కలుగొట్లలో 10ఎకరాల భూమి, కర్నూలులో 6 సెంట్ల స్థలం, ఒక బొలెరో వాహనం, రెండు బైక్‌లు, 28 తులాల బంగారు ఆభరణాలను, రూ.8లక్షల విలువ చేసే ప్రామిసరి నోట్లను ప్రాథమికంగా అధికారులు గుర్తించారు. మరికొన్ని కీలక పత్రాలను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. చంద్రుడు బంధువుల ఇళ్లలో సోదాలు శుక్రవారం రాత్రి వరకు కొనసాగుతున్నాయి. ఈ సోదాలు శనివారం కూడా కొనసాగే అవకాశం ఉందని తెలిసింది. ఈ సోదాల్లో ఏసీబీ డీఎస్పీ శివనారాయణస్వామి, సీఐలు శ్రీనాథరెడ్డి, తేజేశ్వరరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

5 నుంచి 7 వరకు సీఎస్‌ల సమావేశం

సాక్షి, అమరావతి: జనవరి 5 నుంచి 7వ తేదీ వరకు 2వ జాతీయ స్థాయి రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల సమావేశం నిర్వహించనున్నట్లు కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ తెలిపారు. ఈ సమావేశం గురించి వివరించేందుకు శుక్రవారం ఢిల్లీ నుంచి వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో ఆన్‌లైన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గౌబ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేకంగా దృష్టి సారించిన వేస్ట్ వాటర్ రీసైక్లింగ్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, వేస్ట్ టు ఎనర్జీ అంశాలపై సీఎస్‌లు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలతో సన్నద్ధం కావాలని చెప్పారు. వివిధ రాష్ట్రాల్లో చేపట్టిన ఉత్తమ విధానాలను సీఎస్‌ల సమావేశంలో జాతీయ స్థాయిలో పంచుకునేందుకు వీలుగా సిద్ధమై రావాలని సూచించారు. జాతీయ స్థాయిలో అమలుచేస్తున్న పలు ప్రతిష్టాత్మక (ఫ్లాగ్ షిప్) కార్యక్రమాలపై కూడా విస్తృతంగా చర్చిస్తామని, వాటి అమలుపై పూర్తి సన్నద్ధతతో రావాలని చెప్పారు. ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి డాక్టర్ పీకే మిశ్రా మాట్లాడుతూ సర్క్యులర్ ఎకానమీ విషయంలో వివిధ రాష్ట్రాల కృషిని ప్రశంసించారు. ఈ సమావేశంలో ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, రహదారులు, భవనాలు శాఖ కార్యదర్శి ప్రద్యుమ్న, సీడీఎంఏ ప్రవీణ్‌కుమార్, వ్యవసాయ శాఖ కమిషనర్ సీహెచ్ హరికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

'అమరావతి చాప్టర్ చైర్'గా వందన

సాక్షి, అమరావతి: కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ (సీఐఐ) యంగ్ ఇండియన్స్ అమరావతి చాప్టర్ చైర్‌గా సేఫ్ ఎన్విరాన్ అసోసియేట్స్ ప్రొప్రైటర్ వందన వెలగపూడి, కో చైర్‌గా మనీషా డెంటల్ కేర్ డైరెక్టర్ డాక్టర్ భవన్ చాంద్ ఎన్నికయ్యారు. శుక్రవారం విజయవాడలో జరిగిన వార్షిక సర్వ సభ్య సమావేశంలో 2023 సంవత్సరానికిగాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు సీఐఐ శుక్రవారం తెలిపింది.

విమానాశ్రయాల్లో స్క్రీనింగ్

సాక్షి, అమరావతి: పలు దేశాల్లో కరోనా కేసులు పెరుగుతున్న క్రమంలో అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు విమానాశ్రయాల్లో స్క్రీనింగ్ నిర్వహించాలని రాష్ట్రాలను ఆదేశించింది. ఈ క్రమంలో విశాఖపట్నం, గన్నవరం, రేణిగుంట విమానాశ్రయాల్లో స్క్రీనింగ్‌కు వైద్య, ఆరోగ్య శాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు సంబంధిత జిల్లాల డీఎంహెచ్‌వోలకు ఆదేశాలు జారీ చేస్తున్నామని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ జె.నివాస్ శుక్రవారం తెలిపారు. ప్రతి ఇంటర్నేషనల్ విమానంలో వచ్చే ప్రయాణికులకు కరోనా నిర్ధారణ పరీక్షలు చేపడతామన్నారు. ఈ నెల 27వ తేదీన ఆస్పత్రుల్లో మాక్ డ్రిల్ నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్రానికి అదనంగా కోవిడ్ టీకాలు కావాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి రజిని కోరగా కేంద్ర వైద్య శాఖ మంత్రి డాక్టర్ మన్సుక్ మాండవీయా సానుకూలంగా స్పందించారని వివరించారు.

భాషా సంస్కృతులను పరిరక్షించుకోవాలి

- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు
- ప్రారంభమైన 5వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు
- దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రతినిధులు రాక
- రెండు రోజులపాటు నిర్వహణ



కోటి మాటల కోట పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వెంకయ్యనాయుడు తదితరులు

విజయవాడ కల్చరల్: భాషా సంస్కృతులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యతను రచయితలు తీసుకోవాలని, అది వారు సృష్టించిన రచనల ద్వారానే సాధ్యమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. కృష్ణా జిల్లా రచయితల సంఘం సహకారంతో ప్రపంచ తెలుగు రచయితల సంఘం రెండురోజులపాటు నిర్వహించే 5వ ప్రపంచ తెలుగు రచయితల మహా సభలు, భాషా సదస్సులు, పుస్తక ఆవిష్కరణలు కవి సమ్మేళనాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పీబీ సిద్ధార్థ కళాశాల ఆదికవి నన్నయ్య వేదిక మీద నిర్వహించిన కార్యక్రమాలను ప్రారంభించిన వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. భాష మన శ్వాసగా భావించాలని సూచించారు. ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రపంచం బాగా దగ్గరైందని ఇతర భాషలను అధ్యయనం చేయాల్సిన అవసరమేర్పడిందన్నారు. ఇదే సందర్భంలో మాతృభాషలోనే విద్యాబోధన జరగాలని, అప్పుడే బాల బాలికలకు గట్టి పునాది ఏర్పడుతుందని సూచించారు. సిలికాన్ ఆంధ్రా రూపొందించిన కోటి మాటల కోట, డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి రచించిన రాజరాజ నరేంద్రుడు పుస్తకాలను వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షుడు ఎం.బుద్ధ ప్రసాద్ రచయితల సంఘం లక్ష్యాలను వివరించారు.

ప్రాంతానికో జీవన శైలి..

ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఫ్రాన్స్ దేశానికి చెందిన ఆచార్య డేనియల్ నెగర్స్ మాట్లాడుతూ ప్రతి ప్రాంతానికి ఒక జీవన శైలి సంప్రదాయముంటుందన్నారు. వాటిని తమ జీవితంలో భాగంగా భావించి వాటిని పరిరక్షించుకోవాలని సూచించారు. హరి కథల మీద పరిశోధన చేయాలనే సంకల్పంతో తెలుగు భాషను నేర్చుకున్నానని చెప్పారు. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ.. భాషను సంరక్షించుకోవాలనే పట్టుదల చిత్తశుద్ధి లక్ష్యాలను రచయితలు నిర్ణయించుకోవాలని సూచించారు. ప్రపంచ రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి జి.వి.పూర్ణచందు రచయితల సంఘం భావికార్యక్రమాలను వివరించారు. ప్రవాసాంధ్ర ప్రముఖులు లావు అంజయ్య చౌదరి, డాక్టర్ తోటకూర ప్రసాద్, కూచిభొట్ల ఆనంద్, మంగపూడి రాధిక, శ్రీకాంత్ శ్రీవల్లి తెలుగు భాషా ఉద్యమం అంశంగా ప్రసంగించారు. సాయంత్రం జరిగిన సభలో ప్రపంచ రచయితల సంఘం ప్రచురించిన గమ్యం–గమనం గ్రంథాన్ని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ ఆవిష్కరించారు. తెలుగు వెలుగులు అంశంగా మహా సహస్రావధాని గరికపాటి నరసింహారావు, సినీ గేయరచయిత భువనచంద్ర, సినీ సంగీత దర్శకుడు స్వర వీణాపాణి ప్రసంగించారు. పద్మశ్రీ పురస్కార గ్రహీతలు నగరానికి చెందిన అన్నవరపు రామస్వామి, దండమూడి సుమతీ రామ్మోహనరావును జస్టిస్ నూతలపాటి సత్కరించారు.

పక్షవాతం..

24 గంటల్లో సాధారణ స్థితి!

- ఐదున్నర గంటల్లోనే నడక
- స్ట్రోక్‌కు గురైన గంటన్నరలోనే థ్రోంబలైజ్ ఇంజక్షన్
- విజయవాడ జీజీహెచ్‌లో అత్యాధునిక చికిత్స
- ఇదో అరుదైన ఘటనగా అభివర్ణిస్తున్న న్యూరాలజీ వైద్యులు



పక్షవాతం వచ్చి ఐదు గంటల్లోనే నడిచిన రోగి బసవయ్యతో న్యూరాలజిస్టులు డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ మాధవి, డాక్టర్ ఇవాంజెలిన్ బ్లెస్సీలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): పక్షవాతం వచ్చిన రోగి ఐదున్నర గంటల్లోనే లేచి నడవగలిగాడు. అంతేకాదు 24 గంటల్లోనే పూర్తిగా కోలుకుని మునుపటిలా తన పనులు తాను చేసుకోగలుగుతున్నాడు. కృష్ణా జిల్లా పెనమలూరుకు చెందిన 44 ఏళ్ల శీలం బసవయ్య ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నగరపాలక సంస్థలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ విభాగంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగి. ఈ నెల 20 ఉదయం 11.30 గంటల ప్రాంతంలో రాణిగారితోటలో విధి నిర్వాహణలో ఉండగా ఉన్నట్టుండి ఎడమ కాలు, చెయ్యి చచ్చుబడి పటుత్వం కోల్పోయాయి. దీంతో సహచర ఉద్యోగులు 108లో విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడి క్యాజువాలిటీ వైద్యులు పరిశీలించి వెంటనే సీటీస్కాన్ చేసి, బ్రెయిన్ స్ట్రోక్(పక్షవాతం)గా నిర్ధారించారు. రోగిని న్యూరాలజీ ఐసీయూకి తరలించి మధ్యాహ్నం ఒంటి గంటకు.. అంటే స్ట్రోక్‌కు గురైన గంటన్నర వ్యవధిలోనే థ్రోంబలైజ్ ఇంజక్షన్ ఇచ్చారు. సాయంత్రం 5 గంటలకు రోగి సాధారణ స్థితికి రావడమే కాకుండా.. తానంతటే తానే లేచి నడవగలిగాడు. పక్షవాతానికి గురైన ఐదున్నర గంటల వ్యవధిలో మళ్లీ లేచి నడవడమన్నది అత్యంత అరుదైన ఘటనగా న్యూరాలజీ వైద్యులు చెపుతున్నారు. ప్రస్తుతం పూర్తిగా కోలుకోవడంతో డిశ్చార్జ్ చేయనున్నట్టు డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ మాధవి, డాక్టర్ ఇవాంజెలిన్ బ్లెస్సీలు చెప్పారు. రోగికి ఇచ్చిన ఇంజక్షన్ ధర రూ.50 వేలు ఉంటుందని, ప్రభుత్వం సరఫరా చేయడంతో ఉచితంగా చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఇంజక్షన్‌లు సరఫరా చేయడంతో ఇలా ఎంతో మంది పక్షవాతం రోగులను వైకల్యం రాకుండా కాపాడగలుగుతున్నట్టు వారు చెప్పారు. రోగికి స్ట్రోక్ లక్షణాలు గుర్తించిన నాలుగు గంటల్లోపు ఆస్పత్రికి చేరుకోవాలని సూచించారు. అరుదైన చికిత్స చేసిన వైద్యులను ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యలక్ష్మి అభినందించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

O/o. స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

రిఫ్ నెం. బి1/70/2022 — తేది : 11-11-2022

ఫారమ్ నెం.VII

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25 సబ్ రూల్ (1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం మండలం, తల్లవరం గ్రామములో పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్వాసితులకు జీలుగుమిల్లి మండలం అంకన్నగూడెం గ్రామం నందు ఆర్ అండ్ ఆర్ కాలనీ కేటాయించినందున సదరు నిర్వాసితులకు స్మశానం కేటాయించు నిమిత్తం అవసరమై ఉన్నదని శ్రీ స్పెషల్ కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమండ్రి వారు భావించినందున, 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 15వ విభాగంను అనుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమండ్రి వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూల్ను దాఖలా భూములను ప్రజా ప్రయోజనముల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం, 2018-19నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

శ్రీ స్పెషల్ కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమండ్రి వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూల్ను దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం మండలం తల్లవరం గ్రామములో పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్వాసితులకు జీలుగుమిల్లి మండలం అంకన్నగూడెం గ్రామం నందు ఆర్ అండ్ ఆర్ కాలనీ కేటాయించినందున సదరు నిర్వాసితులకు స్మశానం నిర్మాణం కొరకు అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా : ప.గో. — మండలం : జీలుగుమిల్లి — గ్రామం : అంకన్నగూడెం

క్రమ సంఖ్య	సర్వే నెం./ స.డి.నెం.	మొత్తం విస్తీర్ణం	సేకరించిన విస్తీర్ణం	వర్గీకరణ	సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా	వెబ్ ల్యాండ్ ప్రకారం	సరిహద్దులు: ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు / కట్టడముల వివరాలు
1	86/1a2	24.10	2.20	ప.పుంజ	జంగా గంగాధరరావు దానకి పద్మనాభం తండ్రి సత్యనారాయణ అద్దం సావిత్రి భర్త వెంకటేశ్వరరావు	యనుముల వెంకట సత్య ముల్లుదొర తండ్రి జగ్గన్నదొర (ఎ.1.50 సెంట్లు)	86/1 a1	92, 86/2బి	94, 95	87	జామాయిల్ తోట, తాడిచెట్లు-50 ఈత చెట్లు-2 నిర్మాణం-1
	మొత్తం		2.20								

ఈ భూముల ప్లాను శ్రీ ప్రత్యేక ఉపకలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ యూనిట్-1, కొవ్వూరు వారి కార్యాలయము నందు ఉంచబడినది. దానిని ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకొనవచ్చును. చట్టములోని అంశములను అనుసరించి, ఈ ప్రతిపాదిత భూసేకరణ జరిగిన ఆర్ అండ్ ఆర్ గ్రామము నందు నూతన భూసేకరణ మరియు పునరావాస పునఃస్థాపన న్యాయమైన, పారదర్శక నష్టపరిహారం పొందే హక్కు చట్టము, 2013 అనుసరించి ఇంటింటికి వెళ్ళి సర్వే జరిపి ఇందు అర్హులైన నిర్వాసిత కుటుంబములు గాని, ప్రభావిత కుటుంబములు లేవని నివేదిక ఆధారంగా నిర్ధారించబడినది.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగమును మాత్రమే త్రవ్వుట గానీ, తొలగించుట గానీ చేయవలెను.

సం/- **సి.వి.ప్రవీణ్ ఆదిత్య**, I.A.S., స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఫారం నెం. VI(ఎ)

(2013వ సంవత్సరము 30వ చట్టము భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19, సబ్ రూల్ (1) అనుసరించి)

ప్రాథమిక ప్రకటన

రి.క.నెం.4361/2021-G1 — తేది.19-12-2022

ఈ దిగువ సుదహరించిన షెడ్యూలు దాఖలా భూములను గుంటూరు జిల్లా, పెదనందిపాడు మండలం, పాలపర్రు గ్రామము యందు ప్రజాప్రయోజనమునకై అనగా "నీటి పారుదల సౌకర్యం పెంపు నిమిత్తం" "గుంటూరు చానల్ పొడిగింపు" (K.M 66.000 నుండి K.M 69.850 వరకు) పథకము ద్వారా య.53.1367 సెంట్లు భూమి కావలయునని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, శ్రీయుత జిల్లా కలెక్టరు గుంటూరు జిల్లా వారు 2013వ సంవత్సరము, 30వ చట్టము వలన భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారము పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) నిబంధనలను అనుసరించి ఇందుకు సంబంధించిన యావన్మందికీ ఇందుమూలముగా నోటీసు జారీచేయబడినది.

ఆంధ్రప్రదేశ్ భూ సేకరణ, పునరావాసం, పునః స్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం (2018లోని 22వ చట్టం) ద్వారా సవరించబడిన విధంగా 2013 భూసేకరణ పునరావాసం, పునః స్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టం (2013లో 30వ చట్టం) సెక్షన్ 10A ప్రకారం సామాజిక ప్రభావ అంచనా ప్రకటనకు మినహాయింపు ఇవ్వడమైనది. సదరు విషయమును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము అమరావతి, స్టేట్ గజెట్ మరియు Form-A(2) నోటిఫికేషన్ స్టేట్ గజెట్ W.No.19, తేది: మే 12, 2022 ద్వారా ప్రకటన చేయడమైనది.

చట్టములోని సెక్షన్ 43(1) మేరకు ప్రభావిత కుటుంబాలకు సహాయ పునరావాస చర్యలు చేపట్టుట కొరకు ప్రభుత్వ ఉత్తర్వు నెం.1రెవిన్యూ (భూ.సే)శాఖ, తేది.02.01.2015 నందు ఇవ్వబడిన ప్రకటన ద్వారా సంయుక్త కలెక్టరు, గుంటూరు వారు ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్‌గా నియమించడమైనది.

ఈ భూసేకరణ వలన నిర్వాసితులైన కుటుంబాలు ఏమియులేవు.

కలెక్టరు గుంటూరు జిల్లా వారు పైన పేర్కొన్న చట్టంలో సెక్షన్ 12 క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించి శ్రీయుత రెవిన్యూ డివిజనల్ అధికారి, గుంటూరు వారికి, వారి సిబ్బందికి మరియు వారి పనివారలుకు ఈ భూముల భూసేకరణకై పై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు అధికారము ఇవ్వబడినది.

చట్టంలోని 11(4) విభాగం క్రింద కలెక్టరు పూర్వ ఆమోదం లేకుండా అట్టి ప్రకటనను ప్రచురించిన తేది నుండి ఏదేని లావాదేవీ లేదా ఏదేని భూమియొక్క లావాదేవీలు కారణం అంటే అమ్మకం/కొనుగోలు మున్నగునవి లేదా అట్టి భూమిపై ఏదేని తాకట్టులను సృష్టించడం ఏ వ్యక్తి చేయరాదు.

పై చట్టంలోని సెక్షన్ 15ను అనుసరించి భూసేకరణ పై ఏ విధమైన అభ్యంతరములు/ఆక్షేపణలు వున్న యెడల సంబంధిత వ్యక్తి / వ్యక్తులు ఈ ప్రకటనను ప్రచురించిన తేదీ నుండి 60 (అరువది) దినములలోగా శ్రీయుత జిల్లా కలెక్టర్, గుంటూరు/ శ్రీయుత రెవిన్యూ డివిజనల్ అధికారి, గుంటూరు వారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : గుంటూరు — మండలము : పెదనందిపాడు — గ్రామము : పాలపర్రు

క్రమ సంఖ్య	సర్వే నెం	భూమి వివరణ	మొత్తం విస్తీర్ణం (య.సెంట్లు)	భూ సేకరణ చేయు విస్తీర్ణం య.సెం	సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా	సరిహద్దులు: ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు, కట్టడములు, మరియు ఇతరముల వివరములు
1	39-4	సర్కారు పుంజ	8.24	0.86	కొల్లా సురేష్ తండ్రి శేషయ్య	38	182	180	184	-
2	39-4	సర్కారు పుంజ	8.24	1.45	జంపని శ్రీ దేవి భర్త వెంకటరావు	38	182	180	184	--
3	41-3	సర్కారు పుంజ	2.33	0.02	దావులూరి వెంకటేశ్వర్లు తండ్రి రాఘవులు	41/2	39	40	41/1	--
4	51-4	సర్కారు పుంజ	3.81	0.04	కారంచేటి మల్లికార్జునరావు తండ్రి వెంకటేశ్వరరావు	52	76	72	50	--
5	53-7A	సర్కారు పుంజ	2.20	0.23	చుండి సురేంద్ర బాబు తండ్రి శివ	53/2B	53/6B 53/7C	67	53/6A	--
6	53-7C	సర్కారు పుంజ	0.10	0.04	కరణం రమేష్ తండ్రి హనుమంతరావు	53/2B	53/6B 53/7C	67	53/6A	--
7	63-2	సర్కారు పుంజ	5.73	1.62	కమ్మిలి ప్రవీణ భర్త రమేష్	52	76	72	50	--
8	67-4	సర్కారు పుంజ	2.27	0.41	కరణం శ్రీనివాసరావు తండ్రి వీరయ్య	63	67/5, 67/6	67/9	67/2, 67/3	--
9	67-4	సర్కారు పుంజ	2.27	0.50	చుండి పూర్ణ చంద్రరావు తండ్రి ఆంజనేయులు	63	67/5, 67/6	67/9	67/2 67/3	--
10	67-5	సర్కారు పుంజ	0.57	0.18	సంగినేని రంగారావు తండ్రి హనుమయ్య	67/3, 67/4	67/7	67/6	53	--
11	67/6	సర్కారు పుంజ	0.30	0.30	సంగినేని రంగారావు తండ్రి హనుమయ్య	67/4	67/8	67/9	67/5	--
12	67/7	సర్కారు పుంజ	0.65	0.42	రామినేని జయ శ్రీ భర్త శ్రీనివాసరావు	67/5	67/14	67/8	53	--
13	67/8	సర్కారు పుంజ	0.32	0.32	కరణం కమలమ్మ భర్త హనుమయ్య	67/6	67/14	67/9	67/7	--
14	67-9	సర్కారు పుంజ	1.44	0.64	ముద్దన సుభాష్‌చంద్రబోస్ తండ్రి హనుమయ్య	63	67/14	67/10	67/4, 67/6, 67/8	--
15	67-9	సర్కారు పుంజ	1.44	0.20	కరణం కమలమ్మ భర్త హనుమయ్య	63	67/14	67/10	67/4, 67/6, 67/8	--
16	67/10	సర్కారు పుంజ	1.44	0.31	ముద్దన నరసింహారావు తండ్రి హనుమయ్య	63	67/14	67/11	67/9	--
17	67/11	సర్కారు పుంజ	1.32	0.04	ముద్దన నరసింహారావు తండ్రి హనుమయ్య	63	67/14	67/12	67/10	--
18	67/14	సర్కారు పుంజ	3.98	0.70	రామినేని జయ శ్రీ భర్త శ్రీనివాసరావు	63/7	68	66	53	--
19	67-14	సర్కారు పుంజ	3.98	0.16	కరణం రామచంద్రరావు తండ్రి హనుమయ్య	67/8	68	66	53	--
20	72-1B	సర్కారు పుంజ	2.50	0.66	కరణం రమేష్ తండ్రి హనుమయ్య	72/1A	76	72/2B	51	--
21	72-1B	సర్కారు పుంజ	2.50	0.66	కరణంసునీత,స్నేహప్రియ,విష్ణుప్రియ,సాయిశ్వేతతండ్రిగోపాలకృష్ణ	72/1A	76	72/2B	51	--
22	72-2B	సర్కారు పుంజ	3.07	1.32	కరణం నాగేశ్వరరావు తండ్రి సీతయ్య	72/1A	72/3	72/3, 72/4B 72/8	72/1B	--
23	72-2B	సర్కారు పుంజ	3.07	1.02	కరణం శ్రీనివాసరావు తండ్రి వీరయ్య	72/1A	72/3	72/3, 72/4B 72/8	72/1B	--
24	72-2B	సర్కారు పుంజ	3.07	0.13	కరణం శోభ భర్త నాగేశ్వరరావు	72/1A	76	72/3, 72/4B 72/8	72/1B	--
25	72-3	సర్కారు పుంజ	0.76	0.43	కరణం సుబ్బారావు తండ్రి రామారావు	72/2B	76	72/3, 72/4B 72/8	72/1B	--
26	76	సర్కారు పుంజ	11.47	2.01	తేళ్ళ వెంకట రమణ తండ్రి నాగేశ్వరరావు	51, 72	82	75	77	--
27	78-1	సర్కారు పుంజ	12.66	0.06	తేళ్ళ శాంతి భర్త వెంకట కృష్ణరావు	50	79	77	40,49	--
28	78-1	సర్కారు పుంజ	12.66	0.83	బెల్లంకొండ నీలిమ తండ్రి జంపని నాగేశ్వరరావు	50	79	77	40,49	--
29	78-1	సర్కారు పుంజ	12.66	0.85	నాగాబైరు హేమలతా భర్త రాజేష్ బాబు	50	79	77	40,49	--
30	78-1	సర్కారు పుంజ	12.66	0.44	జంపని నాగేశ్వరరావు తండ్రి వెంకయ్య	50	79	77	40,49	--
31	78-1	సర్కారు పుంజ	12.66	1.04	కమ్మ సీత భర్త మదన మోహన రావు	50	79	77	40,49	--
32	79-1	సర్కారు పుంజ	1.33	0.88	పోపూరి శ్రీధర్ చౌదరి తండ్రి శంకర రావు	76	79/2A	79/5	40	--
33	79-2A	సర్కారు పుంజ	0.87	0.37	ముద్దన భాస్కరరావు తండ్రి అక్కయ్య	79/1	79/2B	79/5	40	--
34	79-2B	సర్కారు పుంజ	2.53	0.18	సంగినేని సునీల్ తండ్రి రామచంద్రరావు	79/2B	79/3	79/5	40	
35	79-3	సర్కారు పుంజ	0.86	0.00054	సంగినేని సునీల్ తండ్రి రామచంద్రరావు	79/2B	170	79/4	40	--
36	182-1	సర్కారు పుంజ	14.24	0.39	పోలవరపు జవహర్ లాల్ తండ్రి నాగేశ్వరరావు	183	182/2 A1	180, 181	184	--
37	183	సర్కారు పుంజ	7.19	2.17	దొడ్డా వైదేహమ్మ భర్త లోకనాథం	38	182	180	184	--
38	183	సర్కారు పుంజ	7.19	0.95	జంపని శ్రీదేవి భర్త వెంకటరావు	38	182	180	184	--
39	183	సర్కారు పుంజ	7.19	0.21	అన్నపర్తి మస్తాన్ వలి తండ్రి ఆదాం సాహెబ్	38	182	180	184	--
40	184-2	సర్కారు పుంజ	15.08	0.79	ముద్దన సుబ్బారావు తండ్రి రాంమూర్తి	38	185	182, 183	189	--
41	184-2	సర్కారు పుంజ	15.08	1.02	జంపని అజయ్ బాబు తండ్రి నాగేశ్వరరావు	38	185	182, 183	190	--
42	184-2	సర్కారు పుంజ	15.08	0.34	కమ్మ నాగ వసంత ప్రసాద్ తండ్రి సుబ్బారావు	38	185	182, 185	191	--
43	185	సర్కారు పుంజ	5.46	3.12	పోపూరి రామచంద్రరావు తండ్రి సత్యనారాయణ	184	196	182	186	Old Structure
44	186	సర్కారు పుంజ	7.27	1.26	కంభంపాటి వనజాక్షి భర్త శ్రీ రాములు	184	196	185	187,192	
45		సర్కారు పుంజ			మాదవరపు సులోచన భర్త వెంకటరావు	184	196	185	187,192	
46		సర్కారు పుంజ			అన్నవరపు సుబ్బారావు తండ్రి రాఘవులు	184	196	185	187,192	
47		సర్కారు పుంజ			అన్నవరపు వెంకటేశ్వర్లు తండ్రి రాఘవులు	184	196	185	187,192	
48		సర్కారు పుంజ			అన్నవరపు కిషోర్ బాబు తండ్రి నాగభూషణం	184	196	185	187,192	
49	200-1	సర్కారు పుంజ	9.20	0.26	పోలినేని రామమోహనరావు తండ్రి శేషయ్య	201, 203	200/2	198	203, 204	
50	200-1	సర్కారు పుంజ	9.20	0.0062	దుద్దెంపూడి అమృత కుమారి భర్త పూర్ణ చంద్ర రావు	201, 203	200/2	198	203, 204	
51	200-1	సర్కారు పుంజ	9.20	0.85	దుద్దెంపూడి సాంబశివరావు తండ్రి వెంకటేశ్వర్లు	201, 203	200/2	198	203, 204	
52	200-2	సర్కారు పుంజ	10.6	1.62	ముద్దన మాధురి భర్త రవి శంకర్.	200/1	200/3 200/4	198	204	
53	200-3	సర్కారు పుంజ	5.13	1.36	పోపూరి శంకరరావు తండ్రి రత్తయ్య	200/2	200/5, 200/6	200/4	204	
54	200-5	సర్కారు పుంజ	2.48	1.12	జంపని రేవతి భర్త శ్రీనివాసరావు	200/3	262	200/6	204	
55	201	సర్కారు పుంజ	12.09	0.44	నూర్ బాష అబ్దుల్ తండ్రి మౌలాలి	202	200	197	203	
56	201	సర్కారు పుంజ	12.09	0.80	చిట్టినేని అంజమ్మ భర్త సాంబయ్య	202	200	197	203	
57	201	సర్కారు పుంజ	12.09	0.57	కొల్లా కిషోర్ తండ్రి శేషయ్య	202	200	197	203	
58	201	సర్కారు పుంజ	12.09	0.57	కారుమంచి శ్రీనివాసరావు తండ్రి సాంబయ్య	202	200	197	203	
59	202-2	సర్కారు పుంజ	2.67	0.10	కరణం సుధారాణి భర్త రామచంద్రరావు	196	201	196/4 196/6	202/1	
60	202-6	సర్కారు పుంజ	2.66	0.87	దొప్పలపూడి ఆదిలక్ష్మి భర్త నాగేశ్వరరావు	196	201	202/7	202/2, 202/4	
61	202-6	సర్కారు పుంజ	2.66	1.33	సుఖవాసి ఉషరాణి భర్త నాగేశ్వరరావు	196	201	202/7	202/2 202/4	
62	202-7	సర్కారు పుంజ	2.62	0.39	మంచికలపూడి ప్రసాదరావు తండ్రి కృష్ణమ్మ	196	201	197	202/6	
63	203-6	సర్కారు పుంజ	4.90	1.29	జంపని రాహుల్ తండ్రి రఘురాం	201	200	200	203/4 203/5	
64	204-4	సర్కారు పుంజ	6.12	0.29	ముద్దన మాధవీదేవి భర్త తిరుపతి రాయుడు.	196	201	197	202/6	
65	262-2	సర్కారు పుంజ	11.87	1.01	పోపూరి ద్వారకనాద్ తండ్రి వీరభద్రరావు	200 204	263	264	261	
66	262-2	సర్కారు పుంజ	11.87	0.18	పోపూరి రమేష్ రాయ్ తండ్రి సుబ్బారావు	200, 205	263	264	261	
67	263	సర్కారు పుంజ	12.98	1.31	ముద్దన రమేష్ బాబు తండ్రి అక్కయ్య	262	267	264 265	261	
68	267	సర్కారు పుంజ	26.10	1.38	ముద్దన జయ శ్రీ భర్త రమేష్ బాబు	263	268	266	260	
69	267	సర్కారు పుంజ	26.10	1.30	చెన్నుపాటి పున్నమ్మ భర్త సుబ్బారావు	263	268	266	260	
70	267	సర్కారు పుంజ	26.10	0.03	చెన్నుపాటి శారద భర్త రంగారావు	263	268	266	260	
71	268-1	సర్కారు పుంజ	12.26	0.03	మన్నవ ఇందిరాదేవి భర్త మురళి మోహన రావు	267	Inagallu Sy. no.2,7,17	268/2ఎ 268/2బి	258	
72	268-1	సర్కారు పుంజ	12.26	2.39	దుద్దెంపూడి వెంకటరమణ తండ్రి హనుమంతరావు	267	Inagallu Sy. no.2,7,17	268/2ఎ 268/2B	258	
73	268-1	సర్కారు పుంజ	12.26	0.07	దుద్దెంపూడి వేణుగోపాల్ తండ్రి హనుమంతరావు	267	Inagallu Sy. no.2,7,17	268/2ఎ 268/2B	258	
74	268-2ఎ	సర్కారు పుంజ	4.26	2.68	దుద్దెంపూడి రఘురామ్ తండ్రి హనుమంతరావు	267	268/2B	268/3	268/1	
75	268-2బి	సర్కారు పుంజ	5.11	0.03	గద్దె లక్ష్మి మాధవి భర్త శ్రీనివాసరావు	268/2 ఎ	Inagallu Sy. no.2,7,17	268/3	268/1	
76	268-2బి	సర్కారు పుంజ	5.11	0.19	గార్లపాటి వినోద భర్త తులసి కృష్ణ	268/2 ఎ	Inagallu Sy. no.2,7,17	268/3	268/1	
77	268-2బి	సర్కారు పుంజ	5.11	0.78	మన్నవ ఇందిరాదేవి భర్త మురళి మోహన రావు	268/2 ఎ	Inagallu Sy. no.2,7,17	268/3	268/1	
78	268-3	సర్కారు పుంజ	10.85	0.32	దుద్దెంపూడి సత్య నారాయణ తండ్రి వీరయ్య	267	Inagallu Sy. no.2,7,17	268/4 268/5	268/2ఎ 268/2బి	
TOTAL Extent				53.1367						

ప్రదేశం : గుంటూరు
తేది : 19-12-2022

సం/- యం.వేణుగోపాల్‌రెడ్డి IAS
కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్, గుంటూరు జిల్లా

వాస్తవాలను దాచేసి వ్యాజ్యాలు!

సాక్షి, అమరావతి: రాజధాని అమరావతిలో ఇతర ప్రాంతాల వారికి, పేదలకు ఇళ్ల స్థలాల కేటాయింపు విషయంలో కీలక అంశాలను రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం హైకోర్టు ముందుంచింది. తమకు ఇప్పటివరకు ఎలాంటి ప్లాట్లు ఇవ్వలేదన్న అమరావతి రైతుల వాదన తప్పని నిరూపించే డాక్యుమెంట్లను హైకోర్టు దృష్టికి తెచ్చింది. అమరావతి రైతులకు చట్ట ప్రకారం ఇవ్వాల్సిన ప్లాట్లను ఇచ్చామని, అందులో 66.83 శాతం ప్లాట్ల రిజిస్ట్రేషన్ కూడా పూర్తైందని రాష్ట్ర ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ (ఏఏజీ) పొన్నవోలు సుధాకర్‌రెడ్డి హైకోర్టుకు నివేదించారు. మిగిలిన ప్లాట్లను సైతం రిజిస్టర్ చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నా లబ్ధిదారులే ముందుకు రావడం లేదన్నారు. అది తమ తప్పు ఎంత మాత్రం కాదని విన్నవించారు. వారు ఎప్పుడొచ్చినా రిజిస్ట్రేషన్ చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ప్లాట్లు తీసుకుని కూడా తీసుకోలేదన్నట్లు చెప్పడం కోర్టును తప్పుదోవ పట్టించడమేనన్నారు. అంతేకాకుండా వాస్తవాలను తొక్కిపెట్టి ఈ వ్యాజ్యాలను దాఖలు చేశారని వివరించారు. రైతులకు ఇచ్చిన ధ్రువీకరణ పత్రాలు, రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు, ఇతర ఆధారాలు భారీ సంఖ్యలో

ఉన్నందున ఒక్కో గ్రామానికి చెందిన రెండు లేదా మూడు డాక్యుమెంట్లను తమ ముందుంచాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. వాటిని పరిశీలించిన అనంతరం, పిటిషనర్ల వాదనలు కూడా విని తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని పేర్కొంటూ తదుపరి విచారణను ఈ నెల 28కి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ ఉప్మాక దుర్గాప్రసాద్, జస్టిస్ తల్లా ప్రగడ మల్లికార్జునరావులతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

కోర్టుకు కీలక డాక్యుమెంట్లు..

రాజధానిలో ఇతర ప్రాంతాల వారికి కూడా ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు వీలుగా సీఆర్‌డీఏ చట్టాన్ని సవరిస్తూ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన చట్టాన్ని సవాలు చేస్తూ రాజధాని రైతు పరిరక్షణ సమితి, అమరావతి రాజధాని సమీకరణ రైతు సమాఖ్య, మరి కొందరు వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ధర్మాసనం తాజాగా వీటిపై విచారణ జరిపింది. గత విచారణల సమయంలో ధర్మాసనం పలు ప్రశ్నలు సంధించిన నేపథ్యంలో వాటన్నింటికీ సమాధానంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున అదనపు ఏజీ సుధాకర్‌రెడ్డి పలు కీలక డాక్యుమెంట్లు కోర్టుకు సమర్పించారు.

ఆపరేషన్ పరివర్తన్ రెండోదశ సక్సెస్

5 రోజుల్లో 600 ఎకరాల్లో గంజాయి సాగు ధ్వంసం

- గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం
- 2,95,832 కిలోల గంజాయిని దహనం చేస్తున్న పోలీసు శాఖ
- ఏలూరు రేంజ్‌లో రూ.15 కోట్ల విలువైన గంజాయి దహనం
- మిగిలినది నేడు కాల్చేయనున్న పోలీసు శాఖ



గంజాయి గుట్టకు నిప్పుపెడుతోన్న డీఐజీ పాలరాజ్, ఎస్పీలు రవీంద్రనాథ్‌బాబు, సుధీర్‌కుమార్‌రెడ్డి

సాక్షి, అమరావతి/సాక్షి ప్రతినిధి, కాకినాడ: రాష్ట్రంలో గంజాయి సాగు, అక్రమ రవాణాను నిరోధించడానికి పోలీసు శాఖ కార్యాచరణను వేగవంతం చేసింది. అందుకోసం చేపట్టిన ఆపరేషన్ పరివర్తన్ రెండోదశను కూడా విజయవంతంగా నిర్వహించింది. మొత్తం 600 ఎకరాల్లో గంజాయి సాగును ధ్వంసం చేసింది. మొత్తం 2,95,832 కిలోల గంజాయిని కాల్చేస్తోంది. దీనిలో 600 ఎకరాల్లో ధ్వంసం చేసిన గంజాయి 50 వేల కిలోలు కాగా.. ఒడిశా నుంచి అక్రమంగా రవాణా చేస్తుండగా స్వాధీనం చేసుకున్న గంజాయి 2,45,832 కిలోలు. దేశంలోనే మొదటిసారిగా గత ఏడాది పోలీసు శాఖ చేపట్టిన ఆపరేషన్ పరివర్తన్ కింద రికార్డుస్థాయిలో 7,500 ఎకరాల్లో గంజాయి సాగును ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. దీంతో రాష్ట్రంలో దాదాపుగా గంజాయి సాగును నిర్మూలించారు. ఒడిశా సరిహద్దుల్లోని అత్యంత మారుమూల గిరిజన ప్రాంతాల్లో అక్కడక్కడ గుట్టుగా సాగుతున్న గంజాయి సాగును కూడా పూర్తిగా నిర్మూలించడానికి పోలీసు శాఖ ఆపరేషన్ పరివర్తన్ రెండోదశను తాజాగా విజయవంతంగా పూర్తిచేసింది. ఈ నెలలో ఆంధ్రా–ఒడిశా సరిహద్దు (ఏవోబీ)లోని మారుమూల ప్రాంతాల్లో ఐదురోజులపాటు ఒడిశా అధికారుల సమన్వయంతో ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించారు. మరోవైపు రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణాను పోలీసు శాఖ సమర్థంగా కట్టడి చేసింది. ఒడిశా అధికారులతో కలిసి ఏవోబీ పరిధిలో ఆరుమార్గాల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటుచేసి తనిఖీలు ముమ్మరం చేసింది. ఇలా వివిధ మార్గాల్లో అక్రమంగా రవాణా చేస్తున్న 2,45,832 కిలోల గంజాయిని పోలీసు శాఖ స్వాధీనం చేసుకుంది. అందులో 70 శాతం గంజాయి ఒడిశా నుంచి మన రాష్ట్రం ద్వారా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నదే కావడం గమనార్హం. ఈ విధంగా ఆపరేషన్ పరివర్తన్ కింద ధ్వంసం చేసిన గంజాయి, దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్న గంజాయిని పోలీసు శాఖ దహనం చేస్తోంది. ఏలూరు రేంజ్ పరిధిలో శుక్రవారం కాల్చేసింది.

ఏలూరు డీఐజీ పర్యవేక్షణలో 64,832 కిలోల గంజాయి దహనం

ఏలూరు రేంజ్ పరిధిలోని తూర్పు గోదావరి, కాకినాడ, అంబేడ్కర్ కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో స్వాధీనం చేసుకున్న రూ.15 కోట్ల విలువైన 64,832 కిలోల గంజాయిని శుక్రవారం కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం జగపతినగరంలో దహనం చేశారు. ఏలూరు రేంజ్ డీఐజీ పాలరాజ్ పర్యవేక్షణలో ఎస్పీలు రవీంద్రనాథ్‌బాబు, సుధీర్‌కుమార్‌రెడ్డి, యు.రవిప్రకాష్, అదనపు ఎస్పీ పి.శ్రీనివాస్, డీఎస్పీలు, ఇన్‌స్పెక్టర్‌లు, ఎస్‌ఐల సమక్షంలో గంజాయిని తగులబెట్టారు. గంజాయి గుట్టలకు డీఐజీ పాలరాజ్ నిప్పుపెట్టారు. 457 క్రిమినల్ కేసుల్లో స్వాధీనం చేసుకున్న ఈ గంజాయిని డీఐజీ పర్యవేక్షణలో ఉన్న డ్రగ్ డిస్పోజల్ కమిటీ, కోర్టు ఉత్తర్వుల మేరకు తగులబెట్టారు. ఈ సందర్భంగా కిర్లంపూడిలో డీఐజీ పాలరాజ్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని అక్రమ మద్యం, మత్తుమందు, డ్రగ్స్ రహితంగా మార్చడంపై ప్రభుత్వం ప్రత్యేకదృష్టి కేంద్రీకరించిందని చెప్పారు.

నేడు దహనం చేయనున్న గంజాయి వివరాలు

- విశాఖపట్నం రేంజ్ పరిధిలోని అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో 1.80 లక్షల కిలోల గంజాయిని అనకాపల్లి జిల్లా కోడూరు శివారులో దహనం చేస్తారు.
- గుంటూరు రేంజ్ పరిధిలోని గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో 10 వేల కిలోల గంజాయిని కాల్చేస్తారు.
- విశాఖపట్నం, విజయవాడ నగరాల పరిధిలో 25 వేల కిలోల గంజాయిని దహనం చేస్తారు.
- అనంతపురం రేంజ్ పరిధిలో స్వాధీనం చేసుకున్న 16 వేల కిలోల గంజాయిని కాల్చేస్తారు.

ఏసీబీ కస్టడీకి రోజ్‌మాండ్


- కోర్టు ఉత్తర్వులు జారీ

నెల్లూరు(క్రైమ్): సివిల్ సప్లయీస్ కుంభకోణం కేసులో రిమాండ్‌లో ఉన్న మాజీ డీఎం, సూళ్లూరుపేట ఆర్డీవో రోజ్‌మాండ్‌ను ఈ నెల 24వ తేదీ నుంచి జనవరి 2వ తేదీ వరకు ఏసీబీ కస్టడీకి అప్పగిస్తూ ఏసీబీ కోర్టు జడ్జి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో శనివారం ఆమెను జిల్లా కేంద్ర కారాగారం నుంచి ఏసీబీ అధికారులు కస్టడీలోకి తీసుకోనున్నారు. ఇప్పటికే ఆమెకు సంబంధించిన కుటుంబసభ్యులు, బంధువుల వివరాలు, స్థిర, చర ఆస్తులకు సంబంధించిన పూర్తి సమాచారం అధికారులు సేకరించినట్లు తెలిసింది. కస్టడీలో ఆమెను మరింత లోతుగా విచారించనున్నారు. ఈ కుంభకోణంలో ఇంకెందరి ప్రమేయం ఉందోనన్న విషయాలు సైతం విచారణలో వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ
శనివారం ॥ 24-12-2022

● నివాళి

నటుడు తెలిసిపోయాక
నటన తెలియడమే బాకీ ఉంటుంది.
అదే ముఖం... ప్రతి పాత్రా పోషించాలి.
అదే రూపం... ప్రతి వేషం పండించాలి.
అదే మాట... ప్రతి రసం చిందించాలి.
అదే బాట... ప్రతి అడుగు కొత్తగా పడుతుండాలి.
తెర మీద నవ రసాలు పోషించడానికి
ఐదు దశాబ్దాల పాటు బహురూపిగా మారిన
అసామాన్య ప్రతిభా సంపన్నుడు కైకాల.
తన అభినయంతో, వాచకంతో,
కర్కశత్వంతో, కనికరంతో
ప్రేక్షకులను భయపెట్టాడు. బాధ పెట్టాడు.
నవ్వించాడు. ఏడ్పించాడు.
అంతిమంగా తెలుగువారి
ఇంటి మనిషిగా మారిపోయాడు.
హీరోలు సూపర్ స్టార్లే. కాదనం.
కాని ప్రేక్షకుల నుంచి అత్యధిక స్టార్లు
పొందినవాడు కైకాల.
నిజంగా అతడు లక్ష నక్షత్రాల నటుడు.


కైకాల సత్యనారాయణ



లక్ష నక్షత్రాల నటుడు

● ఖదీర్

యముడు తెలుగువాడు.

అతడు అచ్చు మన కైకాల సత్యనారాయణలాగా ఉంటాడు.

కన్ఫర్మ్. ఎలానో తర్వాత తెలుసుకుందాం.

●●●

గిరాకీ సందర్భాలు, గీటురాయి సందర్భాల్లోనే మనమంటే ఏంటో తెలుస్తుంది.

1976. ఒకేసారి ఇండస్ట్రీలో రెండు పెద్ద సినిమాలు. 'దాన వీర శూర కర్ణ'. 'కురుక్షేత్రం'. ఒక సినిమా ఎన్టీఆర్‌ది. ఒక సినిమా కృష్ణది. హోరాహోరి. పోటాపోటీ. ఇటు మేకప్ అటు అంటకూడదని పంతం. ఇటు కాస్ట్యూమ్ అటు కనపడ కూడదని ఆదేశం. ఈ సెట్ మీద నుంచి ఆ సెట్ మీదకు వాలలేక కాకులన్నీ కకావికలం అయిపోయాయి. అలాంటి సందర్భంలో కైకాల సత్యనారాయణ మాత్రం తాపీగా ఉన్నాడు. రెండు సినిమాల్లోనూ ఉన్నాడు.

'అదెలా బ్రదర్. ఆ సినిమా వదలుకోండి' అన్నాడు ఎన్టీఆర్.

'వాళ్లు ముందు అడ్వాన్స్ ఇచ్చారు సార్' అన్నాడు కైకాల.

ఎన్టీఆర్ ఆలోచనలో పడ్డాడు. 'దాన వీర శూర కర్ణ'లో భీముడి వేషం– కైకాలే వేయాలి.

'తప్పదా బ్రదర్?'

'తప్పదు సార్'

మరుసటి రోజు ఇండస్ట్రీలో న్యూసు. రెండు సినిమాల్లోనూ నటించడానికి కైకాలకు ఎన్టీఆర్ స్పెషల్ పర్మిషన్ ఇచ్చాడట. ఏమిటతని గొప్ప?

●●●

'అరివీర భయంకరుడగు కురురాజునకు ప్రతిజోడు భీమబలుడగు భీమసేనుడు. ఉభయులూ గదా యుద్ధ ప్రదర్శన గావింప మేము ఆదేశించుచున్నాము'

'దానవీరశూర కర్ణ'లో ద్రోణాచార్యుడైన రాజనాల ఆదేశం అందగానే గదతో బరిలో దూకిన సింహం– సుయోధనుడు ఎన్టీఆర్. గదా యుద్ధం మొదలైంది. షాట్‌లో గదతో కొడుతున్నట్టు అభినయిస్తే చాలు. కాని ఎన్టీఆర్‌కు ఆవేశం వస్తే నిజమైన బలమే చూపిస్తాడు. అందుకే గదను శక్తి కొద్ది విసురుతున్నాడు. బలం కొద్ది బాదుతున్నాడు. మరొకడైతే వేషం వదిలి పారిపోయేవాడే. కాని ఎదుర్కొంటున్నది కైకాల. పులిలా కదులుతున్నాడు. గదకు గద.. బలానికి బలం.. జబ్బకు జబ్బ. ఉద్విగ్నమైన ఆ భీమ సుయోధనుల పోరాటం కౌరవ సభకే కాదు ప్రేక్షకులకు కూడా వణుకు పుట్టించింది. కరతాళధ్వనులు.

ఒకప్పుడు ఆకారంలో ఆహార్యంలో ఎన్టీఆర్‌ను నిలువరించగలిగినవాడు ఎస్వీఆర్. ఇప్పుడు? కైకాల.

ఎన్టీఆర్ కైకాలను ఎందుకు వదలుకోలేకపోయాడో ఇండస్ట్రీకి ఆధారంతో సహా అర్థమైంది. కైకాల నటుడుగా మరో మెట్టు ఎదిగాడు.

●●●

ఇద్దరు పెద్ద హీరోలు కృష్ణాజిల్లా నుంచి వచ్చారు. ఎన్టీఆర్, ఏ.ఎన్.ఆర్. ఒక గొప్ప కేరెక్టర్ ఆర్టిస్టూ ఆ జిల్లాలోనే పుట్టాడు. ఎస్వీ రంగారావు. ఆ గాలి సోకకుండా ఉండటం కష్టం. గుడివాడకు దాపున కౌతారంలో పుట్టిన సత్యనారాయణ స్కూల్, కాలేజీ రోజుల్లోనే నాటకాలు వేసేవాడు. అందంగా ఉండేవాడు. బుగ్గలు తగు మాత్రం ఉండటం చేత హావభావాలు పలికేవి. ఎన్టీఆర్‌కు తమ్ముడిలా ఉన్నావని పోలిక ఒకటి. డిగ్రీ అయ్యాక కుటుంబానికి ఉన్న కలప డిపో నడుపుకుంటూ కూచుంటే జీవితం వెళ్లమారిపోతుంది. కాని నటన అనే పురుగు కుట్టింది. అది రైలెక్కు... రైలెక్కు అని చెవిలో రొద కూడా పెట్టసాగింది. రైలెక్కించింది.

1956– తన 21వ ఏట మద్రాసుకు చేరుకున్నాడు సత్యనారాయణ. పెద్ద నగరం. తెలియని భాష. తెలియనట్టు ఉన్న తెలుగువారు. ప్రోత్సహించినవారు తోడు రాలేదు. మెస్ టికెట్లకు డబ్బులివ్వలేదు. వేషాలూ ఇప్పించలేదు. అవన్నీ తానే సమకూర్చుకోవాలి అని అర్థమయ్యాక ఉక్కిరిబిక్కిరిగా అనిపించింది సత్యనారాయణకు. కొన్ని దెబ్బలు కుంగదీశాయి. కొన్ని చరుపులు నేలకు కరిచేలా చేశాయి. హీరోగా తొలి సినిమా 'సిపాయి కూతురు' ఫ్లాప్ అయ్యింది. వేషాలు తెల్లముఖం వేశాయి. చివరకు? తెర మీద మాయలనూ మంత్రాలను నమ్మే దర్శకుడు విఠలాచార్య నిజ జీవితంలో మాత్రం సత్యనారాయణను పరిశీలించి చూసి అతడిలోని టాలెంట్‌ను నమ్మాడు.

విఠలాచార్య వల్ల సత్యనారాయణ కేరెక్టర్ ఆర్టిస్టుగా మారాడు. కాదు కాదు విలన్‌గా. 'నవగ్రహ పూజా మహిమ'లో మొదటిసారి విలన్ వేషం కట్టాడు. విఠలాచార్య నమ్మకం సరైనదే. ఆ తర్వాతి కాలంలో అతడు ఇండస్ట్రీని ఏలబోతున్నాడు.

●●●

పోలికలతో చెప్తే సరిపోతుంది. హిందీలో ప్రాణ్‌తో సమానమైనవాడు కైకాల సత్యనారాయణ. ప్రాణ్ కూడా విలన్. కేరెక్టర్ ఆర్టిస్ట్. కామెడీ చేస్తాడు. ఏ హీరోకైనా దీటుగా నటిస్తాడు. సత్యనారాయణ ఇండస్ట్రీకి వచ్చే వేళకు ఎస్వీఆర్ రిటైర్‌మెంట్‌కు దగ్గరగా ఉన్నాడు. రాజనాల విలన్‌గా ఏలుతున్నాడు. కాని రాజనాల విలనీ మాత్రమే చేయగలడు. కేరెక్టర్లకు నప్పడు. నాగభూషణం డైలాగ్ ఆర్టిస్టే కాని ఫైటింగ్‌లకు పనికి రాడు. ఫైటింగ్‌లు చేస్తూ నటన కూడా చేస్తూ ఇతర పాత్రలు కూడా పండించే ప్రాణ్ వంటి వాడే ఇప్పుడు ఇండస్ట్రీకి కావాలి. ఆ వాడు– కైకాల.

ఈ సంగతి ఎస్వీ రంగారావే కనిపెట్టాడు. 'జంజీర్'ను తెలుగులో 'నిప్పులాంటి మనిషి'గా రీమేక్ చేస్తుంటే ప్రాణ్ కేరెక్టర్‌ను నిర్మాతలు ఎస్వీఆర్‌నే వేయమన్నారు. ఆయన 'జంజీర్' చూసి 'ఈ వేషాన్ని ఇప్పుడు నేను వేయలేను. ఎనర్జీ కావాలి. సత్యనారాయణతో చేయించండి' అన్నాడు.

సత్యనారాయణ 'షేర్‌ఖాన్' వేషం వేశాడు.

'నిప్పులాంటి మనిషి'లో నిప్పులాంటి కేరెక్టర్.

●●●

సత్యనారాయణ ఇప్పుడు నటుడిగా పూర్తిగా స్థిరపడ్డాడు. అతణ్ణే ముఖ్యపాత్రగా చేసి సినిమాలు తీస్తున్నారు. 'దేవుడే దిగివస్తే', 'తాయారమ్మ– బంగారయ్య', 'పార్వతీ పరమేశ్వరులు', 'నా పేరే భగవాన్', 'మా వూళ్లో మహాశివుడు', 'మొరటోడు'.... రావు గోపాలరావు, సత్యనారాయణ, అల్లురామలింగయ్య ఫార్ములా టీమ్‌గా మారారు. కె.రాఘవేంద్రరావు, కోదండరామిరెడ్డి ఈ టీమ్‌ను ఎక్కువగా ఉపయోగించారు. 'వేటగాడు'లో రావు గోపాలరావు ప్రాసల పరోటాలు విసిరితే పై నుంచి కింద వరకు ఒకే రంగు డ్రస్సు వేసుకుని కనిపించే సత్యనారాయణ నవ్విస్తాడు.

●●●

కొన్నిసార్లు నటులు పాత్రలను వెతుక్కుంటూ వెళతారు. కొన్నిసార్లు పాత్రలు నటులను వెతుక్కుంటూ వస్తాయి. రచయిత డి.వి.నరసరాజు యముణ్ణి మెయిన్ రోల్‌గా తీసుకుని 'యమగోల' స్క్రిప్ట్ రాశాడు. ఎన్టీఆర్ చేత యముడి వేషం, బాలకృష్ణ చేత హీరో వేషం వేయించాలని ప్లాన్. కాని స్క్రిప్ట్ విన్న ఎన్టీఆర్ యముడి పాత్రలోని కామెడీ టచ్‌కు పగలబడి నవ్వి 'హీరో పాత్ర నేను వేస్తాను. యముడి వేషం సత్యనారాయణ చేస్తాడు' అన్నాడు. అలా తెలుగు తెర మీద మరెవరికీ వీలవని, మరెవరూ మెప్పించలేని, తనకు మాత్రమే సరిపోయిన, తనకే అద్భుతంగా కుదిరిన యముడి పాత్ర సత్యనారాయణకు దక్కింది. 'యముండా' డైలాగ్ ఇంటింటా మోగింది.

సాధారణంగా యముడంటే అందరికీ భయం. కాని సత్యనారాయణ వల్ల తెలుగువారికి ఆ భయం పోయింది. సినిమాల్లో యముడు సత్యనారాయణ వల్ల ప్రియమైనవాడుగా మారిపోయాడు.

'యమగోల'ను తమిళంలో శివాజీ గణేశన్‌తో రీమేక్ చేశారు. యముడి వేషం ఏకంగా శివాజీ గణేశనే చేశాడు. ఫ్లాప్ అయ్యింది. ఎందుకంటే యముడు తెలుగువాడు. తెలుగుదనం ఉన్నవాడు. సత్యనారాయణతనం ఉన్నవాడు. అందుకే ఇక్కడ నచ్చినట్టుగా అక్కడ నచ్చలేదు. ఇదే సినిమా హిందీలో జితేంద్రతో రీమేక్ చేస్తే యముడి వేషం గ్రేట్ యాక్టర్ ప్రేమ్‌నాథ్ వేశాడు. రిజల్ట్ డిటో. ఆ తర్వాత సత్యనారాయణ యముడిగా చేసిన 'యముడికి మొగుడు' తమిళంలో రజనీకాంత్‌తో రీమేక్ అయ్యింది. యముడి వేషం పాపులర్ ఆర్టిస్ట్ విను చక్రవర్తి చేశాడు. ఫ్లాప్. సత్యనారాయణ యముడిగా చేసిన 'యమలీల' తమిళంలో కార్తిక్ హీరోగా రీమేక్ చేస్తే యముడిగా కమెడియన్ గౌండర్‌మణి వేశాడు. ఫ్లాప్. 'యమలీల' హిందీ రీమేక్‌లో యముడు ఖాదర్‌ఖాన్. ఫ్లాప్.

యముడు తెలుగువాడు. అతడు అచ్చు సత్యనారాయణలాగా ఉంటాడు. ఇది కన్ఫర్మ్. సత్యనారాయణ తర్వాత తెలుగులో యముడిగా వేసినవారు ఎవరూ తెలుగువారికి నచ్చలేదు. ఇక మీదట నచ్చబోరు. కైకాల ఒక పాత్రను అలా తన పేరుతో తెలుగువారికి కానుకగా ఇచ్చాడు.

ఈ సీన్ చూడండి–

'యమగోల'లో భూలోకం వచ్చి నగరమంతా బలాదూరు తిరిగాక ఆకలికి యముడి డైలాగ్: ఏమది... కడుపులో ఒక మాదిరిగా ఉన్నది.

దానికి చిత్రగుప్తుడైన అల్లు జవాబు: నాకు రెండు మాదిరులుగా ఉన్నది ప్రభూ.

ప్రేక్షకులకు వచ్చే నవ్వు జీవితకాలం స్మరణకొస్తుంటుంది.

●●●

మంచి దర్శకులు మంచి పాత్రను రాసుకుని ఆ పాత్రను మంచి నటుడు చేస్తుంటే తెగ ఎంజాయ్ చేస్తారు. ఆ నటుడికి మరిన్ని మంచి పాత్రలు రాస్తారు. కె.విశ్వనాథ్ కైకాలను ఉత్తమంగా తన పాత్రల కోసం ఉపయోగించాడు. కైకాల ఎబిలిటీస్‌ని బయటకు తెచ్చాడు. తెలివైన ప్రేక్షకుల ఇంటిలెక్చువల్ లెవల్స్‌కు కైకాలను మేచ్ చేశాడు. 'శారద', 'జీవనజ్యోతి', 'సిరిసిరి మువ్వ', 'శుభలేఖ', 'జననీ జన్మభూమి', 'శ్రుతిలయలు', 'సూత్రధారులు'... వీటన్నింటిలో కొత్త సత్యనారాయణను చూస్తాం. 'శుభలేఖ'లో పొలిటీషియన్ ఆదిశేషయ్యగా కటువుగా ఉంటూనే సొంత కొడుకుల పట్ల ఎనలేని ప్రేమ ఉన్నవాడిగా ప్రతి మాటను రెండుసార్లు పలికే మేనరిజంతో సత్యనారాయణ గొప్పగా నటిస్తాడు. 'శారద'లో శారద అన్నయ్యగా వేసిన పాత్రకు వచ్చిన పేరు తెలియంది కాదు. విలన్‌గా చూసి అప్పటి వరకూ 'ఆ సత్తిని కత్తితో పొడవాలి.. అతని చేతులిరగా.. కాళ్లిరగా' అని శాపనార్థాలు పెట్టిన ఆడవాళ్లు 'శారద' తర్వాత కైకాలలో అన్నను చూసుకోవడం మొదలుపెట్టారు. తిడుతూ ఉత్తరాలు రాసినవాళ్లే 'జీవితంలో మీలాంటి అన్నయ్య మాకు లేడనేది కొరతగా ఉందండీ' అని రాశారు. 'దేవుడు చేసిన మనుషులు', 'జ్యోతి', 'బ్రహ్మం గారి చరిత్ర', 'ఇల్లాలి కోరికలు', 'మండే గుండెలు', 'అన్వేషణ'... ఈ సినిమాల్లోని సత్యనారాయణ సవాలు చేసేలా నటించే సత్యనారాయణ.

●●●

ఎన్టీఆర్, ఏఎన్ఆర్, కృష్ణ, శోభన్‌బాబుల తరం వెళ్లింది. సత్యనారాయణ ఉన్నాడు. చిరంజీవి, నాగార్జున, బాలకృష్ణ, వెంకటేశ్ తరం వచ్చింది. సత్యనారాయణ ఉన్నాడు. జూనియర్ ఎన్టీఆర్, మహేశ్‌బాబు తరం వచ్చింది. సత్యనారాయణ కొనసాగాడు. 'గ్యాంగ్ లీడర్', 'సమర సింహారెడ్డి', 'మురారి', 'అరుంధతి' సత్యనారాయణ పాత్రలు చేస్తూనే వెళ్లాడు. ఆయన నటించిన చివరి చిత్రం 'మహర్షి' అయినా దాదాపు చివరి చిత్రంగా చెప్పుకోవాల్సింది ఎన్టీఆర్ బయోపిక్ 'కథానాయకుడు' సినిమానే. తనకెంతో ఇష్టమైన ఎన్టీఆర్ బయోపిక్‌లో సత్యనారాయణ హెచ్.ఎం.రెడ్డి పాత్రను పోషించడం ప్రకృతి మెచ్చే ముగింపుగా చెప్పుకోవచ్చు.

●●●

సత్యనారాయణ ఒక అచ్చమైన నటుడు అని తెలుగువారు ఎందుకు చెప్పుకోవాలంటే ఆయన ఇతర భాషలకు సూట్ కాడు. కాలేదు. ఆయన రూపం, మాట, బాడీ లాంగ్వేజ్ అన్నీ తెలుగుదనం నిండినవే.

కొన్ని రకాల వృక్షాలు, పక్షులు, కొన్ని రకాల గిరులు, కొన్ని జలపాయలు కొన్ని ప్రాంతాలలోనే ఉంటాయి. మన్నుతాయి. ఆ ప్రాంతం వారికే సొంతమవుతాయి.

అలా తెలుగువారికి సొంతమైనవాడు కైకాల సత్యనారాయణ.

సర్గం, నరకం ఎలా ఉంటాయో ఎవరికీ తెలియదు.

కాని సత్యనారాయణ మరణంతో స్వర్గపురికి అభినవ యముడిని సాగనంపుతున్న అనుభూతి మాత్రం తెలుగువారికే సొంతమైంది.

కైకాల సత్యనారాయణకు సగౌరవ నివాళి.


తల వొంచి వీడ్కోలు.


● వేటగాడు


● శ్రీరంగనీతులు


● సింహాసనం


● శుభలేఖ


● నిప్పులాంటి మనిషి


● బ్రహ్మంగారి చరిత్ర


● శారద


● తాయారమ్మ బంగారయ్య



ప్రముఖుల నివాళి



కైకాల సత్యనారాయణ

నవరస నటనా సార్వభౌముడు కైకాల సత్యనారాయణ మృతికి తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకి శాంతి చేకూరాలన్నారు. కైకాల కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

● తెలుగు సినీ రంగానికే కాదు.. భారత సినీ రంగానికి గర్వకారణమైన అత్యంత ప్రతిభావంతుడైన నటుడు కైకాల సత్యనారాయణగారు. ఆయన పోషించినటువంటి వైవిధ్యమైన పాత్రలు భారతదేశంలో వేరొక నటుడు పోషించి ఉండరు. ఆయనతో కలిసి నేను ఎన్నో చిత్రాల్లో నటించడం వల్ల ఆయన వ్యక్తిత్వాన్ని దగ్గరగా పరిశీలించే అవకాశం కలిగింది. తమ్ముడూ అని నన్ను తోడబుట్టిన వాడిలా ఆదరించారు. మా మధ్య అనుబంధం, ఆత్మీయత అంతకంతకూ బలపడుతూ వచ్చాయి.

– చిరంజీవి

● కైకాల సత్యనారాయణగారు 1958లో 'సిపాయి కూతురు' సినిమాతో ఇండస్ట్రీకి వచ్చినప్పుడు ఇంత అందంగా ఉన్నాడే అనుకునేవాణ్ణి. హీరో, విలన్, కమెడియన్, దుర్యోధనుడు, ఘటోత్కచుడు, యముడు.. ఇలా ఆయన వేయని పాత్ర లేదు. మహానటుడు.. ఒక స్టార్ రాలిపోయింది. మా బ్యానర్‌లో నాతో కలిసి నటించారాయన. ఏ రోజూ ఇంత పారితోషికం కావాలని అడగలేదు. 'పెదరాయుడు'లో ఆయనది చిన్న పాత్రే అయినా మరచిపోలేనిది. ఆయన మన మధ్య లేకపోవడం బాధాకరం.

– మోహన్‌బాబు

● ఆరు దశాబ్దాల పాటు తెలుగు సినిమా రంగంలో పౌరాణిక, సాంఘిక, చారిత్రక, జానపద పాత్రల్లో నవరస నటనా సార్వభౌముడిగా తన వైవిధ్యమైన నటనతో అలరించారాయన. నాన్నగారితో (ఎన్టీఆర్) కలిసి ఎన్నో సినిమాలు చేశారు. నా చిత్రాల్లో కూడా మంచి పాత్రలు పోషించారాయన. మంచి నటుడిగానే కాకుండా పార్లమెంట్ సభ్యునిగా తనదైన ముద్ర వేశారు. సినీ, ప్రజా జీవితాల్లో ఎంతో బాధ్యతాయుతంగా ఆయన అందించిన సేవలు మరువలేనివి.

– బాలకృష్ణ

● కైకాల సత్యనారాయణగారు తుది శ్వాస విడిచారనే విషయం తెలిసి ఆవేదనకు లోనయ్యాను. చెన్నైలో ఉన్నప్పటి నుంచి అన్నయ్య చిరంజీవిగారితో, మాతో ఆప్యాయంగా ఉండేవారాయన. ఇటీవల ఆయనతో మాట్లాడి ఆరోగ్యం ఎలా ఉందో తెలుసుకున్నాను. పౌరాణిక పాత్రలకు ప్రాణం పోశారు. తెలుగువారికి యమధర్మరాజు అంటే సత్యనారాయణగారే. తెలుగు దనం మూర్తీభవించిన సత్యనారాయణగారు లేని లోటు తెలుగు చిత్రసీమలో తీర్చలేనిది.

– పవన్ కల్యాణ్

● లెజెండరీ యాక్టర్ సత్యనారాయణగారి మరణ వార్త విని బాధపడ్డాను. భారతీయ సినిమా చూసిన అత్యుత్తమ నటుల్లో ఆయన ఒకరు.

– రవితేజ

● కైకాల సత్యనారాయణగారి మృతి బాధాకరం. ఆయనతో కలిసి పని చేయడం వల్ల కైకాలగారితో నాకు చాలా మధుర జ్ఞాపకాలు ఉన్నాయి.

– మహేశ్‌బాబు

● కైకాల సత్యనారాయణగారు తన గంభీరమైన స్క్రీన్ ప్రెజెన్స్, అసమానమైన నటనతో అనేక పురాణ పాత్రలను చిరస్థాయిగా నిలిపారు. ఆయన లేని లోటు మన చిత్ర పరిశ్రమకు పూడ్చలేనిది.

– ఎన్టీఆర్

● కైకాలగారి మరణవార్త విని చాలా బాధపడ్డాను. మన చిత్ర పరిశ్రమకు ఆయన చేసిన సేవ ఎప్పటికీ గుర్తుండి పోతుంది.

– రామ్‌చరణ్

● భీముడు, దుర్యోధనుడు, యముడు అంటే మనకు టక్కున గుర్తుకువచ్చేది ఆజానుబాహుడు, హీరోలతో సరితూగే పాత్రల్లో నటించి మెప్పించగలిగే నటుల్లో ఒకే ఒక్కరు సత్యనారాయణగారు. ఆయన వేసిన పాత్రలు, చెప్పిన డైలాగులు తెలుగు వాడి గుండెల్లో పదిలంగా నిలిచే ఉంటాయి. తన ఆహార్యం, అభినయంతో అశేష అభిమానుల్ని సంపాదించుకున్న బహుముఖ ప్రజ్ఞాశాలి సత్యనారాయణగారు. మన మధ్య లేకపోయినా కళామ తల్లి ముద్దు బిడ్డగా ఆయన ఎప్పటికీ తెలుగు వారి గుండెల్లో బతికే ఉంటారు.

– విష్ణు మంచు

● కైకాలగారి మరణం వ్యక్తిగతంగా నాకు తీరని లోటు. ఆయన లేరనే విషాద వార్త నన్ను తీవ్రంగా కలచి వేసింది. 'అడవి రాముడు, యమగోల' వంటి ఎన్నో చిత్రాల్లో ఆయనతో కలిసి నటించాను. నటనకు నిఘంటువు వంటి సత్యనారాయణగారి స్థానం తెలుగు చిత్రసీమలో చెక్కు చెదరనిది.

– జయప్రద

● కైకాలగారు ఒక చరిత్ర సృష్టించారు. అందరితో స్నేహంగా ఉండేవారు. ఆయన గొప్ప జీవితం అనుభవించారు. వచ్చే తరానికి ఆయన స్ఫూర్తి.

– కె. రాఘవేంద్ర రావు

● చెంచాగిరి చేయకుండా, డ్రామాలు ఆడకుండా నిజాయతీగా బతికినవారు, నీతిగా ప్రవర్తించినవారు సత్యనారాయణగారు. కాలం ఉన్నంత కాలం కాక పోయినా సినీ కళాకారుడు ఉన్నంత కాలం బతికే మహానుభావుడు కైకాలగారికి జోహార్.

– పోసాని కృష్ణమురళి

● సత్యనారాయణగారి మృతి చిత్ర పరిశ్రమకు తీరని లోటు. కళామతల్లికి ఎంతో సేవ చేయడంతో పాటు రాజకీయాల్లో కూడా మంచి పేరు తెచ్చుకున్నారాయన.

– వై. కాశీ విశ్వనాథ్

● సత్యనారాయణ నాకు మంచి మిత్రులు. గతంలో కనీసం వారానికి ఒకసారైనా మేం కలుసుకునేవాళ్లం. నేను నిర్మించిన 13 చిత్రాలలో కైకాల సత్యనారాయణ నటించారు. ఆయన మరణం తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తీరని లోటు. కైకాల ఆత్మకు శాంతి కలగాలి. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సంతాపం.

– కాట్రగడ్డ ప్రసాద్

● కైకాలగారి భార్య, కుమార్తెలతో ఫ్యామిలీ ఫ్రెండ్స్‌లా ఉంటాం. ఆ మధ్య కృష్ణంరాజుగారు సత్యనారాయణ గారికి ఫోన్ చేసి, 'మా ఇంటికి వచ్చి భోజనం చేయాలి' అని అడిగితే, 'కచ్చితంగా వస్తాను..' అన్నారు. కానీ మా ఇంటికి రాలేకపోయారు. 'బొబ్బిలి బ్రహ్మన్న' చిత్రంలో సత్యనారాయణగారు చేసిన పాత్ర చాలా సరదాగా ఉంటుంది. అలాంటి పాత్ర ఆయన ఒప్పుకోవడం చాలా గొప్ప విషయం. 'నాపై ఉన్న గౌరవంతోనే కైకాల ఆ పాత్ర ఒప్పుకున్నారు' అని కృష్ణంరాజుగారు అనేవారు.

– శ్యామలా దేవి (కృష్ణంరాజు సతీమణి)

ఎన్టీఆర్‌కి డూప్‌గా...

ఎన్టీఆర్ డూప్‌గా కైకాల చేసిన తొలి సినిమా 'అగ్గిపిడుగు'. అందులో ఎన్టీఆర్‌ది డ్యూయల్ రోల్. ఆ సినిమా కెమెరామేన్ రవికాంత్ నగాయిచ్. కైకాల కాస్త ఎన్టీఆర్ పోలికలతో ఉంటారు కాబట్టి, డ్యూయల్ రోల్ షాట్స్‌లో ఆయన్ను డూప్‌గా చేయమని అడిగారు రవికాంత్. సత్యనారాయణ ఓకే అన్నారు. ఇక, 'రాముడు–భీముడు' విషయానికొస్తే.. తనకు డూప్‌గా చేయాల్సిందిగా స్వయంగా ఎన్టీఆరే అడిగారు. దాంతో ఆ సినిమా లోనూ ఎన్టీఆర్‌కి డూప్‌గా చేశారు. ఆ తర్వాత విఠలాచార్య తీసిన 'మంగమ్మ శపథం'లో ఎన్టీఆర్‌కి డూప్‌గా చేశారు. ఆ తర్వాత రామారావు సినిమాలన్నిటికీ దాదాపు సత్యనారాయణే విలన్. ఈ ఇద్దరూ దాదాపు 100 సినిమాల్లో కలసి నటించారు. దక్షిణాదిన ఏ నటులకీ దక్కని రికార్డ్ ఇది.



నిర్మాతగా కైకాల

సత్యనారాయణ దర్శకత్వం వహించలేదుగాని నిర్మాతగా మారారు. రమా ఫిలిమ్స్ సంస్థను స్థాపించి తమ్ముడు నాగేశ్వరరావును ముందు పెట్టి 'మామా అల్లుళ్ల సవాల్', 'గజదొంగ', 'ఇద్దరు దొంగలు', 'చిరంజీవి', 'అడవి రాజా', 'కొదమ సింహం', 'బంగారు కుటుంబం', 'ముద్దుల మొగుడు' చిత్రాలు తీశారు. చిరంజీవి నటించిన సినిమాల్లో కొన్నింటికి సహ నిర్మాతగా వ్యవహరించారు. కైకాల తనయులకు నటన మీద ఆసక్తి లేకపోవడంతో నట వారసులు రాలేదు. కైకాల రెండో అబ్బాయి రామారావు కన్నడంలో సినిమాలు తీస్తున్నారు. ఇద్దరు కుమార్తెలు పద్మావతి, రమాదేవి సినిమా రంగానికి దూరంగా ఉన్నారు.



మా మంచి అన్నయ్య

మేం మొత్తం ఐదుగురం. అన్నయ్య సత్యనారాయణ తర్వాత ముగ్గురు అమ్మాయిలు, తర్వాత నేను. 1958లోనే అన్నయ్య సినిమా ఇండస్ట్రీకి వెళ్లారు. ఒక ఏడాదిన్నర కష్టాలు పడ్డారు. అన్నయ్య మద్రాస్ (ఇప్పుడు చెన్నై) వెళ్లిన నాలుగేళ్లకు మా నాన్నగారు చనిపోయారు. దాంతో ఇంటి బాధ్యత అన్నయ్య తీసుకున్నారు. అప్పటికి మా ఇద్దరి అక్కల పెళ్లి అయింది. మా మూడో అక్క పెళ్లి అన్నయ్యే చేశారు. నన్ను మద్రాస్ తీసుకెళ్లి, చదివించారు. ఆ తర్వాత నిర్మాతని కూడా చేసి, మంచి భవిష్యత్తుని ఇచ్చారు. ఒక ఇంటి యజమానిగా అందరి బాగోగులను చూసుకున్నారు. మాకు మంచి అన్నయ్య దొరికారు. తోడబుట్టినవాళ్లకు, జీవిత భాగస్వామికి, కన్న పిల్లలకు సౌకర్యవంతమైన జీవితం ఇచ్చారు. నేను హైదరాబాద్‌లోనే ఉంటాను. ప్రతి ఆదివారం అన్నయ్య ఇంటికి వెళ్లడం అలవాటు. మమ్మల్ని చూసి, ఆనందపడేవారు. ఆరోగ్యం పాడయ్యాక తాను సఫర్ అవుతున్నానని అన్నయ్యకు తెలుసు. అన్నయ్య అనారోగ్యంతో బాధపడుతుంటే ఏం చేయలేని నిస్సహాయ స్థితి మాది. ఎందుకంటే ఆపరేషన్ చేయించుకునే వయసు కాదు ఆయనది. అన్నయ్య మాకు దూరం కావడం అనేది భరించలేని విషయం. అయితే ఆయన బాధకు ముక్తి లభించింది. ఓ ఇంటి యజమానిగా చిన్నవాళ్ల బాగోగులు చూసుకుని, చక్కగా సెటిల్ చేసి, పరిపూర్ణమైన జీవితాన్ని అనుభవించి, వెళ్లిపోయారాయన. అన్నయ్య లేని లోటు మాకు ఎప్పటికీ ఉంటుంది.

– కైకాల సత్యనారాయణ తమ్ముడు, నిర్మాత నాగేశ్వరరావు

ఎస్వీఆర్ మెచ్చిన నటుడు



యముడి పాత్రల్లో ఎస్వీఆర్‌ను మరపించిన కైకాల ఫస్ట్ టైమ్ ఆయనతో కలసి నటించే అవకాశం వచ్చినప్పుడు భయపడిపోయారు. అది 'ఆటబొమ్మలు' (1966) సినిమా. ఆనందం, బెరుకుతో ఫస్ట్ సీన్ సరిగ్గా చేయలేకపోయారు కైకాల. ఎస్వీఆర్ సీన్ పేపర్ లాక్కుని ''డైలాగ్ ఇలాగేనా చెప్పేది'' అని ఎలా చెప్పాలో చూపించారు. కైకాల లోలోపల కుమిలి పోయారు. కొన్నాళ్ల తర్వాత ఓ షూటింగ్‌కు వెళ్తున్న కైకాలను చూసి, కారు ఆపారు ఎస్వీఆర్. ''కంగ్రాట్స్ సత్యనారాయణా! రాత్రే 'దేవుడు చేసిన మనుషులు' చూశాను. చాలా గొప్పగా చేశావ్. నాకు నేను సెకండ్ క్లాస్ ఇచ్చుకుని, నీకు ఫస్ట్ క్లాస్ మార్కులు ఇస్తున్నా'' అని ప్రశంసించడంతో కైకాల నేషనల్ అవార్డు వచ్చినంత ఆనందపడిపోయారు.

అందుకే పద్మ వరించలేదా?

ఆరు దశాబ్దాల కెరీర్‌లో అద్భుతమైన పాత్రలు పోషించిన కైకాలకు 'పద్మ' అవార్డు రాలేదు. 'సెంట్రల్ అవార్డులున్నాయే.. అవి రావండి.. మనమే వెళ్లి తెచ్చుకోవాలి అని ఒకాయన నాతో అన్నారు' అని 2016లో 'సాక్షి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు కైకాల. అదే ఇంటర్వ్యూలో 'పదేళ్ల కిందట కాంగ్రెస్ గవర్నమెంట్ నన్ను 'పద్మశ్రీ' కోసం రికమెండ్ చేసి పంపించింది. అప్పుడు శివరాజ్ పాటిల్ సెంట్రల్ హోమ్ మినిస్టర్‌గా ఉన్నారు. అవార్డుకి నన్ను రిజెక్ట్ చేశారు. ఎందుకంటే నేను తెలుగుదేశం పార్టీ తరఫున గెలిచానంట. ఇదేమో కాంగ్రెస్ గవర్నమెంట్. అందుకని ఇవ్వలేదు. కళాకారులకు, రాజకీయాలకు సంబంధం ఏంటండి? సావిత్రి, ఎస్వీఆర్ వంటి పెద్ద యాక్టర్లకే ఇవ్వలేదు.. నాకెందుకు ఇస్తారులే? నాక్కూడా వాళ్లకున్నంత పేరు ఉంది కదా.. అని సంతృప్తి చెందాను' అన్నారు కైకాల సత్యనారాయణ.

తెల్లవారితే...

సినిమా అవకాశం వచ్చిందని ఊళ్లో చెప్పొచ్చారు కాబట్టి కెరీర్ ఆరంభంలో చేజారిన అవకాశాలతో కైకాల వెనుదిరిగి వెళ్లాలనుకోలేదు. చేసేదేం లేక స్టూడియోల చుట్టూ తిరుగుతున్న సమయంలో సత్య నారాయణకు ఓ ఆలోచన వచ్చింది. ఎలాగూ మంచి దేహధారుడ్యం ఉంది కాబట్టి మిలటరీకి వెళితే అనుకున్నారు. మిలటరీ క్యాంప్‌కి వెళ్లారు కూడా. అధికారులు సెలక్ట్ చేసేశారు. అయితే సత్యనారాయణది గుడివాడ అని తెలిశాక 'ఆంధ్రావాళ్లకు ఇక్కడ కాదు.. వైజాగ్‌లో' అన్నారు. అలా అక్కడా చేదు అనుభవమే. చేతిలో డబ్బు లేదు. కడుపు నిండా తినలేరు. జేబులో ఉన్న పావలాతో కాఫీ తెప్పించుకుని తాగారు. కట్ చేస్తే.. ఆ కాఫీ గ్లాస్ అంచున చచ్చిపడిన సాలీడు ఉంది. సాలీడు విషంతో సమానం అని, డాక్టర్ దగ్గరకెళదామని రూమ్మేట్ అంటే... 'నేను రాను.. చావు రాసిపెట్టి ఉంటే ఈ రోజుతో కష్టాలన్నీ తీరిపోతాయి. మంచి భవిష్యత్తు ఉంటే కచ్చితంగా బతుకుతా' అని నిద్రపోయారు. తెల్లవారింది... సత్యనారాయణ నిద్ర లేచారు. ఆయన సంకల్పం బలమైనది. నిజంగానే ఆయనకు మంచి భవిష్యత్తు ఉందని ఆ తెల్లారి స్పష్టం చేసింది.


భోజనప్రియుడు

సత్యనారాయణ భోజనప్రియులు. కోడి కూర ఇష్టంగా తినేవారు. మటన్, చేపలు, రొయ్యలు.. ఇలా ప్రతిరోజూ నాన్‌వెజ్ ఉండాల్సిందే. అయితే తర్వాత తగ్గించేశారు. ఆదివారం మాత్రమే మాంసాహారం. 'సాక్షి'కి ఇచ్చిన ఓ



ఇంటర్వ్యూలో 'లొకేషన్లో అందరం కలిసే భోజనం చేసే వాళ్లం' అని చెప్పారు సత్య నారాయణ. రావు గోపాలరావు తక్కువ భోజనం తినేవారనీ, వర్ణన మాత్రం గొప్పగా ఉండేదనీ, ఒకవేళ ఏదైనా కూర చూపులకు బాగున్నా.. రుచిగా ఉన్నా.. టేబుల్ నిండుగా ఆహార పదార్థాలు చూసినా.. 'ముత్యాల ముగ్గు'లా ఉంది అనేవారనీ కైకాల పేర్కొన్నారు. అలాగే సూర్యకాంతం తెచ్చిన పులిహోర, బొబ్బట్లు పుల్లుగా లాగించేవారు కైకాల. బొబ్బట్లు ఇచ్చేటప్పుడు నెయ్యి వేసి మరీ ఇచ్చేవారట సూర్యకాంతం. ఆమె చేసినంత రుచికరమైన పులిహోరను ఎక్కడా తినలేదని కైకాల అన్నారు. ఇక నిర్మలమ్మ ఉలవచారు, కోడిగుడ్లు, కోడిమాంసం అద్భుతం అని కూడా ఆ ఇంటర్వ్యూలో పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.







పరభాషలో మెప్పు

బాపు దర్శకత్వం వహించిన 'సీతా స్వయం వర్' (1976)తో హిందీకి పరిచయమైన కైకాల ఆ తర్వాత 'శ్రీరామ్ వనవాస్' (1977), 1986లో దిలీప్ కుమార్, అనిల్ కపూర్, నసీరుద్దీన్ షాలతో కలిసి 'కర్మ' సినిమాలో నటించారు. కన్నడంలో బాగా తెలిసిన డిస్ట్రిబ్యూటర్స్‌ని 'హూ ఈజ్ ద స్ట్రాంగెస్ట్ విలన్ ఇన్ సౌతిండియా' అని ఆ చిత్రదర్శకుడు సుభాష్ ఘయ్ అడిగితే అందరూ చెప్పిన పేరు 'కైకాల'. దాంతో కైకాలను చూడకుండానే సుభాష్ ఘయ్ ఫోన్‌లో మాట్లాడి, ఆ సినిమాకి తీసు కున్నారు. 'సత్యనారాయణ ఈజ్ ఈక్వల్ టు అశోక్‌కుమార్, సంజీవ్‌కుమార్, ప్రేమ్‌నాథ్, అమ్రిష్ పురి, అమ్జాద్‌ఖాన్ అండ్ ప్రాణ్' అని ఆ తర్వాత సుభాష్ ఘయ్ అభినందించడం విశేషం. తమిళంలో నాలుగు, కన్నడంలో రెండు చిత్రాల్లో నటించారు కైకాల. 'తాయారమ్మ–బంగారయ్య' వంద రోజుల ఫంక్షన్‌కి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ తమిళ నటుడు శివాజీ గణేశన్ వేదిక మీద మాట్లాడుతూ – 'దేర్ ఆర్ టూ గ్రేట్ క్యారెక్టర్ ఆర్టిస్ట్స్ ఇన్ తెలుగు. ఎస్వీఆర్ అండ్ సత్య నారాయణ. ఎస్వీఆర్ ఈజ్ ఎస్వీఆర్. బట్ సత్యనారాయణ ఈజ్ ఎస్వీఆర్ ప్లస్ సత్య నారాయణ' అని కాంప్లిమెంట్ ఇచ్చారు.

డ్రీమ్ రోల్ ఏంటంటే...

ఎన్నో వందల పాత్రలు చేసిన కైకాల సత్య నారాయణకు ఓ కోరిక మాత్రం మిగిలి ఉంది. అదేంటంటే– ఎలాంటి సంభాషణలూ లేకుండా కేవలం హావభావాలతోనే మనసు లోని భావాలను వ్యక్తం చేసే మూగవాడి పాత్ర. కంచు కంఠంతో డైలాగులు పలికి, మెప్పించిన కైకాల మూగ పాత్రలో హావభావాల ద్వారానూ మెప్పించి ఉండే వారు. ఆ ఒక్క కోరిక తీరి ఉంటే బాగుండేది.











సాక్షి బిజినెస్

శనివారం
24-12-2022

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు		
సెన్సెక్స్ ▽	981	59,845
నిఫ్టీ ▽	321	17,807

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

విదేశీ సూచీలు (తొలిరెండు రాత్రి 11.30 ముగింపు)			
నాస్‌డాక్	10,465	▽	11
డోజోన్స్	33,149	△	122
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,473	△	4
డాక్స్	13,941	△	27
షాంఘై	3,046	▽	9
నికాయ్	26,235	▽	273

అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

బులియన్ రూ.లలో

ముంబై		
బంగారం (99.9 స్వచ్ఛత) 54,699	▽	333
బంగారం (99.5 స్వచ్ఛత) 54,148	▽	323
వెండి (కేజీ) 67,822	△	217

ఫారెక్స్ రేట్లు రూ.లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	81.87	83.58
£	యూరో	ఎస్‌బీఐ	85.64	89.93
€	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	99.02	101.69
¥	జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	62.09	63.58
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	54.45	57.00
S$	సింగపూర్ డాలర్	ఎస్‌బీఐ	61.50	62.45
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	21.11	22.65
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	21.46	23.54
¥	చైనా యువాన్	థామస్‌కుక్	10.94	12.57

'ఐసీఐసీఐ' మాజీ సీఈవో చందా కొచర్ అరెస్ట్



న్యూఢిల్లీ: వీడియోకాన్ గ్రూప్‌నకు రుణాల్లో అవకతవకలు, మోసం ఆరోపణలపై ఐసీఐసీఐ బ్యాంక్ మాజీ సీఈవో, ఎండీ చందా కొచర్, ఆమె భర్త దీపక్ కొచర్‌ను సీబీఐ శుక్రవారం అరెస్ట్ చేసింది. ఈ కేసుకు సంబంధించి వారిని ముందుగా సీబీఐ హెడ్‌క్వార్టర్స్‌లో ప్రశ్నించారు. అయితే, వారు విచారణకు సహకరించకపోవడంతో అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. చందా కొచర్, దీపక్ కొచర్‌లను శనివారం సీబీఐ ప్రత్యేక కోర్టులో హాజరుపర్చనున్నారు. తొలి చార్జి షీటును కూడా సీబీఐ సత్వరం దాఖలు చేసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. 2012లో చందా కొచర్ సీఈవోగా ఉన్నప్పుడు వీడియోకాన్‌కు రూ. 3,250 కోట్లు రుణాలు మంజూరు చేసినట్లు, ప్రతిగా ఆ కంపెనీ చీఫ్ వేణుగోపాల్ ధూత్.. దీపక్ కొచర్‌కి చెందిన కంపెనీలో ఇన్వెస్ట్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనితో చందా కొచర్, దీపక్ కొచర్, ధూత్‌లతో పాటు న్యూపవర్ రెన్యువబుల్స్ తదితర సంస్థలను సీబీఐ ఎఫ్ఐఆర్‌లో చేర్చింది.

బిగ్'సి' 20వ వార్షికోత్సవ ఆఫర్ తొలి లక్కీడ్రా



హైదరాబాద్: మల్టీ బ్రాండ్ మొబైల్స్ రిటైల్ చైన్ బిగ్'సి' 20వ వార్షికోత్సవ ఆఫర్ తొలి లక్కీ డ్రాలో 30 మంది విజేతలను ప్రకటించారు. వీరికి మారుతీ సుజుకీ ఆల్టో కార్లు, బజాజ్ ప్లాటినా బైక్‌లు, రిఫ్రిజిరేటర్లు, ఏసీలు, టీవీలను బహుమతిగా ఇస్తారు. జనవరి 29 వరకు కొనసాగే ఈ ఆఫర్‌లో మొబైల్, టీవీ, ల్యాప్‌టాప్ కొనుగోలుపై కచ్చితమైన బహుమతి, రూ.3 వేల వరకు ఇన్‌స్టాంట్ డిస్కౌంట్ సైతం అందుకోవచ్చు. లక్కీ డ్రా కార్యక్రమంలో బిగ్'సి' ఫౌండర్ ఎం.బాలు చౌదరి, డైరెక్టర్లు స్వప్న కుమార్, బాలాజీ రెడ్డి పాల్గొన్నారు.

చిన్న సంస్థలకు రుణాలపై ఫోకస్

- 15 శాతం వ్యాపార వృద్ధి అంచనాలు
- శ్రీరామ్ ఫైనాన్స్ ఎండీ వైఎస్ చక్రవర్తి



విలేకరుల సమావేశంలో శ్రీరామ్ ఫైనాన్స్ ఈవీసీ రేవార్కర్, ఎండీ చక్రవర్తి, జేఎండీ శ్రీనివాస్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: చిన్న, మధ్య తరహా సంస్థలు, స్వయం ఉపాధి పొందుతున్న ఔత్సాహిక వ్యాపారవేత్తలకు రుణాలపై మరింతగా దృష్టి పెడుతున్నట్లు శ్రీరామ్ ఫైనాన్స్ ఎండీ వైఎస్ చక్రవర్తి వెల్లడించారు. కొత్తగా సప్లై చెయిన్ ఫైనాన్సింగ్, విద్యా రుణాల విభాగాల్లోకి కూడా మరికొద్ది నెలల్లో ప్రవేశించనున్నట్లు చక్రవర్తి వివరించారు. రాబోయే మూడేళ్లలో దేశవ్యాప్తంగా 15% పైచిలుకు, తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 18% వరకు వ్యాపార వృద్ధిని అంచనా వేస్తున్నట్లు శుక్రవారమిక్కడ విలేకరుల సమావేశంలో ఆయన చెప్పారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా తమ ఏయూఎం (నిర్వహణలోని అసెట్స్) రూ. 1,71,000 కోట్లుగా ఉండగా తెలుగు రాష్ట్రాల్లో ఇది రూ. 33,000 కోట్లుగా ఉందని చక్రవర్తి వివరించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రూ.3,000 కోట్ల డిపాజిట్లు, 46,000 పైచిలుకు డిపాజిట్‌దారులు, 10,000 మంది పైగా సిబ్బంది ఉన్నట్లు చెప్పారు.

అన్ని శాఖల్లో అన్ని సర్వీసులు ..

ప్రస్తుతం 268 శాఖల్లో మాత్రమే వాణిజ్య వాహన (సీవీ) రుణాలు ఇస్తుండగా, కొత్తగా మరో 170 శాఖల్లో కూడా ఈ సర్వీసులను అందుబాటులోకి తేనున్నట్లు చెప్పారు. 2023 ఆఖరు నాటికి అన్ని శాఖల్లోనూ అన్ని ఉత్పత్తులను అందించాలని నిర్దేశించుకున్నట్లు చక్రవర్తి చెప్పారు.

జీఆర్‌టీ గోల్డెన్ ఫెస్టివల్ ఆఫర్



హైదరాబాద్: క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగల సందర్భంగా జీఆర్‌టీ జ్యువెలర్స్ 'గోల్డెన్ ఫెస్టివల్' పేరుతో ఆఫర్లు ప్రకటించింది. బంగారు ఆభరణాల తరుగుపై 20% తగ్గింపు..., వజ్రాలు, అన్‌కట్ వజ్రాల విలువపై 25%, వెండి వస్తువుల తరుగుపై 25%, వెండి ఆభరణాల కనీస ధరపై పదిశాతం తగ్గింపుతో పాటు ప్లాటినంపైనా ఆకర్షణీయమైన ఆఫర్లు అందిస్తున్నట్లు తెలిపింది. కొనుగోలుపై ఆయా బ్యాంకుల నుంచి క్యాష్‌బ్యాక్ కూడా లభిస్తుంది. గోల్డెన్ ఫెస్టివల్ అద్భుతమైన ఆఫర్లను కస్టమర్లంతా వినియోగించుకోవాలని జీఆర్‌టీ జ్యువెలర్స్ మేనేజింగ్ డైరెక్టర్ జీఆర్ ఆనంద్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఎన్‌డీటీవీపై అదానీకి పట్టు

- వాటా విక్రయానికి ప్రణయ్ రాయ్, రాధికా రాయ్ నిర్ణయం
- వాటాల విలువ రూ. 648 కోట్లు



న్యూఢిల్లీ: వార్తా చానళ్ల దిగ్గజం న్యూఢిల్లీ టెలివిజన్ (ఎన్‌డీటీవీ)లో అదానీ గ్రూప్ మెజారిటీ వాటాదారుగా ఆవిర్భవించనుంది. మీడియా సంస్థ వ్యవస్థాపకులు ప్రణయ్ రాయ్, ఆయన భార్య రాధికా రాయ్ 5 శాతం మినహా మిగిలిన తమ వాటాను విక్రయించేందుకు సంసిద్ధతను వ్యక్తం చేశారు. ఇందుకు అదానీ గ్రూప్ దాదాపు రూ. 648 కోట్లు వెచ్చించనుంది. దేశీయంగా అతిపెద్ద, తొలి ప్రయివేట్ రంగ వార్తా చానళ్ల సంస్థ ఎన్‌డీటీవీని ఏర్పాటు చేసిన రాయ్ దంపతుల వాటాను ఇటీవల అదానీ గ్రూప్ అధిగమించిన సంగతి తెలిసిందే. రాయ్‌ల సంస్థ ఆర్ఆర్‌పీఆర్ హోల్డింగ్స్‌ను సొంతం చేసుకోవడం ద్వారా ఎన్‌డీటీవీలో తొలుత 29.18% వాటాను అదానీ గ్రూప్ చేజిక్కించుకుంది. ఓపెన్ మార్కెట్ ద్వారా మరికొంత వాటాను సొంతం చేసుకోవడంతో అదానీ గ్రూప్ ఎన్‌డీటీవీలో అతిపెద్ద వాటాదారుగా ఆవిర్భవించింది. ప్రస్తుతం ఎన్‌డీటీవీలో అదానీ వాటా 37.44% కాగా.. రాయ్‌ల వాటా 32.26%. దీనిలో 27.26% వాటాను అదానీ గ్రూప్‌నకు విక్రయించనుంది. ఈ వాటాను ఈ నెల 30 తదుపరి ఒకేసారి లేదా దశలవారీగా విక్రయించనున్నట్లు ఎన్‌డీటీవీ ఎక్స్ఛేంజీలకు సమాచారమిచ్చింది. దీంతో ఎన్‌డీటీవీలో అదానీ గ్రూప్ వాటా 69.71%కి జంప్‌చేయనుంది.

రాయ్ వాటా విక్రయ వార్తలతో ఎన్‌డీటీవీ షేరు 2.5% బలపడి రూ.340 వద్ద ముగిసింది.

మార్కెట్‌పై బేర్ పంజా

- కోవిడ్ భయాలకు తోడు వడ్డీరేట్ల పెంపు భయాలు
- మూడు నెలల్లో అతిపెద్ద నష్టం
- 60 వేల దిగువకు సెన్సెక్స్
- 18,000 స్థాయిని కోల్పోయిన నిఫ్టీ
- రెండు నెలల కనిష్టానికి సూచీలు
- అన్ని రంగాల షేర్లలో అమ్మకాలు



ముంబై: కోవిడ్ భయాలకు తోడు తాజాగా ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్ల పెంపు భయాలు తెరపైకి రావడంతో శుక్రవారం స్టాక్ సూచీలు కుప్పకూలాయి. ప్రపంచ మార్కెట్లలో నెలకొన్న బలహీనతలు సెంటిమెంట్‌ను మరింత బలహీనపరిచాయి. ట్రేడింగ్ ప్రారంభం నుంచీ విస్తృత స్థాయిలో మార్కెట్లో అన్ని రంగాలలో విక్రయాలు వెల్లువెత్తడంతో సెన్సెక్స్ 60 వేల స్థాయిని, నిఫ్టీ 18 వేల స్థాయిలను కోల్పోయాయి. మార్కెట్ ముగిసే సెన్సెక్స్ 981 పాయింట్లు క్షీణించి 60 వేల దిగువన 59,845 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 321 పాయింట్లు నష్టపోయి 17,807 వద్ద నిలిచింది. మధ్య, చిన్న తరహా షేర్లలో నెలకొన్న అమ్మకాల సునామీతో బీఎస్ఈ స్మాల్ క్యాప్ ఇండెక్స్ 4.11%, మిడ్‌క్యాప్ సూచీ 3.40 చొప్పున క్షీణించాయి. విదేశీ ఇన్వెస్టర్లు రూ.706 కోట్లు షేర్లను విక్రయించగా, సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.3,399 కోట్ల షేర్లను కొన్నారు. ఆసియాలో థాయ్‌లాండ్ తప్ప అన్ని దేశాల సూచీలు నష్టాల రెండున్నర శాతం వరకు క్షీణించాయి. యూరప్ మార్కెట్లు ఒకటిన్నర శాతం పతనమయ్యాయి. అమెరికా స్టాక్ ఫ్యూచర్లు ఒకశాతం నష్టంతో ట్రేడవుతున్నాయి. గడిచిన ఆరు నెలల్లో ఈ వారం సూచీలు భారీగా నష్టపోయాయి. ఈ ఐదు ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ 1,493 పాయింట్లు, నిఫ్టీ 462 పాయింట్లు కోల్పోయాయి.

4 రోజుల్లో రూ.15.78 లక్షల కోట్లు ఆవిరి

సెన్సెక్స్ నాలుగు ట్రేడింగ్ సెషన్లలో 1961 పాయింట్ల(మూడుశాతానికి పైగా) పతనంతో స్టాక్ మార్కెట్లో భారీగా సంపద హరించుకుపోయింది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్ఈ కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.15.78 లక్షల కోట్లు తగ్గి రూ. 272.12 లక్షల కోట్లకు చేరింది.

ప్రభుత్వరంగ బ్యాంక్స్ షేర్ల భారీ పతనం

ప్రభుత్వరంగ షేర్లలో భారీగా లాభాల స్వీకరణ చోటు చేసుకుంది. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ 14%, యూనియన్ బ్యాంక్ 10.57%, సెంట్రల్ బ్యాంక్, యూకో బ్యాంక్ షేర్లు పదిశాతం, మహారాష్ట్ర బ్యాంక్, పీఎన్‌బీ, బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లు 8–7% చొప్పున నష్టపోయాయి. కెనరా బ్యాంక్. పీఎస్‌బీ, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎస్‌బీఐ షేర్లు 5 నుంచి మూడుశాతం పతనమయ్యాయి. ఫలితంగా నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ 6.5% నష్టపోయింది.

మార్కెట్లో మరిన్ని సంగతులు

- లిస్టింగ్ తొలిరోజే ల్యాండ్‌మార్క్ కార్స్ షేరు డీలాపడింది. ఇష్యూ ధర (రూ.506)తో పోలిస్తే 7% డిస్కౌంట్‌తో రూ.471 వద్ద లిస్టయ్యింది. ట్రేడింగ్‌లో 12% క్షీణించి రూ.446 వద్ద ఇంట్రాడే కనిష్టాన్ని తాకింది. చివరికి పదిశాతం నష్టంతో రూ.456 వద్ద స్థిరపడింది.
- అబాన్స్ హోల్డింగ్స్ కూడా ఇష్యూ ధర (రూ.270)తో పోలిస్తే 1% నష్టంతో ఫ్లాట్‌గా రూ.273 వద్ద లిస్టయ్యింది. మార్కెట్ పతనంలో భాగంగా ట్రేడింగ్‌లో 20% క్షీణించి రూ.216 అప్పర్ సర్క్యూట్ తాకి ముగిసింది.

నష్టాలు ఎందుకంటే...

అమెరికా క్యూ3 జీడీపీ, వినియోగదారుల విశ్వాసం, నిరుద్యోగ గణాంకాలు ఆర్థికవేత్తల అంచనాలను మించి నమోదయ్యాయి. దీంతో ఫెడ్ రిజర్వ్ రిజర్వ్ ఫిబ్రవరిలో కీలక వడ్డీరేట్ల పెంపునకే మొగ్గచూపొచ్చనే భయాలు నెలకొన్నాయి. చైనాలో రోజుకు 10 లక్షల కోవిడ్ కేసుల నమోదుతో పాటు 5 వేల మరణాలు సంభవించవచ్చనే అంచనాలతో పాటు పలు దేశాల్లో వైరస్ శరవేగంగా వ్యాప్తి చెందుతోంది. ఆర్థిక మాంద్య భయాలతో ప్రపంచ ఈక్విటీ మార్కెట్లు బలహీనంగా కదలాడుతున్నాయి. నిఫ్టీ కీలకమైన 18వేల కీలక మద్దతు స్థాయిని కోల్పోవడంతో అమ్మకాల తీవ్రత పెరిగింది.

సీసీఐ ఆదేశాలపై ఎన్‌సీఎల్‌ఏటీకి గూగుల్



న్యూఢిల్లీ: ఆండ్రాయిడ్ మొబైల్ డివైజ్ వ్యవస్థకు సంబంధించి అనుచిత వ్యాపార విధానాలు పాటిస్తోందంటూ కాంపిటీషన్ కమిషన్ (సీసీఐ) భారీ జరిమానా విధించడాన్ని సవాలు చేస్తూ అప్పీలేట్ ట్రిబ్యునల్ ఎన్‌సీఎల్‌ఏటీని టెక్ దిగ్గజం గూగుల్ ఆశ్రయించింది. ఈ ఆదేశాల వల్ల ఆండ్రాయిడ్ భద్రతా ఫీచర్లను విశ్వసించే తమ భారతీయ యూజర్లు, వ్యాపారాల ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందని, మొబైల్ పరికరాల రేట్లు పెరిగేందుకు కూడా దారి తీయవచ్చని కంపెనీ అధికార ప్రతినిధి చెప్పారు. ఈ నేపథ్యంలోనే సీసీఐ ఆదేశాలపై స్టే విధించాలని కోరుతూ నేషనల్ కంపెనీ లా అప్పీలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌ఏటీ)ని ఆశ్రయించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. తమ యూజర్లు.. భాగస్వాముల ప్రయోజనాలను పరిరక్షించేందుకు కట్టుబడి ఉన్నామని వివరించారు. ఆండ్రాయిడ్ మొబైల్ డివైజ్‌లకు సంబంధించి గూగుల్ తన ఆధిపత్యాన్ని దుర్వినియోగం చేస్తోందంటూ కంపెనీపై సీసీఐ రూ. 1,338 కోట్ల భారీ జరిమానా విధించింది. అలాగే, అనుచిత వ్యాపార విధానాలు మానుకోవాలని కూడా ఆదేశించింది.

డ్యూయల్ డిస్‌ప్లేతో బెల్ ప్లస్



అభిలాష్, గాయత్రి

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఔట్‌డోర్ డిజిటల్ ప్రకటనల రంగంలో డ్యూయల్ డిస్‌ప్లేతో బెల్ ప్లస్ మీడియా సంచలనం సృష్టిస్తోంది. కంపెనీ ఏర్పాటైన రెండేళ్లలోనే అన్ని మెట్రో నగరాల్లో 3,200 పైచిలుకు స్క్రీన్లతో విస్తరించింది. యాపిల్, ఆడి, మలబార్ వంటి దిగ్గజ బ్రాండ్ల ప్రకటనలను డిజిటల్ తెరలపై టీ-హబ్, డీఎల్‌ఎఫ్, లోధా, హైహోమ్, అరబిందో, ఇనార్బిట్ తదితర వందలాది గృహ సముదాయాలు, కమర్షియల్ ప్రాజెక్టులు, మాల్స్‌లో ప్రదర్శిస్తోంది. భారత్‌లో ఔట్‌డోర్ డిజిటల్ ప్రకటనల రంగంలో వేగంగా వృద్ధి చెందుతున్న కంపెనీగా నిలిచామని బెల్ ప్లస్ మీడియా కో-ఫౌండర్లు గాయత్రి రెడ్డి చప్పిడి, దేవ్ అభిలాష్ రెడ్డి కొత్తపు తెలిపారు. ఏడాదిలో 20,000 స్క్రీన్లు, 20 నగరాలకు చేరుకోవాలన్నది లక్ష్యమన్నారు.

తొలిసారిగా...: రెండు డిస్‌ప్లేలతో దేశంలో తొలిసారిగా స్క్రీన్లను ఏర్పాటు చేశామని గాయత్రి వివరించారు. 'అత్యాధునిక సాఫ్ట్‌వేర్‌తో వినూత్న అనుభూతి, అతి తక్కువ ఖర్చు, సౌకర్యంతోపాటు ప్రకటనలను కస్టమైజ్ చేసుకునే వీలుండడం వల్లే సక్సెస్ అయ్యాం. స్క్రీన్‌కు ఉండే సెన్సార్‌తో ఎంత మంది వీక్షించారో తెలుసుకోవచ్చు. పైన ఉండే డిస్‌ప్లేలో బ్రాండ్ల ప్రకటనలు, కింది డిస్‌ప్లేలో సంబంధిత సొసైటీ నోటీసులు, అసోసియేషన్ సందేశాలు, కార్యక్రమాలు ప్రదర్శిస్తాం. సొసైటీలకు సేవలు ఉచితం. పైగా వారికి అద్దె చెల్లిస్తాం. క్లయింట్‌కు బెల్ ప్లస్ అప్లికేషన్ ఇస్తాం. ప్రకటనల కంటెంట్‌ను వారే ఎంచుకోవచ్చు' అని తెలిపారు.

సాక్షి స్పోర్ట్స్

ప్రపంచకప్ హాకీ టోర్నీలో భారత కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్ సింగ్

ఒడిశాలో వచ్చే నెలలో 13 నుంచి 29 వరకు జరిగే పురుషుల ప్రపంచకప్ హాకీ టోర్నమెంట్‌లో పాల్గొనే భారత జట్టును ప్రకటించారు. 18 మంది సభ్యులతో కూడిన భారత జట్టుకు స్టార్ డిఫెండర్ హర్మన్‌ప్రీత్ సింగ్ కెప్టెన్‌గా... అమిత్ రోహిదాస్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. ఈ మెగా టోర్నీలో మొత్తం 16 జట్లు పాల్గొంటున్నాయి. పూల్ 'డి'లో ఇంగ్లండ్, వేల్స్, స్పెయిన్‌లతో కలిసి భారత జట్టు ఉంది.

భారత హాకీ జట్టు: శ్రీజేశ్, కృషన్ పాఠక్ (గోల్‌కీపర్లు), హర్మన్‌ప్రీత్ సింగ్, అమిత్ రోహిదాస్, జర్మన్‌ప్రీత్ సింగ్, సురేందర్, వరుణ్, నీలం సంజీప్ జెస్, మన్‌ప్రీత్ సింగ్, హార్దిక్ సింగ్, నీలకంఠ శర్మ, షంషేర్ సింగ్, వివేక్ సాగర్ ప్రసాద్, ఆకాశ్‌దీప్ సింగ్, మన్‌దీప్ సింగ్, లలిత్ ఉపాధ్యాయ్, అభిషేక్, సుఖ్‌జీత్ సింగ్.



స్యామ్ కరన్ బల్లే బల్లే!

వేలంలో ఇంగ్లండ్ ఆల్‌రౌండర్‌కు రూ. 18 కోట్ల 50 లక్షలు

భారీ మొత్తానికి ఎంచుకున్న పంజాబ్ కింగ్స్ | **ఐపీఎల్ చరిత్రలో అత్యంత ఖరీదైన ఆటగాడిగా గుర్తింపు**

గ్రీన్‌కు రూ. రూ. 17 కోట్ల 50 లక్షలు | **స్టోక్స్‌కు రూ. 16 కోట్ల 25 లక్షలు**

ఇంగ్లండ్ యువ ఆల్‌రౌండర్ స్యామ్ కరన్ పంట పండింది. ఇటీవల జరిగిన టి20 ప్రపంచకప్‌లో 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ'గా నిలిచిన కరన్‌కు ఊహించినట్లుగానే ఐపీఎల్ వేలంలో భారీ మొత్తం పలికింది. పంజాబ్ కింగ్స్ టీమ్ అతడిని ఏకంగా రూ. 18 కోట్ల 50 లక్షలకు సొంతం చేసుకుంది. ఐపీఎల్ వేలంలో ఒక ఆటగాడికి పలికిన అత్యధిక ధర ఇదే కాగా... లీగ్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఆటగాడిగా కూడా 24 ఏళ్ల కరన్ నిలిచాడు. ఇప్పటి వరకు ఈ రికార్డు దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ క్రిస్ మోరిస్ (2021లో రాజస్తాన్ రాయల్స్ రూ. 16 కోట్ల 25 లక్షలకు కొనుగోలు చేసింది) పేరిట ఉంది. వేలంలో మాత్రమే కాకుండా ఓవరాల్‌గా కూడా కరన్‌దే ఎక్కువ మొత్తం కావడం విశేషం. కోహ్లిని రీటెయిన్ చేసుకున్నప్పుడు కూడా బెంగళూరు... కేఎల్ రాహుల్ కోసం లక్నో గరిష్టంగా రూ. 17 కోట్లు చెల్లించాయి. ఇక అంచనాలకు అనుగుణంగా ఆల్‌రౌండర్లు కామెరాన్ గ్రీన్ (ఆస్ట్రేలియా), బెన్ స్టోక్స్ (ఇంగ్లండ్) కూడా భారీ మొత్తం పలకగా, ఇంగ్లండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్‌పై కూడా తొలి ఐపీఎల్‌లోనే కోట్ల వర్షం కురిసింది. అటు ఐపీఎల్‌లో, ఇటు అంతర్జాతీయ క్రికెట్‌లోనూ 'నిలకడగా' పేలవ ప్రదర్శన కనబర్చిన వెస్టిండీస్ వికెట్ కీపర్ నికోలస్ పూరన్ కోసం లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీ చాలా పెద్ద మొత్తం ఖర్చు చేయడం అనూహ్యం.



గ్రీన్



స్టోక్స్



పూరన్



బ్రూక్



స్యామ్ కరన్

కొచ్చి: ఐపీఎల్ వేలంలో ఇంగ్లండ్ యువస్టార్ స్యామ్ కరన్ బాక్సులు బద్దలు కొడితే ఆశ్చర్యపోవద్దు! వేలానికి ముందు పలువురు క్రికెట్ విశ్లేషకులు, మాజీల మాట ఇది. నిజంగానే ఈ మాట నిజమైంది. వారి అంచనా తప్పలేదు. ఎందుకంటే కరన్ బంతితో, బ్యాట్‌తో రెండు రకాలుగా ప్రభావం చూపించగలడని అత్యున్నత స్థాయిలో ఇప్పటికే రుజువైంది. ఇటీవల టి20 వరల్డ్‌కప్ ఫైనల్లో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'... 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ'గా కూడా నిలిచాడు. అన్నింటితో పాటు అతని వయసు 24 ఏళ్లే! సరిగ్గా ఇదే కోణంలో ఫ్రాంచైజీలు ఆలోచించాయి. అందుకే అతని కోసం పోటీ పడ్డాయి. ముంబైతో మొదలు పెడితే బెంగళూరు, రాజస్తాన్, చెన్నై, పంజాబ్ విలువను పెంచుకుంటూ పోయాయి. చివరకు ముంబై రూ.18 కోట్ల వరకు తీసుకురాగా, పంజాబ్ మరో రూ.50 లక్షలు పెంచి రూ. 18 కోట్ల 50 లక్షలకు కరన్‌ను సొంతం చేసుకుంది. 2019 ఐపీఎల్‌లో పంజాబ్ జట్టే కరన్‌కు రూ. 7 కోట్ల 20 లక్షలు చెల్లించింది. తర్వాతి రెండు సీజన్లు చెన్నైకి ఆడిన అతను గాయంతో గత సీజన్‌కు దూరమయ్యాడు. ఓవరాల్‌గా 32 ఐపీఎల్ మ్యాచ్‌లలో 9.21 ఎకానమీతో 32 వికెట్లు తీసిన కరన్... 149.77 స్ట్రయిక్‌రేట్‌తో 337 పరుగులు చేశాడు.

ఆ ముగ్గురూ సూపర్...

ఇంగ్లండ్ టెస్టు కెప్టెన్, ప్రస్తుతం ప్రపంచంలోని అత్యుత్తమ ఆల్‌రౌండర్లలో ఒకడైన బెన్ స్టోక్స్‌కు సరైన విలువ లభించింది. అతని కోసం హైదరాబాద్, లక్నో మధ్య పోటీ తీవ్రంగా సాగింది. చివరకు రూ. 16 కోట్ల 25 లక్షలకు అతను చెన్నై జట్టులోకి చేరాడు. వేలంలో చెన్నై తరఫున అత్యధిక విలువ పలికిన ఆటగాడిగా దీపక్ చహర్ (రూ. 16 కోట్లు) రికార్డును స్టోక్స్ సవరించాడు. ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్ కోసం ముంబై ఇండియన్స్ భారీ మొత్తం (రూ. 17.5 కోట్లు) చెల్లించింది. ఓవరాల్‌గా టి20 రికార్డు గొప్పగా లేకపోయినా... ఏ స్థానంలోనైనా బ్యాటింగ్ చేయగల నైపుణ్యం, ఆకట్టుకునే పేస్ బౌలింగ్‌తో పాటు ఇటీవల భారత గడ్డపై చేసిన రెండు ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీలు గ్రీన్ విలువను పెంచాయి. ఇంగ్లండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్‌ను పెద్ద మొత్తానికి (రూ. 13 కోట్ల 25 లక్షలు) సన్‌రైజర్స్ ఎంచుకుంది. దూకుడైన ఆటతో మిడిలార్డర్‌లో, ఫినిషర్‌గా సత్తా చాటగల బ్రూక్ ఇటీవల పాకిస్తాన్‌తో టి20 సిరీస్‌లో 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్'గా నిలిచాడు.

గత ఐపీఎల్‌లో నికోలస్ పూరన్ సన్‌రైజర్స్ తరఫున 13 ఇన్నింగ్స్‌లలో కలిపి 306 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్ ఒక్కటీ జట్టుకు చెప్పుకోదగ్గ విజయం అందించలేకపోయింది. నాడు అతనికి రైజర్స్ రూ. 10 కోట్ల 75 లక్షలు చెల్లించింది. ఇక ఇటీవలి వరల్డ్‌కప్‌లోనైతే అతను 5, 7, 13 చొప్పున పరుగులు చేశాడు. అయినా సరే, వేలంలో పోటీ బాగా కనిపించింది! ఎడంచేతి వాటం మిడిలార్డర్ బ్యాటర్ కావడం ఒక కారణం కావచ్చు. చివరకు రూ. 16 కోట్లకు లక్నో ఎంచుకోవడం విశేషం.

వేలం ఇతర విశేషాలు



మయాంక్



భరత్



రషీద్

- అందరికంటే ముందుగా విలియమ్సన్ పేరు రాగా సన్‌రైజర్స్ పట్టించుకోలేదు. గుజరాత్ రూ. 2 కోట్లకు విలియమ్సన్‌ను తీసుకుంది. స్వదేశీ ఓపెనర్ అవసరం ఉన్న సన్‌రైజర్స్...చెన్నైతో చివరి వరకు పోటీ పడి మయాంక్ అగర్వాల్‌ను రూ. 8 కోట్ల 25 లక్షలకు తీసుకుంది. జింబాబ్వే ఆటగాడు సికందర్ రజాకు తొలి అవకాశం దక్కింది. పంజాబ్ కింగ్స్ రూ. 50 లక్షలకు సొంతం చేసుకుంది.
- ఆంధ్ర యువ క్రికెటర్ షేక్ రషీద్‌ను రూ. 20 లక్షలకు చెన్నై దక్కించుకుంది. ఆంధ్ర కీపర్ కోన శ్రీకర్ భరత్‌ను గుజరాత్ రూ. కోటీ 20 లక్షలకు తీసుకుంది. హైదరాబాద్ యువ ఆటగాడు భగత్ వర్మను రూ. 20 లక్షలకు చెన్నై... ఆంధ్ర ప్లేయర్ నితీశ్ రెడ్డిని రూ. 20 లక్షలకు సన్‌రైజర్స్ ఎంచుకున్నాయి. ఐర్లాండ్ బౌలర్ జోష్ లిటిల్‌ను రూ. 4 కోట్ల 40 లక్షలకు గుజరాత్ తీసుకుంది. ఐపీఎల్ ఆడ నున్న తొలి ఐర్లాండ్ ప్లేయర్‌గా లిటిల్ ఘనత వహిస్తాడు.

ఆదుకున్న పంత్, అయ్యర్

తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 314 ఆలౌట్ • టీమిండియాకు 87 పరుగుల ఆధిక్యం



అయ్యర్, పంత్

మిర్పూర్: వికెట్ కీపర్ రిషభ్ పంత్ మరోసారి భారత జట్టుకు ఆపద్బాంధవుడిగా నిలిచాడు. సహచరుడు శ్రేయస్ అయ్యర్‌తో కలిసి భారీ భాగస్వామ్యం నమోదు చేశాడు. ఫలితంగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో భారత్‌కు 87 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. ఓవర్‌నైట్ స్కోరు 19/0తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన భారత్ 86.3 ఓవర్లలో 314 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ కేఎల్ రాహుల్ (10; 1 ఫోర్), శుబ్‌మన్ గిల్ (20; 1 ఫోర్, 1 సిక్స్), పుజారా (24; 2 ఫోర్లు), విరాట్ కోహ్లి (24; 3 ఫోర్లు) నిలదొక్కుకుంటున్న దశలో అవుటయ్యారు. దాంతో భారత్ 94 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో టీమిండియాను రిషభ్ పంత్ (105 బంతుల్లో 93; 7 ఫోర్లు, 5 సిక్స్‌లు), శ్రేయస్ అయ్యర్ (105 బంతుల్లో 87; 10 ఫోర్లు, 2 సిక్స్‌లు) బాధ్యతాయుత బ్యాటింగ్‌తో ఆదుకున్నారు. వీరిద్దరు ఐదో వికెట్‌కు 159 పరుగుల భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. సెంచరీకి చేరువవుతున్న పంత్‌ను మెహదీ హసన్ అవుట్ చేశాడు. పంత్ అవుటయ్యాక భారత్ వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. అశ్విన్ (12; 2 ఫోర్లు), జైదేవ్ ఉనాద్కట్ (14 నాటౌట్; 2 ఫోర్లు), ఉమేశ్ యాదవ్ (14; 3 ఫోర్లు) రాణించి భారత స్కోరును 300 దాటించారు. బంగ్లాదేశ్ బౌలర్లలో షకీబ్ అల్ హసన్ (4/79), తైజుల్ ఇస్లామ్ (4/74) ఆకట్టుకున్నారు. 87 పరుగులతో వెనుకబడి రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన బంగ్లాదేశ్ మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఆరు ఓవర్లలో వికెట్ నష్టపోకుండా ఏడు పరుగులు సాధించింది.

ఆంధ్రను గెలిపించిన శశికాంత్, షోయబ్



షోయబ్, శశికాంత్

కోయంబత్తూరు: అద్భుత పోరాట పటిమ కనబరిచిన ఆంధ్ర జట్టు ఈ సీజన్ రంజీ ట్రోఫీ క్రికెట్ టోర్నీలో తొలి విజయం నమోదు చేసింది. తమిళనాడుతో శుక్రవారం ముగిసిన మ్యాచ్‌లో ఆంధ్ర ఎనిమిది పరుగుల ఆధిక్యంతో గెలిచి ఆరు పాయింట్లు సంపాదించింది. ఆంధ్ర నిర్దేశించిన 203 పరుగుల విజయలక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన తమిళనాడు రెండో ఇన్నింగ్స్‌లో 56.2 ఓవర్లలో 194 పరుగులకు ఆలౌటై ఓడిపోయింది. పేస్ బౌలర్ కేవీ శశికాంత్ (4/47), ఆఫ్ స్పిన్నర్ షోయబ్ మొహమ్మద్ ఖాన్ (6/69) ఆంధ్ర విజయంలో కీలకపాత్ర పోషించారు. భారత క్రికెటర్ వాషింగ్టన్ సుందర్ (65; 5 ఫోర్లు) చివరిదాకా క్రీజులో ఉండటంతో తమిళనాడు విజయంపై ఆశలు పెంచుకుంది. అయితే సుందర్‌ను శశికాంత్ అవుట్ చేసి ఆంధ్రకు చిరస్మరణీయ విజయం అందించాడు. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 162/5తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఆంధ్ర మరో 88 పరుగులు జోడించి మిగతా ఐదు వికెట్లు కోల్పోయి 250 పరుగులవద్ద ఆలౌటైంది. రికీ భుయ్ (76; 7 ఫోర్లు, 1 సిక్స్) టాప్ స్కోరర్‌గా నిలువగా... చివర్లో శశికాంత్ (19; 1 సిక్స్), లలిత్ మోహన్ (16; 3 ఫోర్లు) దూకుడుగా ఆడటంతో ఆంధ్ర ప్రత్యర్థిముందు ఊరించే లక్ష్యాన్ని పెట్టింది.

సిక్కిం 6 ఆలౌట్

సూరత్: భారత దేశవాళీ క్రికెట్‌లో ఈశాన్య రాష్ట్ర జట్ల పేలవ ప్రదర్శనపై తరచుగా వస్తున్న విమర్శలకు మరింత బలమిచ్చే మ్యాచ్ మరొకటి ముగిసింది. బీసీసీఐ అధికారిక అండర్-16 టోర్నీ (విజయ్ మర్చంట్ ట్రోఫీ)లో మధ్యప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో సిక్కిం 9.3 ఓవర్లలో కేవలం '6' పరుగులకే ఆలౌటైంది. ఒక ఆటగాడు ఫోర్ కొట్టగా, మరో ప్లేయర్ 2 పరుగులు సాధించాడు. మిగతా తొమ్మిది మంది 'సున్నా'లే! ఈ మ్యాచ్‌లో ముందుగా మధ్యప్రదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్లకు 414 పరుగులు చేసి డిక్లేర్ చేయగా... తొలి ఇన్నింగ్స్‌లో సిక్కిం 43 పరుగులు చేయగలిగింది. రెండో ఇన్నింగ్స్‌లోనైతే మరీ చెత్తగా ఆడి అనూహ్య రికార్డు నమోదు చేయడంతో మ్యాచ్‌లో మధ్యప్రదేశ్ జట్టు ఇన్నింగ్స్, 365 పరుగుల తేడాతో విజయం సాధించింది.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, District Krishna - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, District Krishna - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794.


Cell Point
23 Years
#1 Mobile Retail Seller
MOST TRUSTED BRAND
క్రిస్మస్ శుభాకాంక్షలతో...
Merry Christmas
Pay ₹1 Get SMART PHONE
Smart TV
కేవలం రూ.8,999* కే
Available: 32" (80cm), 43" (108cm), 55" (139cm)
No Cost EMI
Zero Down Payment
Upto 10% CASHBACK
Upto ₹10,000 DIRECT DISCOUNT
vivo
X80 12 GB 265 GB ₹4000 Cash Back ₹4000 MONTHLY EMI
V25 PRO 8 GB 128 GB ₹2500 Cash Back ₹2400 MONTHLY EMI
V25 8 GB 128 GB ₹2000 Cash Back ₹1866 MONTHLY EMI
Y75 4G 8 GB 128 GB ₹1500 Cash Back ₹1333 MONTHLY EMI
Y35 8 GB 128 GB ₹1000 Cash Back ₹1850 MONTHLY EMI
Y22 6 GB 128 GB ₹1000 Cash Back ₹1650 MONTHLY EMI
Y22 4 GB 64 GB ₹14,499
Y16 3 GB 64 GB ₹10,499
oppo
RENO 8 8 GB 128 GB Upto 10% Cash Back ₹2500 MONTHLY EMI
F 21s Pro 5G 8 GB 128 GB Upto 10% Cash Back ₹2167 MONTHLY EMI
F 21s Pro 8 GB 128 GB Upto 10% Cash Back ₹1833 MONTHLY EMI
A77s 8 GB 128 GB Upto 10% Cash Back ₹1500 MONTHLY EMI
A77 4 GB 128 GB Upto 10% Cash Back ₹1333 MONTHLY EMI
A57 4 GB 64 GB Upto 10% Cash Back ₹1555 MONTHLY EMI
A17 4 GB 64 GB Upto 10% Cash Back ₹1042 MONTHLY EMI
mi
9A Sport 2 GB 32 GB ₹1000 DIRECT DISCOUNT
10A 4 GB 64 GB ₹1200 DIRECT DISCOUNT
11i HYPER CHARGER 5G 6 GB 128 GB ₹3000 Cash Back ₹2000 DIRECT DISCOUNT
realme
C21 Y 3 GB 32 GB
DIRECT DICOUNT upto ₹1,000
ONEPLUS
DIRECT DICOUNT Upto ₹5,000
10 PRO 8 GB 128 GB
10 T 12 GB 256 GB
iPhone
13 Upto ₹4000 Exchange Bonus ₹2913 EMI ₹3000 CASH BACK
14 Upto ₹4000 Exchange Bonus ₹3330 EMI ₹5000 CASH BACK
14 PRO STOCK AVAILABLE
14 PRO MAX STOCK AVAILABLE
WATCH ULTRA ₹4000 CASHBACK
WATCH S8 ₹4000 CASHBACK
I PAD 9th Generation ₹3000 CASHBACK
I PAD 10th Generation ₹3000 CASHBACK
ALL BRANDED ACCESSORIES AVAILABLE
Pouches Starts From ₹199
Charger, Cable Starts From ₹99
Earphone Starts From ₹99
Head Phone Starts From ₹299
Neckband Starts From ₹699
Power Bank Starts From ₹599
Airpods Starts From ₹999
Christmas Exclusive Offer
Smart Watch ₹3,999 ₹1,299
Calling Watch +Neck Band ₹9,998 ₹2,199
ALL BRANDS DEMOS AVAILABLE
Upto 50% DISCOUNT
Cell Point
*Conditions apply
విజయవాడ 0866 6629888, 6672888, 6642888 • మసీద్ స్ట్రీట్, ఏలూరు రోడ్ • విజయ టాకీస్ ఎదురుగా, ఏలూరు రోడ్ • M&M షోరూం ఎదురుగా, ఎమ్.జి రోడ్డు • కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఎదురుగా, పటమట • పి.టి. కాలనీ ఎదురుగా, బందరు రోడ్
గుడివాడ 08674242066 • ఆంధ్రాబ్యాంక్ ఎదురుగా
హనుమాన్ జంక్షన్ 08656-242635 • పోలీస్ అవుట్ పోస్ట్ ప్రక్కన, విజయవాడ రోడ్డు
BAJAJ FINSERV
HDFC BANK
HDB
TVS CREDIT
Pine Labs
IDFC FIRST Bank
Paytm
HOME CREDIT
zest
మా బ్రాంచీలు: • విశాఖపట్నం • శ్రీకాకుళం • పార్వతీపురం • బొబ్బిలి • రాజాం • విజయనగరం • కాకినాడ • రాజమండ్రి • అమలాపురం • తుని • తణుకు • తాడేపల్లిగూడెం • జంగారెడ్డిగూడెం • భీమవరం • ఏలూరు • విజయవాడ • గుంటూరు • గుడివాడ • హనుమాన్‌జంక్షన్ • ఒంగోలు • నెల్లూరు

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా

I

శనివారం ❘ 24 ❘ డిసెంబర్ ❘ 2022

క్రిస్మస్ కాంతులు

ఇంటిపైన స్టార్ల వెలుగు జిలుగులు.. వీధుల్లో మిరిమిట్లు గొలిపే విద్యుత్ దీపాలంకరణలు.. దేదీప్యంగా వెలుగొందుతున్న చర్చిలు.. వెరసి జిల్లా క్రిస్మస్ కాంతులతో మెరిసిపోతోంది. పండుగ శోభతో కళకళలాడుతోంది. శనివారం రాత్రి నుంచే ఆలయాల్లో ప్రార్థనలు ప్రారంభమవుతుండటంతో ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేశారు. వేడుకలకు ముస్తాబైన విజయవాడలోని సెయింట్ పాల్స్ బాసిలిక చర్చిని చిత్రంలో చూడొచ్చు. - సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ



న్యూస్‌రీల్

వైష్ణవ క్షేత్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

బస్టాండ్(విజయవాడ పశ్చిమ): విష్ణుమూర్తికి అత్యంత ప్రీతికరమైన ధనుర్మాసంలో వైష్ణవ క్షేత్రాలను దర్శించుకునే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం. ఏసుదానం తెలిపారు. ఐదు వైష్ణవ క్షేత్రాలను ఒకే రోజులో దర్శించుకునే అవకాశం ఈ బస్సుల ద్వారా కలుగుతుందన్నారు. ప్రతి శనివారం, ఆదివారాల్లో ఈ సూపర్ లగ్జరీ బస్సులు పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ నుంచి బయలు దేరుతాయన్నారు. మంగళగిరి పానకాల స్వామి, తిరుమలగిరి వేంకటేశ్వర స్వామి, వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి, నెమలి వేణుగోపాల స్వామి, జమలాపురం వేంకటేశ్వర స్వామి ఆలయాలను చుట్టి వస్తాయన్నారు. ఆయా రోజుల్లో ఉదయం 6గంటలకు బయలు దేరే ఈ బస్సులు అదే రోజు రాత్రి 9గంటలకు బస్టాండ్‌కు చేరుకుంటాయన్నారు. బస్సు చార్జీ రూ. 600గా నిర్ణయించామన్నారు. టికెట్‌లను ఆన్‌లైన్ ద్వారా గాని సమీపంలోని బస్సు డిపోల నుంచి పొందవచ్చన్నారు. భక్తులు గ్రూపుగా ఇతర పుణ్యక్షేత్రాలకు వెళ్లదలిస్తే ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తామన్నారు.

రైల్వే వ్యాగన్ వర్క్‌షాపు పరిశీలన



గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం): సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ ఏకే జైన్ శుక్రవారం రైల్వే వ్యాగన్ వర్క్‌షాపును సందర్శించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వర్క్‌షాపు పరిశీలించి అక్కడి పరిస్థితులు తెలుసుకున్నారు. చీఫ్ వర్క్ మేనేజర్ శ్రీనివాసరావు వ్యాగన్ వర్క్‌షాపు పరిస్థితులు జీఎంకు వివరించారు. ఈ సందర్భంగా సౌత్ సెంట్రల్ ఎంప్లాయీస్ సంఘ్ కార్యదర్శి గద్దా సురేష్ కార్మికుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, వ్యాగన్ వర్క్‌షాపు కాలనీ మెయింటెనెన్స్ సీడబ్ల్యూఎం పరిధిలోకి తీసుకురావాలని కోరారు. రాయనపాడులో గోల్కొండ, శాతవాహన, మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయనను సత్కరించి, కొండపల్లి బొమ్మను అందించారు. బ్రాంచి అధ్యక్షుడు శివనాగేశ్వరరావు, కార్యనిర్వాహక అధ్యక్షుడు డి.డేవిడ్‌రాజు పాల్గొన్నారు.

రక్షణ గోడ వెంబడి అభివృద్ధి నమూనా చిత్రాలు



ఆహ్లాద తీరం

కృష్ణమ్మ ఒడ్డున పార్కులు, వాకింగ్, సైక్లింగ్ ట్రాక్‌లు

- రిటైనింగ్ వాల్ వెంబడి నిర్మాణానికి ప్రణాళిక
- 2.57 కిలోమీటర్ల మేర సుందరీకరణ
- రెండు దశల్లో రూ.38.39 కోట్లతో ప్రతిపాదనలు
- మొదటి దశలో రూ.19.59 కోట్లతో పనులకు అనుమతి
- పనులు ప్రారంభించిన వీఎంసీ అధికారులు

సాక్షి ప్రతినిధి, విజయవాడ: కృష్ణమ్మ చెంత నగరవాసులకు ఆహ్లాదం పంచే దిశగా ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా విజయవాడలో కరకట్టవాసుల వరద కష్టాలకు శాశ్వత పరిష్కారం కోసం ఇప్పటికే ప్రభుత్వం రెండు దశల్లో కృష్ణా నది వెంబడి 2.65 కిలోమీటర్ల మేర రక్షణ గోడ నిర్మించింది. దీని వెంబడి నగరవాసులకు ఆహ్లాదం పంచేందుకు వీలుగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొంటోంది. రెండు దశల్లో రూ. 38.39 కోట్లతో పనులు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది.

మొదటి దశ షురూ..

- ప్రస్తుతం మొదటి దశలో కనకదుర్గ వారధి నుంచి కోటి నగర్ వరకు 1.2 కిలోమీటర్ల బ్యూటిఫికేషన్ పనులకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.
- రక్షణగోడ వెంబడి బండ్ ఫిల్లింగ్ పనులను రూ.5కోట్లతో నీటి పారుదల శాఖ అధికారులు చేపడుతున్నారు.
- గ్రీనరీకి సంబంధించిన పనులను గ్రీన్ కార్పొరేషన్ రూ.4.6 కోట్లతో పనులు చేపడుతోంది.
- ఎంట్రెన్స్ ఆర్చ్, పార్కు, సైకిల్, వాకింగ్‌ట్రాక్‌లు, వాటర్ ఫాల్స్, రక్షణగోడకు రైలింగ్, లైటింగ్, సిటింగ్ ఏరియా, ఓపెన్ జిమ్, ప్లే ఏరియాతో పాటు అధునాతన సౌకర్యాలతో అందంగా తీర్చిదిద్దేందుకు కార్పొరేషన్ రూ.7.7 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపగా, ప్రభుత్వం పరిపాలన అనుమతులు సైతం మంజూరు చేసింది.
- ఇప్పటికే 200 మీటర్ల ప్రాంతంలో బండ్ ఫిల్లింగ్ చేసి, పనులను సైతం ప్రారంభించారు.
- రక్షణ గోడ వెంబడి 21 మీటర్ల వెడల్పుతో, ఆ ప్రాంతంలో ఫిల్లింగ్ చేసి, 19 మీటర్ల మేర బండ్ ఉండేలా అందంగా తీర్చిదిద్దుతున్నారు.



రక్షణ గోడ వెంబడి ఫిల్లింగ్ చేస్తున్న దృశ్యం

రెండో దశ ఇలా..

రెండో దశలో కోటినగర్ నుంచి యనమలకుదురు వరకు 1.47 కిలోమీటర్ల మేర గ్రీనరీతో పార్కులా అభివృద్ధి చేసేందుకు కార్పొరేషన్ అధికారులు ప్రతిపాదనలను సిద్ధం చేశారు. రక్షణ గోడ వెంబడి బండ్ ఫిల్లింగ్ చేసి, అభివృద్ధి చేసేందుకు వీలుగా నీటి పారుదల శాఖ రూ. 7 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఇక్కడ గ్రీనరీని అభివృద్ధి చేసేందుకు రూ. 4కోట్లు అవసరం అవుతుందని అంచనా వేశారు. పార్కుతో పాటు, అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు మరో రూ. 7.8కోట్లు అవుతాయని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మొదటి దశ పనులు పూర్తయిన వెంటనే రెండో దశ పనులకు ప్రభుత్వం నుంచి పరిపాలన అనుమతి లభించే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. ఇప్పటికే కృష్ణా నదీ పరివాహక ప్రాంతం పరిధిలోని లోతట్టు ప్రాంత వాసులకు 50వేల మందికి ఉపశమనం లభించింది. తాజాగా, విజయవాడ నగరానికే పార్కు గ్రీనరీతో తలమానికం కానుంది.



అందం.. ఆహ్లాదం..



రక్షణ గోడ వెంబడి పరిసరాలను అందంగా తీర్చి దిద్ది, నగరవాసులకు ఆహ్లాదం పంచే విధంగా అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుంటోంది. మొదటి దశలో ఇప్పటికే రూ. 19.59 కోట్లతో పనులు చేసేందుకు ప్రభుత్వం పరిపాలన అనుమతులు సైతం ఇచ్చింది. ఇప్పటికే 200 మీటర్ల ప్రాంతంలో ఫిల్లింగ్ చేసి, పనులు ప్రారంభించాం.

– వి. సత్యవతి, అడిషనల్ కమిషనర్, ప్రాజెక్ట్స్, వీఎంసీ

పనులు వేగవంతం..




రక్షణగోడ వెంబడి గ్రీనరీ పెంపొందించే పనులు వేగవంతంగా చేసేందుకు అన్ని చర్యలు తీసుకొంటున్నాం. ఇప్పటికే మొదటి దశలో పనులు ప్రారంభించాం. వీలైనంత త్వరగా పనులు చేసే విధంగా ప్రత్యేకంగా ఫోకస్ పెట్టాం. నగర వాసులకు చక్కటి ఆహ్లాదం పంచే ఈ పనులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. కనక దుర్గమ్మ వారధి నుంచి యనమల కుదురు వరకు వాకింగ్, సైక్లింగ్‌లకు తోడు గ్రీనరీతో కనువిందు చేయనుంది.

– ప్రభాకర్, సీఈ, వీఎంసీ

ఒరిగిన నవరస శిఖరం

మన కొత్తవరం ముద్దు బిడ్డ కైకాల ఇక లేరు



కైకాల సత్యనారాయణ.. నవరసాలను అవపోసన పట్టిన నటధీరుడు.. తొలుత మహానటుడు ఎన్టీఆర్‌కు డూప్‌గా నటించి.. తర్వాత ఆ ఎన్టీఆర్ సినిమాలోనే ప్రతినాయకుడి పాత్రను పోషించి శభాష్ అనిపించుకున్నారు. విలనిజంకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారు. యమలోకంలో యమ ధర్మరాజు ఎలా ఉంటారో తెలియదు కానీ.. తెలుగు ప్రజలకు మాత్రం 'యముండ' అనగానే మదిలో మెదిలే రూపం ఈ నారాయణుడిదే. పాత్ర ఏదైనా దానిలోకి పరకాయ ప్రవేశం చేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. సాంఘికం, పౌరాణికం, జానపదం, చారిత్రకం ఇలా జోనర్ ఏదైనా తన నటనాపటిమతో రక్తికట్టించి ఔరా అనిపించగలగడం ఆయనకే సాధ్యం. అటువంటి నవరస శిఖరం ఒరిగిపోయింది. యముండ అంటూ గంభీరంగా ప్రతిధ్వనించే ఆయన స్వరం.. ఆ యముడి పిలుపుతో మూగబోయింది. కొద్ది కాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న కైకాల సత్యనారాయణ శుక్రవారం తుది శ్వాస విడిచారు. దీంతో ఆయన జన్మస్థలమైన కృష్ణాజిల్లా గుడ్లవల్లేరులోని కొత్తవరం శోకంలో మునిగిపోయింది.

-IIలో▸

హోరాహోరీగా టేబుల్ టెన్నిస్ పోటీలు

విజయవాడ స్పోర్ట్స్: రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో ఉత్కంఠభరితంగా సాగుతున్నాయి. ఉమ్మడి 13 జిల్లాల క్రీడాకారులు ప్రాతినిధ్యం వహించిన ఈ పోటీల్లో అండర్-14, 17, 19 విభాగాల్లో బాలబాలికలు తలపడుతున్నారు. విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియం, కృష్ణలంకలోని శ్రీ పొట్టి శ్రీరాములు మునిసిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో ఈ పోటీలు జరుగుతున్నాయి. కృష్ణాజిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య పర్యవేక్షణలో శుక్రవారం జరిగిన ఫైనల్స్‌లో వ్యక్తిగత, టీం విభాగాల్లో ఆయా జిల్లాల జట్లు హోరాహోరీగా తలపడ్డాయి.

విజేతలు వీరే:

అండర్-19 బాలుర టీం విభాగంలో విశాఖపట్నం జట్టు మొదటి స్థానాన్ని కైవసం చేసుకోగా రెండు మూడు స్థానాలను తూర్పు గోదావరి, అనంతపురం జట్లు సాధించాయి. బాలికల విభాగంలో అనంతపురం మొదటి స్థానంలో నిలవగా కృష్ణా, గుంటూరు జిల్లాలు రెండు,మూడు స్థానాలను సాధించాయి. అండర్-17 బాలుర టీం విభాగంలో విశాఖపట్నం మొదటి స్థానం, కృష్ణా, గుంటూరు జిల్లాలు రెండు,మూడు స్థానాలను సాధించాయి. బాలికల విభాగంలో విశాఖపట్నం జట్టు ప్రథమ, కృష్ణా ద్వితీయ, గుంటూరు తృతీయ స్థానాలను దక్కించుకున్నాయి.



టేబుల్ టెన్నిస్ రాష్ట్ర బాలుర జట్టు

రాష్ట్ర జట్లు ఎంపిక:

పోటీల అనంతరం నిర్వహించిన రాష్ట్ర జట్ల ఎంపిక పోటీల్లో క్రీడాకారులు నువ్వానేనా అన్నట్లు తలపడ్డారు. అత్యంత క్రీడా ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను జాతీయ పోటీలకు ప్రాతినిధ్యం వహించే రాష్ట్ర జట్టుకు ఎంపిక చేశారు. అండర్-19 బాలుర జట్టుకు పి.వి.మణికుమార్ (విశాఖపట్నం), టి.శ్రీ ప్రభాత్‌సాయి(తూర్పు గోదావరి), ఎం.ప్రజ్ఞాన్ (విశాఖపట్నం), ధృవోజ్య (విశాఖపట్నం), టి.అచ్యుత సౌమ్యనాథ్‌రెడ్డి(అనంతపురం), బాలికల జట్టుకు వై.వైష్ణవి సూర్య (తూర్పు గోదావరి), బి.శ్రేష్ఠ (అనంతపురం), టి.అశ్రిత(విశాఖపట్నం), టి.హాసిని (అనంతపురం), పి.నిధిశ్రీ (కృష్ణా) ఎంపికయ్యారు.

వెస్ట్ డీసీపీగా శ్రీనివాసరావు



విజయవాడ స్పోర్ట్స్: ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలోని విజయవాడ సిటీ వెస్ట్ జోన్ డెప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఇన్‌చార్జ్ బాధ్యతలను కంచె శ్రీనివాసరావుకు అప్పగిస్తూ పోలీస్ కమిషనర్ టి.కె.రాణా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కంచె శ్రీనివాసరావు ప్రస్తుతం సిటీ ట్రాఫిక్ డీసీపీగా వ్యవహరిస్తున్నారు. వెస్ట్ డీసీపీ స్థానం ఖాళీగా ఉన్న నేపథ్యంలో కంచె శ్రీనివాసరావుకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు.

తెలుగు వైభవం.. సాహితీ సత్సంగం



యువ అవధానులను సత్కరిస్తున్న జస్టిస్ నూతలపాటి వెంకటరమణ తదితరులు



మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడును సన్మానిస్తున్న రచయితలు

భాషా ప్రాభవాన్ని చాటిన ప్రపంచ తెలుగు రచయితల మహా సభ

విజయవాడకల్చరల్/మొగల్రాజపురం(విజయవాడతూర్పు): ప్రపంచ తెలుగు రచయితల మహా సభ భాషా వైభవాన్ని చాటింది. శుక్రవారం కృష్ణాజిల్లా రచయితల సంఘం, ఉత్తర అమెరికా తెలుగు సంఘం, తానా ప్రపంచ సాహిత్య వేదిక, సిలికానాంధ్ర, సిద్ధార్థ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో 5వ ప్రపంచ మహాసభలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమాలను మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆదికవి నన్నయ్య వేదికమీద నిర్వహించిన కుదురాట- కొత్తవెలుగు అచ్చతెలుగు అవధానం భాషా ప్రాభవాన్ని చాటింది. ఈ సందర్భంగా యువ అవధానులను జస్టిస్ నూతలపాటి వెంకటరమణ సత్కరించారు. ఇంటర్‌నెట్‌లో తెలుగు అంశంగా జరిగిన సదస్సులో కూచిభొట్ల ఆనంద్, ఆచార్య గుడివాడ వెంకట్, కళాసాగర్ అంశంగా చర్చించారు. వాగ్గేయకార వైభవం అంశంగా జరిగిన కార్యక్రమంలో సంగీత విద్వాంసుడు మోదుమూడి సుధాకర్, సినీ రచయిత బుర్రా సాయిమాధవ్ ప్రసంగించారు.

పలువురికి సత్కారం..

మహాసభలో భాగస్వాములై కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన రచయితలను నిర్వాహకులు పురస్కారాలతో సత్కరించారు. గజల్ గాయకుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గజల్ కవులు గజల్స్‌ను గానం చేశారు. దామర కృష్ణారెడ్డి అనువదించిన 4,200 పేజీల వేదవాణి గ్రంథం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన సభలు, సదస్సులు రాత్రి 8 గంటల వరకు సాగాయి. గిన్నిస్‌వరల్డ్ రికార్డ్ సొంతం చేసుకున్న 37.23 కిలోల పెన్‌ను ప్రదర్శనగా ఉంచారు.

- నందమూరి తారక రామారావు వేదికపై సాహితీ సంస్థల ప్రతినిధుల సదస్సు జరిగింది. సదస్సునకు వంశీ ఆర్ట్స్ థియేటర్స్ వంశీ రామరాజు అధ్యక్షత వహించారు. ఆంధ్ర సారస్వత పరిషత్ జాతీయ అధ్యక్షుడు ఎస్ఆర్ఎస్ కొల్లూరి ప్రసంగించారు. లయన్స్ దుర్గామల్లేశ్వరరావు, నవ్యాంధ్ర రచయిత్రుల సంఘం గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ పాల్గొన్నారు. సాహితీ సంస్థల ప్రతినిధులు హాజరై తెలుగు భాషతో పాటుగా సాహిత్య రంగం అభివృద్ధి గురించి మాట్లాడారు.
- నందమూరి తారకరామారావు వేదికపై రాజన్న కవి సాహితీ పీఠం అధ్యక్షుడు డాక్టర్ ఎం.ప్రభాకర్ సంకలనం చేసిన సగబాల రాజన్న కవి పద్య కవితా పుస్తకాన్ని ప్రపంచ తెలుగు రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జీవీ.పూర్ణచంద్ ఆవిష్కరించారు. కేఎల్ యూనివర్సిటీ మాజీ వైస్ చాన్స్‌లర్ పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, వంశీ ఆర్ట్స్ థియేటర్ వంశీ రామరాజు, మండలి బుద్ధప్రసాద్ ప్రసంగించారు.
- సాయంత్రం ఉపాధ్యాయులు–భాషా పరిరక్షణ అంశంపై జరిగిన సదస్సునకు ఆచార్య బి.లలితానంద ప్రసాద్ అధ్యక్షత వహించారు. తెలుగు బోధన అనే అంశంపై జరిగిన సదస్సునకు బూదాటి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.
- పీవీ నరసింహారావు వేదికపై శుక్రవారం జరిగిన ప్రత్యేక కవి సమ్మేళనానికి రసరాజు అధ్యక్షత వహించారు. మొత్తం 32 మంది కవులు ఈ కవి సమ్మేళనంలో పాల్గొని వివిధ అంశాలపై కవితలను చదివి వినిపించారు.
- నందమూరి తారక రామారావు సభావేదికపై పత్రికా ప్రతినిధుల సదస్సు జరిగింది. సదస్సుకు ఆత్మీయ అతిథిగా సీనియర్ జర్నలిస్ట్ రెంటాల జయదేవ హాజరై ప్రసంగించారు. కవిసంధ్య పత్రిక సంపాదకుడు శిఖామణి సదస్సునకు అధ్యక్షత వహించారు.

ఫిర్యాదులు రాకుండా చూడండి

చిలకలపూడి(మచిలీపట్నం): జిల్లాలో ధాన్యం కొనుగోలులో రైతుల నుంచి ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్ పి. రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. ఆయన క్యాంపు కార్యాలయంలో జేసీ అపరాజిత సింగ్‌తో కలిసి అధికారులతో శుక్రవారం రాత్రి సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో రైతుల సమస్యలపై దృష్టి సారించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు జరగాలని సూచించారు. కొనుగోలులో ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నందున అధికారులు ఆర్బీకేలు, మిల్లులు తనిఖీలు చేయాలన్నారు.



హరిజవహర్‌లాల్‌కు అమ్మవారి ప్రసాదాలు అందజేస్తున్న ఈవో

దుర్గమ్మ సన్నిధిలో ప్రముఖులు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను శుక్రవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. దేవదాయశాఖ కమిషనర్ హరిజవహర్‌లాల్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. హరిజవహర్‌లాల్ పంచ హారతుల సేవలో పాల్గొనగా, విష్ణు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేయగా, ఆలయ ఈవో భ్రమరాంబ అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేష వస్త్రాలను బహూకరించారు.

కౌతవరం ముద్దుబిడ్డ కైకాల

- బెజవాడతో అనుబంధం
- కైకాల మరణంతో కలత చెందిన అభిమానులు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): కౌతవరం ముద్దుబిడ్డ కైకాల సత్యనారాయణ మృతితో ఆయన అభిమానులు తీవ్ర ఆవేదనలో మునిగిపోయారు. కృష్ణా తీరం నుంచి నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు తరహాలో కళారంగాన్ని సుసంపన్నం చేసిన మరో ఆణిముత్యం కై కాల సత్యనారాయణ. కళాకారులు ఎవరికీ దక్కని 'నవరస నటనా సార్వభౌమ' బిరుదు కైకాల సొంతం. బెజవాడలో ఆయన మిత్రులు చాలా మంది ఉండేవారు. వారందరితో చక్కని సంబంధాలను కొనసాగించేవారు. సిద్ధార్థ అకాడమీలో ఆయన సభ్యునిగా ఉన్నారు. ప్రతి ఏటా ఆయన సిఫారసు మేరకు సీట్ల కేటాయింపు కూడా జరిగేది. మచిలీపట్నం పార్లమెంట్ సభ్యునిగా ఉన్న సమయంలో బెజవాడ నుంచే ఆయన చురుకుగా కార్యక్రమాల్లో పాల్గొనేవారు. 2017లో మహానటి సావిత్రి కళా పీఠం ఆయనకు విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఆత్మీయ సత్కారం చేసి గౌరవించింది. కళాక్షేత్రంలోనే నటుడు ఎస్వీ రంగారావు కాంస్య విగ్రహం ఆవిష్కరణకు మెగాస్టార్ చిరంజీవితో పాటుగా సత్యనారాయణ కూడా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆ సభలో చిరంజీవి సత్యనారాయణకు స్వర్ణ కంకణాన్ని తొడిగి ఆయనపై ఉన్న గౌరవాన్ని చాటుకున్నారు. కనకదుర్గమ్మ చరిత్రపై సినిమాను చిత్రీకరించిన సమయంలోనూ విజయవాడలో ఆయన చాలా రోజులు ఇక్కడే ఉండి స్థానిక మిత్రులతో గడిపారు. ఆయన తెలుగుదేశం పార్టీ తరఫున పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికైనప్పటికీ సరైన గుర్తింపు రాలేదనే బాధ ఆయనలో ఉండేది. టీడీపీ తనకు కేంద్ర స్థాయిలో అవార్డు రాకుండా అడ్డుకున్న విషయాన్ని ఒక ఇంటర్వ్యూలో కూడా వ్యక్తం చేశారని ఆయన అభిమానులు గుర్తు చేసుకుంటున్నారు.



విజయవాడలో జరిగిన ఒక కార్యక్రమంలో కైకాలకు స్వర్ణ కంకణాన్ని తొడుగుతున్న చిరంజీవి(ఫైల్)



విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో కైకాలకు ఆత్మీయ సత్కారం(ఫైల్)

కైకాలకు నివాళులు

కైకాల మరణ వార్త తెలియగానే నగరంలోని పలు సంస్థలు ఆయనకు నివాళులర్పించాయి. నగరంలోని కొత్తా కళావేదిక ప్రాంగణంలో మహానటి సావిత్రి కళాపీఠం ఆధ్వర్యంలో కై కాల సత్యనారాయణను స్మరిస్తూ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాపీఠం అధ్యక్షురాలు పరుచూరి విజయలక్ష్మి, సభ్యులు బాలాజీ కుమార్, దాసరి రమణ, పైడిపాటి వెంకన్న నివాళులర్పించారు.

కైకాల మహానటుడు : జాతీయ కాపు సమాఖ్య కైకాల సత్యనారాయణ మహానటుడు అని జాతీయ కాపు సమాఖ్య జాతీయ అధ్యక్షుడు నరహరశెట్టి శ్రీహరి అన్నారు. కైకాల అన్ని రకాల పాత్రల్లో గొప్ప నటనను కనబరచి యావత్ ప్రేక్షక లోకాన్ని ఉర్రూతలూగించారని కొనియాడారు. ఆయన మరణం కళారంగానికి తీరని లోటని అన్నారు.



విజయవాడ కొత్తా కళా వేదిక ప్రాంగణంలో కైకాలకు నివాళులర్పిస్తున్న పరుచూరి విజయలక్ష్మి తదితరులు

బందరు ఎంపీగా సేవలందించిన కైకాల

మచిలీపట్నంటౌన్: సినీ నటుడు కైకాల సత్యనారాయణ బందరు ఎంపీగా రెండేళ్ల పాటు సేవలు అందించారు. 1996లో మధ్యంతర ఎన్నికలు రావటంతో టీడీపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి దాదాపు 70 వేలకు పైగా ఓట్ల మెజార్టీతో కైకాల గెలుపొందారు. దాదాపు రెండేళ్ల పాటు ఆయన ఎంపీగా పనిచేశారు. ఎంపీగా ఉన్న సమయంలో మచిలీపట్నం విచ్చేసి కార్యకర్తలతో సమాలోచనలు చేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారు. ఎంపీ నిధులతో పలు గ్రామాల్లో కమ్యూనిటీ హాళ్లు, బస్‌షెల్టర్లు వంటివి నిర్మించేందుకు కృషి చేశారు. మచిలీపట్నం వచ్చిన సమయంలో ఆర్అండ్‌బీ అతిథి గృహంలో బస చేసి ప్రజలకు అందుబాటులో ఉండేవారు. ఆ తరువాత సమీపంలోని ఆయన స్వగ్రామం కవుతరం వెళ్లేవారు. కైకాల సత్యనారాయణ మృతితో టీడీపీ మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయం వద్ద మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, బీసీ సంఘ నాయకుడు కొనకళ్ల బుల్లయ్య తదితరులు నివాళులర్పించారు.



1996లో కృష్ణాజిల్లా కలెక్టరేట్‌లో ఎంపీగా నామినేషన్ వేసేందుకు వచ్చిన కైకాల(ఫైల్)

కైకాలకు గుడివాడతో విడదీయరాని అనుబంధం

ఏఎన్ఆర్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కేఎస్ అప్పారావు

గుడివాడరూరల్: సినీనటుడు కైకాల సత్యనారాయణకు గుడివాడతో విడదీయరాని అనుబంధం ఉందని, ఆయన మరణం గుడివాడకు, ఏఎన్ఆర్ కళాశాలకు, కళారంగానికి తీరని లోటని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కేఎస్ అప్పారావు తెలిపారు. కైకాల సత్యనారాయణ మృతి చెందిన నేపథ్యంలో శుక్రవారం కళాశాలలో ఆయన చిత్రపటానికి ఏఎన్ఆర్ కళాశాల పాలకవర్గ సభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ 1951నుంచి 1954వరకు ఏఎన్ఆర్ కళాశాలలో ఇంటర్, డిగ్రీ విద్యను అభ్యసించారన్నారు. ఆనాడు ఎన్నో నాటికలను ప్రదర్శించి అందరి మన్ననలను పొందారన్నారు. కళాశాల గోల్డెన్ జూబ్లీ సమయంలో పూర్వ విద్యార్థుల సంఘంలో కీలకపాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. సినీరంగంలో యముడిగా, దుర్యోధనుడిగా, ఘటోత్కచుడిగా ఎన్నో పాత్రలను పోషించి రఘుపతి వెంకయ్య అవార్డు, ఫిలింఫేర్ అవార్డు, నంది అవార్డులను సొంతం చేసుకున్నారన్నారు. కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ సభ్యుడు కొల్లి రమణకుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ పీజేఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శివనాథ్, అధ్యాపకులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



కైకాల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఏఎన్ఆర్ కళాశాల పాలకవర్గ సభ్యులు



గుడివాడలో 1992లో తన గురువు పామర్తి సుబ్బారావును సత్కరిస్తున్న కైకాల(ఫైల్)

కైకాల మృతికి పలువురు ప్రముఖుల సంతాపం

సినీనటుడు కైకాల సత్యనారాయణ మృతికి మాజీ మంత్రి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. మాజీమంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, గుడివాడ అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ), మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత వెనిగండ్ల రాము, కాపు సంఘం నాయకులు కైకాల మృతికి సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు.

కళాకారుల సంక్షేమానికి తీరని లోటు

కైకాల సత్యనారాయణ మృతి గుడివాడ కళాకారుల సంక్షేమ సంఘానికి తీరనిలోటని సంఘ అధ్యక్షుడు మట్టా రాజా అన్నారు. గుడివాడలో కైకాల కళామందిరం నిర్మాణానికి ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో పలువురు కళాకారుల సంక్షేమ సంఘం నేతలు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థ అమోఘం

- సుపరిపాలనకు ఎంతో దోహదం
- గ్రామదర్శిని మంచి కార్యక్రమం
- గుడ్ గవర్నెన్స్ వర్క్‌షాపులో విశ్రాంత ఐఏఎస్ అధికారి లక్ష్మీకాంతం

చిలకలపూడి(మచిలీపట్నం): ప్రజలకు సేవలు అందించటంలో వలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ఎంతో అమోఘమైనదని విశ్రాంత ఐఏఎస్ అధికారి బి.లక్ష్మీకాంతం అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గుడ్ గవర్నెన్స్ వారోత్సవాల సందర్భంగా కలెక్టరేట్‌లోని సమావేశ హాలులో శుక్రవారం జిల్లా అధికారులకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న లక్ష్మీకాంతం మాట్లాడుతూ దేశానికే దిక్సూచిగా ప్రజల ఇంటి ముంగిటకు సేవలందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ఎంతో ఉపయోగకరమైనదన్నారు. వారి వద్దకు వెళ్లి సమస్యను తెలుసుకోవటం సుపరిపాలనలో ఒక భాగమన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా సుపరిపాలన అంశంలో గ్రీవెన్స్ పరిష్కారంపై దృష్టి సారించి ప్రజలకు చేరువగా సిటిజన్ ఫెస్ట్ అనే ముఖ్య అంశంతో తీసుకువెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాబోయే 25 సంవత్సరాల్లో అంటే 2047 నాటికి దేశంలో ఉన్న 780 జిల్లాలను అన్ని రంగాల్లో మొదటిస్థానంలో తీసుకువెళ్లటం సుపరిపాలన ముఖ్య ఉద్దేశమన్నారు. కృష్ణాజిల్లాను రాబోయే 25 సంవత్సరాల్లో మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమైన అంశాలు ప్రాథమిక రంగం, వ్యవసాయ అనుబంధ రంగాల్లో, పారిశ్రామిక, పర్యాటక రంగంలో అభివృద్ధి సాధించటం ద్వారా జిల్లా జీడీపీ బాగా పెరుగుతుందన్నారు. గ్రామదర్శిని మంచి కార్యక్రమమని ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం ద్వారా వీలవుతుందన్నారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యను ఇటీవల షరతులు గల పట్టాలను నిషేధిత జాబితా నుంచి తొలగించటం ఎంతో ముఖ్యమైనదన్నారు. ఈ అంశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. అర్జీదారుల సంతృప్తిస్థాయిలో గ్రీవెన్స్ పరిష్కారం మరింత పటిష్టంగా చేయాల్సిన అవసరం ఉందన్నారు.



లక్ష్మీకాంతంను సన్మానించి జ్ఞాపికను అందజేస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా, చిత్రంలో దిశ డీఎస్పీ రాజీవ్

సమావేశంలో కృష్ణా కలెక్టర్ పి.రంజిత్‌బాషా మాట్లాడుతూ లక్ష్మీకాంతం అనుభవాలను అధికారులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. బందరు పోర్టు పనులు త్వరలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. దిశ డీఎస్పీ జి.రాజీవ్‌కుమార్ మాట్లాడుతూ దిశ యాప్ ద్వారా ఎన్నో సమస్యలను పరిష్కరించామన్నారు. ఒకే రోజు లక్ష మంది దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునేలా సహకరించిన జిల్లా యంత్రాంగానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కలెక్టర్ రంజిత్‌బాషా లక్ష్మీకాంతంను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో డ్వామా పీడీ జీవీ సూర్యనారాయణ, ఎంయూడీఏ వీసీ నారాయణరెడ్డి, సీపీవో వై.శ్రీలత, డీఈవో తాహెరా సుల్తానా, డీఆర్డీఏ పీడీ పీఎస్ఆర్ ప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

స్కేటింగ్ పోటీల్లో సత్తా చాటిన బెజవాడ క్రీడాకారులు



జాతీయ స్కేటింగ్ పోటీల్లో సత్తా చాటిన విజయవాడ క్రీడాకారులతో రైల్వే అధికారులు

విజయవాడ స్పోర్ట్స్: బెంగళూరులో ఇటీవల జరిగిన 60వ జాతీయ స్కేటింగ్ పోటీల్లో విజయవాడకు చెందిన రోలర్ స్కేటర్లు సత్తా చాటారు. జూనియర్ క్వాడ్ రోడ్–1 పోటీకి రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించిన ఆర్.అంచిత రెండో స్థానంలో నిలిచి రజిత పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ పోటీలకు ప్రాతినిధ్యం వహించిన కె.ఓజస్వి అండర్–9 బాలికల విభాగంలో ఐదో స్థానం, వి.తనూజసాయి అండర్–11 బాలికల క్వాడ్ విభాగంలో నాల్గవ స్థానం, కె.దినేష్‌కుమార్ అండర్–14 బాలుర క్వాడ్ విభాగంలో నాల్గవ స్థానం సాధించారు. జాతీయ పోటీల్లో సత్తా చాటిన క్రీడాకారులను రైల్వే సీనియర్ డీపీవో బాలమురళీధర్, వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, కోచ్ ఎం.డి.ఖాజా అభినందించారు.

వివాహిత మృతి కేసులో అత్తింటివారికి జైలు శిక్ష

పెనమలూరు: కానూరులో కొద్ది సంవత్సరాల క్రితం వివాహిత మృతి చెందిన కేసులో కోర్టు అత్తింటివారికి జైలు శిక్ష విధిస్తూ శుక్రవారం తీర్పు ఇచ్చింది. పెనమలూరు సీఐ ఆర్.గోవిందరాజు తెలిపిన వివరాల ప్రకారం తురకపాలెంకు చెందిన యార్లగడ్డ చరిష్మా 2011లో చల్లపల్లి మండలం పెదమాజేరుకు చెందిన యార్లగడ్డ లీలాకృష్ణను వివాహం చేసుకుంది. వీరు కానూరు వృద్ధుల ఆశ్రమం వద్ద కాపురం పెట్టారు. అయితే అత్తింటివారి వరకట్నం వేధింపుల కారణంగా చరిష్మా 2015 డిసెంబర్‌లో బలవన్మరణం చేసుకుంది. ఈ మేరకు సూసైడ్ నోట్ కూడా మృతురాలు రాసింది. ఈ ఘటనపై మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు చరిష్మా భర్త లీలాకృష్ణ, అత్త రత్నకుమారి, మామ శివరామప్రసాద్ మరో నలుగురు బంధువుల పై కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై అప్పటి ఈస్టుజోన్ ఏసీపీ విజయభాస్కర్ విచారణ చేసి అన్ని ఆధారాలు కోర్టుకు సమర్పించారు. దీనిపై విచారించిన విజయవాడ మహిళా కోర్టు భర్తకు ఏడు సంవత్సరాలు, అత్త,మామలకు రెండు సంవత్సరాల చొప్పున జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. మిగతా వారిని నిర్దోషులుగా ప్రకటించింది.

27న కృష్ణాజిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు

విజయవాడ స్పోర్ట్స్: ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ(శాప్) లీగ్ అథ్లెటిక్స్ స్త్రీ, పురుషుల కృష్ణాజిల్లా స్థాయి పోటీలను కంకిపాడు మండలం ఈడ్పుగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 27వ తేదీన నిర్వహిస్తున్నట్లు కృష్ణాజిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అథ్లెటిక్స్ కోచ్ జె.వరలక్ష్మి తెలిపారు. 100, 400, 1500 మీటర్ల రన్నింగ్, షాట్‌పుట్, లాంగ్ జంప్ విభాగాల్లో ఆ రోజు ఉదయం 10 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయన్నారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఆధార్ కార్డుతో ఎంపిక ప్రాంగణంలో సంప్రదించాలన్నారు. పోటీల్లో అత్యంత ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేస్తామన్నారు. ఎంపికైన జట్లు ఈ నెల 29వ తేదీన కాకినాడ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ప్రాంగణంలో జరిగే శాప్ లీగ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తాయన్నారు.

దేశ సుస్థిర అభివృద్ధికి యువ మేధాశక్తి అవసరం

తాడేపల్లిరూరల్: కేఎల్ విశ్వవిద్యాలయం 12వ స్నాతకోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా భారత శాస్త్ర సాంకేతిక విభాగం కార్యదర్శి డాక్టర్ ఎస్.చంద్రశేఖర్ ప్రసంగిస్తూ నూతన ఆవిష్కరణలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ అవసరాలకు ఉపయోగపడే పరిశోధనలు అవసరమన్నారు. కేఎల్‌యూ అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలో యువత నూతన పరిశ్రమల స్థాపనకు కేఎల్‌యూ ప్రత్యేకమైన దిశగా మారిందన్నారు. ఉపకులపతి డాక్టర్ జి.పార్థసారథివర్మ, గౌరవ అతిథిగా విచ్చేసిన కామేష్ ముళ్ళపూడి, భారతీయ చలనచిత్ర పరిశ్రమ సంగీత దర్శకులు సాలూరి కోటేశ్వరరావు (కోటి) మాట్లాడారు. అనంతరం 2021–22 విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణులైన 3694 మందికి, 287 మంది పీజీ విద్యార్థులకు, 129 మంది పీహెచ్‌డీ విద్యార్థులకు డిగ్రీలను ప్రదానం చేశారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 28 మందికి బంగారు, 26 మందికి రజత పతకాలను, నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కేఎల్‌యూ అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కోనేరు రాజా హరీన్, ప్రొ వైస్ చాన్సలర్ డాక్టర్ కెఎస్ జగన్నాథరావు, డాక్టర్ ఎన. వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. జగదీష్, విశ్వవిద్యాలయ డీన్‌లు, అసోసియేట్ డీన్‌లు, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



సంగీత దర్శకుడు కోటిని సత్కరిస్తున్న కేఎల్‌యూ అధ్యక్షుడు సత్యనారాయణ

దుర్గమ్మ సన్నిధిలో బంగారం చోరీ

భక్తురాలికి చెందిన 80 గ్రాముల బంగారం, రూ.15 వేల నగదు అపహరణ

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): దుర్గమ్మ దర్శనానికి వచ్చిన ఒక భక్తురాలి బ్యాగ్‌లో వజ్రాలు పొదిగిన 80 గ్రాముల బంగారం, రూ.15 వేల నగదు చోరీ చేసిన సంఘటన శుక్రవారం స్థానికంగా సంచలనం సృష్టించింది. హైదరాబాద్‌కు చెందిన ఫుట్‌వేర్ వ్యాపారి నరేష్‌కుమార్‌గుప్తా కుటుంబం వారం రోజుల క్రితం గురునానక్ కాలనీలో ఉంటున్న బంధువులింటికి వచ్చారు. వారంతా కలిసి శుక్రవారం దుర్గమ్మ దర్శనం నిమిత్తం ఇంద్రకీలాద్రికి చేరుకున్నారు. అమ్మవారి అంతరాలయం ఎదురుగా ఉండే రావిచెట్టు వద్ద నమస్కరించి బయటకు వచ్చిన సమయంలో నరేష్‌కుమార్‌గుప్తా భార్య చేతికి ఉన్న హ్యాండ్‌బ్యాగ్ సైడ్ జిప్ కొంతమేర తీసి ఉంది. దాంతో అనుమానం వచ్చి లోపల చూడగా అందులో ఉండాల్సిన పర్సులోని 40 గ్రాముల వజ్రాలతో పొదిగిన బంగారపు చెవి దిద్దులు, మరో 40 గ్రాముల బరువైన గాజు, రూ.16 వేల నగదు కనిపించకుండా పోయాయి. విషయం తెలిసి వన్‌టౌన్ సీఐ సురేష్‌రెడ్డి తన సిబ్బందితో కొండపైకి చేరుకుని విచారణ మొదలు పెట్టారు. సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు మొదలు పెట్టారు. పోయిన వస్తువులలో వజ్రాలతో పొదిగిన బంగారు ఆభరణాలకు సంబంధించి ఫిర్యాదుదారులు సరైన పత్రాలు చూపించకపోవటంతో పోయిన సొత్తు రూ.4లక్షలుగా ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిసింది. పోలీసులు కొంతమంది అనుమానితులను ప్రశ్నించారు. బాధిత కుటుంబం ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నారు. మరో కేసులో దుర్గగుడిలో కొబ్బరికాయలు కొట్టే ప్రదేశంలో ఒక భక్తురాలి చేతికి ఉన్న వెండి ఉంగరం కింద పడిపోయింది. అక్కడ కొబ్బరికాయలు కొడుతున్న కాంట్రాక్ట్ సిబ్బంది ఒకరు దానిని జేబులో వేసుకొని ముందుకు వెళ్లినట్లు సీసీ కెమెరాలో రికార్డ్ అయింది. ఆ వ్యక్తిని వన్‌టౌన్ పోలీసులు స్టేషన్‌కు తరలించారు.

క్లుప్తంగా

చెస్ రాష్ట్ర జట్టులో నగర క్రీడాకారుడు



విజయవాడ స్పోర్ట్స్: స్కూల్ గేమ్స్ అండర్-19 చదరంగం బాలుర రాష్ట్ర జట్టులో నగర క్రీడాకారుడు సరగడ అశోక్‌కుమార్ స్థానం దక్కించుకున్నాడు. ఈ నెల 21, 22 తేదీల్లో భీమవరంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో 6/5 పాయింట్లు సాధించి టోర్నీ రన్నర్‌గా నిలిచాడు. అనంతరం జరిగిన రాష్ట్ర జట్ల ఎంపిక పోటీల్లో అత్యంత ప్రతిభ కనబర్చి జట్టులో స్థానం సాధించాడు. అశోక్‌కుమార్‌ను శ్రీరామ్ చెస్ అకాడమీ చైర్మన్, ది విజయవాడ చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు అక్బర్‌బాషా, డైరక్టర్, కోచ్ పి.ముసలయ్య అభినందించారు. వన్‌టౌన్‌లోని ఎస్‌కేపీవీవీ హిందూ హైస్కూల్లో టెన్త్ చదువుతున్న అశోక్ ఐదేళ్లుగా చెస్‌లో శిక్షణ పొందుతున్నాడు.

సమస్యల పరిష్కారానికి 25 మంది పోలీసుల వినతి



విజయవాడ స్పోర్ట్స్: పోలీస్ సంక్షేమ దినోత్సవం పురస్కరించుకుని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీ టి.కె.రాణాకు 25 మంది పోలీసు అధికారులు, సిబ్బంది వినతిపత్రాలను శుక్రవారం అందజేశారు. విధి నిర్వహణలో నిత్యం ఎదురవుతున్న సమస్యలు, బదిలీలు, సర్వీసుకు సంబంధించిన సమస్యలను వారు సీపీ దృష్టికి తీసుకొచ్చారు. సీపీ రాణా మాట్లాడుతూ పోలీసు అధికారులు, సిబ్బంది ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు.

నాగమానసాదేవికి దీపాలతో ప్రత్యేక పూజలు



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): అమావాస్య మూలానక్షత్రం సందర్భంగా లెనిన్ సెంటర్‌లోని నాగమానసాదేవికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మహిళా భక్తులు శ్రీనాగమానసాదేవికి ఆవునెయ్యితో దీపాలు వెలిగించి హారతి ఇచ్చారు. ఓం శ్రీ షిర్డీ నాగసాయిబాబా-నాగమానసాదేవి మందిరానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. కాలసర్ప దోషం, కుజదోషం ఉన్నవారు నెల రోజులుగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఆవు నెయ్యితో ఐశ్వర్య దీపాన్ని సమర్పించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు సుధాస్వామి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మహిళా భక్తులకు గాజులు, పసుపు, కుంకుమ పంపిణీ చేశారు.

చీఫ్ ఇంజినీర్‌గా శివప్రసాద్‌రెడ్డికి పదోన్నతి



రామవరప్పాడు: ఏపీసీపీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.శివప్రసాద్‌రెడ్డికి చీఫ్ ఇంజినీర్‌గా పదోన్నతి కల్పిస్తూ శుక్రవారం సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జె.పద్మజనార్ధనరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. వీటి ప్రకారం శివప్రసాద్‌రెడ్డి 15 రోజులలోపు బాధ్యతలు స్వీకరించాల్సి ఉంది.

ప్రజలకు పారదర్శకంగా పథకాలు

- గడువులోగా రిటైనింగ్ వాల్ పూర్తి చేసిన ఘనత సీఎం జగనన్నదే
- వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్



లబ్ధిదారులకు పథకాల పత్రాలను అందజేస్తున్న దేవినేని అవినాష్

కృష్ణలంక(విజయవాడతూర్పు): పారదర్శకంగా ప్రజలకు పథకాలు అందజేస్తున్నారని, రిటైనింగ్ వాల్‌ను గడువులోపు పూర్తి చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ 'తూర్పు' ఇన్‌చార్జి దేవినేని అవినాష్ తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాణిగారితోట, 17వ డివిజన్‌లోని 80వ వార్డు సచివాలయం పరిధిలో 184 ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి వివరాల కరపత్రాలు అందజేశారు. స్థానిక సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ రాజశేఖరరెడ్డి మీద అభిమానం చూపించే ఈ ప్రాంతవాసులు అదే ప్రేమ, అభిమానం నేడు ఆయన తనయుడు సీఎం జగన్‌పై చూపిస్తూ పార్టీకి అండగా నిలిచారన్నారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని కూడా పూర్తి చేశారన్నారు. ఇటీవల 5 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చినా ముంపు ప్రాంత ప్రజలు ధైర్యంగా ఉన్నారంటే అది జగన్‌మోహన్‌రెడ్డి చలవేనని చెప్పారు. వైఎస్సార్ సీపీకి మద్దతుగా నిలిచినందుకు గత టీడీపీ ప్రభుత్వంలో ఈ ప్రాంతాన్ని, ప్రజలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. రిటైనింగ్ వాల్ పేరుతో నాసిరకం పనులు చేసి ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఆయన బినామీలకు నిధులు దోచిపెట్టారని విమర్శించారు. జగనన్న కేవలం అవసరమైన మేరకు మాత్రమే ఇల్లు ఖాళీ చేయించి వారికి వసతులతో నిర్మించిన ఇళ్లను ఉచితంగా ఇచ్చారని, అది తమ ప్రభుత్వ చిత్తశుద్ధి అన్నారు. ఇప్పుడు టీడీపీ నాయకులు ఇదేమి ఖర్మ అంటూ మరో కొత్త నాటకానికి తెరతీశారని, ప్రజలు మాకు ఇదేమి ఖర్మ మీతో అని అనుకొంటున్నారని ఎద్దేవా చేశారు. మీరు ఎన్ని డ్రామాలు ఆడినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, వారి సంపూర్ణ మద్దతు వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే అని ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో 17వ డివిజన్ కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, నాగవంశ కార్పొరేషన్ చైర్‌పర్సన్ బొడ్డు అప్పలకొండమ్మ, నాగవంశ కార్పొరేషన్ డైరక్టర్ సుజాత, వైఎస్సార్ సీపీ నాయకులు వెంకటేశ్వరావు, దామోదర్, తిరుపతిరెడ్డి, సుధాకర్, గీతా కుమారి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులకు హక్కులపై అవగాహన ఉండాలి



సదస్సులో మాట్లాడుతున్న ఆస్రా జాతీయ అధ్యక్షుడు తరుణ్ కాకాని

లబ్బీపేట(విజయవాడతూర్పు): వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఆస్రా(అడ్వకేట్స్ అసోసియేషన్స్ ఫర్ సోషల్ రెస్పాన్సిబులిటీ అండ్ సోషల్ ఎవేర్‌నెస్) జాతీయ అధ్యక్షుడు తరుణ్ కాకాని అన్నారు. ఈ నెల 24 జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం నలంద డిగ్రీ కళాశాలలో వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. తరుణ్‌కాకాని మాట్లాడుతూ వినియోగదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సవివరంగా, ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. బ్యాంకింగ్ సేవల్లోనూ, పెట్రోలు బంకుల్లో, హాస్పటల్స్, బంగారు ఆభరణాల కొనుగోలు చేసేటప్పుడు, రియల్‌ఎస్టేట్ రంగంలో, వివిధ వస్తువులు కొనుగోలు చేస్తున్నప్పుడు ధరలు ఎలా చెల్లించాలో అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ఆస్రా ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షురాలు చెరుకూరి శిరీష, కార్యదర్శి ప్రకాష్, కళాశాల ప్రిన్సిపాల్ ఎం అనురాధ, కమ్యూనికేషన్ స్కిల్స్ హెచ్ఓడీ బి రజనిప్రదీప తదితరులు పాల్గొన్నారు.

క్యాట్ ఫలితాల్లో నగర విద్యార్థుల ప్రతిభ



నెల్లూరి సంజీవన్

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఐఐఎం విద్యా సంస్థలో ప్రవేశానికి నిర్వహించిన క్యాట్ 2022(కామన్ అడ్మిన్ టెస్టు)లో నగర విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచినట్లు టైమ్ సంస్థ డైరెక్టర్ పీవీ నరసింహారావు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా మహాత్మాగాంధీ రోడ్డులోని తమ కార్యాలయంలో శుక్రవారం ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. ఆయన మాట్లాడుతూ శ్రీనివాసనగర్ బ్యాంక్‌కాలనీకి చెందిన నెల్లూరి సంజీవన్ 99.66 పర్సంటైల్‌తో రాష్ట్రంలోనే అగ్రస్థానం సాధించాడన్నారు. మరో విద్యార్థి బీఏవీఎస్ఆర్ గుప్తా 99.23తో, ఆర్ విష్ణు విశాల్ 99.02తో, షుబమ్ 99.01 సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో టైమ్ సంస్థ ఫ్యాకల్టీ నువ్వుల విజయరాజు, తోట సత్యనారాయణ, కె. సుబ్బయ్య, డి.నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన పెంపొందించుకోవాలి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు

కృష్ణలంక(విజయవాడతూర్పు): ట్రాఫిక్ రూల్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని కాపు కార్పొరేషన్ చైర్మన్, 20వ డివిజన్ కార్పొరేటర్ అడపా శేషు అన్నారు. కృష్ణలంక శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా శుక్రవారం ట్రాఫిక్ ఎవేర్‌నెస్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడపా శేషు మాట్లాడుతూ విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకుని వాటిని పాటించి ఇతరులకు అవగాహన కల్పించాలన్నారు. స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కె.మహాలక్ష్మి మాట్లాడుతూ ట్రాఫిక్‌లో పాటించాల్సిన నియమ నిబంధనలు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించి పలు వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అకడమిక్స్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏజీఎం ఎం.మురళీకృష్ణ, ఆర్ఐ జె.రాజేష్, అకడమిక్ డీన్ కె.రాము తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలివే

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): రింగ్ రోడ్డు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఏపీసీపీడీసీఎల్ గుణదల డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు పి.హరిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆచార్య రంగానగర్, కళానగర్, ఎస్‌బీహెచ్ కాలనీ, మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీల్లో విద్యుత్ ఉండదని పేర్కొన్నారు. శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీలో శనివారం ఉదయం 8 నుంచి 10.30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని తెలిపారు.

26న 'రాష్ట్రాల హక్కులపై కేంద్రం దాడి' సదస్సు

కృష్ణలంక(విజయవాడతూర్పు): మాకినేని బసవపున్నయ్య 108వ జయంతిని పురస్కరించుకుని ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 26వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు రాష్ట్రాల హక్కులపై కేంద్రం దాడి అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నామని విజ్ఞాన కేంద్రం కార్యదర్శి పి.మురళీకృష్ణ తెలిపారు. గవర్నర్‌పేటలోని ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో మురళీకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులపై దాడి చేస్తున్న నేపథ్యంలో రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న తీరు లాంటి అంశాలపై సదస్సు ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో ఎం.బి.విజ్ఞాన కేంద్రం బాధ్యులు క్రాంతికుమార్, గుండు నారాయణ, డి.వి.రాజు పాల్గొన్నారు.

భక్తితో సేవిస్తే కష్టాలు దూరం

మధురానగర్(విజయవాడసెంట్రల్): రంగనాథ స్వామిని భక్తితో సేవిస్తే సకల కష్టాలు తీరుతాయని ఎమ్మెల్యే, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ మల్లాది విష్ణు అన్నారు. ముత్యాలంపాడు సాయిబాబా మందిరంలో శుక్రవారం ధనుర్మాసోత్సవాల్లో పూజలు చేశారు. వాసుదేవానందగిరి స్వామీజీ పాల్గొన్నారు.

విలక్షణ నటుడు కైకాల

ఏపీఎఫ్‌డీసీ ఎండీ విజయ్‌కుమార్ రెడ్డి సంతాపం

సాక్షి, అమరావతి: పౌరాణిక, సాంఘిక, జానపద చిత్రాలోల నటించిన విలక్షణమైన నటుడిగా నవరస నటనా సార్వభౌముడిగా ప్రసిద్ధ సినీ నటుడు కైకాల సత్యనారాయణ పేరు ప్రఖ్యాతలు గడించారని ఏపీ చలన చిత్ర, టీవీ, నాటక రంగ అభివృద్ధి మేనేజింగ్ డైరెక్టర్ టి.విజయకుమార్ రెడ్డి తెలిపారు.తెలుగు సినీ రంగానికి ఎనలేని సేవ చేసిన కైకాల మృతిపై శుక్రవారం ఓ ప్రకటనలో సంతాపాన్ని వ్యక్తం చేశారు. రఘుపతి వెంకయ్య అవార్డు, నంది అవార్డులను గెలుచుకున్న కైకాల సత్యనారాయణ నాటక రంగం పునాదిగా నటనా జీవితాన్ని ప్రారంభించి 750కి పైగా చిత్రాల్లో అనేక విలక్షణ పాత్రల్లో అశేష ప్రేక్షకులను అలరించారని ఎఫ్‌డీసీ ఎండీ పేర్కొన్నారు. కైకాల కుటుంబ సభ్యులకు విజయకుమార్ రెడ్డి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

విద్యావ్యవస్థకు ప్రాణం పోస్తున్న సీఎం జగన్

ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎస్ మారేష్

సాక్షి,అమరావతి: విద్యా వ్యవస్థకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రాణం పోస్తున్నారని ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎస్.మారేష్ పేర్కొన్నారు. ఏపీ బీసీ సంఘం రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఏపీలో విద్యావ్యవస్థ అమలవుతున్న తీరుతెన్నులపై చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 8వ తరగతి చదువుతున్న బలహీన వర్గాల పేద విద్యార్థులకు సాంకేతికతో కూడినటువంటి విద్యను అందించాలని ఉద్దేశంతో ట్యాబులను పంపిణీ చేయడం హర్షించ దగ్గ విషయమని తెలిపారు. దీనిని కూడా ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా రాజకీయం చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో పలువురు బీసీ సంఘం నేతలు మేధావులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని ఆటోడ్రైవర్‌కు గాయాలు

కృష్ణలంక(విజయవాడతూర్పు): లారీ ఢీకొనడంతో ఆటోడ్రైవర్ గాయపడిన ఘటన కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పశ్చిమగోదావరి జిల్లా గణపవరం మండలానికి చెందిన కుంభ వెంకన్న ఆటోలో నాటుకోళ్లు అమ్ముతుంటాడు. ఈ క్రమంలో శుక్రవారం మధ్యాహ్నం సుమారు ఒంటి గంట సమయంలో అతను భార్యతో కలిసి తన ఆటోలో గుంటూరు వైపు నుంచి నగరంలోకి వారధి మీదుగా వెళ్తున్నాడు. ఆ సమయంలో వెనుక నుంచి వేగంగా వస్తున్న లారీ ఆటోను ఢీకొట్టింది. ఆటో పల్టీ కొట్టడంతో ఆటో నడుపుతున్న వెంకన్న స్వల్పంగా గాయపడ్డాడు. బాధితుని ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పురోగతిలో గృహ నిర్మాణ రంగం



ప్రాపర్టీ షో ప్రారంభిస్తున్న రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ మల్లాది విష్ణు

లబ్బీపేట(విజయవాడతూర్పు): పురోగతిలో గృహ నిర్మాణ రంగం పయనిస్తోందని ఏపీ ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. మహాత్మాగాంధీ రోడ్డులోని శేషసాయి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన నేరెడ్కో 9వ ప్రాపర్టీ షోను శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల మాదిరిగానే రియల్ ఎస్టేట్ రంగం కరోనా కష్టాలు నుంచి బయటపడి అభివృద్ధి దిశగా వెళ్తోందన్నారు. సొంత ఇల్లు ఏర్పాటు చేసుకోవాలనే కాంక్ష ప్రజల్లో మొదలైందని, ఈ తరుణంలో నేరెడ్కో ప్రాపర్టీ షో ప్రదర్శన ఏర్పాటు చేయడం ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. నిర్మాణ రంగానికి చెందినవన్నీ ఒకే చోట చేర్చితే వినియోగదారులకు ఉపయుక్తమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్, నేరెడ్కో ఏపీ చైర్మన్ జి.హరిబాబు, ప్రెసిడెంట్ నగేష్, ప్రధాన కార్యదర్శి సీతారామయ్య, విజయవాడ శాఖ అధ్యక్ష కార్యదర్శులు అమర్నాథ్, జి.హరిప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రాపర్టీ షో శని, ఆదివారాల్లో కూడా కొనసాగనుంది.

ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు



సిటిజన్స్ హైస్కూల్‌లో సెమీక్రిస్మస్ వేడుకలు



ఎస్ఎస్ఎంలో చిన్నారుల క్రిస్మస్ గీతాలాపన

పటమట(విజయవాడతూర్పు): పటమట ఎస్ఎస్ఎం స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రాంగణంలో జరిగిన వేడుకల్లో ప్రిన్సిపాల్ రాయప్పరెడ్డి, కరస్పాండెంట్ మౌంట్ ఫోర్ట్ మాట్లాడారు. ఈ సందర్భంగా జీసెస్ జనన విశిష్టతను వివరించేలా నాటకం, బైబిల్ పఠనం, గీతాలాపనలతో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బాలారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గుణదల: గురునానక్‌కాలనీలోని సిటిజన్స్ హైస్కూల్లో సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రీస్తు జనన విశిష్టత తెలిపేలా చిన్నారుల ప్రదర్శన ఆకట్టుకుంది. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జి.లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): విద్యార్థులు చిన్నతనం నుంచే తోటి వారికి సేవ చేసే గుణాన్ని అలవాటు చేసుకోవాలని గురుకుల్ ప్లే స్కూల్ ప్రిన్సిపాల్ విజయ చెప్పారు. ప్రజాశక్తి నగర్‌లోని స్కూల్ ఆవరణలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు స్కూల్ ప్రతినిధులు విజయ్‌రామ్, నరసింహారావు బహుమతులు అందజేశారు.

యువతికి అరుదైన గుండె శస్త్ర చికిత్స



అరుదైన గుండె ఆపరేషన్‌చేసిన యువతి(కుడివైపు)తో డాక్టర్ వరుణ్

లబ్బీపేట(విజయవాడతూర్పు): మూడేళ్ల వయస్సులో శస్త్ర చికిత్స చేసి మార్చిన గుండె పుపుస మహాధమని కవాటం(పల్మనరీ స్టీనోసిస్) మళ్లీ రిపేరు కావడంతో అరుదైన కీ హోల్ సర్జరీతో రెండవసారి రీప్లేస్‌మెంట్‌ను విజయవంతంగా చేసినట్లు కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ గుంటూరు వరుణ్ తెలిపారు. బెంజిసర్కిల్ సమీపంలోని తన ఆస్పత్రిలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన 18 ఏళ్ల యువతికి పుట్టుకతోనే గుండె దిగువ భాగంలో ఉండే రెండు గదుల మధ్య గోడకు రంధ్రంతో పాటు, పుపుస మహాధమని కవాటం మూసుకుపోయి ఉండటంతో మూడేళ్ల వయస్సులో శస్త్ర చికిత్స చేసి సరిచేసినట్లు తెలిపారు. చిన్నతనంలో రిపేర్ చేసిన పల్మనరీ ఆర్టరీ వాల్వ్ వివిధ కారణాలతో తిరిగి పాడైనట్లు తెలిపారు. దీంతో గుండె నుంచి చెడు రక్తాన్ని ఊపిరి తిత్తులకు చేరవేసి వెనక్కి రాకుండా మూసుకు పోవాల్సిన కవాటం నుంచి రక్తం లీక్ అవుతున్నట్లు తెలిపారు. దీంతో రెండు అడుగులు వేసినా ఆయాసం, ఆహారం తీసుకోక పోవడం, బరువు తక్కువగా ఉండటంతో చికిత్స కోసం తమ వద్దకు వచ్చినట్లు తెలిపారు. కాంప్లెక్స్ ఆపరేషన్ అయినప్పటికీ కీ హోల్ పద్ధతిలో విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఆపరేషన్ తర్వాత 24 గంటల్లో వెంటిలేటర్ తొలగించామని, మూడు రోజుల్లో డిశ్చార్జి చేసినట్లు ఆయన తెలిపారు. ఇది అత్యంత అరుదైన శస్త్ర చికిత్సగా పేర్కొన్నారు.

క్రిస్మస్ వేడుకలకు సర్వం సిద్ధం



మేరీమాత పుణ్యక్షేత్ర ఆవరణలో పందిరి

గుణదల (విజయవాడ తూర్పు): క్రిస్మస్ వేడుకలకు గుణదల మేరీమాత పుణ్యక్షేత్రం సిద్ధమైంది. ఆదివారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని మేరీమాత ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు పూర్తయ్యాయి. సమష్టి దివ్య బలి పూజ సమర్పించడానికి ప్రత్యేక వేదిక ఏర్పాటు చేశారు. మేరీమాత ఉత్సవ విగ్రహం వద్ద భక్తులు తిలకించడానికి వీలుగా పశువుల పాక నమూన ఏర్పాటు చేశారు. శనివారం రాత్రి 9 గంటల నుంచీ క్రిస్మస్ వేడుకలు ప్రారంభమవుతాయని గుణదల పుణ్యక్షేత్ర రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజ్ తెలిపారు.

• భాషా వైభవం



స్టాల్‌లో పుస్తకాన్ని తిలకిస్తున్న దృశ్యం



గ్రంథావిష్కరణ చేస్తున్న మాజీ సీజేఐ వెంకటరమణ, మండలి బుద్ధప్రసాద్, గరికిపాటి నరసింహారావు , పుస్తక రచయితలు శివరామ మిట్టల్ , వేణుగోపాల్ తదితరులు



కొత్తవెలుగు అద్భుతావధానంలో మాట్లాడుతున్న పాలపర్తి శ్యామలానంద ప్రసాద్



అతి పెద్ద కలాన్ని తిలకిస్తున్న విద్యార్థులు

కృష్ణా జిల్లా రచయితల సంఘం సహకారంతో ప్రపంచ తెలుగు రచయితల సంఘం రెండు రోజులపాటు నిర్వహించే 5వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు శుక్రవారం సిద్ధార్థ కళాశాలలో ఆదికవి నన్నయ్య వేదిక మీద ప్రారంభమయ్యాయి. భాషా సదస్సులు, పుస్తక ఆవిష్కరణలు, కవి సమ్మేళనాలు జరిగాయి. భాషే శ్వాసగా భావించాలని వక్తలు సూచించారు. భాషా వైభవాన్ని చాటారు. పలు పుస్తకాలను ఆవిష్కరించారు. పలువురు ప్రముఖులను సత్కరించారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, భారత మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ, ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షుడు బుద్ధప్రసాద్, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత ఆచార్యకొలకలూరి ఇనాక్, ప్రపంచ రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు , ప్రధాన కార్యదర్శి జీవీ పూర్ణచందు తదితరులు పాల్గొన్నారు.

-సాక్షి ఫొటోగ్రాఫర్ విజయవాడ

స్థిరంగా వాయుగుండం

- దక్షిణకోస్తా, సీమలకు తేలికపాటి వర్షాలు
- జి.మాడుగులలో 4.1 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత



సాక్షి, విశాఖపట్నం/సాక్షి, పాడేరు: నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం స్థిరంగా కొనసాగుతోంది. ఇది తూర్పు ఈశాన్య దిశగా గంటకు 15 కిలోమీటర్ల వేగంతో కదులుతోంది. ఈ వాయుగుండం తమిళనాడులోని నాగపట్నానికి తూర్పున 570 కి.మీ.లు, చెన్నైకి తూర్పు ఆగ్నేయంగా 600 కి.మీ.ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది అదే ప్రాంతంలో నెమ్మదిగా పశ్చిమ నైరుతి దిశలో కదులుతూ రానున్న 24 గంటల్లో శ్రీలంక మీదుగా కొమరిన్ వైపు వెళుతుందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) శుక్రవారం రాత్రి నివేదికలో తెలిపింది. మరోవైపు రాష్ట్రంపైకి ఈశాన్య గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రానున్న రెండు రోజులు దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమల్లో ఒకటి, రెండు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ఉత్తర కోస్తాంధ్రలో పొడి వాతావరణం ఉంటుందని పేర్కొంది.

క్షీణిస్తున్న రాత్రి ఉష్ణోగ్రతలు...

మరోవైపు రాష్ట్రంలో రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా క్షీణిస్తున్నాయి. ప్రజలను చలి గజగజ వణికిస్తోంది. గురువారం రాత్రి రాష్ట్రంలోనే అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగులలో 4.1 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. అరకు 4.9 డిగ్రీలు, పాడేరు 5.6 డిగ్రీలు, కురుపాం (పార్వతీపురం మన్యం జిల్లా) 11.1డిగ్రీలు, గొలుగొండ (అనకాపల్లి జిల్లా) 12.3 డిగ్రీలు, బెలుగుప్ప (అనంతపురం) 12.3 డిగ్రీలు, పెదతిప్పసముద్రం (అన్నమయ్య) 12.3 డిగ్రీలు, మంత్రాలయం (కర్నూలు) 12.7డిగ్రీలు, రామభద్రాపురం (విజయనగరం) 12.7డిగ్రీలు, సోమల (చిత్తూరు) 13.1డిగ్రీలు, టి.నర్సాపురం (ఏలూరు) 14డిగ్రీలు, మద్దూరు (వైఎస్సార్ జిల్లా) 14 డిగ్రీల చొప్పున రాత్రి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

మార్గదర్శి చిట్‌ఫండ్ చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తోంది

- ప్రజల నుంచి సేకరిస్తున్న సొమ్మును అనుబంధ కంపెనీలకు మళ్లిస్తోంది
- ఇలా చేయడం చట్టాన్ని, ప్రజలను మోసం చేయడమే
- ఇటీవల చాలా కంపెనీలు ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డాయి
- అలాంటి పరిస్థితి ప్రజలకు రాకూడదనే మార్గదర్శి విషయంలో చర్యలు
- రిజిస్ట్రార్‌కు సమర్పించాల్సిన వివరాలనూ ఇవ్వడంలేదు
- చట్టమే వర్తించదన్నట్లు మార్గదర్శి వ్యవహరిస్తోంది
- హైకోర్టుకు నివేదించిన రాష్ట్ర ప్రభుత్వం



సాక్షి, అమరావతి : చిట్‌ఫండ్ చట్టం నిబంధనలను అనుసరించనందుకు తమకు ఎలాంటి పెనాల్టీ విధించకుండా, అధికారులు చట్ట నిబంధనల ప్రకారం నడుచుకునేలా ఆదేశించాలంటూ మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ హైకోర్టులో దాఖలు చేసిన అనుబంధ వ్యాజ్యాల్లో వాదనలు శుక్రవారం ముగిశాయి. తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు న్యాయస్థానం ప్రకటించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

తమ వ్యవహారంలో అధికారులు నిబంధనల మేరకు నడుచుకునేలా ఆదేశాలు జారీ చేయాలంటూ మార్గదర్శి చిట్‌ఫండ్ సంస్థ అధీకృత అధికారి బి.శ్రీనివాసరావు దాఖలు చేసిన పిటిషన్, అనుబంధ వ్యాజ్యాలపై జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి శుక్రవారం విచారణ జరిపారు. ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎస్.శ్రీరామ్ వాదనలు వినిపిస్తూ.. మార్గదర్శి చిట్‌ఫండ్ సంస్థ చట్ట నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తుండటం వల్లే సోదాలు చేపట్టామన్నారు. ఇటీవల చాలా కంపెనీలు ప్రజల నుంచి సేకరిస్తున్న సొమ్ము విషయంలో ఆర్థిక అవకతవకలకు పాల్పడుతున్నాయని, అలాంటి పరిస్థితులు ప్రజలకు రాకూడదన్న ఉద్దేశంతోనే మార్గదర్శి వ్యవహారంలో చర్యలు చేపట్టామన్నారు. ప్రజల నుంచి చిట్ రూపంలో సేకరించిన డబ్బును ఓ ప్రత్యేక ఖాతాలో జమ చేయాలని, మార్గదర్శి అందుకు విరుద్ధంగా కార్పొరేట్ ఖాతాలో జమ చేస్తోందని తెలిపారు. ఆ సొమ్మును ఉషాకిరణ్ మూవీస్, ప్రియా ఫుడ్స్, ఉషోదయా పబ్లికేషన్స్, రమాదేవి ట్రస్ట్ వంటి అనుబంధ కంపెనీలకు, ఇతర అవసరాలకు మళ్లిస్తోందని, ఎన్నో ఏళ్ల నుంచి ఈ తంతు సాగుతోందని నివేదించారు. ఇది ప్రజలను, చట్టాన్ని మోసం చేయడమేనన్నారు. ప్రతి చిట్ ఆస్తి, అప్పుల పట్టీని రిజిస్ట్రార్‌కు సమర్పించాలని, మార్గదర్శి ఆ పని కూడా చేయడంలేదని చెప్పారు. ప్రజలు ఏ రకంగానూ మోసపోకూడదనే ఉద్దేశంతోనే మార్గదర్శి రికార్డులన్నింటినీ పరిశీలిస్తున్నామని, చిట్‌ఫండ్ కంపెనీ రికార్డులను పరిశీలించే అధికారం అధికారులకు ఉందని తెలిపారు. మార్గదర్శి హెడ్ ఆఫీస్ హైదరాబాద్‌లో ఉంది కాబట్టి ఏపీలోని ఆ సంస్థ కార్యాలయాల్లో సోదాలు చేయకూడదనడం విడ్డూరంగా ఉందన్నారు. ఏ చట్ట నిబంధనలూ వర్తించవన్నట్లు మార్గదర్శి వ్యవహరిస్తోందన్నారు. కొత్త చిట్ ప్రారంభించేందుకు అనుమతి కోరుతూ ప్రతిపాదనలు సమర్పించినప్పుడు పాత చిట్ రికార్డులు పరిశీలించే అధికారం రిజిస్ట్రార్‌కు ఉందన్నారు. కొత్త చిట్‌కు అనుమతివ్వాలా లేదా అన్నది పూర్తిగా రిజిస్ట్రార్ విచక్షణపై ఆధారపడి ఉంటుందన్నారు. చిట్‌కు అనుమతివ్వాలని రిజిస్ట్రార్‌ను ఆదేశించడానికి వీల్లేదన్నారు. ప్రజల క్షేమం కోసం తీసుకుంటున్న చర్యలు కక్ష సాధింపు ఎలా అవుతుందని అన్నారు. రికార్డులు అడుగుతుంటే కుంటి సాకులతో తప్పించుకుంటున్నారని వివరించారు. రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ వద్ద అన్ని డాక్యుమెంట్లను సమర్పించిన తరువాత వ్యాపారం కొనసాగించవచ్చని చెప్పారు. ఈ కేసులో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వొద్దని ఆయన కోర్టును అభ్యర్థించారు.

అంతకు ముందు మార్గదర్శి తరఫున సీనియర్ న్యాయవాది బి.ఆదినారాయణరావు వాదనలు వినిపిస్తూ.. రిజిస్ట్రార్ నిబంధనల ప్రకారం నడుచుకోవడంలేదన్నారు. కార్పొరేట్ ఆఫీస్, బ్రాంచ్ ఆఫీసుల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను కోరజాలరన్నారు. చిట్ డబ్బుపై సెక్యూరిటీ మొత్తాన్ని రిజిస్ట్రార్ వద్ద జమ చేస్తున్నామని తెలిపారు. ఫోర్‌మెన్ సెక్యూరిటీ ఇవ్వాలని చట్టంలో ఎక్కడా లేదన్నారు. ఎలాంటి ఫిర్యాదు లేకపోయినా అధికారులు సోదాల పేరుతో ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ముందుగా నోటీసు ఇవ్వకుండా, కారణాలు చెప్పకుండా కొత్త చిట్‌కు అనుమతిని తిరస్కరించడం చట్ట విరుద్ధమన్నారు. ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని అన్నారు.



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

'పోటీ ప్రపంచంలో ట్యాబ్‌లు ఎంతో అవసరం'

కార్వేటినగరం: నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు ట్యాబ్‌లు ఎంతో అవసరమని ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి చెప్పారు. చిత్తూరు జిల్లాలోని మండల కేంద్రం కార్వేటినగరంలోని ఆర్కేఎస్సార్ ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన ట్యాబ్‌లను శుక్రవారం ఎంపీపీ లత ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ కుల, మత, ఆర్థిక అసమానతలను తొలగించేందుకు విద్య ఎంతో అవసరమని గుర్తించిన సీఎం వైఎస్ జగన్ డిజిటల్ విప్లవం తీసుకొచ్చారని చెప్పారు. ట్యాబ్‌లలో అడ్వాన్స్ సిలబస్‌ను పొందుపరిచారని, ట్యాబ్‌ల పట్ల తల్లిదండ్రులు కంగారు పడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్నను ప్రతి ఇంటా ఆరాధ్యదైవంగా భావిస్తున్నారని చెప్పారు. వైఎస్ జగన్‌పై పాటపాడిన విద్యార్థి ప్రమోద్‌కుమార్‌ను డిప్యూటీ సీఎం సత్కరించారు.

కరువులో బాబు రికార్డు

- ఆయన పాలనలో అంతా కరువు
- వ్యవసాయాన్ని లాభదాయకంగా చేసిన సీఎం జగన్
- ఈ మూడున్నరేళ్లలో ఈ రంగంపై ప్రత్యక్షంగా రూ.85,295.98 కోట్లు ఖర్చు
- అగ్రిమిషన్ వైస్‌చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి

సాక్షి, అమరావతి : వ్యవసాయం దండగా అని చంద్రబాబు అంటే, వ్యవసాయ రంగాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లాభదాయకంగా చేశారని అగ్రిమిషన్ వైస్‌చైర్మన్, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎంవీఎస్ నాగిరెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను మించిన సంక్షేమం దేశంలో ఏ రాష్ట్రంలోనైనా ఉందా అని ఆయన ప్రశ్నించారు. జాతీయ రైతు దినోత్సవం (మాజీ ఉపప్రధాని చరణ్‌సింగ్ పుట్టిన రోజు డిసెంబర్ 23) సందర్భంగా శుక్రవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో నాగిరెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే..

కరువులో చంద్రబాబు రికార్డు సృష్టించారు.



బాబు పాలనలో అంతా కరువు. సీఎం జగన్ పాలనలో వ్యవసాయం పండుగలా సాగుతోంది. మూడున్నరేళ్లలోనే వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా రైతులకు ప్రత్యక్ష బదిలీ ద్వారా రూ.85,295.98 కోట్లు చేయగా.. పరోక్షంగా వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలుకు వెచ్చించింది రూ.51,662 కోట్లు. నిజానికి.. 2022 జగన్నామ సంక్షేమ సంవత్సరం. ఈ మూడున్నరేళ్లలో రైతులకు ఎంతో మేలు జరిగింది. రైతుభరోసా కేంద్రాలతో రైతులకు అండగా నిలిచారు. ఉద్యాన పంటల సాగు కూడా 40శాతం పెరిగింది. పండ్లు, కూరగాయాల సాగులో ఏపీ దేశంలోనే అగ్రగామీగా నిలిచింది. చంద్రబాబు హయాంలో 2014–19 మధ్య 1,623 కరువు మండలాలు ఉంటే ఇప్పుడు ఒక్కటి కూడా లేదు. సాగు విస్తీర్ణం బాబు హయాంలో కన్నా ఇప్పుడే ఎక్కువ.

రైతులను నిలువునా ముంచిన బాబు

- నిజానికి రూ.87,612 కోట్లు రుణమాఫీ చేస్తానంటూ చంద్రబాబు అన్నదాతలను నిలువునా ముంచాడు. చివరకు ఇచ్చింది రూ.15 వేల కోట్లే.
- అదే సీఎం జగన్ ఒక్క వైఎస్సార్ రైతుభరోసా పథకం ద్వారానే మూడున్నరేళ్లలో ప్రభుత్వం రూ.25,971.63 కోట్లను రైతన్నలకు అందించింది.
- ఇక టీడీపీ ఐదేళ్లలో బీమా కింద చెల్లించింది కేవలం రూ.3,411 కోట్లు. అదే సీఎం జగన్ ఈ మూడున్నరేళ్లలో ప్రభుత్వం చెల్లించిన పంటల బీమా పరిహారం రూ.6,685 కోట్లు.
- సున్నా వడ్డీ విషయంలోనూ గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.1,180 కోట్ల వడ్డీ రాయితీ సొమ్మును పూర్తిగా చెల్లించడమే కాకుండా, 73.88 లక్షల మంది రైతులకు మూడున్నరేళ్లలో మొత్తం రూ.1,835 కోట్లు ఇచ్చింది సీఎం జగన్ ప్రభుత్వం.

పాఠ్యాంశంగా గ్రామ సచివాలయాలు

సీఎం జగన్ మానస పుత్రిక అయిన గ్రామ సచివాలయ వ్యవస్థను లాల్‌బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్, ముస్సోరిలో పాఠ్యాంశంగా చేర్చారు. రైతుభరోసా కేంద్రాలను అనేక రాష్ట్రాల వ్యవసాయ మంత్రులు, నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సందర్శించి ఈ వ్యవస్థను ప్రశంసించారు. ఈ-క్రాప్, ఈకేవైసీ అమలు విధానాన్ని స్వయాన దేశ ప్రధానే దేశమంత అమలుచేస్తే బాగుంటుందని ప్రకటించటం రాష్ట్రానికే గర్వకారణం.

కోవిడ్ బీఎఫ్-7 వేరియంట్‌పై ఆందోళన వద్దు

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి రజిని

సాక్షి, విశాఖపట్నం/సింహాచలం (పెందుర్తి)/మహారాణిపేట/దాబాగార్డెన్స్ (విశాఖ దక్షిణ) : ఏపీలో ఇప్పటివరకు కోవిడ్ బీఎఫ్-7 వేరియంట్ ఎక్కడా కనిపించలేదని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని స్పష్టం చేశారు. అయితే ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విశాఖ జిల్లా పెందుర్తిలో రూ.2.59 కోట్లతో 30 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసిన సీహెచ్‌సీని శుక్రవారం ఆమె ప్రారంభించారు. విడదల రజిని మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో ఇప్పటికే ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించామన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

గ్లోబల్ హెల్త్ సమ్మిట్ బ్రోచర్ ఆవిష్కరణ

జనవరి 6 నుంచి 8వ తేదీ వరకు విశాఖలో అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజన్ నిర్వహిస్తున్న గ్లోబల్ హెల్త్ సమ్మిట్ బ్రోచర్‌ను ప్రభుత్వ సర్క్యూట్ హౌస్‌లో మంత్రి విడదల రజిని ఆవిష్కరించారు. గ్లోబల్ హెల్త్ సమ్మిట్ చైర్మన్, రిటైర్డ్ డీఎంఈ ప్రముఖ నెఫ్రాలజిస్టు డాక్టర్ టి.రవిరాజ్, సమ్మిట్ మహిళా విభాగం చైర్మన్ డాక్టర్ టి.రాధ తదితరులు పాల్గొన్నారు. కాగా, కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్‌సుక్ మాండవీయ వివిధ రాష్ట్రాల ఆరోగ్యశాఖ మంత్రులతో దేశంలో కోవిడ్ వ్యాప్తి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రి విడదల రజిని జీవీఎంసీ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి రజిని

ఉత్తరాంధ్రలో టీడీపీకి సీట్లు కాదుకదా.. ఓట్లు కూడా రావు..

పరిపాలనా రాజధానిగా విశాఖపట్నంను వ్యతిరేకిస్తున్న తెలుగుదేశం పార్టీకి ఉత్తరాంధ్రలో రాబోయే ఎన్నికల్లో సీట్లు కాదుకదా.. ఓట్లు కూడా రావని మంత్రి రజిని ఎద్దేవా చేశారు. మీడియాతో మంత్రి మాట్లాడుతూ ఉత్తరాంధ్రను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శరవేగంగా అభివృద్ధి చేస్తుంటే అడ్డుకోవాలని చంద్రబాబు అండ్ కో ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల పట్ల అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, అధికారంలో లేనప్పుడు మరోలా చంద్రబాబు ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు రాష్ట్రంలో ఉనికిని కోల్పోయారని.. ఇప్పుడు మరో రాష్ట్రంలో టీడీపీ బలపడుతున్నదని ప్రగల్భాలు పలకడం సిగ్గుచేటని రజిని విమర్శించారు.